నంద్యాలలో వైసీపీకి భంగపాటు!




టీడీపీలోకి నేషనల్ విద్యాసంస్థల చైర్మన్ ఇంతియాజ్ అహ్మద్

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి సమక్షంలో చేరిక

వైసీపీ నాయకులు 'ఎమ్మెల్సీ' ఆశ చూపినా సైకిల్ వైపే..


ఇంతియాజ్‌కు పార్టీ కండువా వేస్తున్న సీఎం, పక్కన మంత్రులు సోమిరెడ్డి, కాల్వ

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



కర్నూలు

శుక్రవారం 4 ఆగస్టు 2017



నామాల పురుగు నమిలేస్తోంది

ఆముదం పంటకు పురుగు.. మందులు చల్లినా ఫలితం నిల్

ఇప్పటికే తీవ్ర వర్షాభావంతో వాడుపట్టిన పంట

గ్రామాల్లో కనిపించని వ్యవసాయశాఖ అధికారులు

ఆలూరుకు చెందిన రైతు నాగరాజు మూడున్నర ఎకరాల్లో ఆముదం వేశాడు. విత్తనాలు, మందుల కోసం రూ.35వేలు ఖర్చు చేశాడు. వర్షం జాడ లేకపోవడంతో పంట ఎదుగుదలలేక ఎర్రబారింది. దీనికి తోడు పంటను పురుగు తినేస్తుండడంతో పెట్టుబడి కూడా మట్టిపాలవుతోందని నాగరాజు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశ్చిమ పల్లెల్లో చాలామంది రైతులది ఇదే పరిస్థితి.

కందెనవోలు రైతులకు దెబ్బ మీద దెబ్బ. ఇప్పటికే వర్షాభావ పరిస్థితులతో పంటలు ఎండుతున్నాయి. దీనికితోడు ఆముదంపై నామాల పురుగు దాడితో రైతులు బెంబేలెత్తి పోతున్నారు. ఆదోని, ఎమ్మిగనూరు, పత్తికొండ ప్రాంతాల్లో ఈ పురుగు ఉధృతి అధికంగా ఉంది. నివారణకు వేలాది రూపాయలు వెచ్చించి క్రిమిసంహారక మందులు పిచికారీ చేస్తున్నా ప్రయోజనం ఉండడంలేదు.



పత్తి పైరుకు గులాబీ పురుగు

గుర్తించిన నంద్యాల శాస్త్రవేత్తలు

ప్రాథమిక దశలో ఉన్నట్టు వెల్లడి

వెంటనే నిర్మూలించాలని రైతులకు సూచనలు

సెంటర్ స్ప్రెడ్‌లో

అధికారంలోకి వస్తే నంద్యాల జిల్లా

శిల్పా సోదరులతో కలిసి వైఎస్ జగన్ అభివాదం

వివరాలు 7వ పేజీ, మెయిన్‌లో..



వైసీపీ పోటీ లేకుంటే అభివృద్ధికి నిధులొచ్చేవా?

కేశవరెడ్డి, అగ్రిగోల్డ్ బాధితులకు అండగా ఉంటా

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం

ఆగస్టు 15 నాటి సీఎం హామీల అమలేదీ?

నంద్యాల బహిరంగ సభలో వైఎస్ జగన్

వైసీపీలో చేరిన శిల్పా చక్రపాణిరెడ్డి



7

జగన్.. నీకంటే వీధి రౌడీలే నయం

సీఎం చంద్రబాబును రోడ్డుపై కాల్చి చంపాలని మాట్లాడతావా?

సీఎం కావాలన్న పిచ్చి తలకెక్కింది

కాంగ్రెస్ నుంచి వైసీపీలోకి వస్తే రాజీనామా ఎందుకు కోరలేదు

మంత్రి ఆదినారాయణరెడ్డి ఫైర్

రాజకీయ జీవితాన్ని ఇచ్చిన పార్టీని విమర్శిస్తావా?



7

ఎంపీపీ పదవిని అమ్ముకున్న నీచ చరిత్ర నీది

శిల్పా చక్రపాణిరెడ్డిపై డిప్యూటీ సీఎం కేఈ ధ్వజం

- హయర్ బస్ పేమెంట్‌లో అనుమానాలెన్నో
- సిబ్బందిని బలి చేయడం న్యాయమా?
- డిపో స్థాయిలో గుర్తించని వైనం
- అకౌంట్స్, ఆడిట్ విభాగానికి బాధ్యత లేదా?

లెక్క తప్పుతున్న ఆర్టీసీ

ఆర్టీసీలో లెక్కలు అస్తవ్యస్తంగా తయారయ్యాయనే విమర్శ ఉంది. ఉన్నతాధికారుల నిఘా నిద్రపోతుంది. బాధ్యతాయుతంగా ఫైళ్లు పరిశీలించాల్సిన అధికారులు గాడితప్పుతున్నారు. రీజియన్ స్థాయిలో హయర్ బస్సు యజమాన్యానికి ఇది వరకు చెల్లించిన పేమెంట్ వ్యవహారమే అందుకు నిదర్శనం. ఆర్టీసీలో అకౌంట్స్, ఆడిట్ విభాగం ఉన్నతాధికారుల నిర్లక్ష్యం వల్ల సుమారు రూ. 10 నుంచి రూ.20 లక్షలు అదనంగా హైయర్ బస్సు బిల్లులు చెల్లించారు. చివరకు రీజియన్ స్థాయిలో మొదట నంద్యాల డిపోలో చేపట్టిన టెస్ట్ ఆడిట్‌లో అదనంగా డబ్బు చెల్లింపు వ్యవహారం బయట పడింది.

కర్నూలు(రూరల్): జిల్లా వ్యాప్తంగా 222 అద్దె బస్సులు ఉన్నాయి. అందులో తెలుగు వెలుగు - 140, ఎక్స్‌ప్రెస్-61, సూపర్ లగ్జరీ-19, అల్ట్రా డీలక్స్-2 సర్వీసులు ఆర్టీసీలో నడుస్తున్నాయి. అద్దె బస్సుల టెండర్లలోనే అగ్రిమెంట్ ప్రకారం డీజిల్ రేట్లు తగ్గినా, పెరిగినా వాటికి అనుగుణంగా ఆర్టీసీ హయర్ బస్సు యాజమాన్యానికి పేమెంట్ చెల్లించాల్సి ఉంది. రీజియన్‌లో 222 అద్దె బస్సులకు నెలకు సగటున రూ. 2.50 కోట్ల దాకా ఆర్టీసీ చెల్లిస్తున్నట్లు అంచనా. ఈ చెల్లింపు వ్యవహారం పీడీ సెక్షన్‌లో నోటుఫైళ్ల తయారు చేసి అకౌంట్ సెక్షన్‌కు పంపుతారు. ఒక్కో నెలలో అకస్మాత్తుగా డీజిల్ ధర పెరిగినప్పుడు ఫైళ్లలో 0.006 పైసలు రాయాల్సి ఉండగా 0.61 పైసలు రాసినట్లు తెలిసింది. దీంతో లక్షల్లో హయర్ బస్ బిల్లులకు రూ. 10 నుంచి 20 మధ్యలో అధికంగా డబ్బులు చెల్లించారు. అందులోనూ బస్సు ఏ డిపోదైతే ఆ డిపోలో బిల్లులు పెట్టారు. అకౌంట్స్ విభాగం తనిఖీ చేయక పోవడమే ఇందుకు ప్రధాన కారణమని తెలుస్తోంది. కిందిస్థాయి అధికారి చేసిన పొరపాటుకుతోడు పైస్థాయి అధికారి గుడ్డిగా సంతకం చేయడం శోచనీయం.

సిబ్బందిని బలి చేయడం న్యాయమా..!

ఈ వ్యవహారంలో ప్రధాన సూత్రధారులను వదిలివేసి అమాయక సిబ్బందిని సస్పెండ్ చేశారు. నంద్యాల, డోన్, కర్నూలు-2 డిపో స్థాయిలో పనిచేసే ముగ్గురు సిబ్బందిని ఉన్నతాధికారులు బలి చేశారనే విమర్శలు ఉన్నాయి. ఒక వేళ ఈ ముగ్గురు తప్పుచేస్తే ఆ ఫైళ్లను సరిదిద్దాల్సిన ఉన్నతాధికారి గుడ్డిగా సంతకం చేయడమంటే ఆ తప్పులో ఆయన కూడా భాగమైనట్లే కదా? అని కార్యాలయ సిబ్బంది ప్రశ్నిస్తున్నారు. పైగా ఆ ఫైళ్లను ఆడిట్ విభాగానికి పంపినప్పటికీ తనిఖీ చేయకుండా పైస్థాయి వారికి ఇచ్చి బిల్లు పేమెంట్ చేయడం పట్ల పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పైస్థాయి అధికారులపై చర్య తీసుకోకుండా సిబ్బందినే సస్పెండ్ చేసిన ఆర్టీసీ యాజమాన్యం పట్ల కార్మికులు తీవ్ర విమర్శ ప్రకటిస్తున్నారు.

కర్నూలు -2 డిపో రూ. 5 లక్షలు

అద్దె బస్సు యాజమాన్యానికి కర్నూలు-2 డిపో పరిధిలో రూ. 5 లక్షలకు పైగా అదనంగా డబ్బులు చెల్లించినట్లు విచారణలో తేలినట్లు తెలిసింది. జిల్లాలో కర్నూలు-2, నంద్యాల, డోన్, ఎమ్మిగనూరు, ఆత్మకూరు డిపోల లో బిల్లులు అవకతవకలు జరిగాయి. అం దులో కర్నూ లు -2 డిపోలో అధి కంగా చెల్లించినట్లు సమాచారం. ఇంకా మిగిలిన డి పోలలో విచారణ కొనసాగుతోంది. రి కవరీ చేసేందుకు సిద్ధమవుతున్నారు.



ఏళ్ల తరబడి తిష్టవేశారు..

ఆర్టీసీలో అకౌంట్స్ ఆడిట్ విభాగంలో కొంత మంది ఏళ్ల తరబడి తిష్టవేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. పదోన్నతులు ఇచ్చి బదిలీ చేసిన కొంత మంది సీటు వదులుకోక ఇక్కడే ఉంటున్నట్లు సమాచారం. ఆ లెక్కన హయర్ బస్ యాజమాన్యంతో కొంత మంది అధికారులకు లాభాపేక్షతో సంబంధాలు కొనసాగిస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. మరో అకౌంట్ ఉన్నతాధికారి తన సెక్షన్ సిబ్బందిపై అవినీతి మచ్చరాకుండా కాపాడుకుంటున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఓ యూనియన్ నాయకుడు కూడా అండగా నిలుస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. జిల్లా ఉన్నతాధికారుల తీరుపై విమర్శలు.. కండక్టర్లు, డ్రైవర్లు ఒక్క రూపాయి తేడా వచ్చినా, చిన్న తప్పు చేసినా ఉన్నతాధికారులు సస్పెండ్ చేస్తుంటారు. అలాంటిది రూ. 10 నుంచి రూ. 20 లక్షల మధ్యలో అక్రమాలు జరిగినా ఆ విభాగం ఉన్నతాధికారులపై ఎలాంటి చర్య తీసుకోలేదు. ఈ వ్యవహారంలో ఆర్టీసీ ఉన్నతాధికారులపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. కార్మికులకైనా, ఉద్యోగులకైనా ఒకే న్యాయం చేయాల్సిన ఆర్టీసీ యంత్రాంగం వివక్ష చూపడం కార్మికులను కలిచివేస్తోంది.



- సకల మంగళప్రదం.. వరలక్ష్మి వ్రతం
- ఆధ్యాత్మికభరితంగా ముస్తాబవుతున్న ఆలయాలు
- సామూహిక వ్రతాలకు సిద్ధమవుతున్న మహిళలు

శ్రావణ సిరి

శ్రావణమాసం సకల శుభప్రదం. ముఖ్యంగా మహిళలు భక్తిప్రపత్తులతో వరలక్ష్మి వ్రతాలు చేస్తారు. కుటుంబ జీవనంలోని ఆధ్యాత్మికత, వేడుక మేళవించిన ఈ వ్రతానికి చాలా విశిష్టత ఉంది. వరదాయినిగా శ్రీమహాలక్ష్మిని శ్రావణమాసం రెండో శుక్రవారం పూజిస్తారు. జిల్లాలోని వివిధ ఆలయాల్లో మహిళలు సామూహిక వరలక్ష్మి వ్రతం ఆచరించనున్నారు.

కర్నూలు (కల్చరల్): శ్రావణమాసం రెండో శుక్రవారం సందర్భంగా నేడు మహిళలు వరలక్ష్మి వ్రతం చేయడానికి సిద్ధమవుతున్నారు. ఇళ్లను మామిడి తోరణాలు, పూల దండలతో తీర్చి దిద్దారు. పూజా మందిరాలను ప్రత్యేకంగా అలంరించారు.. శ్రవణ నక్షత్రం శ్రీ వేంకటేశ్వర స్వామి జన్మ నక్షత్రం. అందువల్ల నగరంలోని వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. జిల్లాలోని శ్రీశైల క్షేత్రంతో పాటు వివిధ ఆలయాల్లో వరలక్ష్మి వ్రతాన్ని అశేషభక్తుల మధ్య నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు.

● సకల శుభదాయకం

సంపదల తల్లిగా మహాలక్ష్మిని ప్రత్యేకంగా పూజిస్తారు. శ్రావణ మాసంలో మహిళలు ఉపవాసం ఉంటారు. శుక్రవారం రోజున మహాలక్ష్మిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించి, ఆమె అనుగ్రహం పొందుతారు. ఈ వ్రతంలో దేవదేవిని తామరపూలు, మొగలిచెండు, బిల్వం, చేమంతులు, మల్లెలు, గులాబీ పూలతో అర్చిస్తారు. మొగలి చెండ్లు, తామరపూలు అమ్మవారికి అత్యంత ప్రియమైనవి. కుడుములు నైవేద్యంగా సమర్పించి, పసుపు, కుంకుమ, తాంబూలాదులతో బ్రాహ్మణులు, ముత్తయిదువులకు వాయినం ఇస్తారు.

మహిళల్లో పరస్పర అనుబంధాన్ని పెంచేలా వరలక్ష్మి వ్రతాలు

వరలక్ష్మి వ్రతాలు మహిళల్లో పరస్పర అనుబంధాన్ని, అవగాహన, స్నేహపూరిత వాతావరణాన్ని కల్పిస్తున్నాయి. ఇరుగుపొరుగున ఉన్నవారంతా కలిసికట్టుగా ఒకచోటచేరి వరలక్ష్మి వ్రతాలు ఆచరిస్తారు. దీని వల్ల అటు ధార్మిక భావాలు పెరుగుతాయి.పరస్పర అనుబంధాలు పెరుగుతాయి.వాయినాలు ఇచ్చిపుచ్చుకునే సందర్భాల్లో రక్త సంబంధానికి మించిన ప్రేమాభిమానాలు వ్యక్తం చేస్తారు.



వరలక్ష్మి వ్రత విశిష్టత

పురాణాల ప్రకారం కాశీ క్షేత్రం గంగానదీ సమీపంలోని కుండినం అనే గ్రామంలో బ్రాహ్మణ స్త్రీ చారుమతిదేవి మహాలక్ష్మీదేవి భక్తురాలు. అత్తమామలను తల్లిదండ్రులతో సమానంగా భావిస్తూ, భర్తకు ఉపచారాలు చేస్తూ ఉత్తమ గృహిణిగా పేరు గడించింది. దీంతో లక్ష్మీదేవి తన భక్తురాలైన చారుమతిదేవికి కలలో కనిపించి, వరలక్ష్మి వ్రతం చేయమని చెబుతుంది. దీంతో ఆమె శ్రావణమాసంలోని రెండో శుక్రవారం ఈ వ్రతం చేస్తుంది. ఆమె మొదటి ప్రదక్షిణ చేయగానే కాళ్లకు గజ్జెలు, రెండో ప్రదక్షిణ చేయగానే నవరత్నఖచిత బంగారు ఆభరణాలు, మూడో ప్రదక్షిణలో వస్తు, వాహనాలు ప్రాప్తించాయి. చారుమతిదేవి వలె ఇతర ముత్తయిదువులు కూడా ఈ వ్రతం చేస్తున్నారు. ఈ పరంపరలోనే ఏటా మహిళలు శ్రావణ మాసంలో వరలక్ష్మి వ్రతాన్ని భక్తి శ్రద్ధలతో చేస్తున్నారు.

పోలీసుల స్పెషల్ డ్రైవ్

- 63 చోట్ల ట్రాఫిక్ పోలీస్ కటౌట్లు
- 15,691 ఎంవీ యాక్ట్ కేసులు
- 269 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు
- 4,934 డ్రైవింగ్ లేని కేసుల నమోదు
- 2,218 ఓవర్ లోడింగ్, ఆటోలు, ట్రాక్టర్లపై కూడా..
- నెలలో జిల్లా పోలీసుల పనితీరు ఇది

కర్నూలు: రోడ్డు ప్రమాదాల నివారణకు నెల రోజులుగా పోలీసులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్ సత్ఫలితాలను ఇస్తోంది. ప్రతి ప్రాణాన్ని కాపాడేందుకు కృషి చేస్తామని చెప్పిన ఎస్పీ గోపినాథ్ జెట్టి.. ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రమాదాల నివారణకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలోని సీఐలను, ఎస్ఐలను అప్రమత్తం చేసి ఉదయం, సాయంత్రం, రాత్రి వేళల్లో తనిఖీలు చేయించారు.

- గో.. స్లో నినాదంతో నేషనల్ హైవే కూడళ్లలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు 63 చోట్ల ట్రాఫిక్ పోలీస్ కటౌట్లు ఏర్పాటు చేశారు.
- మద్యం సేవించి వాహనాలు నడుప వద్దని, సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించాలని అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.
- ట్రాఫిక్ రూల్స్ పాటించాలని పలు చోట్ల జరిగిన ప్రమాద దృశ్యాల సీసీ పుటేజీలను సేకరించి వాటిని తెరపై చూపించారు.
- రోడ్డు భద్రతపై పాఠశాల, కళాశాల విద్యార్థులకు 361 అవగాహన సదస్సులు నిర్వహించారు.
- రోడ్డు భద్రతపై లారీ, ఆటో డ్రైవర్లకు 133 అవగాహన సదస్సులు నిర్వహించారు.
- ట్రాక్టర్లు, లారీలకు 1073 రేడియం స్టిక్కర్లు అతికించారు. పలుచోట్ల 348 సైన్ బోర్డులు ఏర్పాటు చేశారు.
- స్పెషల్ డ్రైవ్‌లో ఎంవీ యాక్టు ప్రకారం జూలై నెలలో మొత్తం 15,690 కేసులు నమోదు చేశారు
- 269 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. మద్యం సేవించి నిర్లక్ష్యంగా నడిపిన 120 మందిపై 336, 279 ఐపీసీ 185 ఎంవీ యాక్ట్ కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు 52 మందికి ఒక రోజు జైలు శిక్ష పడింది.



రాంగ్ రూట్‌లో వెళ్లవద్దని సూచించే పోలీసు కటౌట్ వద్ద డీఎస్పీ రమణమూర్తి (ఫైల్)



మున్సిపల్ అధికారులతో మాట్లాడుతున్న ఎస్పీ (ఫైల్)

- 56 మంది మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడగా, ఆ పిల్లల తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు.
- డ్రైవింగ్ లైసెన్స్ లేని వారిపై 4,934 కేసులు పెట్టారు. ఒక వాహనం సీజ్ చేశారు.
- ర్యాష్ డ్రైవింగ్ చేసే వారు పట్టుబడగా 155 కేసులు నమోదు చేశారు. ఇందులో 50 కేసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి కోర్టుకు హాజరు పరచగా 46 మందికి ఒక రోజు జైలు శిక్ష పడింది.
- ఓవర్ లోడింగ్‌తో వెళ్లే ఆటోలు, ట్రాక్టర్లపై 2,218 కేసులు నమోదు చేశారు.
- త్వరలో ట్రాఫిక్ అడ్వయిజరీ కమిటీలను మున్సిపల్ కార్పొరేషన్, అన్ని మున్సిపాలిటీల్లో ఏర్పాటు చేయనున్నారు.

ప్రజల సూచనలు, సలహాలు తీసుకుంటాం



రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రజల సూచనలు, సలహాలు తీసుకుంటాం. ప్రమాదాల నివారణలో డ్రైవర్ పాత్ర చాలా ముఖ్యం. జాతీయ రహదారుల కూడళ్లలో పోలీస్ కటౌట్ చిత్రాలు, వన్‌వే బ్లాకులు, బారికేడ్స్, జిబ్రా లైన్స్, డైవర్షన్స్ ఏర్పాటు చేశాం.

- ఎస్పీ గోపినాథ్ జెట్టి

ప్రేమించిన వ్యక్తినే పెళ్లాడతానన్నందుకు
కూతురిని కొడవలితో నరికిన తండ్రి



హత్యకు వాడిన వేట కొడవలి

బేతంచెర్ల:

పెళ్లీడు రావడంతో తల్లిదండ్రులు కూతురికి పెళ్లి సంబంధాలు చూడటం మొదలుపెట్టారు. ఈ విషయం తెలుసుకున్న కూతురు తాను ఓ అబ్బాయిని ప్రేమించానని తల్లిదండ్రులకు చెప్పింది. తన నిర్ణయంలో మార్పు లేదని గట్టిగా చెప్పడంతో తండ్రి తీవ్ర ఆగ్రహానికి గురయ్యాడు. నిద్రిస్తున్న కూతురిపై వేట కొడవలితో దాడి చేశాడు. ఈ ఘటన బేతంచెర్ల మండలకేంద్రంలో జరిగింది.

బేతంచెర్ల పట్టణం టెలికాం ఎక్స్ఛేంజ్ కార్యాలయం రోడ్డులో నివాసం ఉంటున్న రామనర్సయ్య, లక్ష్మీదేవయ్యకు ఇద్దరు కూతుర్లు సంతానం. పెద్ద కూతురు పుష్పాంజలి నంద్యాలలోని ఓ కళాశాలలో టీటీసీ చేస్తోంది. ఆమె తల్లిదండ్రులు పెళ్లి సంబంధాలు చూడడం మొదలుపెట్టారు. ఈ విష యం తెలిసి తాను ఓ అబ్బాయిని ప్రేమించానని, అతడినే పెళ్లి చేసుకుంటానని పుష్పాంజలి తల్లిదండ్రులకు చెప్పింది. దీంతో తీవ్ర ఆగ్రహానికి లోనైన తండ్రి రామనర్సయ్య ఇంట్లో మంచంపై పడుకొని ఉన్న పుష్పాంజలిపై వేట కొడవలితో దాడి చేశాడు. మెడ, తల, చేతిపై నరికాడు. రక్తపు మడుగులో పడి ఉన్న పుష్పాంజలిని చూసిన స్థానికులు వెంటనే అంబులెన్స్‌కు ఫోన్ చేశారు. వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది ప్రసాద్, సుధాకర్ రెడ్డి ఆమెను స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్స చేయించారు. వైద్యుల సూచనమేరకు మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. ఇటు కూతురిని నరికిని తండ్రి రామనర్సయ్య స్థానిక పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయాడు. బేతంచెర్ల సీఐ కంబగిరి రాముడు ఘటనా స్థలానికి చేరుకుని స్థానికులను ప్రశ్నించారు. రామనర్సయ్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చెప్పారు.

గుడిపాడు హత్య కేసులో నిందితుల అరెస్టు

• వివాహేతర సంబంధమే కారణం • భర్త హత్యకు సహకరించిన భార్య

ప్యాపిలి: ప్యాపిలి మండలం గుడిపాడు గ్రామంలో చిన్నఓబులేసు(35) హత్య కేసు మిస్టరీ వీడింది. వివాహేతర సంబంధమే ఈ హత్యకు దారితీసింది. సీఐ రామక్రిష్ణ నిందితులను అరెస్టు చేసి గురువారం హత్య చేసిన తీరును విలేఖరులకు వివరించారు. ప్యాపిలి మండలం గుడిపాడుకు చెందిన రామాంజనేయులుకు అదే గ్రామానికి చెందిన చిన్నఓబులేసు భార్య భాగ్యమ్మకు ఏడాది నుంచి వివాహేతర సంబంధం ఉంది. వీరి మధ్య సంబంధం ఇటీవల చిన్నఓబులేసుకు తెలిసింది. దీంతో భార్యను మందలించడంతో ఆమె విషయాన్ని ప్రియుడు రామాంజనేయులుకు చెప్పింది. దీంతో ఇద్దరూ ఓబులేసును అడ్డుతొలగించాలని పథకం పన్నారు. జూలై 28వతేదీ రాత్రి 9గంటల సమయంలో చిన్న ఓబులేసు ఇంటి వద్దకు రామాంజనేయులు వెళ్లాడు. ఇద్దరం కలిసి మద్యం తాగుదామని చె ప్పి చిన్న ఓబులేసును గ్రామ శివారులోని గుడి వద్దకు తీసుకెళ్లాడు. అక్కడ మద్యంలో అధిక మోతాడులో నిద్రమాత్రలు కలిపి తాగించాడు. చిన్నఓబులేసు మత్తులోకి జారుకోగానే తిరిగి ఇంటికి వచ్చాడు. తెల్లవారేసరికి చిన్నఓబులేసు శవమై కనిపించడంతో మృతుడి బంధువుల పోలీసులు ఫిర్యాదు చేశారు. సీఐ రామక్రిష్ణ రామాంజనేయులు, భాగ్యమ్మను అరెస్టు చేశారు.

ఉడుత చూపిన శవం జాడ

• చింతచెట్టు కొమ్మకు ఉరివేసుకుని యువకుడి ఆత్మహత్య



త్రిమూర్తి

రుద్రవరం: చింతచెట్టు కొమ్మకు ఓ యువకుడు చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన రుద్రవరం మండలంలో జరిగింది. పెద్దకంబలూరుకు చెందిన నర్సిరెడ్డి పొలంలో నలుగురు మహిళలు కూలీ పనులకు వెళ్లారు. పొలంలో ఉన్న చింతచెట్టు నుంచి ఓ ఉడుత కిందకు పైకి పదే పదే తిరుగు తుం డడంతో కూలీలు దాన్ని దూరంగా పంపేందుకు చిన్నపాటి రాయిని విసేరే క్రమంలో చెట్టుపై వేలాడుతున్న మృతదేహం వారికి కనిపించింది. విషయం పోలీసులకు చెప్పడంతో ఎస్ఐ హనుమంతయ్య ఘటన స్థలానికి చేరుకున్నాడు. 50 అడుగుల ఎత్తులో ఉన్న చెట్టు కొమ్మకు ఎర్రని చున్నీతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించి మృతదేహాన్ని కిందికి దింపించారు. మృతుడు పెద్దకంబలూరు గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు కుమారుడు త్రిమూర్తి(20)గా గుర్తించారు. వారం క్రితం గొర్రెలు మేపేందుకు త్రిమూర్తి నల్లమల సరిహద్దులకు వెళ్లా డు. కాగా జూలై 24వ తేదీ త్రిమూర్తిని నంద్యాలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫస్టియర్‌లో చేర్పించానని తండ్రి వెంకటేశ్వర్లు చెప్పారు. జూలై 27వ తేదీ ఇంటికి వచ్చిన త్రిమూర్తి గొర్రెలు మేపేందుకు వెళ్లి తిరిగి రాలేదని కన్నీరుమున్నీరయ్యాడు.చదువు ఇష్టం లేకే త్రిమూర్తి ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆళ్లగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ చెప్పారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
RGMCET 010577 శాఖ: పాణ్యం మండలం, నంద్యాల, కర్నూలు జిల్లా.

స్వాధీనతా ప్రకటన
రూల్ 8(1) మరియు (2) క్రింద (స్థిరాస్తి కొరకు)

A/c నం. 32669156280 H L, 32873859483 H.L **తేది: 31.07.2017**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)లోని రూల్ 9 తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RGMCET 010577 శాఖ: పాణ్యం మండలం, నంద్యాల** అధీకృత అధికారి యగు దిగువ సంతకందారు సదరు ప్రకటన స్వీకరణ తేదీ నుండి 60 రోజుల లోగా **03.05.2017 నుండి** తదుపరి వడ్డీ మరియు **02.05.2017 నాటికి** నోటీసులో తెలిపిన మొత్తము **రూ. 10,62,192.00 + రూ. 30,327 = రూ. 10,92,519 (రూపాయలు పది లక్షల తొంబై రెండు వేల ఐదు వందల పందొమ్మిది మాత్రమే)** లను తిరిగి చెల్లించాలని రుణగ్రహీతలు 1. **శ్రీ కె. మాధవరెడ్డి,** తండ్రి శ్రీ కె. నరసింహారెడ్డి, ఇంటి నెం. 8-12-49, విద్యానగర్, ఆళ్ళగడ్డ మండలం & పోస్ట్, కర్నూలు జిల్లా. 2. శ్రీ నివాస్ అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నం. 29-152-G2 (102), 1వ అంతస్తు, SBI కాలనీ, నంద్యాల మండలం & పోస్ట్, కర్నూలు జిల్లా. మరియు హామీదారు **శ్రీ కె. సుబ్బారెడ్డి, తండ్రి శ్రీ కె.మూసల్‌రెడ్డి,** శ్రీ నివాస అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నం. 29-152-G1 (101), 1వ అంతస్తు, SBI కాలనీ, నంద్యాల మండలం & పోస్ట్, కర్నూలు జిల్లా వారిని కోరుతూ **27.05.2017** తేదీ గల డిమాండ్ ప్రకటన జారీ చేశారు.

రుణగ్రహీత/హామీదారు మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/ హామీదారు మరియు సాధారణ ప్రజానీకానికి **31 జూలై 2017న** నోటీసు ఇవ్వడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి వ్యవహారం జరుపరాదని రుణగ్రహీత / హామిదారులు మరియు సాధారణ ప్రజానీకం హెచ్చరించబడుచున్నారు. మరియు దానిపై వడ్డీ + ఖర్చులు రూ. **10,92,519 మొత్తానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా RGMCET 010577 శాఖ: పాణ్యం మండలం, నంద్యాలకు** చార్జికి లోబడి ఆస్తితో వ్యవహరించబడుతుంది.

సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకొనుటకు కాలానుగతంగా SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్‌సెక్షన్(8) లోని ప్రొవిజన్లను గమనించవలసినదిగా రుణగ్రహీతలు కోరబడుచున్నారు

స్థిరాస్తి వివరణ

నమోదిత విక్రయ డీడ్ డాక్యుమెంట్ నం. 7875/2012, తేది: 22-11-2012, సర్వే నం. 2246/2 పైకి ఎ.0.43 సెంట్లు 1/70 భాగంలో 29.73 చ.గ.

శ్రీ కె.మాధవరెడ్డి తండ్రి శ్రీ కె.నరసింహారెడ్డి పేరున కర్నూలు జిల్లా, నంద్యాల మండలం, నంద్యాల టౌన్, స్ట్రీట్ నం. 29, నంద్యాల మున్సిపల్ పరిధిలలో నంద్యాల సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా, కర్నూలు జిల్లాలో గల ఆస్తి 1060 చ.అ. ప్లింత్ ఏరియాతో 46 చ.గ. ఫ్లాట్ అవిభాజ్య వాటతో 744.34 చ.గ. మొత్తం విస్తీర్ణం యావత్తు.

మొత్తం స్థలంలోని ప్లాట్ కొలతల మొత్తం: నార్త్-సౌత్- ఈస్టర్న్ సైడ్: 65.4 అడుగులు. నార్త్-సౌత్ - వెస్టర్న్ సైడ్: 66.8 అడుగులు. ఈస్ట్-వెస్ట్-నార్తర్న్ సైడ్: 107 అడుగులు, ఈస్ట్- వెస్ట్- సదరన్ సైడ్: 96 అడుగులు.

సరిహద్దులు: తూర్పు: లాయర్ లక్ష్మీనారాయణ భూమి మరియు గుడి, పడమర: 50 అడుగుల వెడల్పు గల రోడ్ మార్గము, ఉత్తరం: సర్వే నం. 2246/2లో భూమి, దక్షిణం: సిరివెల్ల ఇబ్రహీం మరియు ఇతరుల భూమి

ప్లాట్ జి2 సరిహద్దులు: తూర్పు: ఫ్లాట్ నం. జి3, పడమర : లిఫ్ట్ & ఖాళీ, ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఖాళీ.

తేది: 31.07.2017 **సం/-అధీకృత అధికారి**
ప్రదేశము: RGMCET 010577 శాఖ **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

జగన్‌కు ఘన స్వాగతం

నంద్యాల రూరల్: వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి నంద్యాల మండలం వెంకటేశ్వరపురం వద్ద స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. గురువారం పట్టణంలోని ఎస్‌పీజీ క్రీడా మైదానంలో జరుగుతున్న బహిరంగ సభకు ఆయన హాజరయ్యేందుకు వచ్చారు. మార్గమధ్యంలో నంద్యాల మండలం వెంకటేశ్వరపురం గ్రామ ప్రజలు ఆయనకు ఘనం స్వాగతం పలికారు.


ప్రజలకు అభివాదం చేస్తున్న జగన్

వాహనాల తనిఖీ.. రూ. 2 లక్షల స్వాధీనం

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆళ్లగడ్డ రోడ్డు అయ్యలూరు చెక్ పోస్టు వద్ద గురువారం పోలీసులు వాహనాలు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో చెన్నై నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న ఎస్ఎస్ఎం లాబ్ సిబ్బంది వాహనంలో రూ.2 లక్షల నగదు పోలీసులకు దొరికింది. నగదుకు ఎలాంటి ఆధారాలు చూపించలేకపోవడంతో నగదును స్వాధీనం చేసుకొని సంబంధిత అధికారులకు అప్పజెప్పారు.

తనిఖీల్లో తాలూకా ఎస్ఐలు రమేష్‌బాబు, తిమ్మారెడ్డి, చెక్‌పోస్టు ఇన్‌చార్జి ఎస్ఐ రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

రేపు వాల్మీకుల సన్మాన సభ


వాల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న వాల్మీకి సంఘం నాయకులు

నంద్యాల టౌన్: వాల్మీకుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం శనివారం స్థానిక మున్సిపల్ టౌన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు వాల్మీకి సంఘం నాయకుడు లాల్‌స్వామి తెలిపారు. ఈ మేర కు వాల్మీకుల ఆత్మీయ సన్మానం వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లాల్‌స్వామి మాట్లాడుతూ 1956 సంవత్సరం లో ప్రభుత్వం తీసుకున్న చర్య వలన ప్రాంతీయ భేదం ఏర్పడిందన్నారు. రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు వాల్మీకుల దీన స్థితిని గుర్తించి ప్రాంతీయ భేదం తొలగించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా వాల్మీకులందరినీ ఎస్‌టీలుగా గుర్తించాలని కోరారు. ఈ నెల 5వ తేదీన వాల్మీకుల ఆత్మీయ సన్మాన సభ మున్సిపల్ టౌన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లె లక్ష్మయ్య, రమణ, శివన్న, నాగరాజు, రాజు, రామచంద్రుడు పాల్గొన్నారు.

వాట్సప్ మెసేజ్‌పై పోలీసులకు ఫిర్యాదు

నంద్యాల టౌన్: టీడీపీ నాయకుడు ఏవీ సుబ్బారెడ్డి సంబంధించి వచ్చిన తప్పుడు వాట్సప్ మేసేజ్‌పై డీఎస్పీ గోపాలకృష్ణకు ఏవీ సుబ్బారెడ్డి తరపు న్యాయవాది ఫిర్యాదు చేశారు. వాట్సప్ మేసేజ్‌లో ఏవీ సుబ్బారెడ్డి వైసీపీ నేత జగన్‌మోహన్‌రెడ్డిని కలిసినట్లు రావడంతో మనస్తాపానికి గురై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తప్పుడు సమాచారం సోషల్ మీడియాలో ఉంచడం మంచిది కాదన్నారు. వాట్సప్ మేసేజ్‌లో తప్పుడు సమాచారం పెట్టిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని డీఎస్పీని కోరారు.


డీఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న న్యాయవాది

టీడీపీలో చేరిన పులిమద్ది సర్పంచ్, ఎంపీటీసీ


మంత్రి సమక్షంలో పార్టీలో చేరుతున్న నాయకులు

నంద్యాల: నంద్యాల మండలం పులిమద్ది గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ సభ్యుడితో పాటు దాదాపు 250 మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు టీడీపీలో చేరారు. గురువారం టీడీపీ ప్రచార కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి ఎన్ అమర్‌నాథ్‌రెడ్డి, మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డిల సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పులిమద్ది సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీకాంతారెడ్డి, నాయకులు శేషిరెడ్డి, యల్లారెడ్డి, తిరుపాలు, గిరిధర్‌సింగ్, ఆలీబాష, ప్రభాకర్, పుల్లయ్య, వరమయ్యలతో పాటు భారీ ఎత్తున కార్యకర్తలు వైసీపీకి గుడ్‌బై చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి, మాజీ మంత్రి ఏరాసు మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు గురునాథ్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసే పార్టీకి పట్టం కట్టండి: ఎస్వీ



గోస్పాడులో సమావేశంలో మాట్లాడుతున్న ఎస్వీ మోహన్‌రెడ్డి, ఏవీ సమక్షంలో టీడీపీలో చేరుతున్న మహిళలు

అభివృద్ధి చేసే పార్టీకి పట్టం కట్టండి

గోస్పాడు: నంద్యాల ఉప ఎన్నికల్లో అభివృద్ధి చేస్తున్న తెలుగుదేశం పార్టీకే ప్రజలు పట్టం కడతారని కర్నూలు ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం గోస్పాడులో ఉన్న పార్టీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ నంద్యాల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.1500 కోట్లు వెచ్చించారన్నారు. ఎమ్మెల్యే టికెట్ ఇవ్వనందుకు శిల్పా మోహన్‌రెడ్డి పార్టీ మారడంతో ప్రజలు ఛీ కొడుతున్నారని, ఆయనకు ఓటమి తప్పదని పేర్కొన్నారు. వైసీపీ అధ్యక్షుడు జగన్‌మోహన్ రెడ్డి సాంప్రదాయానికి విరుద్ధంగా నంద్యాల ఉప ఎన్నికల్లో పోటీ పెట్టారని, అమలుకాని హామీలతో ప్రజలను మభ్యపెట్టారని చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, భూమా ఉసేని, పెద్ద ఉసేన్‌సాహెబ్, ఉసేన్‌షా పాల్గొన్నారు.

టీడీపీ పాలనలోనే మహిళల అభివృద్ధి: ఏవీ

నంద్యాల టౌన్: టీడీపీ పాలనలోనే మహిళలు అభివృద్ధి చెందారని టీడీపీ నాయకుడు ఏవీ సుబ్బారెడ్డి అన్నారు. ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏవీ సుబ్బారెడ్డి పట్టణంలోని విశ్వనగర్, నూనెపల్లె, టెక్కె, ఫరూక్‌నగర్, కోటవీధిలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. పొదుపు మహిళలు స్వయం సమృద్ధి సాధించారని పేర్కొన్నారు. వృద్ధులకు, వికలాంగులకు పింఛన్లు పంపిణీ చేయడం, పొదుపు మహిళలకు రుణమాఫీ చేయడం జరిగింద న్నారు. నంద్యాల అభివృద్ధికి రూ.1200 కోట్లు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. శిల్పా మోహన్‌రెడ్డి నంద్యాల అభివృద్ధిని పట్టించుకోలేదని శిల్పాకు ఓటు వస్తే 13 సంవత్సరాల అభివృద్ధి వెనుకకు వెళ్లిపోతుందని అన్నారు. తాము పట్టణాన్ని అన్నిరకాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. టీడీపీకి ఓటు వేసి భూమా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరారు. విశ్వనగర్‌కు చెందిన పలువురు మహిళలు ఏవీ సుబ్బారెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

అవి అవాస్తవాలు: ఫరూక్

నంద్యాల: వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభూత కల్పనలు, అవాస్త వాలు మాట్లాడటమే పనిగా పెట్టుకున్నారని, పరువు తక్కువ పనులు మానుకోవాలని ఎమ్మెల్సీ ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. నంద్యా ల బహిరంగ సభలో తన గురించి ఇష్టం వచ్చినట్లు జగన్ మాట్లాడటం సరికాదన్నా రు. ఎమ్మెల్సీ పదవిని ఉప ఎన్నికల సమ యంలో ఇచ్చారని అనడానికి జగన్ ఎవరని ప్రశ్నించారు. టీడీపీ స్థాపించిన నాటి నుంచి ఇప్పటి వరకు జరిగిన అన్ని ఎన్నికల్లో తనకు పార్టీ అధిష్టానం టికెట్ ఇచ్చి గౌరవించిన విషయాన్ని జగన్ తెలుసుకోవాలన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న మూడు సార్లు క్యాబినెట్ హోదాలో మంత్రిగా కూడా పని చేశానని, అలాంటి తనకు ముఖ్యమంత్రి చంద్రబాబు కనీసం అపాయింట్‌మెంట్ ఇవ్వ కుండా వ్యవహరించారని అనడం జగన్ అవివేకానికి నిదర్శనమని అన్నారు. చంద్ర బాబు తనకు అపాయింట్‌మెంట్ ఇవ్వని విషయం జగన్‌కు ఎలా తెలిసిందని, జగనే తనను సీఎం దగ్గరకు పంపించారా అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మరోసారి తనపై ఇష్టం వచ్చినట్లు విమర్శిస్తే స్థానిక ప్రజలే తిరగబడి, వెంటబడి తరిమికొట్టడం ఖాయమని ఫరూక్ స్పష్టం చేశారు.

'ట్రాఫిక్ రూల్స్ పాటించాలి'

నంద్యాల రూరల్: ప్రతి వాహన దారుడు ట్రాఫిక్స్ రూల్స్ పాటించాలని ఎంవీఐ రమణ సూచించారు. గురువారం ఆర్‌టీఏ కార్యాలయంలో హెవీ డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ప్రతి డ్రైవర్ ఖచ్చితంగా రోడ్డుకిరువైపులా ఉన్న సూచికల గురించి తెలుసుకోవాలన్నారు. అందుకు ప్రతి నెలలో హెవీ డ్రైవర్లకు అవగాహన సదస్సుల ను నిర్వహిస్తున్నామన్నారు. ఆర్టీవో శివరామకృష్ణ, ఎంవీఐ స్వాతి పాల్గొన్నారు.

'నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలి'

నంద్యాల (ఎడ్యుకేషన్): బాల్య దశ నుంచే విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ మనోరమ అన్నారు. గురువారం పట్టణంలోని రైతు బజార్ సమీపంలోని చైతన్య పాఠశాలలో విద్యార్థుల నమూనా ఎన్నికల కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజకీయ ఎన్నికల వలే విద్యార్థులు వారి వారి పార్టీల ప్రచారాలు నిర్వహించారు. ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో విద్యార్థులు ఓటర్లుగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం పాఠశాలలో ఇలాంటి ఎన్నికల కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మనోరమ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సురేష్, సహాయ ఏజీఎం ప్రశాంత్‌కుమార్, అకడమిక్ డీన్ దస్తగిరి, ఏవో చంద్రమౌళి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.


ఓటు హక్కును వినియోగించుకుంటున్న విద్యార్థి

'జగన్ అవినీతి బురదను శిల్పాకు అంటించారు'


మాట్లాడుతున్న బజారన్న

పాణ్యం: జగన్ అవినీతి బురదను శిల్పాకు అంటించారని తెలుగు యువత పాణ్యం డివిజన్ అధ్యక్షుడు రెడ్డిపోగు బజారన్న ఆరోపించారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ జగన్‌కు సాను భూతిపై మాట్లాడే హక్కు లేదన్నారు. ఒక ప్రజాప్రతినిధి మరణిస్తే అతని వారసుడిని అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఎన్నుకొనే సాంప్ర దాయానికి భిన్నంగా అభ్యర్థిని పోటీకి నిలప డంతో జగన్ వైఖరి బయటపడిందన్నారు. అవినీతి బురదలోకి శిల్పా కుటుంబాన్ని లాగేశారన్నారు. ఈ సమావేశంలో అంజి, సాయికిషోర్, నరేష్, దస్తగిరి, నరసింహా, జయరామిరెడ్డి పాల్గొన్నారు.

నేడు మహానందిలో సామూహిక వరలక్ష్మి వ్రతం

నంద్యాల టౌన్: శ్రావణ మాసం సందర్భంగా మహానందిలో శుక్రవారం సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహిస్తున్నట్లు దేవస్థాన వేదపండితులు రవిశంకరశర్మ తెలిపారు. వరలక్ష్మి వ్రతాన్ని ఉదయం 10 గంటలకు అర్చక మండపంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ప్రసాదాలు, వస్తువులు, దేవస్థానం అందిస్తున్నదని తెలిపారు. వ్రతంలో పాల్గొనే మహిళలు ఒక ప్లేటు గ్లాస్, చెంచ తీసుకొని రావాలన్నారు. వరలక్ష్మి వ్రతంలో పాల్గొనడం వలన సౌభాగ్యంతో జీవిస్తారని, శాంతి, ధనం, సౌఖ్యం లభిస్తుందన్నారు. మహిళలు పాల్గొనాలని కోరారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఉప ఎన్నికలకు అందరూ సహకరించాలి

నరేష్, ఎస్ఐ, గోస్పాడు



గోస్పాడు: నంద్యాల ఉప ఎన్నికలు ప్రశాంతంగా సాగేందుకు గోస్పాడు మండలంలోని ప్రజలందరూ సహకరించాలని ఎస్ఐ నరేష్ కోరారు. ముందస్తు చర్యగా ఇప్పటికే బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు. సమస్యాత్మక గ్రామాలైన దీబ గుంట్ల, కానాలపల్లె, కృష్ణాపురం, యాళ్లూరు, జిల్లెల్ల గ్రామాలపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు. చెడు ప్రవర్తన కలిగిన వారి కదలికలు గమనిస్తున్నామన్నారు.

ప్రశ్న: ఉప ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.

జవాబు: మండలంలోని అన్ని గ్రామాల్లో రాజకీయ పార్టీల నాయకుల పేర్లు సేకరించాం. వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తుంటాం. ఉన్నతాధికారుల సూచనల మేరకు తగు చర్యలు తీసుకుటాం.

ప్ర: ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.

జ: ముందుస్తు చర్యగా బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నాం. ఘర్షణలకు పాల్పడకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచిస్తున్నాం.

ప్ర: ఉప ఎన్నిక సందర్భంగా ఎలాంటి నిఘా ఉంచారు.

జ: ప్రధాన కూడలిల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. ప్రతి గ్రామానికి పోలీసులను అలాట్ చేశాం. ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే సమాచారం వస్తుంది.

ప్ర: గ్రామాల్లో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయి.

జ: ఒకటి, రెండు మినహా అన్ని గ్రామాల్లో ఎలాంటి సమస్యలు లేవు.

ప్ర: ప్రజలకు మీరిచ్చే సలహాలు, సూచనలు.

జ: గ్రామాల్లో ఎవరైనా శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే పోలీసులకు సమాచారం అందించాలి. ఫోన్ నంబర్లు ప్రతి గ్రామంలో ఇచ్చాం. సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకు రావాలని ప్రజలకు చెబుతున్నాం.

ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరగాలి: వైసీపీ నేత భూమన

నంద్యాల టౌన్: నంద్యాలలో ప్రజాస్వామ్యంగా ఎన్నికలు జరగాలని వైసీపీ నేత భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూమన కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎటువంటి అభివృద్ధి చేయలేదన్నారు. నేతి బీరకాయలో నెయ్యి ఉండటం ఎంత నిజమో చంద్రబాబులో నీతి అంతే ఉందన్నారు. వైసీపీ అభ్యర్థి శిల్పామోహన్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

సమాచారం

గోస్పాడు మండల అధికారుల ఫోన్ నంబర్లు

తహసీల్దార్	- 8333988982
ఎస్ఐ	- 9440795513
ట్రాన్స్‌కో ఏఈ	- 9490612318
ఎంఈవో	- 9494388577
ఎంపీడీవో	- 9704234592
వ్యవసాయ శాఖాధికారి	- 8886613114
పశువైద్యాధికారి	- 8790997533
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	- 7793995826

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా



మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఫ్యాప్టో నాయకులు

నంద్యాల (ఎడ్యుకేషన్): దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఫ్యాప్టో కన్వీనర్ మాణిక్యరాజ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం ఫ్యాప్టో ఆధ్వర్యంలో నంద్యాల మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. పురపాలక పాఠశాలలో తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలని, ఉపాధ్యాయుల సర్వీసు రూల్స్‌కు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వుల్లో ఉన్న అసంబద్ధతలను సవరించాలని కోరారు. పురపాలక ఉపాధ్యాయులను ఏకీకృత సర్వీసు రూల్స్ పరిధిలోకి తీసుకురావాలని కోరారు. సమస్యల పరిష్కారం కోరుతూ మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణకు ఫ్యాప్టో నాయకులు వినతిపత్రం అందజేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ఈ నెల 17న రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖ డైరెక్టర్ కార్యాలయం ఎదుట రాష్ట్ర వ్యాప్త ధర్నా చేపట్టనున్నట్లు నాయకులు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్‌రెడ్డి, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఇస్మాయిల్, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి జాకీర్ ఉసేన్, ఏపీటీఎఫ్ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ లాజరస్ పాల్గొన్నారు.

'బుడగ జంగాలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది'


మాట్లాడుతున్న తిరుపతయ్య

నంద్యాల రూరల్: బుడగ జంగాలను ఏ ప్రభుత్వాలూ గుర్తించడంలేదని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తూర్పాటి తిరుపతయ్య పేర్కొన్నారు. గురువారం స్థానిక రెవెన్యూ క్వార్టర్స్‌లో ఉన్న సుద్దులపేట బుడగ జంగం కాలనీలో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుడగ జంగాలు తెలంగాణలో మాత్రమే ఉన్నారడం ప్రభుత్వం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. రాయలసీమ, కోస్తా ప్రాంతాల్లో ఉన్న బుడగ జంగాలను ఎందుకు గుర్తించటం లేదని ఆయన ప్రశ్నించారు. ఎటువంటి విచారణ లేకుండానే జీవోఎంఎస్ నెంబర్-144ను విడుదల చేయడం దారుణమన్నారు. 2014 విభజన చట్టాన్ని సవరించి తక్షణమే రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని బుడగ జంగాలను ఎస్సీలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. 2014 ఎన్నికలలో ఇరుపార్టీలు ఇచ్చిన హామీలను విస్మరించారని విమర్శించారు. ప్రస్తుతం జరుగుతున్న ఉప ఎన్నికల్లో బుడగ జంగాల సత్తా చూపుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో గౌరవాధ్యక్షుడు మాతి జమ్మడక్క, దూపం రామంజనేయులు, సిరిసాల చిన్నరమణ, మాతి శివశంకర్, రెవెల్ల అంకాలు పాల్గొన్నారు.

చంద్రబాబు మాటలన్నీ అబద్ధాలే: పెద్దిరెడ్డి

నంద్యాల రూరల్: చంద్రబాబు నాయుడు అబద్ధపు మాటలతోనే అధికారం చేపట్టాడని వైసీపీ నాయకుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, గుంటూరు ఎమ్మెల్యే ముస్తఫా ఆరోపించారు. గురువారం మండలంలోని పోలూరులో ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొన్నారు. వారు గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్‌రెడ్డి ప్లీనరీలో ప్రకటించిన తొమ్మిది అంశాలను ప్రజలకు తెలిపారు. రాజన్న పాలన రావాలంటే ఉప ఎన్నికల్లో జగన్ మోహన్‌రెడ్డి ప్రకటించిన శిల్పా మోహన్‌రెడ్డిని గెలిపించాలన్నారు. నంద్యాల వైపు కన్నెత్తి చూడని చంద్రబాబు ఉప ఎన్నికల కోసం అభివృద్ధి పనులు చేయడం కుటిలబుద్ధికి నిదర్శనమన్నారు. కులాల మధ్య, ప్రజల మధ్య చిచ్చుపెట్టి రాజకీయం చేస్తున్నారన్నారు. వారి వెంట మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

తిరిగి విధుల్లో పాఠశాల ఉపాధ్యాయులు


ప్రిన్సిపాల్‌కు అభినందనలు తెలుపుతున్న సిబ్బంది

పాణ్యం: గత ఏడాది పదవీ విరమణ చేసిన ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు గురువారం తిరిగి విధుల్లోకి చేరారు. ఈ సందర్భంగా పాణ్యం మండలంలోని నెరవాడ సమీపంలో గల ఏపీ గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు గురుకుల పాఠశాల సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. 9,10 షెడ్యూల్ సంస్థల ఉద్యోగులు గత ఏడాది అక్టోబర్‌లో 55 సంవత్సరాలకే పదవీ విరమణ చేయాలని ప్రభుత్వం 112 జీవో జారీ చేసిందని ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రభుత్వం 60 సంవత్సరాలకు పెంచడంతో రాష్ట్రంలోని 78 మంది గురుకుల సంస్థల్లోని ఉద్యోగులు సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో 60 సంవత్సరాలు కొనసాగాలని తీర్పు ఇచ్చిందన్నారు. ఇందులో భాగంగా తాము తిరిగి విధుల్లోకి చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాణ్యం గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మేరీ సలోమి, హెచ్‌ఎం బాషా, గురుకుల పాఠశాల హెచ్‌ఎం మాధవి, ఉపాధ్యాయులు ఆయనకు స్వాగతం పలికి అభినందించారు.

వైభవంగా భద్రకాళీ సమేత వీరభద్రస్వామి కల్యాణం


స్వామివార్ల కళ్యాణ మహోత్సవం

నంద్యాల (కల్చరల్): నంద్యాల మండలం పోలూరు గ్రామంలోని అతిపురాతన భద్రకాళీ సమేత వీరభద్రస్వామి దేవస్థానంలో స్వామివార్ల కళ్యాణోత్సవం గురువారం అత్యంత వైభవంగా నిర్వహిం చారు. కొలను భారతి సిద్ధాంతి శశిభూషణ్ ఆచార్యత్వంలో స్వామి, అమ్మవార్ల మూలవిరాట్‌కు అభిషేకం, ఆకుపూజతో పాటు పూజలు నిర్వహించారు. ఉదయం 10 గంటలకు స్వామి, అమ్మవార్ల కళ్యాణోత్సవం మంగళ వాయిద్యాల నడుమ కన్నుల పండువగా కొనసాగింది. సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, శరభయ్య, రవికుమార్, శేఖర్, నాగశేఖర్, చైతన్య, పవన్‌కళ్యాణ్, నిహార్, ప్రవీణ్, మహిళలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో వ్యక్తి అరెస్టు

గడివేముల: గడివేముల మండలం దుర్వేశి గ్రామానికి చెందిన దామోదరరెడ్డిని హత్యాయత్నం కేసులో అరెస్టు చేసినట్లు ఎస్ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు. దామోదరరెడ్డి అదే గ్రామానికి చెందిన కృష్ణవేణమ్మ వర్గంపై హత్యాహత్నం చేశాడని కృష్ణవేణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దామోదరరెడ్డిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపామన్నారు.

రేపు కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్ నామినేషన్


మాట్లాడుతున్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు తులసిరెడ్డి

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం అబ్దుల్ ఖాదర్ ఈ నెల 5వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు నామినేషన్ దాఖలు చేయనున్నట్లు మాజీ రాజ్యసభ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అబ్దుల్ ఖాదర్ నామినేషన్ కార్యక్రమానికి ఏపీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి, రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొంటారని చెప్పారు. నామినేషన్ కార్యక్రమం ఏర్పాట్లపై పార్టీ నాయకులతో చర్చించారు. ఈ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి, దుష్టత్రయ పార్టీల కూటమికి మధ్య జరిగే పోరుగా తులసిరెడ్డి అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం అబ్దుల్ ఖాదర్, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు రమణ, తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమకు తీవ్ర అన్యాయం: బైరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

నంద్యాల టౌన్: రాయలసీమకు అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీలు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని రాయలసీమ పరిరక్షణ సమితి వ్యవస్థాపకుడు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఆర్‌పీఎస్ పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ రాయలసీమను ఒకరు గొంతు నొక్కి నీళ్ల పోస్తుండగా మరొకరు గొంతు కోస్తున్నారని అధికార, ప్రతిపక్ష పార్టీలనుద్దేశించి వ్యాఖ్యానించారు. నంద్యాలను ఏ విధంగా అభివృద్ధి చేస్తారో చెప్పాలని ప్రశ్నించారు. నంద్యాలను జిల్లాను చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రాయలసీమ నీటిని దిగువ ప్రాంతానికి తరలించుకొని వెళ్తున్నా రాజకీయ నాయకులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రోడ్ల విస్తరణలో నష్టపోయిన బాధితులకు న్యాయం చేయాలని అడిగితే తనను పోలీస్ స్టేషన్‌లో ఉంచారన్నారు. రాయలసీమ ఆత్మగౌరవం కాపాడుకోవడానికి రాయలసీమ పరిరక్షణ సమితి అభ్యర్థికి ఓటు వేయాలన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నంద్యాల మండలంలో పోలూరులో పర్యటించారు.

వార్తా కథనాలను రికార్డు చేయండి

అధికారులను ఆదేశించిన కలెక్టర్ సత్యనారాయణ

కర్నూలు(న్యూసిటీ): నంద్యాల ఉప ఎన్నికకు సంబంధించి ప్రచురితమయ్యే వార్తా కథనాలను ఎప్పటికప్పుడు రికార్డు చేయాలని కలెక్టర్ సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. నంద్యాల ఉప ఎన్నిక సందర్భంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా మానిటరింగ్ కేంద్రాలను, కలెక్టరేట్‌లోని "టపాల్" సెక్షన్‌లో ఏర్పాటు చేసిన కేంద్రాలను గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విలేఖరులకు అవసరమైన సమాచారాన్ని అందజేయాలని డీడీ సుకుమార్‌ను ఆదేశించారు. నంద్యాల నియోజకవర్గం ఏర్పాటయ్యాక 1952 నుంచి పోటీ చేసిన అభ్యర్థులు,గెలిచిన వారికి వచ్చిన ఓట్లు,మోజారిటీ వివరాల ఫ్లెక్సీని పరిశీలించారు. అనంతరం కమాండ్ కంట్రోల్ రూం పక్కన ఉన్న గదిలోని మీడియా మానిటరింగ్ సెల్‌ను పరిశీలించారు. ఉప ఎన్నికపై వచ్చే వార్తా కథనాలను రికార్డ్ చేయాలని డీఈఈని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రెండో జేసీ రామస్వామి, కేంద్ర ప్రభుత్వ ఎన్నికల పరిశీలకుడు శివహరినాయక్, కలెక్టరేట్ ఏఓ పాల్గొన్నారు.

కరపత్రాలపై ప్రింటర్ల పేర్లు తప్పని సరి: కలెక్టర్

కర్నూలు(న్యూసిటీ): నంద్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలు నాయకుల ప్రచారానికి వాడే కరపత్రాలు, గోడపత్రికలపై ప్రింటర్ల పేర్లు ఖచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సత్యనారాయణ అన్నారు. గురువారం ఆయన తన చాంబర్‌లో స్థానిక ప్రింటింగ్ ప్రెస్సుల యజమానులతో సమావేశం నిర్వహించారు. జేసీ-2, రామస్వామి, కేంద్ర ప్రభుత్వ క్షేత్రప్రచారాధికారి శివహరినాయక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూనంద్యాల ఉప ఎన్నికల ప్రచారానికి ముద్రించే కరపత్రాలు, వాల్‌పోస్టర్లపై సంబంధిత ప్రింటర్ల పేర్లు తప్పనిసరిగా ముద్రించాలన్నారు.

భారత ఎన్నికల సంఘం నిబంధనలు అతిక్రమిస్తే సెక్షన్ 171 ప్రకారం ముద్రాపకులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు.అలాగే ప్రచారం కోసం ముద్రించిన ప్రతి కాగితం నమూనా కాపీలు తమకు అందించాలని ప్రింటర్ల యజమానులను ఆదేశించారు. అలాగే ఫ్లెక్సీల తయారీ వ్యయాన్ని గమనించాలని జేసీ-2 రామస్వామికి సూచించారు. ఈ సమావేశంలో డీపీఆర్ఓ డీడీసుకుమార్, డీఈఈఈఈ బాలకొండయ్య పాల్గొన్నారు.

సీట్లు పదిలం చేసుకొనే శిల్పా బ్రదర్స్ జంప్

- రెండు ఎమ్మెల్యే, ఒక ఎంపీ సీటు హామీతోనే వైపీపీలోకి
- అధికారం లేకుంటే వారు బతకలేరు
- శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఆరోపణ



సమావేశంలో మాట్లాడుతున్న బుడ్డా రాజశేఖర్‌రెడ్డి

నంద్యాల టౌన్: శిల్పా సోదరులు జిల్లాలో రెండు ఎమ్మెల్యే, ఒక ఎంపీ స్థానాన్ని పదిలం చేసుకున్నాకే టీడీపీ నుంచి వెళ్లారని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఆరోపించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో గురువారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌ది రాక్షస మనస్తత్వమని, శిల్పా సోదరులది పైశాచిక మనస్తత్వమని అన్నారు. మహానంది మండల ఎంపీపీ పదవికి రూ.12 లక్షలు తీసుకుని అనంతరం రూ.13 లక్షలకు బాండు రాయించుకున్న నీచ సంస్కృతి శిల్పా చక్రపాణిరెడ్డికి ఉందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు బోళా శంకరుడు కావడం వల్లనే శిల్పా చక్రపాణిరెడ్డికి రెండు సార్లు ఎమ్మెల్సీ, జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చారని అన్నారు. శ్రీశైలం నియోజకవర్గంలో టీడీపీ కార్యకర్తలకు చక్రపాణిరెడ్డి తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు. వైసీపీ నుంచి టీడీపీకి వచ్చిన ఐదుగురు ఎమ్మెల్యేల కృషితో శిల్పాకు ఎమ్మెల్సీ పదవి వచ్చిందన్నారు. శిల్పా సోదరులకు పదవి, అధికారం లేకుంటే జీవించలేరన్నారు. శిల్పా శ్రీశైలం నియోజక వర్గం సీటు కోరారని, ఆయన ఆశకు హద్దులేకుండా పోయిందని విమర్శించారు. ఏరాసు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ సంప్రదాయాన్ని పక్కన పెట్టి వైసీపీ ఎన్నికల్లో పోటీ చేయడం దురదృష్టకరమన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి, జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మీనాక్షి నాయుడు, తిక్కారెడ్డి పాల్గొన్నారు.

5న కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్

కర్నూలు(రాజ్‌విహార్): నంద్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జి. అబ్దుల్ ఖాదర్ ఈ నెల 5వ తేదీన నామినేషన్ దాఖలు చేస్తారని డీసీసీ అధ్యక్షుడు లక్ష్మీరెడ్డి గురువారం తెలిపారు. నంద్యాల ఆర్డీవో కార్యాలయంలో ఉదయం 11 గంటలకు వేసే నామినేషన్ వేస్తారన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. నామినేషన్‌ను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

నంద్యాలలో వైసీపీకి భంగపాటు

- టీడీపీలోకి నేషనల్ విద్యాసంస్థల చైర్మన్ ఇంతియాజ్
- వైసీపీ నాయకులు ఎమ్మెల్సీ పదవి చూపినా సకిల్ వైపే..
- పదవి ముఖ్యం కాదు.. అభివృద్ధి వైపే ఉంటానని వెల్లడి

నంద్యాల: '2018లో వైసీపీకి దక్కే ఒక ఎమ్మెల్సీ పదవి మీకే ఇస్తాం.. ఉప ఎన్నికల్లో శిల్పా మోహన్‌రెడ్డి ఓడిపోయినా గెలిచినా మీకు సంబంధం లేదు. వైసీపీలో చేరి ప్రచారం చేస్తే చాలు. జగన్ సమక్షంలో పార్టీలో చేరండి' అని నంద్యాలకు చెందిన నేషనల్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎస్.ఇంతియాజ్ అహమ్మద్ ముందు ఆ పార్టీ ప్రతిపాదన పెట్టింది. దీన్ని ఆయన తిరస్కరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని టీడీపీలో చేరి నంద్యాల వైసీపీ నాయకులకు తీవ్ర భంగపాటు కల్పించారు. నేషనల్ విద్యాసంస్థల చైర్మన్‌గా, నేషనల్ ఎయిడెడ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ ఎస్.ఇంతియాజ్ అహమ్మద్ నంద్యాల నియోజకవర్గంలోనే కాక జిల్లాలోని ముస్లిం మైనార్టీలు అభిమానించే వ్యక్తి.పలు సామాజిక సేవా కార్యక్రమాలు, హజ్‌యాత్రకు వెళ్లే వందలాది మంది ముస్లింలకు ఉచిత శిక్షణ, టీకాల కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజాభిమానం ముఖ్యంగా ముస్లిం మైనారిటీల ఆదరణ పొందుతున్నారు. అందువల్ల నంద్యాల్లో ఎన్నికలు జరిగిన ప్రతిసారీ అభ్యర్థులు ఆయన మద్దతు కోసం ప్రయత్నిస్తుంటారు. ప్రస్తుత ఉప ఎన్నికల నేపథ్యంలో డాక్టర్ ఇంతియాజ్ అహమ్మద్‌ను వైసీపీలో చేర్చుకోవాలని ఆ పార్టీ ముఖ్య నేతలు పడరానిపాట్లు పడ్డారు. జగన్ మేనమామ రవీంద్రనాథ్‌రెడ్డి, కడప ఎమ్మెల్యే అమ్జద్‌బాషాతో పాటు ఆ పార్టీకి చెందిన ఎంపీలు, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇంతియాజ్ అహమ్మద్ ఇంటికి గత నెల రోజులుగా క్యూకట్టారు. అయితే రాజకీయ ప్రవేశం గురించి నిర్ణయం ఇంకా తీసుకోలేదని, ఏ నిర్ణయం తీసుకున్నా తనను అభిమానించే వ్యక్తులు, నాయకులు, సన్నిహితుల అభిప్రాయం ప్రకారమే తన వైఖరి ఉంటుందని ఆయన చెబుతూ వచ్చారు. జగన్ పర్యటన ఖరారు కాగానే ఇంతియాజ్ అహమ్మద్‌కు గాలం వేసేందుకు వైసీపీ నేతలు మరింత ప్రయత్నం చేశారు. మైనార్టీ వర్గాల్లోని కీలక నేతలు టీడీపీలో ఉండటంతో ఇంతియాజ్ నైనా తమ వైపు తిప్పు కోవాలని వైసీపీ నేతలు ప్రయత్నించారు. పార్టీలో చేరితే ఏకంగా ఎమ్మెల్సీ పదవి ఇస్తామని గాలం వేశారు. అయితే నవ్యాంధ్ర అభి వృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని నమ్మి ఆయన టీడీపీలో చేరి వైసీపీ నేతలకు భంగపాటు కల్పించారు. రాష్ట్ర మంత్రులు సోమిరెడ్డి, కాల్వ శ్రీనివాసులు డాక్టర్ ఇంతియాజ్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దగ్గరకు తీసుకు వెళ్లారు. సీఎం ఆయనకు పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ నేపథ్యంలో డాక్టర్ ఇంతియాజ్ అహమ్మద్ ఆగస్టు 1వ తేదీన తన ఎయిడెడ్ ప్రభుత్వ ప్రిన్సిపాల్ ఉద్యోగానికి రాజీనామా చేశారు. రాజీనామాను విద్యాశాఖ ఆమోదించింది. తనకు పదవులు ముఖ్యం కాదని అభివృద్ధి వైపే ఉంటానని, ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రచారం చేస్తానని డాక్టర్ ఇంతియాజ్ అహమ్మద్ పేర్కొన్నారు.



ఇంతియాజ్


సభలో మాట్లాడుతున్న వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి


జగన్‌ను సన్మానిస్తున్న ముస్లింలు


సభలో మాట్లాడుతున్న శిల్పా చక్రపాణిరెడ్డి

అధికారంలోకి వస్తే నంద్యాల జిల్లా

- వైసీపీ పోటీతోనే నంద్యాలకు నిధులు
- మూడేళ్ళల్లో చేసిన అభివృద్ధి ఏమిటి
- అభివృద్ధిలోనూ అవినీతికే పెద్దపీట
- కేశవరెడ్డి, అగ్రిగోల్డ్ బాధితులకు అండగా ఉంటాం
- ఆర్యవైశ్య కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తాం
- 2018లో నంద్యాల ముస్లింలకు ఎమ్మెల్సీ
- వైసీపీ అధినేత జగన్ మోహన్‌రెడ్డి

ఆంధ్రజ్యోతి-కర్నూలు: నంద్యాల ఉప ఎన్నికలో వంచనకు, విశ్వసనీయతకు మధ్య పోటీ కొనసాగుతోందని వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. నంద్యాలలోని ఎస్‌పీజీ క్రీడామైదానంలో గురువారం బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో గెలుస్తాం.. అధికారంలోకి వస్తాం.. నంద్యాలను జిల్లా కేంద్రంగా చేస్తామని జగన్ ప్రకటించారు. నంద్యాల అభివృద్ధి తమతోనే సాధ్యమన్నారు. 2019లో అధికారం చేపట్టడం ఖాయమని, నంద్యాలతో పాటు 13 జిల్లాలను 25 జిల్లాలుగా మారుస్తామన్నారు. ఉప ఎన్నికను తాము ఏకగ్రీవంగా ఇచ్చి ఉంటే నంద్యాల అభివృద్ధికి ఒక్క పైసా కూడా నిధులు వచ్చేవి కాదన్నారు. రూ.1300 కోట్లతో అభివృద్ధి చేస్తామని అంటున్నారు.. అన్ని నిధులు ఎక్కడ ఉన్నాయో చెప్పాలన్నారు. 13 వేల ఇళ్ళ నిర్మాణంలో భారీ అవినీతి ఉందన్నారు. అడుగు రూ.1000-1200లకే ఇల్లు నిర్మిస్తారని, ఇక్కడ ఒక్కో అడుగు రూ. 2070లకు లోకేష్ బినామీ కాంట్రాక్టర్‌కు అప్పగించి అవినీతికి బీజం వేశారని ఆరోపించారు. రోడ్ల పనుల్లోనూ అవినీతే అన్నారు. 2014 ఆగస్టు 15వ తేదీన చంద్రబాబు ముఖ్యమంత్రి హోదాలో కర్నూలు నగరం, జిల్లాకు పలు హామీలు ఇచ్చారన్నారు. అందులో కర్నూలుకు ఎయిర్ పోర్టు వస్తుందని, కొలిమిగుంట్ల దగ్గర సిమెంట్ హబ్ నిర్మిస్తామని, ఉర్దూ యూనివర్శిటీ, ట్రీపుల్ ఐటీ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, టెక్స్‌టైల్ పార్క్, రైల్వే వ్యాగన్‌ల పరిశ్రమ, ఇలా ఎన్నో హామీలు ఇచ్చారన్నారు. కానీ మూడేళ్ల గడుస్తున్నా ఒక్క హామీ కూడా నెరవేరలేదన్నారు. చంద్రబాబు మాటపై నిలబడే వ్యక్తి కాదని జగన్ స్పష్టం చేశారు. నంద్యాలలో ఓట్ల కోసం క్యాబినెట్ మొత్తం రోడ్లపై తిరుగుతుందని, అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని విమర్శించారు. ఎన్నికలు రాగానే నంద్యాల ముస్లింలపై ఎక్కడిలేని ప్రేమ బాబుకి పుట్టుకొచ్చిందన్నారు. ఫరూక్‌ను ఎమ్మెల్సీ చేశారని, అంతకుముందు ఆయన పరిస్థితి ఏలా ఉండేదని ప్రశ్నించారు. రోడ్ల విస్తరణలో నష్టపోయిన బాధితులకు పరిహారం ఇవ్వడంలో అన్యాయం చేశారన్నారు. వైసీపీ అధికారంలోకి వస్తే వారికి అండగా నిలుస్తామన్నారు. తాము అధికారం చేపట్టగానే నంద్యాల పేదలకు ఇచ్చిన ఇళ్లను బ్యాంక్ అప్పు కట్టకుండా వారికే రిజిస్ట్రేషన్ చేసి ఇస్తామన్నారు. పసుపు కుంకుమ పథకంలోనూ మాయజాలమేనని విమర్శించారు. ఉప ఎన్నికల్లో అధికారం, పోలీసులను అడ్డం పెట్టుకుని గెలవాలని చూస్తున్నారని అన్నారు. ఇలాంటి వాటిని నంద్యాల ఓటర్లు విజ్ఞతతో తరిమికొడతారని అన్నారు. కేశవరెడ్డి స్కూల్ బాధితులకు అండగా నిలుస్తామని తెలిపారు. డిపాజిట్ల రూపంలో రూ.850 కోట్లు మోసం చేస్తే రూ.250 కోట్లకు తేల్చారని, కేశవరెడ్డి వియ్యంకుడు మంత్రి ఆదినారాయణ రెడ్డి కేసు తారుమారు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ స్కూళ్లను నారాయణ, చైతన్య స్కూళ్లల్లో కలిపేస్తున్నారని ఆరోపించారు.తాము అధికారంలోకి రాగానే కేశరెడ్డి, అగ్రిగోల్డ్ బాధితులకు అండగా నిలుస్తామని తెలిపారు. నంద్యాలను జిల్లాగా మారుస్తామని, అప్పుడు ఈ ప్రాంతం విత్తన, వ్యవసాయ కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని, మోడల్ టౌన్‌గా ప్రగతి పథంలో నడిపిస్తామని, వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి అండగా నిలుస్తామన్నారు. 2018లో తమకు ఒక ఎమ్మెల్సీ వస్తుందని, అది నంద్యాల ముస్లింలకే ఇస్తామని తెలిపారు. శిల్పా చక్రపాణిరెడ్డి తనకు బాధ అనిపించినా అడిగిన వెంటనే రాజీనామా చేశారని, అది తమ నిజాయితీకి నిదర్శనమన్నారు. చంద్రబాబు ఎమ్మెల్యేలను కొనుగోలు చేసిన కలియుగ రాక్షసుడని, ఆయనకు ఈ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలన్నారు. వంచనకు, విశ్వసనీయతకు జరుగుతున్న ఎన్నికల్లో వైసీపీకి అండగా నిలవాలని కోరారు. శిల్పా మోహన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ మూడేళ్ళల్లో నంద్యాల అభివృద్ధికి నిధులు ఇవ్వాలని అడిగితే చంద్రబాబు పట్టించుకోలేదన్నారు.

రూ.1200 కోట్లతో అభివృద్ధి చేస్తామంటున్నారు. ఎక్కడ అభివృద్ధి ఉందని ప్రశ్నించారు. 13 వేల ఇల్లు అంటే 1100 దరఖాస్తులు రాలేదన్నారు. నేను గెలిస్తే రెండు సెంట్ల స్థలంలో సొంత డబ్బుతో ఇల్లు కట్టిస్తానని ఆనాడు భూమా మాట ఇచ్చి తప్పారని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి ఫరూక్ ముస్లింలలో విష ప్రచారం చేస్తున్నారని, దళితులు, ముస్లింల మధ్య ఘర్షణ జరిగితే ఆ రోజు ఊళ్లోనే ఉన్న ఫరూక్, ఎంపీ ఎస్‌పీవైరెడ్డి పరామర్శించలేదని అన్నారు. ముస్లింల మనసు గాయపడి ఉంటే క్షమాపణ చెబుతున్నానన్నారు.

ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ ఇప్పుడే ఆట మొదలైందని, భూమా.. డ్రామాను ప్రజలు నమ్మరని అన్నారు. 49 వేల ఓట్లతో గెలుపు తథ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీని దూషించడం తగదు: కేఈ


మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి

నంద్యాల: రాజకీయ జీవితాన్ని ఇచ్చి.. పదవులను కట్టబెట్టిన టీడీపీని శిల్పా చక్రపాణిరెడ్డి దూషించడం సరికాదని ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి అన్నారు. పట్టణంలోని గురువారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీలో చేరి టీడీపీని విమర్శిస్తున్న శిల్పా చక్రపాణిరెడ్డి మహానంది ఎంపీపీ పదవిని అమ్ముకున్నాడని ఆరోపించారు. ఎంపీపీ భర్తతో సమావేశంలోనే మాట్లాడించారు. ఎంపీపీ భర్త మాట్లాడుతూ బీసీలకు ఎంపీపీ పదవి దక్కడంతో ఓర్చుకోలేని శిల్పా చక్రపాణిరెడ్డి పదవి కావాలంటే రూ.12 లక్షలు డిమాండ్ చేశారని, గత్యంతరం లేక రూ.12 లక్షలు ఇచ్చామన్నారు. ఈ సమావేశంలో జిల్లా టీడీపీ అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై ఇన్నోవా వాహనం బోల్తా

శిరివెళ్ల: కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిపై గోవిందపల్లె వద్ద ఇన్నోవ వాహనం బోల్తా పడిన ఘటనలో కడప జిల్లా మైదుకూరుకు చెందిన జగన్‌మోహన్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, శంకర్‌రెడ్డి అనే ముగ్గురు వ్యక్తులు తీవ్ర గాయాలపాలయ్యారు. నంద్యాల నుంచి కడప వైపుగా వెళ్తున్న ఇన్నోవా వాహనం గోవిందపల్లె వద్దకు రాగానే వాహనం టైర్ పంక్షర్ కావడంతో వాహనం ఒక్కసారిగా రహదారిపై పల్టీలు కొట్టి పక్కనే ఉన్న గోతిలో పడిపోయింది. ఈ ఘటనలో జగన్ మోహన్‌రెడ్డి తలకు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహన సిబ్బంది ఈఎంటీ రామకృష్ణ, పైలట్ షాషావలి చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. జగన్‌మోహన్‌రెడ్డి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం నిమిత్తం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రమాదం సమాచారం అందుకున్న శిరివెళ్ల ఎస్సై సుధాకర్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను నంద్యాలకు తరలించారు.

జగన్.. నీకంటే వీధి రౌడీలే నయం

- చంద్రబాబును రోడ్డుపై కాల్చి చంపాలని మాట్లాడతావా
- ఆనాడు నీకు మద్దతు ఇచ్చిన మమ్మల్ని ఎంతకు కొన్నావ్
- ముఖ్యమంత్రి కావాలనే పిచ్చి తలకెక్కి మాట్లాడుతున్నావ్
- కాంగ్రెస్ నుంచి వైసీపీలోకి వస్తే రాజీనామా ఎందుకు కోరలేదు
- కుటుంబ రాజకీయ చరిత్రపై లోటస్ పాండ్‌లోనైనా చర్చకు సిద్ధమే
- జగన్ తీరుపై ఘాటుగా స్పందించిన మంత్రి ఆదినారాయణ రెడ్డి

ఆంధ్రజ్యోతి-కర్నూలు: 'తండ్రి వయసున్న ముఖ్యమంత్రి చంద్రబాబును రోడ్డుపై కాల్చి చంపాలని అంటావా.. జగన్ నీకన్నా వీధిరౌడీలే నయం' అంటూ గిడ్డంగులు, మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి ఘాటుగా స్పందించారు. గురువారం కర్నూలు జిల్లా నంద్యాలలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. 'జగన్ విశ్వసనీయత గురించి, కుటుంబ రాజకీయాల గురించి మాట్లాడుతున్నారు.. ఏ కుటుంబానికి రాజకీయ చరిత్ర ఉందో తేల్చుకుందాం. బహిరంగ చర్చకు సిద్ధమా.. ఆ చర్చ లోటస్ పాండ్‌లోనైనా సిద్ధమే. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చనిపోయాక నీవు సీఎం కావాలని 2011లో మద్దతు పలికిన మాకు ఎంత డబ్బు ఇచ్చి కొన్నావో చెప్పాలి. అభివృద్ధి కోసమే పార్టీ మారామే తప్ప పదవుల కోసం కాదు. ముఖ్యమంత్రి కావాలన్న ఆశతో పిచ్చి పట్టినట్లు మాట్లాడుతున్నావు. అభివృద్ధి చేస్తుంటే పదవీ వ్యామోహంలో నీకు కనిపించడం లేదు. నువ్వు గోలీలు ఆడుకునే వయసులో నీ తండ్రి, తాత అరాచకాల చరిత్ర తెలియదా..? నీ చొక్కా.. నిక్కరు విప్పి జనం కొడతారు' అన్నారు. తాము కాంగ్రెస్‌లో గెలిచి వైసీపీలోకి వెళ్తే ఆనాడు ఎందుకు రాజీనామాలు కోరలేదని, అప్పట్లో లేని నైతికత ఇప్పుడు గుర్తుకు వచ్చిందా అని నిలదీశారు. 'వైసీపీలో చేరిన సమయంలో మాకు ఎంత ఇచ్చావో చెప్పాలి. నైతికత గురించి మాట్లాడే నీవు ముందుగా నంద్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ దేశం సులోచనను రాజీనామా చేయించు. ఫరూక్‌కు మూడేళ్ల తరువాత పదవి ఇవ్వడం ముస్లిం మైనార్టీలను గౌరవించడమే. మైనార్టీలకు ఎవరేం చేశారో ప్రజలను తెలుసు. నంద్యాల అభివృద్ధికి, ఎన్నికలకు సంబంధమే లేదు. భూమా నాగిరెడ్డి బతికి ఉండగానే అభివృద్ధికి బీజం పడింది. అభివృద్ధిని చూసి జనం భారీ మెజార్టీతో గెలిపిస్తారు. 1975లో కాంగ్రెస్ నుంచి గెలిచి రెడ్డి కాంగ్రెస్‌లో మంత్రి పదవి తీసుకుని జనతా పార్టీకి మద్దతు ఇచ్చిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని జగన్ ఏమంటారో చెప్పాలి. చెన్నారెడ్డిని సీఎం పదవి నుంచి దింపేందుకు హైదరాబాద్‌లో ఎన్ని హత్యలు చేయించారో తెలియదా?' అన్నారు. డబ్బు పిచ్చి పట్టిన పిసినారి జగన్ అవినీతి గురించి మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లు అవుతుందన్నారు. 'రూ.2లక్షల కోట్లు దోచుకున్న నీవు అవినీతి గురించి మాట్లాడుతూ నీతి వచనాలు చెప్పడం విడ్డూరంగా ఉంది. భూమన కరుణాకర్‌రెడ్డి, బొత్సా సత్యనారాయణ, రోజాతో పాటు వైసీపీకి చెందిన ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు నంద్యాలలో తిష్టవేస్తే.. అధికార పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రచారానికి రాకూడదా. జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబమంతా నంద్యాలలో ప్రచారానికి రావాలి. అప్పుడు ప్రజలు ఎవరికి మద్దతు ఇస్తుందో తేలుతుంది. జగన్ తెలివైనవాడైతే ప్రశాంత్‌కిషోర్‌ను ఎందుకు తెచ్చుకున్నారు? పద్మనాభ స్వామికి ఉన్నంతగా జగన్‌కు అక్రమ ఆస్తుల కేసులు ఉన్నాయి. ఆ కేసుల్లో కూరుకుపోయి పిచ్చిపట్టి మాట్లాడుతున్నారు. జగన్ జగత్‌కంత్రీ' అని విమర్శించారు.

నామాల పురుగు నమిలేస్తోంది


ఆకులకు సోకిన నామాల పురుగు
వాడుముఖం పట్టిన ఆముదం




అరచేతిలో నామాల పురుగు

- ఆముదం పంటకు చీడపీడలు
- మందు పిచికారి చేసినా ఫలితం శూన్యం
- ఇప్పటికే వర్షాభావంతో పంటకు నష్టం
- గ్రామాల్లో కనిపించని వ్యవసాయ అధికారులు

ఎమ్మిగనూరు/ఆదోని: తీవ్ర వర్షాభావం కారణంగా ప్రధాన పంటలు దెబ్బతిన్నాయి. విత్తనం వేసిన తరువాత నెలన్నర పాటు వర్షాలు కురవలేదు. దీంతో చాలామంది ఖరీఫ్ విత్తనం వేసుకోలేకపోయారు. వేరుశనగ, పత్తికి అదను దాటింది. ప్రత్యామ్నాయ పంటల సాగుకు ఇప్పుడిప్పుడే అడుగులు పడుతున్నాయి. ఆముదం సాగుతో ఊరట చెందుదామని భావిస్తే దాన్నీ నామాల పురుగు నమిలేస్తోంది. దీంతో ఆముదం రైతుకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. ఆముదం పంటకు నామాల పురుగు, రబ్బరు పురుగు, దాసరి పురుగు వంటివి ఆశించి పంటను సర్వనాశనం చేస్తున్నాయి. పురుగు మందులు పిచికారి చేసినా ఆశించిన స్థాయిలో ఫలితం కనిపించడం లేదు. సబ్ డివిజన్‌లో సాధారణ సాగు 65,672 హెక్టార్లు కాగా ఇందులో 50,222 హెక్టార్లలలో వివిధ రకాల పంటలు సాగయ్యాయి. జిల్లావ్యాప్తంగా దాదాపు 15 వేల హెక్టార్లకు పైగా ఆముదం పంటను రైతులు సాగు చేశారు. ఎమ్మిగనూరు వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో 1343 హెక్టార్లలలో రైతులు ఆముదం సాగు చేశారు. ఇందులో సగం విస్తీర్ణంలో పంటకు నామాల పురుగు సోకింది. ఆకులను నమిలి ఈనెలను మాత్రమే మిగులుస్తున్నాయి.

ఎమ్మిగనూరు డివిజన్ పరిధిలో (హెక్టార్లలో)

మండలం	సాధారణ సాగు	విస్తీర్ణం
ఎమ్మిగనూరు	1218	420
నందవరం	395	20
మంత్రాలయం	574	28
గోనెగండ్ల	2458	895



15వేల హెక్టార్లకు పైగా సాగు..

ఈ ఏడాది ఖరీఫ్‌లో జిల్లాలో 15 వేల హెక్టార్లకు పైగానే రైతులు ఆముదం సాగు చేశారు. వర్షాభావ పరిస్థితులతో పంట ఎండిపోతోంది. మరోవైపు చీడపీడలు ఆశిస్తున్నాయి. వీటిని నివారిందుందుకు రైతులు ఇప్పటికే రెండు, మూడు సార్లు వేల రూపాయలు వెచ్చించి పురుగుల మందులను పిచికారి చేశారు. అయినప్పటికీ వాటి నివారణ ఏ మాత్రం కనిపించడం లేదు. దీంతో ఈ ఏడాది కూడా ఆముదం రైతుకు నష్టాలు తప్పేటట్లు కనిపించడం లేదు. ఆదోని, ఆలూరు సబ్ డివిజన్‌లో 300 ఎకరాల్లో ఆముదం పంటను రైతులు సాగు చేశారు. వర్షం లేక ఇప్పటికే పంట దెబ్బతింది. ఈ సమయంలో పచ్చపురుగు, దోమ సోకడంతో మిగిలిన పంట నాశనమౌతోంది. పెట్టుబడి కూడా దక్కేలా లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఎర్ర నేలల్లో వేసిన ఆముదం పంట పూర్తిగా ఎండిపోయింది. నల్లరేగడిలో కొంత మెరుగ్గా ఉందని రైతులు అంటున్నారు.



సకాలంలో గుర్తిస్తే నివారణ సులభం
ఆముదం పంట మొలకెత్తిన తరువాత 50 రోజుల వ్యవధిలో నామాల పురుగు, రబ్బరు పురుగు, దాసరి పురుగులు ఆశించే అవకాశాలు ఉన్నాయి. సకాలంలో గుర్తిస్తే పంటను రక్షించుకోవచ్చు.
- నరసింహుడు, కేవీకే వ్యవసాయ శాస్త్రవేత్త

నివారణకు తీసుకోవాల్సిన చర్యలు

- వేపనూనె, తయోడికార్బ్ ఒక లీటరు నీటిలో 1.5 గ్రాములు కలిపి పైరుపై పిచికారి చేయాలి. ఎకరాకు మూడు నుంచి ఐదు ట్యాంకుల మందును పిచికారి చేయాలి.
- పురుగు తీవ్రత ఎక్కువగా ఉంటే ప్రోక్లైమ్ 1.5 ఎంఎల్ ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి. ఎకరాకు మూడు నుంచి ఐదు ట్యాంకుల మందును పిచికారి చేయాలి.
- కాయ తొలుచు పురుగు నివారణకు ప్రోఫినోపాస్ ఒక లీటరు నీటికి 2మిల్లీ లీటర్లు కలిపి పిచికారి చేయాలి.
- బూజు తెగులు నివారణకై కార్బన్‌డైజమ్ లీటరు నీటికి 1 గ్రా. కలిపి పైరుపై పిచికారి చేయాలి.

ఎమ్మిగనూరు వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో సాధారణ సాగు 4,645 హెక్టార్లు కాగా ఈ ఏడాది 1,343 హెక్టార్లలలో రైతులు ఆముదం పంటను సాగు చేశారు. సబ్ డివిజన్‌లో అత్యధికంగా గోనెగండ్ల మండలంలో 895 హెక్టార్లలలో, అతి తక్కువ నందవరం మండలంలో 20 హెక్టార్లలో మాత్రమే సాగు చేశారు. గోనెగండ్ల మండలం, ఎమ్మిగనూరు, పెద్దకడుబూరు, కోసిగి మండలాల్లో ఆముదం పంటను నామాల పురుగు అత్యధికంగా ఆశించినట్లు రైతులు పేర్కొంటున్నారు. పురుగుల నివారణకు ఇప్పటికే రెండు నుంచి మూడు పర్యాయాలు పురుగుల మందును పిచికారి చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో ఫలితం కనిపించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక వ్యవసాయాధికారులు గ్రామాల్లో కనిపించడం లేదు.



రైతులను ప్రభుత్వం అదుకోవాలి..
ఏడెకరాల్లో ఆముదం సాగు చేశాను. సకాలంలో వర్షాలు కురియకపోవడంతో పంట పెరుగుదల నిలిచిపోయింది. దీనికి తోడు పచ్చ పురుగు సోకింది. ఆకులన్నీ రాలిపోయాయి. ఈనెలు మాత్ర మిగిలాయి. ప్రభుత్వం అదుకోవాలి. **- కనకన్న, రైతు, ఐరన్‌బండ**



పెట్టుబడులకు అప్పులు చేశాం
వర్షాలు లేక ఇప్పటికే పంటలు ఎండిపోతున్నాయి. ఇవిచాలదన్నట్లు ఆముదం పంటకు పురుగులు సోకి నష్టాన్ని కలిగిస్తున్నాయి. ఇప్పుడు పెట్టిన పెట్టుబడులకే అప్పులు చేశాం. పురుగుల నివారణ కోసం మందులను కొనలేక పోతున్నాం. **- ఈరన్న, రైతు కోసిగి**



దిక్కుతోచని పరిస్థితి
ఐదెకరాలను కౌలుకు తీసుకోని ఆముదం పంటను సాగు చేశాం. ఇప్పటికే రూ.52 వేలు పెట్టుబడి పెట్టా. పురుగుల నివారణ కోసం మూడుసార్లు మందు పిచికారి చేశాను. అయిన ఫలితం లేదు. ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితి.
- ఇస్మాయిల్, కౌలు రైతు, పెద్దకడుబూరు



రూ.35 వేలు ఖర్చయింది..
మూడున్నర ఎకరాల్లో ఆముదం పంటను సాగు చేశాను. ఇప్పటి వరకు విత్తనాలు, పిచికారి మందులకు రూ.35 వేల వరకు ఖర్చు చేశాను. పంట విత్తినప్పటి నుంచి వర్షం లేకపోవడంతో ఎదుగుదల లేక ఎర్రబారిపోయింది. దీన్ని సైతం పురుగులు ఆశిస్తున్నాయి. దీంతో పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. వర్షం కురిస్తే కొంత మేలు జరుగుతుంది. **-నాగరాజు, రైతు, ఆలూరు**

మూడుసార్లు పురుగు మందును పిచికారి చేశా..
ఆముదం పైరుకు ఆశించిన పురుగు నివారణ కోసం ఇప్పటికి మూడుసార్లు రూ. 2వేలు వెచ్చించి పురుగు మందులను పిచికారి చేశాను. ఆశించిన ఫలితం లేదు.
- లవన్న, రైతు పార్లపల్లి

పత్తికి గులాబీ పురుగు

- గుర్తించిన నంద్యాల శాస్త్రవేత్తలు
- వెంటనే నిర్మూలించాలని సూచనలు


పెద్దపాడులో గులాబీరంగు పురుగు సోకినపత్తిపంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు


గులాబీ పురుగు

కర్నూలు(అగ్రికల్చర్): బీటీ పత్తి సాగు చేసిన రైతులు కష్టాలు ఎదుర్కొంటున్నారు. పత్తికి కాయతొలుచు పురుగు (గులాబీ రంగు పురుగు) సోకినట్లు నంద్యాల వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు రామిరెడ్డి, రామశర్మ నిర్ధారించారు. రైతులు, వ్యవసాయాధికారుల విజ్ఞప్తిపై బుధవారం శాస్త్రవేత్తలు రామిరెడ్డి, రామశర్మ, ఆగ్రానమీ ఏడీఏ ఉమామహేశ్వరరెడ్డి, కర్నులు డివిజన్ ఏడీఏ రమణారెడ్డి డోన్, పత్తికొండ, కల్లూరు ప్రాంతాల్లో పత్తిపొలాలను పరిశీలించారు. కాయతొలుచు పురుగు ప్రాథమిక దశలో ఉన్నట్లు గుర్తించారు. రైతులు అప్రమత్తమై పురుగును నివారిస్తే నష్టం నుంచి బయటపడవ్చని సూచించారు. శాస్త్రవేత్తలు గురువారం ఏడీఏ కార్యాలయంలో సమావేశమై పురుగు నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.

రైతులు తీసుకోవాల్సిన చర్యలు

- ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేయాలి. పురుగు ఏ దశలో ఉందో గుర్తించాలి.
- గులాబీ రంగు కాయతొలుచు పురుగు పైరుపై పెట్టిన గుడ్లను పొదగనీయకుండా నిర్మూలించేందుకు లీటరు నీటికి 5 మి.మీ. వేపనూనెను కలిపి పిచికారీ చేయాలి.
- పత్తి పైరులో కనిపించే గడ్డి పూలను ఏరివేయాలి.
- లింగాకర్షక బుట్టల్లో మూడు రోజుల పాటు 8 రెక్కల పురుగులు ఉంటే లీటరు నీటిలో 2.5 మి.మీ. క్లోరిఫైరిపాస్ లేదా 1.5 గ్రాముల థయోడికార్బ్ లేదా 2 మి.మీ. ప్రొపినోపాస్ మందులను వారం వ్యవధిలో ఒకటి లేదా రెండు పర్యాయాలు పిచికారీ చేయాలి.
- కాయ ఏర్పడే దశకు వచ్చినప్పుడు పొలంలో ఎకరానికి 20 కాయల చొప్పున అక్కడక్కడ తీసి, వాటిని మధ్యకు చీల్చి గులాబీ రంగు పురుగు, లద్దెపురుగు ఉనికిని గమనించాలి.
- పొలంలో 10 శాతం గుడ్డి పూలను లేదా గులాబబీ రంగుకాయ తొలుచు పురుగు నష్టపరిచిన కాయల్ని గమనిస్తే వెంటనే పైన తెలిపిన నివారణ చర్యలు చేపట్టాలి.

ఉన్నట్టా..? లేనట్టా..?

- తెలుగు మీడియంపై గందరగోళం
- మున్సిపల్ పాఠశాలల్లో అందని పుస్తకాలు
- అయోమయంలో ఉపాధ్యాయులు
- బడిమానేస్తామంటున్న విద్యార్థులు
- పురపాలక పాఠశాలల్లో అయోమయం

కర్నూలు(ఎడ్యుకేషన్)/ఆదోని(అగ్రికల్చర్): మున్సిపల్ పాఠశాలల విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఇంగ్లీషు మీడియంలో చేరాలా..? తెలుగు మీడియంలో కొనసాగాలా అన్న సందిగ్ధత వారిని వేధిస్తోంది. 2017 జూన్ నుంచి మున్సిపల్ పాఠశాలలలో ఒకటి నుంచి 9వ తరగతి వరకు ఇంగ్లీషు మీడియం అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.నెం.14 విడుదల చేసింది. ఈ ఏడాది 10వ తరగతి విద్యార్థులకు ఇంగ్లీషు మీడియం నుంచి మినహాయింపు ఇచ్చింది. ప్రభుత్వం ఉత్తర్వుల ఆదేశాల మేరకు 9వ తరగతి వరకు ఇంగ్లీషు మీడియాన్ని అమలు చేస్తున్నారు. దీంతో పాటు తెలుగు మీడియం కూడా కొనసాగుతోంది. అయితే తెలుగు మీడియం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయలేదు. తెలుగు మీడియం ఉందా..? లేదా..? కూడా మున్సిపల్ అధికారులు తేల్చటంలేదు. దీంతో ఉపాధ్యాయులు సైతం అయోమయంలో పడ్డారు. జిల్లాలో మొత్తం 140 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, మున్సిపల్ పాఠశాలలు ఉన్నాయి. 19,458 మంది విద్యార్థులు ఉన్నారు. 113 మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలలో 8,409 మంది, 11 ప్రాథమికోన్నత పాఠశాలలో 2,225 మంది, 16 ఉన్నత పాఠశాలల్లో 8,829 మంది విద్యార్థులు చదువుతున్నారు. జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ పాఠశాలలో అన్ని కేటగిరీలు కలుపుకొని 759 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. విద్యార్థులు 50 శాతానికి పైగా తెలుగు మీడియంలో ఉన్నారు. ప్రస్తుత అయోమయ పరిస్థితులలో ఏ మీడియంలో చదువుకోవాలో అర్థంగాక ఇబ్బంది పడుతున్నారు. అన్ని మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంలోనే బోధన జరిగి తీరాలని మంత్రి నారాయణ ఆదేశించారు. దీనికి వ్యతిరేకంగా ఉపాధ్యాయ సంఘాలు పెద్ద ఎత్తున నిరసన తెలిపాయి. అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. తెలుగు మీడియం విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయకుండా కుంటి సాకులు చెబుతున్న అధికారుల తీరు అనుమానాలకు తావిస్తోంది.





ఇక తెలుగు లెస్సు..

దేశభాషలందు తెలుగులెస్స అని గొప్పగా చెప్పుకుంటాం. కానీ తెలుగు పరిరక్షణకు చర్యలు తీసుకోకపోగా, విద్యాబోధన సైతం పరభాషకు మరలడం ఆందోళన కలిగించే అంశం. భాష మనుగడకు ప్రభుత్వం నుంచే సవాళ్లు ఎదురవుతున్నాయి. తల్లిదండ్రులు బాల్యం నుంచే ఆంగ్ల విద్యపట్ల ఆసక్తి చూపుతున్నారు. ఇందుకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలే ప్రధాన కారణం. తెలుగు మీడియంలో చదివితే ఉద్యోగాలు రావన్న ఆందోళన తల్లిదండ్రుల్లో కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు మాధ్యమంపై ఆసక్తి తగ్గిందని భావించి పుర, నగరపాలక పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టారు. దీంతోపాటు ఇన్నాళ్లూ తెలుగు మాధ్యమాన్నీ కొనసాగించారు. ఈ విద్యా సంవత్సరం నుంచి పూర్తి స్థాయిలో ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ఆదేశించింది. జిల్లాలో పురపాలక పాఠశాలలు పునఃప్రారంభమై 52 రోజులు పైబడినా ఇప్పటికీ తెలుగు మాధ్యమంలో పాఠ్యపుస్తకాలు అందించలేదు. దీంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

ఉపాధ్యాయులకు ఆంగ్ల సామర్థ్యం ఉందా..

చాలా మంది ఉపాధ్యాయులు తెలుగు మీడియంలోనే చదివారు. వారికి ఆంగ్ల మాధ్యమంపై అంత పట్టు లేదు. ఇప్పటికిప్పుడు ఆంగ్లంలో పాఠ్యంశాలను బోధించా లంటే అంత సామర్థ్యం లేదని బాహాటంగానే ఉపాధ్యాయులు చెబుతున్నారు. కనీసం శిక్షణ కూడా ఇవ్వకుండా ఇలా ఉన్నఫళంగా ఆంగ్లంలో పాఠ్యంశాలను బోధించాలని చెప్పడం భావ్యం కాదని అంటున్నారు. 1వ తరగతి నుంచే ఆంగ్ల మాధ్యమాన్ని అంచెలం చెలుగా అమలు చేస్తే ఉపయోగక రంగా ఉంటుందని వారు అంటున్నారు.



తెలుగు మాధ్యమం ఉండాల్సిందే..
ఆంగ్లంతో పాటు తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలి. లేకపోతే చదువు మానేస్తాం. మొదటి నుంచి తెలుగు మీడియంలోనే కొనసాగుతున్నాం. అకస్మాత్తుగా ఆంగ్ల మాధ్యమంలో చదవాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తోంది. తెలుగు మాధ్యమం చదివి ప్రభుత్వ ఉద్యోగాలు పొందినవారు ఉన్నారని తెలుసుకోవాలి **- బసవలింగమ్మ, 8వ తరగతి, నెహ్రూమెమోరియల్ పురపాలక పాఠశాల, ఆదోని**



ఇంగ్లీష్ మీడియంలోకి మారమంటున్నారు..
ఇంగ్లీష్ మీడియంలోకి మారాలని ఉపాధ్యాయులు చెబుతున్నారు. చిన్నప్పటి నుంచి తెలుగు తప్ప ఇంగ్లీష్ అంతగా రాదు. ఇంగ్లీష్ మీడియం తీసుకుంటే పాఠాలు అర్థంగాక ఇబ్బంది పడాల్సి వస్తుంది. అందుకే తెలుగు మీడియంలోనే కొనసాగుతాను. లేనిపక్షంలో ఇంటికే పరిమితం అవుతాం.
- శశికళ, 8వ తరగతి, నెహ్రూమెమోరియల్ పురపాలక పాఠశాల, ఆదోని



డ్రాపౌట్ పెరిగే ప్రమాదం ఉంది..
పురపాలక పాఠశాలలో పేద విద్యార్థులే ఉంటారు. చిన్నప్పటి తెలుగులోనే చదువు కొనసాగిస్తున్నారు. ఇలాంటి సమయంలో ఇంగ్లీష్ మీడియంలో చేరితే ఇబ్బందులు తలెత్తుతాయి. డ్రాపౌట్స్ పెరిగే ప్రమాదం ఉంది.తెలుగు, ఇంగ్లీష్ మీడియం కొనసాగించాలి. తప్పనిసరి అనుకుంటే అంచెలంచెలుగా ప్రవేశపెట్టాలి. **- రమేష్ నాయుడు, తెలుగు ఉపాధ్యాయుడు, ఆర్ఆర్ లేబర్ కాలనీ పురపాలక పాఠశాల, ఆదోని**



ఆదోని మున్సిపాలిటీ పరిధిలో 38 పాఠశాలల్లో 6484 మంది విద్యార్థులు ఉన్నారు. కర్నూలు నగరపాలిక పరిధిలో 65 పాఠశాలల్లో 9446 మంది, నంద్యాల పురపాలక పాఠశాల పరిధిలో 35 పాఠశాలల్లో 4228 విద్యార్థులు చదువుతున్నారు. అన్నిచోట్లా ఇంగ్లీష్ మీడియం పుస్తకాలు మాత్రమే అందించారు. తెలుగు మీడియం విద్యార్థులకు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ పాఠ్యపుస్తకాలు మాత్రమే అందాయి. సైన్స్, గణితం, సాంఘిక శాస్త్రం పుస్తకాలు నేటికీ అందలేదు. గతం నుంచి విద్యార్థులు తమకు నచ్చిన మీడియం తీసుకుం టున్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి పదో తరగతి తప్ప మిగతా అన్ని తరగతులను ఆంగ్ల మాధ్యమంలోనే నిర్వహిం చాలని ఉపాధ్యాయులపై ఒత్తిడి తెస్తున్నారు. ఆంగ్ల మాధ్య మంలోకి మారేలా విద్యార్థులను ఒప్పించాలని పురపాలిక అధికారులు హెచ్ఎంలను ఆదేశించినట్లు తెలిసింది. కానీ విద్యార్థులు తమకు తెలుగు మాధ్యమమే కావాలని పట్టుపడుతున్నారు. ఆంగ్ల మాధ్యమం కావాలని భావించి ఉంటే గతంలోనే అందులో చేరేవాళ్లమని విద్యార్థులు చెబుతున్నారు.

What is Composite Cash Credit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **Legislative and regulatory changes made over the last 18 months had created an enabling and supportive operational environment for ARCs and for takeover of stressed assets by PE firms/special situation funds. In the abbreviation ARC, the letter A stands for what?**
a) Asset (ARC: Asset Reconstruction Company)
b) Art c) Aspect d) Atlas e) Actpr

2. **As per Foreign Exchange Regulations, NRIs may invest in which of the following, in of an Indian company under Foreign Direct Investment (FDI) Scheme, subject to the terms and conditions specified in Schedule 1?**
a) Company Shares
b) Compulsorily Convertible Preference Shares (CCPS)
c) Compulsorily Convertible Debentures (CCDs)
d) Warrants/ partly paid up shares
e) All the above

3. **The Social Security Scheme namely, AamAadmiBimaYojana (AABY) caters to unorganised sector persons under 48 various vocational groups. Who are such persons / workers?**
a) Beedi Workers b) Brick Kiln Workers,
c) Rickshaw Pullers d) Auto Drivers etc.
e) All the above

4. **What are the benefits available to all the RuPay ATM-cum-debit cardholders?**
a) All RuPay ATM-cum-debit cardholders are presently eligible for accidental death and permanent disability insurance cover.
b) RuPay Classic cardholders are eligible for cover of Rs.1 lakh, whereas RuPay Premium cardholders are eligible for cover of Rs.2 lakh.
c) Insurance premium is paid by the National Payments Corporation of India
d) All the above e) None of these

5. **Supervisory Colleges have been setup for which of the following Scheduled Commercial Banks which have sizeable international presence?**
a) State Bank of India, ICICI Bank Ltd.,
b) Bank of India, Bank of Baroda,
c) Axis Bank Ltd.
d) Punjab National Bank
e) All the above six banks

6. **With which bank Long Term Rural Credit Fund (LTRCF), was created with effect from 2014-15, in order to provide long term refinance to Cooperative banks and RRBs to meet the long term inve stment credit lending in agriculture, con tributed out of shortfall in achievement of Priority Sector Lending (PSL) targets by Scheduled Commercial Banks?**
a) NABARD b) NHB c) LIC
d) HDFC e) ICICI

7. **If any bank branch observes Monday as weekly off, that bank branch shall stay open on Monday, July 31, 2017, as it is the last date for payment of crop insurance premium. In order to facilitate collection of insurance premiums on crops. From whom crop insurance premiums are collected?**
a) Farmers b) Tailors c) Traitors
d) Tutors e) Cheaters

8. **The Monetary Policy Committee (MPC) scheduled to meet on August 1 and 2, 2017 for ________ the Monetary Policy Statement for 2017-18.**
a) Third Bi-monthly b) Fourth bi-monthly
c) Fifth bi-monthly d) Sixth bi-monthly
e) None of these

9. **'Bank charges' printed in the bank pass book, would give details about which of the following?**
a) Nature of the charges - fee/commission/fine/ penalty etc.
b) Reasons for the charges, in brief - e.g. return of cheque (number), commission/ fee on draft issued /remittance (draft number), cheque collection charge (number),
c) Charges for issuance of cheque book, SMS alerts, ATM fees, additional cash withdrawals, etc.
d) All the above e) None of these

10. **'Payment to third parties' printed in the bank pass book, should mention which of the following?**
a) Name of the payee
b) Mode - Transfer, clearing, inter-branch, RTGS/ NEFT, cash, cheque (number)
c) Name of the transferee bank, if the payment is made through clearing/inter-branch transaction/ RTGS/NEFT
d) All the above e) None of these

BANK PO/ CLERKS EXAM SPECIAL

11. **When Reserve Bank of India (RBI) introduced the system of Primary Dealers (PDs) in the Government Securities (G-Sec) Market?**
a) 1935 b) 1995 c) 1949 d) 1980 e) 1969

12. **What are the objectives of the Primary Dealers (PD) system?**
a) To strengthen the infrastructure in G-Sec market
b) Development of underwriting and market making capabilities for G-Sec
c) Improve secondary market trading system
d) To make PDs an effective conduit for open market operations (OMO)
e) All the above

13. **At all times, at least how much of the paid-up share capital of the private sector banks shall be held by resident Indians?**
a) 49% b) 26 % c) 15% d) 25% e) 30%

14. **From all sources viz., Foreign Direct Investment, Foreign Institutional Investors, Non Resident Indians, foreign investment shall not exceed how much of paid-up capital of the private sector bank?**
a) 51% b) 74 % c) 26% d) 49% e) None

15. **Banks normally issue shares in which method?**
a) Public Issues [(i)Initial Public Offer (ii)Further Public Offer]
b) Private Placement (Preferential Issue / Qualified Institutional Placement)
c) Rights Issue d) Bonus Issues
e) All the above methods

16. **"A loan on which the interest rate is fixed for the entire tenor of the loan" is called as what?**
a) Fixed rate loan b) Bank rate loan
c) Repo rate loan
d) Reverse repo rate loan e) None of these

17. **What is "Floating rate loan"?**
a) A loan on which interest rate does not remain fixed during the tenor of the loan.
b) It is for a boat c) It is for a ship
d) It is for bus e) None of these

18. **What is "Term loan"?**
a) Loan for one day
b) A loan which is repayable after a specified term period
c) Loan for 6 days d) Loan for 10 days
e) None of these

19. **Interest shall be charged on all advances at which period?**
a) Monthly rests b) Half yearly c) Yearly
d) For 5 years e) None of these

20. **From which date all rupee loans sanctioned and credit limits renewed are priced with reference to the Marginal Cost of Funds based Lending Rate (MCLR) which will be the internal benchmark for such purposes?**
a) w.e.f. April 1, 2016 b) 1.1.2015
c) 2014 d) 2013 e) None of these

21. **The MCLR shall comprise, which of the following?**
a) Marginal cost of funds
b) Negative carry on account of CRR
c) Operating costs d) Tenor premium
e) All the above

22. **What is "Bulk Deposit"?**
a) It means Rupees one crore and above for Scheduled Commercial Banks other than Regional Rural banks
b) Rs. 50 lakhs c) Rs.25 lakhs
d) Rs.10 lakhs e) None of these

23. **What is "Composite Cash Credit?**
a) It is withdrawal
b) It means a type of loan product having a cash credit limit with a fully savings module designed to take care of farmer's interest
c) It is a mortgage d) It is a pledge
e) None of these

24. **What is "Current Account"?**
a) It means a form of non-interest bearing demand deposit where from withdrawals are allowed any number of times depending upon the balance in the account or up to a particular agreed amount. and shall also be deemed to include other deposit accounts which are neither Savings Deposit nor Term Deposit
b) Only for housewives
c) Only for agriculturist
d) Only for teachers e) None of these

25. **What is "Daily product"?**
a) Production of cotton
b) It means the interest applied on the end of day balance
c) Production of milk
d) Production of rice e) None of these

26. **What is "Demand deposit"?**
a) Cash withdrawal
b) It means a deposit received by the bank, which is withdrawable on demand
c) Money payment d) Fixed deposit
e) None of these

27. **What is "Notice deposit"?**
a) Notice period
b) It means term deposit for specific period but withdrawable on giving at least one complete banking day's notice
c) Keys deposit d) Gold deposit
e) None of these

28. **What is "Scheduled commercial Bank"?**
a) Banks other than co-operatives banks included in second schedule of Reserve Bank of India Act, 1934.
b) Banks mentioned in Constitution of India
c) World Bank d) ADB e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

1) a	5) e	9) d	14) b	19) a	24) a	
2) e	6) a	10) d	15) e	20) a	25) b	
3) e	7) a	11) b	16) a	21) e	26) b	
4) d	8) a	12) e	17) a	22) a	27) b	
		13) b	18) b	23) b	28) a	

ఉద్యోగాలు

మిధాని

హైదరాబాద్, కంచన్‌బాగ్‌లోని మిశ్రధాతు నిగమ్ లిమిటెడ్(మిధాని) - మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్/ డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) 2, డిప్యూటీ జనరల్ మేనేజర్/ సీనియర్ మేనేజర్(మెల్ట్ ఆపరేషన్స్) 1, సీనియర్ మేనేజర్/ మేనేజర్/ డిప్యూటీ మేనేజర్(మార్కెటింగ్ - రింగ్ ప్రొడక్ట్స్ 1, డై, టూల్ స్టాక్ 1), డిప్యూటీ జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) 2, సీనియర్ మేనేజర్ (మార్కెటింగ్) 3
వయసు: 45 నుంచి 48 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: అడిషనల్ జనరల్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) పోస్టులకు 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ + ఎంబిఏ లేదా స్పెషలైజేషన్(మెటీరియల్స్ మేనేజ్‌మెంట్/ ప్రొడక్షన్ మేనేజ్‌మెంట్/ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్/ సప్లయ్ చెయిన్ మేనేజ్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి. పదిహేడేళ్ల అనుభవం ఉండాలి. డిప్యూటీ జనరల్ మేనేజర్ పోస్టులకు డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు పదమూడేళ్ల అనుభవం ఉండాలి. మిగిలిన పోస్టులన్నింటికీ సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ + నిర్దేశించిన మేర అనుభవం ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16
వెబ్‌సైట్: www.midhani.com

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఎన్‌పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 120
కర్ణాటకలోని ఖాళీలు: 80
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్స్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
గుజరాత్‌లోని ఖాళీలు: 40
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 9, టర్నర్ 3, ఎలక్ట్రీషియన్ 9, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 2, పాసా 9, వెల్డర్ 2, మెషినిస్ట్ 3
అర్హత: పదోతరగతి/ పన్నెండో తరగతి ఉత్తీర్ణతతోపాటు సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులు ముందుగా www.apprenticeship.gov.in వెబ్‌సైట్లో రిజిస్టర్ చేసుకోవాలి. ఆ తరవాత ఎన్‌పిసిఐఎల్ వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: గుజరాత్ పోస్టులకు ఆగస్టు 16, కర్ణాటక పోస్టులకు ఆగస్టు 24
కర్ణాటక చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kaiga Site, Via Karwar, Po- Kaiga, Uttara Kannada - 581400, Karnataka
గుజరాత్ చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kakrapar Gujarat Site, PO - Anumala, Via -Vyara Dt, Tapi - 394651, Gujarat
వెబ్‌సైట్: www.npcil.nic.in/Opportunities

ఎన్‌హెచ్‌డిసిఎల్

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్‌ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 8 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com

సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?

1. ఉప్పులో కరిగి ఉన్న మలినాలను తొలగించడానికి ఉపయోగపడేది?
ఎ) $CaCO_3$ బి) NaOH
సి) $Ca(OH)_2$ డి) $2nCO_3$

2. పరిశుద్ధమైన ఉప్పును పొందడానికి ఉప్పు ద్రావణంలోకి ఏ వాయువును పంపుతారు?
ఎ) Cl_2 బి) H_2 సి) HCl డి) N_2

3. బ్రైన్ ద్రావణం అంటే ....
ఎ) HCl ద్రావణం బి) క్లోరిన్ జలం
సి) బ్లీచింగ్ పౌడర్ డి) Nacl జల ద్రావణం

4. దూది, కాగితం, సిల్కు మొదలైన వాటిని విరంజనం చేయడానికి ఉపయోగించేది?
ఎ) SO_2 బి) Cl_2 సి) $CaOCl_2$ డి) $COCl_2$

5. టియర్ గ్యాస్ రసాయన ఫార్ములా?
ఎ) $COCl_2$ బి) $CHCl_3$ సి) $CaOCl_2$ డి) Cl_3CCNO_2

6. పాస్‌జీన్ రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కార్బోనైల్ క్లోరైడ్
సి) కార్బన్ మోనాక్సైడ్ డి) ఏదీకాదు

7. తడిసిన రంగు పూలను క్లోరిన్ జాడీలో వేస్తే పూలు రంగును కోల్పోతాయి. దానికి కారణం? క్లోరిన్ ఏవిధంగా పనిచేస్తుంది?
ఎ) క్షయకరిణి బి) విరంజనకారి
సి) ఉత్ప్రేరకం డి) ఏదీకాదు

8. ఆకుపచ్చ రంగు గల వాయువు?
ఎ) ఫ్లోరిన్ బి) క్లోరిన్ సి) బ్రోమిన్ డి) అయోడిన్

9. ఎముకల్లో ఉండేది?
ఎ) కాల్షియం పాస్ఫేట్ బి) కాల్షియం పాస్ఫైట్
సి) కాల్షియం హైడ్రాక్సైడ్
డి) కాల్షియం హైపో క్లోరేట్

10. పాస్ఫారికామ్లాన్ని దేనితో కలిపి మట్టి పాత్రలో స్వేదనం చెందిస్తే పాస్ఫరస్ లభిస్తుంది?
ఎ) O_2 బి) C సి) H_2 డి) సల్ఫర్

11. పాస్ఫరస్ ఏ వాసనను కలిగి ఉంటుంది?
ఎ) కుళ్లిన కోడిగుడ్డు బి) హాలైన
సి) వెల్లుల్లి డి) అమ్మోనియం

12. ఆకాశంలో మెరుపులు ఏర్పడినప్పుడు వాతావరణంలో విడుదలయ్యే వాయువు?
ఎ) O_2 బి) CO_2 సి) N_2O డి) NO

13. గాలిలో నైట్రోజన్ భారశాతం, ఘన పరిమాణాత్మకత శాతాలు?
ఎ) 3/4, 4/5 బి) 1/5, 1/3
సి) 3/2, 4/3 డి) 1/2, 1/3

14. నైట్రోజన్ ఘనీభవన స్థానం?
ఎ) -210.5°C బి) -33°C
సి) 0°C డి) -330°C

15. జింక్, సల్ఫర్‌లను చీకటిలో నెమ్మదిగా వేడి చేసినప్పుడు ఏ రంగు మంట ఇస్తుంది?
ఎ) పసుపు బి) ఆరెంజ్
సి) ఆకుపచ్చ డి) బంగారు రంగు

16. సల్ఫర్ డై ఆక్సైడ్ గాలి కంటే ఎన్ని రెట్లు బరువైనది?
ఎ) 2 1/2 బి) 1 1/2 సి) 1 డి) 2

17. పెట్రోల్ హైడ్రోజనీకరణ ప్రక్రియను కనుగొన్న శాస్త్రవేత్త?
ఎ) హేబర్ బి) బెర్జిలియస్
సి) కావెండిష్ డి) డాల్టన్

18. ప్రయోగశాలలో సులువుగా ఆక్సిజన్ తయారు చేయడానికి వాడే రసాయనం?
ఎ) KCl బి) KNO_3 సి) $Kmno_4$ డి) $K_2Cr_2O_7$

19. సోడియం లోహాన్ని ఆక్సిజన్‌తో మండిస్తే ఏర్పడే జ్వాల వర్ణం?
ఎ) ఎరుపు బి) ఆకుపచ్చ సి) నీలం డి) బంగారం

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

20. జుట్టును విరంజనం చేయడానికి వాడే ద్రవం?
ఎ) $Kmno_4$ బి) H_2O సి) H_2O_2 డి) D_2O

21. ఉప్పునీటి ద్రావణాన్ని ఏమని అంటారు?
ఎ) బ్రైన్ ద్రావణం బి) కఠిన జలం
సి) భారజలం డి) ఏదీకాదు

22. నీటిని విద్యుత్ విశ్లేషణం చేస్తే వెలువడే ఆక్సిజన్, హైడ్రోజన్ వాయువుల ఘన పరిమాణాల నిష్పత్తి?
ఎ) 1:2 బి) 1:3 సి) 1:1 డి) 2:3

23. కాస్టిక్ సోడా అంటే?
ఎ) సోడియం కార్బోనేట్ బి) సోడియం బైకార్బోనేట్
సి) సోడియం హైడ్రాక్సైడ్ డి) సోడియం క్లోరైడ్

24. లెడ్ పెన్సిల్‌లో ఉండే నల్లని భాగం?
ఎ) లెడ్ బి) గ్రాఫైట్ సి) సీసం డి) జింక్

25. కింది వాటిలో ద్రవరూపంలో ఉండే లోహం?
ఎ) వెండి బి) బంగారం సి) ప్లాటినం డి) పాదరసం

26. కింది వాటిలో వాయువు కానిది?
ఎ) CO_2 బి) SO_2 సి) O_2 డి) Br_2

27. ఉప్పు, కర్పూరంల మిశ్రమాన్ని ఏ పద్ధతి ద్వారా వేరు చేస్తారు?
ఎ) బాష్పీభవనం బి) ద్రవీభవనం
సి) ఉత్పతనం డి) సంఘననం

28. ఘన పరిమాణాత్మకంగా గాలిలో ఎంత ఆక్సిజన్ ఉంటుంది?
ఎ) ఒకటో వంతు బి) రెండో వంతు
సి) ఐదో వంతు డి) నాలుగో వంతు

29. దుక్క ఇనుము లేదా పోత ఇనుములో కార్బన్ శాతం ఎంత?
ఎ) 3.4% బి) 2.0% సి) 8.0% డి) 1.2%

30. పొటాషియం లాటిన్ పేరు?
ఎ) నేట్రియం బి) కాలియం
సి) భాస్వరం డి) గంధకం

31. రుణ ధృవ కిరణాలను కనిపెట్టింది?
ఎ) జె.జె.థామ్సన్ బి) న్యూటన్
సి) జె.చాడ్విక్ డి) సోమర్‌ఫీల్డ్

32. అత్యధికంగా చొచ్చుకొని పోయే కిరణాలు?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) ఏదీకాదు

33. ఆహార పదార్థాలను నిల్వ చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) ఎసిటికామ్లం బి) సిట్రికామ్లం
సి) బోరికామ్లం డి) బెంజోయికామ్లం

34. కింది వాటిలో అత్యంత చల్లబరిచిన పదార్థం?
ఎ) పాదరసం బి) ఐస్‌క్రీం సి) టెఫ్లాన్ డి) గ్లాస్

35. సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?
ఎ) సున్నపురాయి బి) కాల్షియం
సి) మెగ్నీషియం డి) అల్యూమినియం

36. మరకతం సాధారణ రంగు?
ఎ) పసుపుపచ్చ బి) ముదురు ఆకుపచ్చ
సి) ప్రష్యన్ నీలం డి) ఊదా రంగు

37. రేడియోథెరపీ పద్ధతిలో కోబాల్ట్-60 ఏ కిరణాలను విడుదల చేస్తుంది?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) X - కిరణాలు

38. తెల్ల స్పిరిట్ రసాయన నామం?
ఎ) పెట్రోలియం హైడ్రోకార్బన్‌ల మిశ్రమం
బి) శుద్ధపరచిన ఈథనాల్
సి) సంపూర్ణ ఈథైల్ ఆల్కహాల్
డి) డినేచర్డ్ ఆల్కహాల్

39. భారతదేశంలో ఏ రాష్ట్రం నికోటిన్, పొగాకు కలిగి ఉన్న పదార్థాలను పూర్తిగా నిషేధించింది?
ఎ) హర్యానా బి) ఉత్తరప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్

40. చల్లని నీటితో తీవ్రంగా ప్రతి చర్య జరిపే లోహం ?
ఎ) కాల్షియం బి) సోడియం
సి) మెగ్నీషియం డి) పొటాషియం

41. మానవ మూత్రపిండాల్లోని రాళ్లలో కనిపించే ప్రధానమైన రసాయన సమ్మేళనం?
ఎ) యూరికామ్లం బి) కాల్షియం ఆక్సలేట్
సి) కాల్షియం ఆక్సైడ్ డి) కాల్షియం క్లోరైడ్

42. జాతీయ పోషకాహార సంస్థ ఎక్కడుంది?
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) హైదరాబాద్ డి) ఢిల్లీ

43. అంటుకోని వంటపాత్రలను దేనితో పూత పూస్తారు?
ఎ) సిలికాన్ బి) పి.వి.సి సి) గ్రాఫైట్ డి) టెఫ్లాన్

44. కింది వాటిలో సులభంగా లభించని లోహం?
ఎ) రేడియం బి) వెండి సి) స్టానియం డి) పాదరసం

45. సున్నపు నీరు రసాయనిక పేరు?
ఎ) కాల్షియం సల్ఫేట్ బి) కాల్షియం హైడ్రాక్సైడ్
సి) కాల్షియం కార్బోనేట్ డి) కాల్షియం ఆక్సైడ్

46. వేసవి ద్రవం అని ఏ మూలకానికి పేరు?
ఎ) గాలియం బి) థాలియం
సి) రేడియం డి) పోలోనియం

47. పెట్రోల్‌కు ప్రతి విస్ఫోటనకారిగా కలిపే పదార్థం?
ఎ) కార్బన్ మోనాక్సైడ్ బి) టెట్రా ఈథైల్‌లెడ్
సి) ఆల్కహాల్ డి) ఏదీకాదు

48. ఎల్‌పిజి లీకేజిని గుర్తించడానికి కలిపే పదార్థం?
ఎ) మిథైల్ లెడ్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథైల్ మెర్కప్టాన్ డి) క్లోరాల్ హైడ్రేట్

49. కింది వాటిలో అత్యధిక కఠినమైన లోహం?
ఎ) టంగ్‌స్టన్ బి) వెండి సి) ఇత్తడి డి) ఉక్కు

సమాధానాలు

1) సి	8) బి	15) సి	24) బి	33) డి	42) సి
2) బి	9) ఎ	16) ఎ	25) డి	34) డి	43) డి
3) డి	10) బి	17) బి	26) డి	35) డి	44) ఎ
4) సి	11) సి	18) సి	27) సి	36) బి	45) బి
5) డి	12) డి	19) డి	28) సి	37) సి	46) ఎ
6) బి	13) ఎ	20) సి	29) ఎ	38) ఎ	47) బి
7) బి	14) ఎ	21) ఎ	30) బి	39) ఎ	48) సి
		22) సి	31) ఎ	40) బి	49) ఎ
		23) సి	32) సి	41) బి	

ఉద్యోగాలు

టిఎంఆర్‌బి

తమిళనాడు మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్- తాత్కాలిక ప్రాతిపదికన కింది విభాగాల్లో **అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 106
విభాగం: హోమియోపతి **ఖాళీలు:** 4
అర్హత: ఆగస్టు 2 నాటికి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా (ఎఫ్.ఎఫ్/ ఎంఎఫ్/ డిఎఫ్ - హోమియోపతి) లేదా వెస్ట్ బెంగాల్‌లోని ప్రముఖ సంస్థల నుంచి డిప్లొమా లేదా హైదరాబాద్‌లోని బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ వారి డిప్లొమా ఇన్ ఇంటిగ్రేటెడ్ మెడిసిన్(హోమియోపతి) లేదా డిగ్రీ + డిప్లొమా లైసెన్స్ సర్టిఫికెట్ (ఆంధ్రా బోర్డ్ ఫర్ ఆయుర్వేద అండ్ హోమియోపతి, హైదరాబాద్ తదితర సంస్థల నుంచి) లేదా డిప్లొమా(హోమియోపతి మెడిసిన్ అండ్ సర్జరీ) లేదా బీహెచ్ఎంఎస్/ ఎంబిఎస్ తదితర కోర్సులు పూర్తిచేసి ఉండాలి.
విభాగం: ఆయుర్వేద **ఖాళీలు:** 1
అర్హత:హెచ్‌పిఐఎం(ఆయుర్వేద)/జిసిఐఎం (ఆయుర్వేద) / ఎల్ఐఎం/ బిఏఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.
విభాగం: సిద్ధ **ఖాళీలు:** 101
అర్హత: (హెచ్‌పిఐఎం/ జిసిఐఎం/ ఎండి/ బిఐఎం/ ఎల్ఐఎం)(సిద్ధ) లేదా బిఎస్ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.
వయసు: 35 ఏళ్లలోపుండాలి
ఎంపిక: అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్ ద్వారా
అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్: అక్టోబరు 8న
పరీక్ష కేంద్రం: చెన్నై **పరీక్ష ఫీజు:** రూ.750
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
ఆఫ్‌లైన్ ఫీ పేమెంట్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24
వెబ్‌సైట్: www.mrb.tn.gov.in

మద్రాస్ ఫెర్టిలైజర్స్

మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ & డిప్లొమా అప్రెంటిస్‌ల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 89
గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ అప్రెంటిసెస్‌లు
ఖాళీలు: 6
విభాగాలు - ఖాళీలు: కెమికల్ ఇంజనీరింగ్ 5, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ 1 **స్టయిపెండ్:** నెలకు రూ.10,000
అర్హత: బిఇ/ బిటెక్(కెమికల్/ ఎలక్ట్రికల్& ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
టెక్నీషియన్(డిప్లొమా) అప్రెంటీసెస్ ఖాళీలు: 45
విభాగాలు - ఖాళీలు: కెమికల్ 13, మెకానికల్ 20, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ 5, సివిల్ 2, ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఇంజనీరింగ్ 5
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా(కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ సివిల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్& కంట్రోల్ ఇంజనీరింగ్) పూర్తిచేసి ఉండాలి.
డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్ అప్రెంటిసెస్
ఖాళీలు: 18
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్
ట్రేడ్ అప్రెంటిస్‌లు **ఖాళీలు:** 20
ట్రేడ్స్ - ఖాళీలు: ఫిట్టర్ 6, టర్నర్ 1, వెల్డర్ 1, ఎలక్ట్రీషియన్ 4, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 4, రిఫ్రిజిరేటర్ & ఏసి మెకానిక్ 1, మెకానిక్ మోటార్ వెహికిల్ 1, మెకానికల్ డీజిల్ 1, డ్రాఫ్ట్‌మన్ మెకానిక్ 1
అర్హత: సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.8630 (డీజిల్ మెకానిక్ ట్రేడ్‌కు మొదటి ఏడాది రూ.7,666) **ట్రైనింగ్:** ఏడాది
అభ్యర్థులు తప్పనిసరిగా www.mhrdnats.gov.in వెబ్‌సైట్లో రిజిస్టరై ఉండాలి. డిగ్రీ/ డిప్లొమా పూర్తిచేసి మూడేళ్లు నిండకూడదు
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 9
దరఖాస్తు హార్డ్ కాపీ పంపాల్సిన చిరునామా: The General Manager - P&A, Madras Fertilizers Limited, Post Bag No - 2, Manali, Chennai- 600068
వెబ్‌సైట్: www.madrasfert.nic.in

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: విఎల్ఎస్ఐ& ఎంబెడెడ్ హార్డ్‌వేర్ డిజైన్, ఎలక్ట్రానిక్ సిస్టం డిజైన్ అండ్ మ్యాన్యుఫ్యాక్చరింగ్
కోర్సు వ్యవధి: 24 వారాలు
అర్హత: బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ
కోర్సు ప్రారంభం: ఆగస్టు 21
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

ఎన్ఎల్ఎస్ఐయు

బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ దూరవిద్యా విభాగం- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్), ఏడాది పీజీ డిప్లొమా(హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ చైల్డ్ రైట్స్ లా / కన్జ్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా & సైబర్ ఫోరెన్సిక్స్)
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nis.ac.in

సిబ్బంది కొరత ఉంది: ఏఈ

చాగలమర్రి: మండలంలోని వివిధ గ్రామాల్లో విద్యుత్ సిబ్బంది కొరత అధికంగా ఉందని ఏఈ మద్దిలేటి తెలిపారు. స్థానిక విద్యుత్ ఉప కేంద్రంలో గురువారం ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణపల్లె, మద్దూరు, ఆవులపల్లె, నేలంపాడు, రాంపల్లె, చిన్నబోదనం, పెద్దబోదనం, తిప్పన పల్లె, మల్లేవేముల, కలుగొట్లపల్లె, చింతలచెరువు, మూడు రాళ్లపల్లె, కేపీ తండా, శెట్టివీడు, గొడిగనూరు గ్రామాల్లో విద్యుత్ సిబ్బంది కొరత ఉందని తెలిపారు. దీంతో విద్యుత్ సక్రమంగా అందించటంలో ఇబ్బందులు పడుతున్నామని ఆయన అన్నారు.

'మరుగుదొడ్లు త్వరగా నిర్మించుకోండి'


లబ్ధిదారులతో మాట్లాడుతున్న అధికారులు

ఉయ్యాలవాడ: ఓడీఎఫ్ గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు త్వరగా నిర్మించుకోవాలని ఈవోపీఆర్డీ పాపారాయుడు సూచించారు. ఓడీఎఫ్ గ్రామమైన సుద్దమల్లను ఆయన గురువారం సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు. గ్రామానికి 56 మరుగుదొడ్లు మంజూరయ్యాయని తెలిపారు. ఒక్కొక్క మరుగుదొడ్డి నిర్మాణానికి రూ.15 వేలు చెల్లిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహేష్ కుమార్, గ్రామ కార్యదర్శి రత్నమయ్య, ఎంసీవో రమణారెడ్డి, ఓబులేసు పాల్గొన్నారు.

'పక్కా గృహాలకు జియో ట్యాగింగ్'

చాగలమర్రి: పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రతి ఇంటిని జియోట్యాగ్ చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్లు పంచాయతీ ఈవో వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం చాగలమర్రి గ్రామంలోని ప్రతి ఇంటి వద్దకు వెళ్లి జియోట్యాగ్ చేసి ఇంటి వివరాలను సేకరించారు. ఆయన మాట్లాడుతూ ఇంటిలో మరుగుదొడ్ల వివరాలు, చెట్ల పెంపకం, ఇంటి పొడవు, వెడల్పు వివరాలు, మురుగు కాలువలు ఉన్నాయా? లేవా? అని తెలుసుకొని రికార్డులలో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. సేకరించిన వివరాలతో ఇంటి యజమాని ఆధార్‌కార్డును అనుసంధానం చేయటం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'రూ.90 లక్షలతో 30 చెక్‌డ్యాంలు'

ఉయ్యాలవాడ: మండలంలోని వాటర్ షెడ్ గ్రామాల్లో రూ.90 లక్షలతో 30 చెక్ డ్యాంలను నిర్మించామని వాటర్‌షెడ్ పీవో విజయమోహన్ తెలిపారు. రూపనగుడి గ్రామంలో ఎర్రవాగు వంకపై నిర్మించిన చెక్‌డ్యామ్ పరిమాణానికి బుధవారం కొలతలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూపనగుడి గ్రామంలో ఎర్ర వాగు వంకపై మూడు చెక్‌డ్యాంలు, గోవిందపల్లెలో చిన్నవాగు, పెద్దవాగు వంకలపై 4, మాయలూరు, ఎర్రవాగు వంకపై 6, మన్నెవాగు వంకపై 2, అల్లూరు గొల్లవాగుపై 8, మన్నె వాగుపై 4, తుడుములదిన్నె మునమళ్లమెట్ట వాగుపై 3 చెక్‌డ్యాంలు నిర్మించామని తెలిపారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

కూలి డబ్బులు చెల్లిస్తాం: ఏపీవో

ఉయ్యాలవాడ: ఉపాధి కూలీలకు డబ్బులు చెల్లిస్తామని ఉపాధి ఏపీవో గజేషబాబు తెలిపారు. పంచాయతీ కార్యాలయంలో గురువారం ఉపాధి కూలీల నుంచి అనుమతి పత్రాలు, ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్ కాపీలను సేకరించారు. వీటిని ఎంపీసీఐకి అనుసంధానం చేయటానికి బ్యాంకు అధికారులతో మాట్లాడతామని తెలిపారు. మండలంలో 848 మంది కూలీలకు సంబంధించి రూ.23లక్షల వేతనాలు అందాల్సి ఉందని తెలిపారు. కార్యక్రమంలో కొండయ్య, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

శిరివెళ్లలో..

ఉపాధి పనులు చేసిన అందరి కూలీలందరికీ వేతనాలు అందేలా చూస్తామని ఎంపీడీవో సద్గుణబాయి తెలిపారు. ఉపాధి పనులు చేసి వేతనాలు జమకాని కూలీలకు త్వరితగతిన ఆన్‌లైన్‌లో వేతనాలు చెల్లించేందుకు మహదేవపురం, గుండంపాడు గ్రామాల్లో ఆమె గురువారం పర్యటించారు. గాజులపల్లెలోని బ్యాంకు ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రతినిధులతో కలిసి ఉపాధి వేతనాలు అందని కూలీల వివరాలు, ఆధార్ నంబర్లు, బ్యాంకు అకౌంట్ నంబర్లను సేకరించారు. కార్యక్రమంలో ఉపాధిహామీ పథకం మండల ఇన్‌చార్జీ ఇంజనీర్ కన్నల్లెన్ని సుబ్బన్న, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

'అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించండి'



సీడీపీవో పద్మావతికి వినతి పత్రం

ఆళ్లగడ్డ: ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో పని చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ తాలుకా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆయన సీడీపీవో పద్మావతికి వినతి పత్రం గురువారం అందించారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు 4 నెలల నుంచివేతనాలు అందటం లేదని, కేంద్రాల బాడుగలు, 15 నెలల నుంచి రవాణా చార్జీలు, గ్యాస్ బిల్లులు ఇవ్వని కారణంగా అంగన్‌వాడీ కార్యకర్తలు వడ్డీలకు తెచ్చి కేంద్రాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఖాళీగా ఉన్న సూపర్‌వైజర్, వర్కర్లు, హెల్పర్ల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తల నాయకురాళ్లు వసుంధరదేవి, పెద్దక్క, రాజ్యలక్ష్మి, నాగేంద్రమ్మ, సుభద్ర, సుజాత, తిరుపతమ్మలు పాల్గొన్నారు.

మద్యం తాగుతున్న వ్యక్తులపై కేసు

శిరివెళ్ల: కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిపై వెంకటాపురంలోని ఆంజనేయ స్వామి గుడి సమీపంలో మద్యం తాగుతున్న యోహాన్, చెన్నయ్య, కృష్ణయ్య, మరో ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సుధాకర్‌రెడ్డి గురువారం తెలిపారు. చాగలమర్రి మండలం గొడిగనూరుకు చెందిన వ్యక్తులు బొలేరో వాహనంలో నంద్యాల వైపు ప్రయాణిస్తూ జాతీయ రహదారిపై మద్యం సేవిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. వారిపై కేసునమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

మధ్యాహ్న భోజనం మెనూలో మార్పు

హుసేన్ సాహెబ్, ఎంఈవో



రుద్రవరం: ప్రభుత్వం మధ్యాహ్న భోజనం మెనూ మార్పు చేసిందని ఎంఈవో హుసేన్ సాహెబ్ తెలిపారు. మండలంలో 38 ప్రాథమిక, 8 ప్రాథమికోన్నత, 6 ఉన్నత పాఠశాలల్లో మొత్తం 4,950 మంది విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. ఆగస్టు 1 నుంచి మధ్యాహ్న భోజనం మెనులో మార్పు చేయాలని ఉత్తర్వులు అందాయని తెలిపారు. వారానికి మూడు రోజులు విద్యార్థులకు కోడిగుడ్డు అందజేయాలని తెలిపారు. సోమ, బుధ, శుక్ర వారాల్లో కోడి గుడ్డు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆంధ్రజ్యోతిలో ఇంటర్వ్యూలో ఆయన చెప్పిన మరిన్ని వివరాలు..

ప్ర: మండలంలో ఎన్ని ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి?

జ: 52 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి.

ప్ర: మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేశారా?

జ: చేయలేదు. వారికి సమాచారం అందించాం.

ప్ర: పాఠశాలలకు క్రీడా మైదానాలు లేదు కదా?

జ: మండలంలోని 8 పాఠశాలలకు క్రీడా మైదానం లేదు.

ప్ర: పాఠశాలలకు ప్రహరీ నిర్మాణం చేపట్టలేదు కదా?

జ: మండలంలోని మందలూరు, రుద్రవరం ఉన్నత పాఠశాలకు పాక్షికంగా ప్రహరీ ఉంది. పెద్దకంబలూరు, ఆలమూరు, నరసాపురం పాఠశాలలకు ప్రహరీ లేదు.

ప్ర: మండలంలో అన్ని పాఠశాలలకు మరుగుదొడ్లు సక్రమంగా ఉన్నాయా?

జ: పాఠశాలల్లో మరుగుదొడ్ల సమస్య ఉన్నది వాస్తవమే. పాఠశాలల వారీగా ప్రభుత్వానికి నివేదిక పంపాం.

'వరి నారు 30 రోజుల్లోగా నాటాలి'


సూచనలు ఇస్తున్న వ్యవసాయాధికారి

రుద్రవరం: ఖరీఫ్ సీజన్‌లో నీటి ఆధారిత ప్రాంతాల్లో సాగు చేసిన వరి నారు 25 నుంచి 30 రోజుల్లోపు నాటాలని వ్యవసాయాధికారి ప్రసాదరావు రైతులకు సూచించారు. ఒక ఎకరాలో వరి నాటేందుకు 4 సెంట్లలో పెంచాలని సూచించారు.నారు పెంచేందుకు భూమిని కలియదున్ని సేంద్రియ, పశువుల ఎరువును నారుమడిలో వాడాలని తెలిపారు. సాగునీరు లేక సాగు చేయటానికి వరి నారు ముదురితే అటువంటి రైతులు 30 నుంచి 40 రోజుల్లోపు నాటాలని సూచించారు.

రోడ్డు నాణ్యత పనుల పరిశీలన

చాగలమర్రి: మండలంలోని చిన్నబోదనం, బ్రాహ్మణపల్లె, కలుగొట్లపల్లె, రాంపల్లె గ్రామాల్లో ఉపాధిహామీ నిధులతో చేపట్టిన గ్రావెల్ రోడ్డు పనుల నాణ్యతను డివిజనల్ క్వాలిటీ కంట్రోలర్ అధికారులు గంగాధర్, శివారెడ్డి గురువారం పరిశీలించారు. చిన్నబోదనం గ్రామంలో రూ.9 లక్షలతో చేపట్టిన ఈ రోడ్డు పనులను పరిశీలించారు. బ్రాహ్మణపల్లెలో రూ.2 లక్షలు, కలుగొట్లపల్లెలో రూ.1.50 లక్షలు, రాంపల్లెలో రూ.1.80 లక్షలతో చేపట్టిన గ్రావెల్ రోడ్డు పనులను పరిశీలించి రికార్డులను నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మస్తాన్‌రెడ్డి, టీఏలు రాజు, సలావుద్దీన్, శివప్రసాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు: ఎక్సైజ్ సీఐ


మద్యం దుకాణంలో రికార్డు పరిశీలన

చాగలమర్రి: అధిక ధరలకు మద్యం విక్రయిస్తే చర్యలు తప్పవని ఆళ్లగడ్డ ఎక్సైజ్ సీఐ చంద్రహాస్ హెచ్చరించారు. చాగలమర్రిలోని మద్యం దుకాణాలను గురువారం తనిఖీ చేశారు. సంబంధిత రికార్డులను పరిశీలించారు. మద్యం సీసాల స్టాకును పరిశీలించారు. గ్రామాలలో బెల్టుషాపు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ గురుప్రసాద్, హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ, కానిస్టేబుళ్లు నాగేంద్ర, చెన్నయ్య పాల్గొన్నారు.

'దౌర్జన్యంగా పంట దున్నేశారు'


దున్నేసిన పొలాన్ని చూపుతున్న బాధితులు

చాగలమర్రి: బాల పుల్లారెడ్డి కుటుంబ సభ్యులు తమ కంది పంటను దౌర్జన్యంగా ట్రాక్టర్‌తో గురువారం దున్నేశారని చింతల చెరువు గ్రామానికి చెందిన గుండం పుల్లారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. 25 సంవత్సరాలుగా పంట పొలాన్ని సాగు చేసుకుంటున్నామని, కంది పంట సాగు చేసి 42 రోజులు అయిందని తెలిపారు. పంటను దున్నేస్తుండగా తమ కోడలు అడ్డుపడటంతో నిలిపి వేశారని తెలిపారు. ఎకరా పంట దాకా దున్నేయడంతో రూ.50 వేల దాకా నష్టం వాటిల్లిందని బాధితులు తెలిపారు. పంట పొలంసమస్య కోర్టులో కూడా కొనసాగుతోందని, ఈ విషయం పోలీసులకు తెలియజేశామని తెలిపారు. పంటను నాశనం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

'గ్రామీణులకు మెరుగైన వైద్యం'

ఉయ్యాలవాడ: చంద్రన్న సంచార చికిత్స కేంద్ర నిర్వహణల ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని చంద్రన్న సంచార వైద్యుడు రామకృష్ణారెడ్డి తెలిపారు. ఆర్.జంబులదిన్నె, ఇంజేడు గ్రామాల్లో గురువారం చంద్రన్న సంచార చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ 120 మందికి బీపీ, షుగర్ పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశామని అన్నారు. కార్యక్రమంలో ఫార్మాసిస్టు సంజీవరాయుడు, ఏఎన్ఎం మేరి, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ తవ్వకాలు

- అనుమతులు లేకుండానే మట్టిని తరలిస్తున్న ఓ కాంట్రాక్టరు
- అడ్డుకున్న దేవాదాయ అధికారులు, కోటపాడు గ్రామస్థులు



ఎక్స్‌కవేటర్‌తో మట్టి తవ్వకం


అడ్డుకుంటున్న గ్రామస్థులు

శిరివెళ్ల: మండలంలోని కోటపాడు గ్రామంలో చెన్నకేశవ స్వామి ఆలయానికి చెందిన మాన్యంలోని సర్వే నెంబర్ 375లో 3.76 ఎకరాల భూమిలో మట్టి కోసం అక్రమ తవ్వకాలు చేపట్టారు. 2002లో అప్పటి కలెక్టర్ సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో నీరు-మీరు కార్యక్రమం కింద పై ఈ భూమిలో కుంటను ఏర్పాటు చేసేందుకు గతంలో పనులు చేపట్టారు. కొంత మేర పనులు చేపట్టి మధ్యలో నిలిపి వేయటంతో అప్పటి నుంచి దేవాదాయశాఖ అధికారులు సర్వే నెంబర్ 375లోని 3.76 ఎకరాల భూమిని కుంటగా పరిగణిస్తూ వచ్చారు. నీరు-మీరు పథకానికి భూమిని కేటాయించినప్పటికీ దేవాదాయశాఖకు ఎలాంటి నష్టపరిహారం మంజూరు కాక పోవటంతో సదరు భూమిని దేవాదాయశాఖ అధికారులు తమ ఆధీనంలో ఉంచుకున్నారు. అయితే రోడ్డు పనుల నిమిత్తం ఓ కాంట్రాక్టర్ మట్టిని అక్రమంగా తరలిస్తున్న సమాచారం అందుకున్న దేవాదాయశాఖ కోటపాడు గ్రూపు దేవస్థానాల ఈవో మల్లికార్జున, గ్రామస్థులు గురువారం అక్కడికి చేరుకొని తవ్వకాలను అడ్డుకున్నారు.

అర్చకులకు కేటాయించిన దేవాదాయశాఖ

సర్వే నంబర్ 375లోని 3.69 ఎకరాల భూమిని సాగు చేసుకుంటూ చెన్నకేశవ స్వామి ఆలయానికి సేవలు అందించాలని అప్పటి అర్చకుడు గిరిస్వామికి దేవాదాయశాఖ అనుమతులు ఇచ్చింది. 2002లో నీరు-మీరు పథకంలో భాగంగా పై సర్వే నెంబర్‌లోని భూమికి ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండానే ప్రభుత్వం గతంలో దేవాదాయశాఖ నుంచి తీసుకుంది. అప్పట్లో ఈ విషయాన్ని ఆలయ అర్చకుడు గిరిస్వామి, గ్రామ పెద్దలు, దేవాదాయశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా కొన్నేళ్ల తరువాత మాన్యంలోని సర్వే నెంబర్ 263లో 3.69 ఎకరాల భూమిని సాగు చేసుకునేందుకు దేవాదాయశాఖ అర్చకుడికి అనుమతులు మంజూరు చేసింది. సర్వే నంబర్ 375లోని 3.76 ఎకరాల భూమిని కుంటగా దేవాదాశాఖ రికార్డుల్లోకి ఎక్కించింది.

పోలీసులకు ఫిర్యాదు

ఆలయానికి చెందిన కుంట భూమిలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న విషయాన్ని ఈవో మల్లికార్జున, గ్రామ పెద్దలు శిరివెళ్ల సర్కిల్ సీఐ యుగంధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సీఐ ఆదేశాల మేరకు ఎస్ఐ సుధాకర్‌రెడ్డి కోటపాడు గ్రామానికి చేరుకొని ఆలయ ఈవో, గ్రామస్థులతో సమాచారం సేకరించి ఆలయ భూమిలో జరుగుతున్న అక్రమ తవ్వకాలను నిలిపివేశారు. స్పష్టమైన అనుమతులు లేకుండా ఆలయ భూమిలో మట్టి తరలించేందుకు ప్రయత్నిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ సుధాకర్‌రెడ్డి హెచ్చరించారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటామని సీఐ యుగంధర్‌బాబు తెలిపారు.

అనుమతి లేకుండానే తవ్వకాలు



ఎలాంటి అనుమతులు లేకుండా తవ్వకాలు చేపట్టడంతో విషయాన్ని దేవాదాయశాఖ ఉన్నతాధికారులు, పోలీసుల దృష్టికి తీసుకెళ్లి పనులను అడ్డుకున్నాం. ఆలయాలకు చెందిన భూముల్లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటాం.

-మల్లికార్జున, కోటపాడు గ్రూపు దేవస్థానాల ఈవో

నంద్యాల ఉప ఎన్నికలో పోటీ

- భారత దివ్యాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు నాగేశ్వరరావు


సమావేశంలో మాట్లాడుతున్న నాగేశ్వరరావు

ఆళ్లగడ్డ: దివ్యాంగుల ఆత్మగౌరవం కోసం నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నికలో దివ్యాంగుల అభ్యర్థిని పోటీలో దింపుతున్నామని అఖిల భారత దివ్యాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు నాగేశ్వరరావు గురువారం తెలిపారు. పట్టణంలోని మదర్‌థెరిస్సా అనాథాశ్రమంలో ఏర్పాటు చేసిన దివ్యాంగుల సమావేశంలో మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరిస్తోందని ఆరోపించారు. దివ్యాంగులకు పింఛన్ రూ.5 వేలకు పెంచాలని, రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నికలో పోటీ చేసేందుకు ఈనెల 5వ తేదిన దివ్యాంగుల నాయకుడు, న్యాయవాది ఎ.బాలసుబ్బయ్య నామినేషన్ దాఖలు చేస్తారని చెప్పారు. నామినేషన్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున దివ్యాంగులు నంద్యాలకు తరలి రావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షుడు మల్లికార్జునరావు, నాయకులు మద్దిలేటియాదవ్, నాగేశ్వర్‌రెడ్డి, సంజీవకుమార్‌యాదవ్, బాషా, ఓబులేసు, షరీఫ్, యాకోబు, సలొమెన్ పాల్గొన్నారు.

7న ఆలయం మూసివేత: ఈవో

శిరివెళ్ల: చంద్రగ్రహణం సందర్భంగా ఈనెల 7న మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సర్వలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని మూసివేయనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి జనార్దన, అర్చకులు రంగనాయకులుస్వామి, పవన్‌కుమార్‌శర్మ గురువారం తెలిపారు. పౌర్ణమిని పురస్కరించుకొని ఈనెల 7వ తేదీన ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీదేవి, భూదేవి సమేత నారసింహుడి ఉత్సవమూర్తులకు కల్యాణం, సుదర్శన హోమం, పూర్ణాహుతి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కల్యాణం అనంతరం మధ్యాహ్నం నుంచి ఆలయాన్ని మూసివేసి 8వ తేది మంగళవారం వేకువ జామున సంప్రోక్షణ నిర్వహిస్తామని వారు తెలిపారు. స్వామివారికి అభిషేకం, ఆకుపూజ, కుంకుమార్చన నిర్వహించి భక్తులకు దర్శనం కల్పిస్తామని ఈవో తెలిపారు.

గంగమ్మ ఆలయంలో చోరీ

శిరివెళ్ల: మండలంలోని గంగవరం గ్రామంలో గంగమ్మ ఆలయంలో చోరీ జరిగినట్లు గ్రామస్థులు గురువారం తెలిపారు. ఇటీవలే గ్రామంలో గంగమ్మ నూతన ఆలయాన్ని నిర్మించి ఘనంగా ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి చెందిన బంగారు వస్తువులు చోరీకి గురైనట్లు గుర్తించారు. అనుమానస్పద వ్యక్తిని అదుపులోకి తీసుకొని పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం.

నేడు సామూహిక వరలక్ష్మి వ్రతం

శిరివెళ్ల: శ్రావణమాసంలోని శుక్రవారం పురస్కరించుకొని కోటపాడులోని చెన్నకేశవ, వీరభద్రస్వామి ఆలయంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహిస్తున్నట్లు ఆలయాల ఛైర్మన్‌లు వంకదార అనూరాధ, రామిరెడ్డి గారి అనంతమ్మ, ఆలయ అర్చకులు శ్రీనివాసులు స్వామి, శివప్రసాదు శర్మ గురువారం తెలిపారు. గ్రామంలోని మహిళలు వరలక్ష్మి వ్రతం వేడుకల్లో పాల్గొనాలని వారు కోరారు. అలాగే సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీరారెడ్డిపల్లె, గుంప్రమాన్‌దిన్నె తదితర గ్రామాల్లో మహిళలతో వరలక్ష్మి వ్రతం నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ మండల ధర్మప్రచారక్ నాగమల్లేశ్వరరెడ్డి తెలిపారు.

మన పట్టణంలో..

సినిమాలు

ప్రతాప్:	గౌతమ్‌నంద
భవాని:	ఫిదా
శ్రీరామ మినీ:	వైశాఖం
ఏవీ:	దువ్వాడ జగన్నాథం
రామలక్ష్మి:	బహుబలి-2

మార్కెట్ ధరలు

కూరగాయలు	కిలో(రూ.లలో)
టమోట	60
వంకాయలు	30
బంగాళాదుంప	25
మట్టికాయలు	40
బీన్స్	50
కాకరకాయలు	40
క్యాలిఫ్లవర్	30
బెండకాయలు	30
క్యారెట్	30
క్యాబేజీ	40
ముల్లంగి	30
బీరకాయలు	40
దొండకాయలు	30
బీట్‌రూట్	40
పచ్చిమిర్చి	60
ఉల్లిగడ్డలు	15
చిక్కుడు కాయలు	60
అల్లం	80

తల్లిపాలు బిడ్డకు శ్రేష్ఠం: సీడీపీవో


పట్టణంలోని పాతబస్టాండ్‌లో మానవహారం

ఆళ్లగడ్డ: తల్లి పాలు బిడ్డకు శ్రేష్ఠమని సీడీపీవో పద్మావతి అన్నారు. తల్లిపాల వారోత్సవాలపై గురువారం అంగన్‌వాడీ కార్యకర్తలతో ఐసీడీఎస్ కార్యాలయం నుంచి పాత బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడ్డారు. తల్లి బిడ్డకు జన్మనిచ్చిన వెంటనే ముర్రుపాలు తాపాలని, ఈ పాలలో రోగ నిరోధకశక్తి విటమిన్లు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సుశీల, విజయ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

'రైతు సంక్షేమ పథకాలను వివరించండి'

ఆళ్లగడ్డ: ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గురించి రైతులకు వివరించాలని రుద్రవరం ఏవో ప్రసాదరావు సూచించారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం మూడు రోజుల పాటు జరిగే ఎంపీఈవోల శిక్షణా కార్యక్రమాన్ని ఏడీఏ వరప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు ఖరీఫ్, రబీ సీజన్‌లలో సాగు చేసే పంటల వివరాలను, దిగుబడులను సాధించేందుకు సూచనలు, సలహాలు, ఇవ్వాల్సిన విధి విధానాలను వివరించారు. వర్షాభావ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల వివరాలను, పొలంబడి, పొలం పిలుస్తోంది వంటి వాటిపై మొదటి రోజు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో శిరివెళ్ల ఏవో అబ్దుల్‌హక్ తదితరులు పాల్గొన్నారు.

నాటు సారా స్వాధీనం.. వ్యక్తి అరెస్టు

చాగలమర్రి: మండలంలోని టోల్‌ప్లాజా సమీపంలో వాహనాలను తనిఖీ చేస్తుండగా ముత్యాలపాడు గ్రామానికి చెందిన పాపాయ్య ద్విచక్రవాహనంలో 11 లీటర్ల నాటుసారా పట్టుబడినట్లు ఎస్ఐ మోహన్‌రెడ్డి గురువారం తెలిపారు. చెక్ పోస్టు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా నాటుసారా పట్టుబడినట్లు ఆయన తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.

మిథునరాశి:(మే21-జూన్21): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్‌ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

విద్యుత్ విజిలెన్స్ ఏడీఈగా కృష్ణమూర్తి

కర్నూలు(రాజ్‌విహార్): విద్యుత్ శాఖలో విజిలెన్స్ ఏడీఈగా సీహెచ్ కృష్ణమూర్తిని నియమించారు. గుంటూరు సర్కిల్ చెరుకుపల్లి సెక్షన్‌లో ఏఈగా పనిచేస్తున్న ఈయనకు ఏడీఈగా పదోన్నతి కల్పించి కర్నూలు విజిలెన్స్ విభాగానికి బదిలీ చేశారు. గురువారం ఆయన బాధ్యతలు చేపట్టారు.

ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

కర్నూలు(ఎడ్యుకేషన్): భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్‌ఎఫ్‌ఐ) జిల్లా నూతన కమిటీని ఎంపిక చేసినట్లు ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షుడు రాము ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 1, 2వ తేదీలో డోన్‌లో జరిగిన జిల్లా ప్లీనరీ సమావేశంలో కొత్త కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బి.నాగరాజు, కార్యదర్శుడిగా ఆనంద్, సహాయ కార్యదర్శులుగా సురేష్, అక్బర్, చిన్నా, ప్రకాశ్, సురేంద్ర, శంకర్, ఉపాధ్యక్షులుగా శివ, రవి, వీరేంద్రతో పాటు మరో 23 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

20 లోపు క్రీడా రుసుం చెల్లించాలి

• ప్రిన్సిపాళ్లు, పీడీల సమావేశంలో నిర్ణయం



సమావేశంలో ప్రసంగిస్తున్న డీవీఈవో సుబ్రహ్మణ్యేశ్వరరావు

కర్నూలు(స్పోర్ట్స్): నగరంలోని టౌన్ మోడల్ జూనియర్ కళాశాలలో జిల్లా స్థాయి ప్రిన్సిపాళ్ల, పీడీల సమావేశం గురువారం జరిగింది. 2017-18 జూనియర్ కళాశాలల వార్షిక క్రీడల షెడ్యూల్ నిర్ణయించారు. ఆర్ఐవో పరమేశ్వరరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి డీవీఈవో టీవీ సుబ్రహ్మణ్యేశ్వరరావు అతిథులుగా హాజరయ్యారు. జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాలలతో పాటు ఎయిడెడ్, ప్రైవేట్, సోషియల్ వెల్ఫేర్ ఆదర్శ మోడల్ కళాశాలలు, ట్రైబల్ కళాశాలలు క్రీడల్లో పాల్గొనాలని వారు సూచించారు.

20లోపు క్రీడా రుసుం చెల్లించాలి

2017-18 జూనియర్ కళాశాలల వార్షిక క్రీడల క్రీడా రుసుము 20వ తేదీలోపు చెల్లించాలని కేడీజేసీఏఏ కార్యదర్శి హర్షవర్ధన్ తెలిపారు.

క్రీడా నిర్వహణ షెడ్యూల్ ఇదే

ప్రిన్సిపాల్, పీడీల సమావేశంలో జిల్లా వార్షిక క్రీడల వేదికలను ఖరారు చేశారు. బాలుర క్రీడలు ఆదోని సైన్స్ అండ్ ఆర్ట్స్ కాలేజీ, బాలికల క్రీడలు కర్నూలు టౌన్ మోడల్ కాలేజీ ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు.

క్రికెట్ టోర్నీ

ఆళ్లగడ్డ కళాశాల ఆధ్వర్యంలో నంద్యాల డివిజన్ టోర్నమెంట్ నిర్వహిస్తారు. ఆదోని సైన్స్ ఆర్ట్స్ కాలేజీలో ఆదోని డివిజన్ టోర్నీ నిర్వహిస్తారు. కర్నూలు టౌన్ కాలేజీ ఆధ్వర్యంలో నగర క్రికెట్ టోర్నమెంట్ జరుగుతుందని కార్యదర్శి తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్ల సంఘం అధ్యక్షుడు కే.చెన్నయ్య, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి చలపతిరావు, పీడీలు రియాజ్, సుదాకర్, పద్మావతి, షర్మిల , నరసప్ప, జేఎల్ సంఘం అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, వెల్ఫేర్ సంఘం అధ్యక్షుడు సుంకన్న, సోషియల్ వెల్ఫేర్ సంఘం అధ్యక్షుడు మనోహర్ పాల్గొన్నారు.

కర్నూలు వ్యవసాయ మార్కెట్ ధరలు

సరుక	వచ్చినది(కింటాళ్లు)	కనిష్ఠ ధర	గరిష్ఠ ధర
వేరుశనగ	60	1868	4508
ఆముదం	2	3759	4006
ఉల్లి	943	410	2520
శనగ	15	3120	1302

ఆదోని వ్యవసాయ మార్కెట్ ధరలు

సరుకు	వచ్చినది(కింటాళ్లు)	కనిష్ఠ ధర	గరిష్ఠ ధర
పత్తి	876	3169	5584
వేరుశనగ	7	4919	4129
ఆముదం	1	3511	3511

ముచ్చుమర్రి పథకానికి మోటార్లు

● ఆగస్టు మాసాంతానికి 6 ఏర్పాటు



ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకానికి విద్యుత్ మోటార్లు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

నందికొట్కూరు రూరల్: కృష్ణానది జలాలను హంద్రీనీవా, కేసీ కాలువకు అందించేందుకు ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకానికి మోటార్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ నెలాఖరుకు ఆరు పంపులను అమర్చేందుకు పనులు జరుగుతున్నాయి. కృష్ణా నది ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కురిసి నదిలోకి వరద నీరు వచ్చి చేరేలోగా మోటార్ల అమరిక పూర్తి చేయనున్నారు. ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకాన్ని 16 పంపులతో రూపొందించారు. ఇందులో 12 పంపులు హంద్రీనీవాకు, 4 కేసీ కాలువకు నీటిని ఎత్తిపోసేందుకు కేటాయించారు. ఇప్పటికే కేసీ కాలువకు నాలుగు పంపులను బిగించారు. హంద్రీనీవాకు 16 పంపులను ఏర్పాటు చేయాల్సి ఉండగా..ఆగస్టు మాసాంతానికి ఆరు పంపులు బిగించి వరద నీటిని ఎత్తిపోసేందుకు ప్రయత్నిస్తున్నారు. మరో 6 పంపులు ఆక్టోబరు నాటికి పూర్తి చేయాలని నిర్ణయించారు.

రేపు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ రాక

● ఎంపిడీవో,ఈఓఆర్‌డీ,ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలతో సమావేశం

కర్నూలు(న్యూసిటీ): రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ మురళీధర్‌రెడ్డి శనివారం కర్నూలుకు రానున్నారు. జిల్లా పరిషత్ సమావేశభవనంలో ఎంపీడీవో, ఈవోఆర్‌డీలతో పాటు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలతో ఆయన సమావేశమవుతారని జడ్పీ సీఈవో ఈశ్వర్ తెలిపారు. అన్ని గ్రామపంచాయతీల్లో ఘనవ్యర్థాల నిర్వహణకు ప్రభుత్వం షెడ్ల నిర్మాణం చేపట్టిందని, జిల్లాలో 889 గ్రామపంచాయతీలకు గాను 662 పంచాయతీల్లో స్థల సేకరణ పూర్తయ్యిందని చెప్పారు. 122 గ్రామాల్లో షెడ్ల నిర్మాణం గ్రౌండ్‌లెవెల్ ఉందన్నారు. అక్టోబర్ 2 లోగా నిర్మాణాలు పూర్తికావాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందాయని చెప్పారు. మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా 889 గ్రామపంచాయతీలకు గాను 107 పంచాయతీలలో మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి అయ్యాయని, మిగతా 602 పంచాయతీల్లో పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.

ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కర్నూలు(ఎడ్యుకేషన్): ఉపాధి కల్పన, శిక్షణ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు ఐటీఐ కళాశాలల్లో 2017-18 విద్యా సంవత్సరానికి మిగిలిపోయిన సీట్ల భర్తీకి విద్యార్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు జిల్లా కన్వీనర్ నాయకల్ సోలోమోను ఒక ప్రకటనలో తెలిపారు. పది పాసయిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆగస్టు 15వ తేదీ లోపు పూర్తిచేసిన దరఖాస్తును చేరదలచిన కళాశాలలో సమర్పించాలన్నారు. ఆగస్టు 17న ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో దరఖాస్తు చేసుకున్న వారికి, 18న ప్రైవేటు ఐటీఐ కళాశాలలో దరఖాస్తు చేసుకున్న వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని, విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

'కొత్తగా ఎంపికైన కానిస్టేబుళ్లు 6న హాజరుకావాలి'


కర్నూలు: సివిల్, ఏఆర్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఇటీవల ఎంపికైన స్త్రీ, పురుష అభ్యర్థుల ట్రైనింగ్‌కు వెళ్లేందుకు ఆగస్టు 6న జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉదయం 8 గంటలకు హాజరు కావాలని ఎస్పీ గోపినాథ్ జెట్టి తెలిపారు. అభ్యర్థులు లగేజీతో పాటు రావాలని సూచించారు. అదే రోజు అభ్యర్థుందరిని వారికి కేటాయించిన పోలీస్ శిక్షణ కేంద్రాలకు బస్సులో పంపుతామని పేర్కొన్నారు. 7వ తేదీ నుంచి శిక్షణ ప్రారంభం అవుతుందని ఎస్పీ పేర్కొన్నారు.

కర్నూలు సినిమాగైడ్

ఆనంద్ సినీ కాంప్లెక్స్: గౌతమ్‌నంద, ఫిదా, ముబారకన్, మున్నా మైకెల్, బాహుబలి-2, డీజే దువ్వాడ జగన్నాథం, **శ్రీరామ:** దండుపాలెం 2 **రాజ్:** గౌతమ్‌నంద, **వెంకటేష్ కాంప్లెక్స్:** శమంతకమణి, నిన్నుకోరి, పటేల్ సర్, **భరత్ కాంప్లెక్స్:** ముబారకన్, మున్నామైకల్, వాసుకి **విక్టరీ:** వైరస్

టంగ్ ట్విస్టర్స్

1.There those thousand thinkers were thinking how did the other three thieves go through.
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3.Green glass globes glow greenly.



సూక్తి

నీ సందేహం తీర్చడానికి ఎవరూ లేనప్పుడు నీ అనుభవమే నీకు మార్గదర్శి

చుక్కలు కలపండి



గోల్ఫ్ సాధించాడు



హరియాణాలోని పానిపట్‌కు సమీపంలో 'ఇస్రానా' గ్రామం ఉంటుంది. ఆ గ్రామంలో అడుగుపెడితే.. యువకులంతా కుస్తీపట్లలో మునిగిపోయి ఉంటారు. కానీ ఓ కుర్రాడు మాత్రం గోల్ఫ్ స్టిక్ పట్టుకుని పచ్చిక మైదానంలో సాధన చేస్తుంటాడు. అతడి పేరే 'శుభమ్ జగ్లాన్'. చిన్న గ్రామంలో పుట్టిన ఆ కుర్రాడు, ప్రపంచ గోల్ఫ్ వేదికలపై సత్తా చాటుతున్నాడు. గోల్ఫ్ క్రీడలో దూసుకెళ్తున్న శుభమ్ ఇప్పటికే 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.

పానిపట్‌లోని ఇస్రానాలో ఎక్కువమంది రెజ్లింగ్ సాధన చేస్తుంటారు. శుభమ్ జగ్లాన్ కుటుంబ సభ్యుల్లో కూడా రెజ్లింగ్‌లో పట్టు సాధించిన వారున్నారు. కానీ శుభమ్ మనసు మాత్రం మట్టికోర్టు దాటి.. పచ్చిక మైదానం వైపు ఆలోచించింది. గోల్ఫ్ ఆటపై మక్కువ పెంచుకున్నాడు. సరిగ్గా అదే సమయంలో కపూర్‌సింగ్ అనే ఓ ఎన్ఆర్ఐ 'ఇస్రానా'లో గోల్ఫ్ అకాడమీని ప్రారంభించాడు. ఐదేళ్ల వయసులో గోల్ఫ్‌ను సాధన చేయడం ప్రారంభించాడు శుభమ్. రోజు రోజుకూ ఆటలో రాటుదేలుతూ జాతీయ, అంతర్జాతీయ గోల్ఫ్ టోర్నీల్లో సత్తా చాటాడు. ఇప్పటి వరకు దాదాపు 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.

"ఓ రోజు మా తాతయ్య మా గ్రామంలో కొత్తగా ప్రారంభించిన గోల్ఫ్ అకాడమీకి నన్ను తీసుకు వెళ్లాడు. అకాడమీ యజమాని కపూర్‌సింగ్‌తో నన్ను చేర్చుకోమని చెప్పాడు. అందరిలా నేను కూడా రెజ్లర్‌లా కాకుండా, మరేదైనా సాధించాలనే ఉద్దేశంతోనే ఆయన నన్ను గోల్ఫ్ అకాడమీలో చేర్చాడు. కానీ రెండు నెలల్లోనే ఆ అకాడమీని మూసివేశారు. గోల్ఫ్‌లో నా ప్రతిభను గమనించిన కపూర్ సార్, ఊరి నుంచి తిరిగి వెళ్తూ మా నాన్నతో నన్ను ప్రోత్సహించమని చెప్పారు. దాంతో మా ఇంటి వెనుక ఉన్న కొద్ది స్థలాన్ని నాన్న బాగు చేసి, గోల్ఫ్ మైదానంలా తీర్చిదిద్దారు. ఓ కంప్యూటర్ కొనిచ్చి, యూట్యూబ్‌లో వీడియోలు చూస్తూ, గోల్ఫ్ ఆటను నేర్చుకోమన్నారు. వారాంతాల్లో కర్నాల్ గోల్ఫ్ కోర్సుల వద్దకు నన్ను తీసుకెళ్లేవారు. దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన 'ఢిల్లీ గోల్ఫ్ క్లబ్'కు ఓ రోజు ప్రత్యేకించి నన్ను తీసుకు వెళ్లారు నాన్న. దాని వ్యవస్థాపకుడు అమిత్ లుత్రాను కలిసి, నా గురించి వివరించారు. నా ఆటతీరును పరిశీలించిన ఆయన నన్ను వాళ్ల క్లబ్‌లో చేర్చుకున్నారు. అదే నా జీవితంలో మలుపు తీసుకు వచ్చింది. అంతే కాదు నాన్న నన్ను ఢిల్లీలోని 'లక్ష్మణ్ పబ్లిక్ స్కూల్లో' చేర్పించాడు.నా మకాం ఢిల్లీకి మారింది. ఉదయం స్కూల్లో పాఠాలు, సాయంత్రం గోల్ఫ్ క్లబ్‌లో సాధన. కొన్ని సంవత్సరాలుగా ఇదే నా జీవితం. నేను సాధించిన విజయాలు నాన్న కష్టాన్ని మరిపించాయి. అవి నాన్నను ఎంతో సంతోషపెట్టాయి'

- శుభమ్ జగ్లాన్





శుభమ్ విజేతగా నిలిచిన ప్రధాన టోర్నీలు

నవ్వుల్ నవ్వుల్

తల్లి : రవీ! తమ్ముడు ఎందుకు ఏడుస్తున్నాడు రా?
రవి : నేనే కొట్టానమ్మా!
తల్లి : ఎందుకు రా వెధవా!
రవి : నేనేం అడిగినా వాడు జవాబు చెప్పడం లేదు అమ్మా!
తల్లి : తమ్ముడికి ఇంకా మాటలు రాలేదు కదరా!
రవి : మరి ఆ మాట చెప్పొచ్చు కదమ్మా!
తల్లి : !!!!!!!!!!!!!!!!




మీకుతెలుసా?

'బీవర్' అనే జంతువు దంతాలు ఎప్పటికీ పెరుగుతూనే ఉంటాయి.





బొమ్మ గీయండి



ఔనా!

- మనిషి తన జీవిత కాలంలో సుమారు 25 సంవత్సరాలు నిద్రకు కేటాయిస్తాడు.
- అందులో ఆరు సంవత్సరాలు కలలకే సరిపోతాయి. రోజుకు మూడు నుంచి ఏడు కలలొస్తాయట.
- నిద్ర లేచిన నిమిషం లోపే దాదాపు 90 శాతం కలలను మరిచిపోతాం.



ఉరుకుందకు పోటెత్తిన జనం



ఉరుకుందలో భక్తజన సందోహం, (ఇన్‌సెట్‌లో) వెండి ఆలంకరణలో స్వామి

కౌతాళం: మండలంలోని ఉరుకుందలో వెలసిన నరసింహస్వామి(ఈరన్నస్వామి) ఆలయం గురువారం భక్తులతో పోటెత్తింది. అధికారులు తెల్లవారుజామున 3గంటల నుంచే స్వామి దర్శనానికి ఏర్పాట్లు చేశారు. ఉచిత, ప్రత్యేక, శీఘ్ర, అతిశీఘ్ర క్యూలైన్లన్నీ భక్తులతో నిండిపోయాయి. స్వామి దర్శనానికి రెండు గంటలకు పైగా పట్టింది. వెండి రూపంలో స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం స్వామి ప్రకారోత్సవ సేవా ఘనంగా జరిగింది. కార్యక్రమంలో పాలక మండలి చైర్మన్ చెన్నబసప్ప, ఈవో మల్లికార్జున ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



అకట్టుకున్న నరసింహ స్వామి వేషధారణ

పశువులకూ ఆధార్

- నెంబర్లను కేటాయించేందుకు పశుసంవర్ధకశాఖ సన్నద్ధం
- పశువుల వివరాలన్నీ ఆన్‌లైన్‌లో నిక్షిప్తం

నందికొట్కూరు రూరల్: పశువుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రతి పశువుకు 12 అంకెల నెంబర్‌ను కేటాయించడానికి పశుసంవర్ధకశాఖ అధికారులు సిద్ధమవుతున్నారు. పశు యజమానుల వద్ద ఉండే ప్రతి పశువుకు విశిష్ట సంఖ్యను ఇచ్చేందుకు చేపడుతున్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర పశుగాణాభివృద్ధి సంస్థ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇక నుంచి పశుసంపద వివరాలు మొత్తం ఆన్‌లైన్‌లో నిక్షిప్తం కానున్నాయి. పశుసంజీవని పథకంలో ఆవులు, గేదెలకు అధికారులు 12 అంకెల సంఖ్య(యూనిక్ నెంబర్)ను వేస్తారు. ఒక పశువుకు ఇచ్చిన సంఖ్యను మరో పశువుకు ఇవ్వకుండా చర్యలు తీసుకుంటున్నారు. పశువుల సంఖ్యను ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఆరోగ్య కార్డులను అందజేయనున్నారు. జిల్లాలో 40,77,579 పశుసంపద ఉంది. అందులో ఆవులు 4,09,575, గేదెలు 4,10,783, గొర్రెలు 15,04,038, మేకలు 5,05,112, పందులు 16,924, కుక్కలు 20,872, కుందేలు 5,013, ఏనుగులు 2, గాడిదలు 3,042, గుర్రాలు 409, కోళ్లు 12,10,807 ఉన్నాయి. వీటన్నింటికి రానున్న రోజుల్లో యూనిక్ నెంబర్లను కేటాయించనున్నట్లు సమాచారం.



ఆధార్ సంఖ్యతో ప్రయోజనాలు

రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద 12 అంకెలతో కూడిన నెంబర్‌ను పశువులకు కేటాయిస్తారు. ఈ నెంబర్ మీద పశువుల వివరాలు నమోదు చేస్తారు. యజమానులు పశువుల వివరాలు తప్పక నమోదు చేయాలి. పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటుకు ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీతో పాటు విపత్తు సమయంలో పశుసంపదకు నష్టం కలిగిస్తే ప్రభుత్వం నుంచి వచ్చే నష్టపరిహారం పొందేందుకు వీలుంటుంది. నమోదు చేయకపోతే ప్రభుత్వం నుంచి ప్రయోజనాలు పొందే అవకాశం ఉండదు. ఆరోగ్యకార్డులో పశువులకు సంబంధించిన వివరాలు, ఆరోగ్య సంరక్షణకు అవసరమైన చర్యలను నమోదు చేస్తారు. ఆవు, గేదె ఎదకు, చూడి పరీక్ష, దూడ పుట్టిన తేదీ వివరాలు కూడా నమోదు చేస్తారు. ఉత్పాదకత కలిగిన మగ దూడల వీర్యాన్ని సేకరించి మేలు జాతి సంపదను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికను రూపొందించనున్నారు. ఈ వివరాలు పశువైద్యాధికారులు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంది. ఆధార్ నెంబర్ ఆధారంగా దేశంలో ఎక్కడైనా పశుసంపద వివరాలను తెలుసుకోవచ్చు.

యూనిక్ నెంబర్ వేయడం వల్ల పశువులు తప్పిపోయినప్పుడు సులభంగా గుర్తించే అవకాశం ఉంటుంది. దొంగతనం చేసిన పశువులను సంతలో విక్రయానికి వచ్చినా వాటిపై ఉన్న యూనిక్ నెంబర్ ఆధారంగా ఏ రైతు ఏ గ్రామానికి చెందిందని ఆన్‌లైన్‌లో తెలుసుకునే అవకాశం ఉంటుంది.

సన్నజాజులు కిలో రూ.500



కనకాంబరం పూలు



సన్నజాజి పూలు

శ్రావణమాసం పూజలు ప్రారంభం కావటంతో పూల ధరలకు రెక్కలొచ్చాయి. రుద్రవరంలో కేజీ సన్నజాజి పూలు ఏకంగా రూ.500 పలికాయి. అలాగే కనకాంబరం పూలు తులం (10 గ్రాములు) రూ.20 పలికాయి.

- రుద్రవరం

నీరు నిలిచిన ఎల్లెల్సీ



నీటి మట్టం తగ్గిన కేసీ

హాలహర్వి: తుంగభద్ర జలాశయం నుంచి కర్నూలు జిల్లా తాగునీటి అవసరాల కోసం వదిలిన 500 క్యూసెక్కుల నీటిని నిలిపివేశామని ఎల్లెల్సీ బోర్డు డీఈ సుబ్బయ్య తెలిపారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ బళ్లారి, అనంతపురం, కర్నూలు జిల్లాల్లో వర్షాలు కురవకపోవడం వల్ల తాగునీటి సమస్య తీవ్రమైందని, అయితే తుంగభద్ర జలాశయానికి వచ్చే ఇన్‌ఫ్లో రోజురోజుకూ తగ్గిపోవడం వల్ల సాగునీరు ఇవ్వడం ఇబ్బందిగా మారిందని అన్నారు. అందువల్ల రైతులు విత్తుకోవద్దని, నారుమళ్లు వేసుకోవద్దని తెలిపారు. ఒకవేళ తమ మాట పట్టించుకోకుండా నీరు మళ్లించుకుంటే ఇబ్బందిపడుతారని తెలిపారు. వర్షాభావం వల్ల ప్రస్తుతం ఉన్న 40 టీఎంసీల నీరు మూడు జిల్లాల తాగునీటి వినియోగానికే సరిపోతుందన్నారు. ఒక వేళ ఆగస్టు 15 లోపు ఇన్‌ఫ్లో పెరిగితే బోర్డు ఉన్నతాధికారులు సాగునీరు ఇవ్వడం గురించి ఆలోచిస్తారని తెలిపారు. ప్రస్తుతానికి ఎల్లెల్సీకి నీరు నిలిపివేశామని, హెచ్చెల్సీ నుంచి అనంతపురం జిల్లాకు తాగునీరు మళ్లించేలా ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకుంటారని తెలిపారు.

ప్రవచనాలు ప్రారంభం

ఆదోని టౌన్: మహాయోగి లక్ష్మమ్మ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో అవ్వ ఆధ్యాత్మిక కేంద్రంలో గురువారం నుంచి ప్రవచన కార్యక్రమాన్ని ప్రారంభించామని మాజీ ఎమ్మెల్యే, ఆధ్యాత్మిక కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షుడు రాచోటి రామయ్య తెలిపారు. ప్రముఖ పండితురాలు ధ్యానరత్న లత భగవద్గీతపై ఆధ్యాత్మిక ప్రవచనం బోధిస్తారని అందరూ పాల్గొనాల్సిందిగా ఆయన కోరారు. ఈ ప్రవచన కార్యక్రమం 5వ తేదీ వరకు ప్రతి రోజు సాయంత్రం 6.30 గంటలకు నిర్వహిస్తామని తెలిపారు.

భీమిరెడ్డి కాలనీలో సమస్యల తిష్ట

సీసీ రోడ్లు, డ్రైనేజీలు లేవు
వేధిస్తున్న తాగునీటి ఎద్దడి

ఆదోని: పట్టణ శివారులో ఉన్న భీమిరెడ్డి కాలనీలో సమస్యలు తిష్ట వేశాయి. కాలనీలో 200కు పైగా ఇళ్లు, దాదాపు 600 మంది జీవనం కొనసాగిస్తున్నారు. ఇంత వరకు సీసీ రహదారులు, డ్రైనేజీలు లేవు. ఎన్నికల్లో మాత్రం తమను గెలిపిస్తే సీసీ రహదారులు నిర్మిస్తామని, డ్రైనేజీలు ఏర్పాటు చేస్తామని హామీలు గుప్పించి తీరా గెలిచిన తరువాత ఆ కాలనీవైపు కన్నెత్తి చూడడం లేదు. రహదారులకు ఇరువైపులా ముళ్లచెట్లు, ఇళ్ల మధ్య పిచ్చి మొక్కలు మొలవడంతో విష పురుగులు సంచరిస్తున్నాయి. డ్రైనేజీలు లేకపోవడంతో మురుగు నీరు నిల్వ ఉండడంతో దుర్గంధాన్ని కాలనీవాసులు భరించలేకపోతున్నారు. రూ.లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ పూర్తి అయినా ప్రారంభానికి నోచుకోక అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. కాలనీలో ఒకే ఒక పబ్లిక్ కొళాయి ఉండడంతో కాలనీవాసులు అక్కడికి వచ్చి నీటిని తీసుకెళ్తున్నారు. ప్రభుత్వ పథకాలు కాలనీవాసులకు దరి చేరడం లేదు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మించినప్పటికీ కనీస వసతులు లేకపోవడంతో లబ్ధిదారులు ఆ ఇళ్లల్లో చేరలేదు. దీంతో ఇందిరమ్మ ఇళ్లు నిరుపయోగంగా మారడంతో వాకిళ్లు, కిటికీలను దొంగలు ఎత్తుకెళ్లారు. విద్యుత్ దీపాలు వెలగక చీకటి పడితే కాలనీ వాసులు బయటికి రాలేని పరిస్థితి. ఈసారి ఎన్నికలలో ఓట్ల కోసం వస్తే బహిష్కరిస్తామని హెచ్చరిస్తున్నారు.


సీసీ రోడ్డుకు నోచుకోని ప్రధాన రహదారి


నిరుపయోగంగా కమ్యూనిటీ హాల్

విద్యుత్ దీపాలు అమర్చాలి



కాలనీలో రహదారులతో పాటు విద్యుత్ దీపాలు అమర్చాలి. చికటి పడితే లైట్లు వెలగక బయటికి రాలేని పరిస్థితి. దాదాపు 600 మందికి పైగా నివాసముంటున్నా ఈ కాలనీ సమస్యలు ఏ ఒక్కరికి పట్టడం లేదు. నీటి సమస్య, డ్రైనేజీ సమస్యపై వచ్చిన వారందరికీ విన్నవించుకున్నా ఫలితం శూన్యం.

- అక్బర్, కాలనీవాసి

అధికారులు పట్టించుకోవాలి



కాలనీలో రహదారులతో పాటు విద్యుత్ దీపాలు, డ్రైనేజీ కాల్వలు, తాగునీటి సమస్యలను తీర్చాలి. కాలనీ ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా ఒక్క సీసీ రోడ్డు కూడా నోచుకోకపోవడం కాలనీవాసులు చేసుకున్న పాపం. వర్షం వస్తే నడిచేందుకు వీలులేకుండా ఉంటుంది. అధికారులు పట్టించుకొని సీసీ రహదారులు ఏర్పాటు చేయాలి.

- విజయ్, కాలనీవాసి

ప్రోత్సాహక బహుమతుల ప్రదానం


బహుమతులు ప్రదానం చేస్తున్న సీపీఐ నాయకులు

ఆస్పరి: పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన మండలంలోని కైరుప్పల జడ్పీ పాఠశాలలోని నలుగురు విద్యార్థులకు గురువారం సీపీఐ నాయకులు ప్రోత్సాహక బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి గిడ్డయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామానికి మంచిపేరు తీసుకొచ్చేలా ఉన్నత చదువులు చదవాలని కోరారు. అనంతరం పాఠశాల నుంచి బదిలీ అయిన ఐదుగురు ఉపాధ్యాయులను సన్మానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శరవన్న, ఎంపీటీసీ రామలింగమ్మ, సొసైటీ డైరెక్టర్ ఉరుకుంద, మండల కార్యదర్శి విరుపాక్షి, పాఠశాల హెచ్ఎం రంగస్వామి, ఈరన్న, జగదీష్ పాల్గొన్నారు.

వర్షం కోసం గాయత్రీ మంత్రజపం

ఆస్పరి: మండలంలోని శంకరబండ గ్రామ సమీపంలో రామతీర్థ క్షేత్రంలో గాయత్రీమాత ఆలయంలో గురువారం వర్షం కోసం గ్రామస్థులు గాయత్రీ మంత్ర జపం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామం నుంచి తరలివచ్చిన భక్తులు ఆలయంలో జపం చేశారు. సాయంత్రం 108 నీటి బిందెలను అమ్మవారికి సమర్పించారు.

పశుగ్రాసం దగ్ధం


మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

ఆదోని: మండల పరిధిలోని విరుపాపురం గ్రామంలో గొల్ల వీరేష్‌కు సంబంధించిన పశుగ్రాసం గురువారం దగ్ధమైంది. పశుగ్రాసం విలువ రూ.70వేలకు పైగా ఉంటుందని అంచనా వేశారు. ఎవరైనా గిట్టని వారు పశుగ్రాసానికి నిప్పంటించారా..? లేదా ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించిందా అన్నది తెలియాల్సి ఉంది. సమాచారం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది హుటాహుటిన మంటలను ఆర్పేందుకు ప్రయత్నించేలోగానే గాలి అధికంగా ఉన్న కారణంగా పశుగ్రాసం కాలిబూడిదైంది. యజమాని గొల్ల వీరేష్ ప్రభుత్వం ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.

చైనా వస్తువులను బహిష్కరిద్దాం: ఏబీవీపీ



మున్సిపల్ కార్యాలయం ఎదుట విద్యార్థులతో కలిసి ఆందోళన చేస్తున్న ఏబీవీపీ కార్యకర్తలు

ఆదోని(అగ్రికల్చర్): చైనా వస్తువులను బహిష్కరించి బలమైన భారతదేశాన్ని నిర్మించుకుందామని ఏబీవీపీ రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాసాచారి అన్నారు. గురువారం నెహ్రూ మెమోరియల్ పాఠశాల విద్యార్థులతో కలిసి మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో విచ్చలవిడిగా చైనా కంపెనీల వస్తువుల ప్రచారాల కోసం పెద్దపెద్ద హోర్డింగ్ బోర్డులను ఏర్పాటు చేశారన్నారు. మున్సిపల్‌శాఖ అనుమతులు లేకుండా ఏ విధంగా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. దేశంపై యుద్ధం చేయడానికి చైనా సన్నాహాలు చేస్తుందన్నారు. వెంటనే చైనా వస్తువులను నిషేదించి మొబైల్ షాపుల్లో అమ్ముతున్న వీవో, ఒప్పో సెల్‌ఫోన్ల అమ్మకాలను నిలిపి వేసి హోర్డింగ్‌లను తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పట్టణ నగర కార్యదర్శి మోహన్, చిరంజీవి, మహేష్, వినయ్, పవన్, హర్ష, కాశి, ముత్తు, నర్సప్ప పాల్గొన్నారు.

'తెలుగు మాధ్యమాన్ని కొనసాగించకపోతే ఉద్యమమే'



మాట్లాడుతున్న యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామశేషయ్య

ఆదోని(అగ్రికల్చర్): పురపాలక పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని కొనసాగించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులంతా ఉద్యమాలు చేపడతామని ఫ్యాప్టో నాయకులు రామశేషయ్య, నాగరాజు, రఘురామయ్య అన్నారు. గురువారం పురపాలక కార్యాలయం ఎదుట రాష్ట్ర కమిటీ పిలుపుతో ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఫ్యాప్టోకు, పురపాలక శాఖ మంత్రికి జరిగిన చర్చల్లో తెలుగు, ఇంగ్లీష్ మీడియంను కొనసాగిస్తామని హామీ ఇచ్చి గాలికి వదిలేశారని అన్నారు. సర్వీస్ రూల్స్ సవరణ చేయాలని, పెండింగ్ సమస్యలపై ఎన్నోసార్లు విన్నవించామన్నారు. పురపాలక శాఖ మంత్రి ఏకపక్ష నిర్ణయాలతో మున్సిపల్ పాఠశాలల్లో విద్యా విధానం, బోధన విధానాన్ని మార్చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రధానోపాధ్యాయులకు గెజిటెడ్ హోదా కల్పించి జీవో నంబర్‌లో అధికారాలు అన్ని కల్పించాలని కోరారు. ప్రభుత్వం స్పందించకుంటే 17వ తేదీన గుంటూరు మున్సిపల్ డైరెక్టరేట్ కార్యాలయం ఎదుట మహాధర్నా చేపడుతున్నట్లు వారు తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్, ఏపీటీఎఫ్, ఎస్టీయూ నాయకులు హనుమంతు, సునాల్‌రాజ్‌కుమార్, పార్థసారథి, నాగరాజు, లోక్యనాయక్, రమేష్‌నాయుడు, ప్రహ్లాద, కృష్ణమూర్తి, ఫయాజుద్దీన్, నాగేంద్రప్ప, కాశివిశ్వనాథ్‌శాస్త్రి, రంగన్న, పద్మావతి, కల్యాణి పాల్గొన్నారు.

'మెరుగైన సౌకర్యాలు కల్పించాలి'

ఆదోని టౌన్: పట్టణ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని మున్సిపల్ జాయింట్ డైరెక్టర్ రమణిని మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు గురువారం కలిసి కోరారు. మున్సిపల్ ఉద్యోగులకు నిర్వహించిన కాగిత రహిత పాలన సదస్సులో పాల్గొనడానికి ఆమె గురువారం ఆదోని పట్టణానికి వచ్చారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు వైజీ బాలాజీ, మొంబత్తీస్వామి, తిమ్మప్ప, ఎంఐఎం నాయకుడు నథడ్ ఇస్మాయిల్ ఆమెను కలిసారు. పట్టణంలో పెరిగిన ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో పెట్టుకొని ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు. పారిశుధ్య సిబ్బంది కొరత కారణంగా పట్టణంలో పారిశుధ్యం పనులు సక్రమంగా జరగడం లేదని అన్నారు. సక్రమంగా పన్నులు చెల్లించే పుర ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి కృషి చేయాలని కోరారు.

గ్రామాల్లో కేంద్ర పథకాలపై ప్రచారం

ఆదోని టౌన్: మండలంలోని దిబ్బనకల్లు, విరుపాపురం, కడితోట, సాదాపురం, బల్లేకల్లు గ్రామాల్లో గురువారం బీజేపీ యువ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కునిగిరి నీలకంఠ, బీజేపీ నగర అధ్యక్షుడు కునిగిరి నాగరాజు కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో రచ్చబండ సమావేశాలు ఏర్పాటు చేసి వివిధ పథకాలకు సంబంధించిన సమాచారాన్ని గ్రామస్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామాల్లోని రైతులు, కూలీల కోసం ప్రత్యేక పథకాలను అమలు పరుస్తున్నారని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దిబ్బనకల్లులో బీజేపీ నాయకులను గ్రామ ప్రజలు ఊరేగించారు. కార్యక్రమంలో నాయకులు గోపి, మహదేవ్, శ్రీనివాసులు, హుసేన్ పాల్గొన్నారు.

'మైనార్టీల అభివృద్ధికి బీజేపీ కృషి'


బీజేపీలో చేరుతున్న మైనార్టీ యువకులు

ఆదోని టౌన్: మైనార్టీల అభివృద్ధికి బీజే పీ కృషి చేస్తుందని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ సీనియర్ నాయకుడు ప్రకాష్‌జైన్ అన్నారు. గురువారం ఆయన ఆధ్వర్యంలో ఖాజీపుర ప్రాంతానికి చెందిన 50 మంది యువకులు పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ హయాంలోనే అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరిగేలా సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని అన్నారు. దేశాభివృద్ధి కోసం కట్టుబడి పని చేస్తున్న బీజేపీ ఆశయాలకు ఆకర్శితులైన మైనార్టీలు స్వచ్ఛందంగా పార్టీలో చేరడం ఎంతో అభినందనీయమని అన్నారు. అనంతరం ఖాజీపుర మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యులుగా సాబీర్, సద్దామ్, అబూబక్కర్, ఆసిఫ్, అబ్దు ల్, అక్రమ్, నూర్‌లను ప్రకటించారు. కార్యక్రమంలో బీజేపీ యువ మోర్చా నగర అధ్యక్షుడు దీపక్‌రాథోడ్, సంజయ్‌పాండే, నూర్ పాల్గొన్నారు.

'తహసీల్దార్ కార్యాలయంలో బయోమెట్రిక్ విధానం'

చిప్పగిరి: తహసీల్దార్ కార్యాలయంలో పని చేస్తున్న ఉద్యోగులకు బయోమెట్రిక్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని తహసీల్దార్ బాలగణేశయ్య, డిప్యూటీ తహసీల్దార్ వలిబాషా తెలిపారు. సిబ్బంది, ఉద్యోగులు ఉదయం 10 గంటలకు ఒకసారి, సాయంత్రం 5 గంటలకు ఒకసారి హాజరైనట్లుగా వేలిముద్రలు వేసి వెళ్లాలన్నారు. ఇక నుంచి కార్యాలయంలో పని చేసే ఉద్యోగులు విధులకు హాజరుకాకపోతే వేతనంలో కోతలు విధిస్తారని వారు సిబ్బందిని హెచ్చరించారు.

ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడిగా రవి



ఆదోని(అగ్రికల్చర్): జోన్‌లో జరిగిన ఎస్‌ఎఫ్‌ఐ 41వ ప్లీనరీ సమావేశాల్లో ఆదోనికి చెందిన రవిని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడిగా జిల్లా కమిటీ ఎంపిక చేసింది. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ జిల్లా కమిటీలో తనకు స్థానం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం విద్యారంగం పట్ల వ్యవహరిస్తున్న తీరును ఎండగడుతామని అన్నారు. భవిష్యత్తులో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధమవుతున్నామని పేర్కొన్నారు.

వైభవంగా దశమి ఉత్సవాలు



ఊరేగింపుగా వెళ్తున్న చింతలామునిస్వామి గుర్రం

ఆస్పరి: మండలంలోని తంగరడోన గ్రామంలో చింతలాముని, నల్లారెడ్డి స్వాముల దశమి ఉత్సవాలు గురువారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున చింతలామునిస్వామి ఆలయ ఆవరణలో స్వామి గుర్రాన్ని ఆలయ కమిటీ చైర్మన్ పార్వతి ఇంటి నుంచి తెచ్చిన ఆభరణాలు, పుష్పాలతో అలంకరించారు. గుర్రం ఆలయ మెట్లు దిగి కిలో మీటర్ దూరంలో ఉన్న నల్లారెడ్డి స్వామి ఆలయానికి చేరుకుంది. ఇతర ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులు తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. ఉదయం 6 గంటలకు ప్రారంభమైన ఆయా సేవల అనంతరం గుర్రం మధ్యాహ్నం 3 గంటల సమయంలో తిరిగి చింతలాముని స్వామి ఆలయానికి చేరుకుంది.

వెండి కిరీటాలు ప్రదానం

చింతలాముని, నల్లారెడ్డి స్వాముల దశమి ఉత్సవాల సందర్భంగా మాజీ ఎంపీటీసీ జయలక్ష్మి కుటుంబ సభ్యులు రంగనాయకులు, నాగప్ప, బాలముని, వెంకన్న, రవితేజ, తేజస్వి సుమారు 56 తులాల వెండి కిరీటాలు స్వాముల వారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్‌రెడ్డి, శ్రీశైలం ట్రస్ట్‌బోర్డు మాజీ డైరెక్టర్ విరుపాక్షయ్యస్వామి, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ సీతారామిరెడ్డి, ఎంపీటీసీ ప్రవీణ, మాజీ సర్పంచ్ సంజీవయ్య, ఆలూరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాబు తదితరులు పాల్గొన్నారు.

'తంగరడోనను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతున్నాం'



మాట్లాడుతున్న కుమార్‌గౌడ్

ఆస్పరి: మండలంలోని తంగరడోనలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతున్నామని జలవనరుల శాఖ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుమార్‌గౌడ్ అన్నారు. గురువారం చింతలాముని, నల్లారెడ్డి స్వాముల దశమి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని గత కలెక్టర్ విజయ్‌మోహన్ దత్తత తీసుకొని సుమారు రూ.4కోట్ల పనులకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రధానంగా సీసీ రోడ్ల నిర్మాణం, తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేశామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్‌రెడ్డి, ఆస్పరి సొసైటీ డైరెక్టర్ కృష్ణాయాదవ్, సాగునీటి సంఘం అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, మాజీ ఎంపీటీసీ మల్లికార్జున, నాయకులు మల్లేశప్ప, తిమ్మన్న, కృష్ణమూర్తి, గోవిందు, సుదర్శన్, రంగారెడ్డి, మునిస్వామి, శివప్ప, హనీఫ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు రూబెల్లా వ్యాక్సిన్



ఆలూరులో రూబెల్లా వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

ఆలూరు: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు గురువారం రూబెల్లా వ్యాక్సిన్‌ను వేశారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలకు ఈ వ్యాక్సిన్ వ్యాధి నిరోధిక శక్తిని పెంచుతుందని వైద్యుడు వెంకటేశ్వర్లు తెలిపారు. ఆలూరు బాలికల ఉన్నత పాఠశాలలో తహసీల్దార్ సూర్యనారాయణప్రసాద్ వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని పరిశీలించారు. కురువల్లి పాఠశాలలో డా.వెంకటేశ్వర్లు విద్యార్థులకు వ్యాక్సిన్ వేశారు.

'మద్యం దుకాణం తొలగించాలి'

చిప్పగిరి: జనావాసాల మధ్య ఉన్న మద్యం దుకాణాన్ని తొలగించాలని గ్రామస్థులు షేక్షావలి, నబిరసూల్, రామాంజనేయులు, చంద్ర గురువారం ఎక్సైజ్ ఎస్‌ఐకు ఫిర్యాదు చేశారు. కుటుంబాలు నివశించే ప్రదేశంలో వైన్ షాపు ఏర్పాటు చేయరాదని ఉన్నా చిప్పగిరిలోని సత్తారుస్వామి దర్గా సమీపంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయడంపై అధికారులను నిలదీశారు. దర్గాకు 30 అడుగుల దూరంలో ఏర్పాటు చేయడంపై తప్పుపట్టారు. దీంతో కాలనీవాసులతో పాటు భక్తులకు, విద్యార్థులకు మందుబాబులతో ఇబ్బందులు కలుగుతాయన్నారు. ఆలూరు ఎక్సైజ్ ఎస్‌ఐ రామాంజనేయులు వైన్ షాపును తనిఖీ చేసేందుకు అక్కడికి రాగా కాలనీవాసులు ఆయనను చుట్టుముట్టి మరో ప్రదేశంలో ఏర్పాటు చేయాలంటూ నినాదాలు చేశారు. సానుకూలంగా స్పందించిన ఎస్‌ఐ సమస్యను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

రాయితీ విత్తనాల కోసం ప్రతిపాదనలు: ఏవో

హాలహర్వి: ఖరీఫ్‌లో వర్షాలు రాకపోవడంతో రబీలో వర్షం కురిస్తే ప్రత్యామ్నాయ పంటల సాగు కోసం రాయితీ విత్తనాలు అందించాలని ఉన్నతాధికారులకు నివేదిక పంపామని వ్యవసాయాధికారి షేక్షావలి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ జూలై నెలలో హాలహర్వి మండలంలో చినుకు జాడ లేకపోవడం, తొలకరి వర్షాలకు సాగుచేసిన పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, రైతులు పంట నష్టం జరిగిందని జిల్లా అధికారులకు నివేదిక పంపించామన్నారు. అదేవిధంగా ప్రభుత్వం అందించే రాయితీ యంత్రాల కొనుగోలు కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

'పుట్టిన పిల్లలకు ముర్రుపాలు పట్టాలి'

ఆలూరు: పుట్టిన పిల్లలకు వెంటనే ముర్రుపాలు తాపించడం వల్ల వ్యాధినిరోధక శక్తిని పెరిగి పిల్లల ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని స్త్రీశిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు అధికారి కోటేశ్వరి అన్నారు. పట్టణంలోని 10వ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. పిల్లలకు పాలిచ్చే తల్లులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ దేవిజయమ్మ, కార్యకర్త ఫరీదా పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం సీసాల స్వాధీనం



నిందితులను చూపుతున్న చెక్‌పోస్టు సీఐ చంద్రమౌళి, ఎక్సైజ్ ఎస్‌ఐ రామాంజనేయులు

ఆలూరు: హొళగుంద ఎక్సైజ్ చెక్ పోస్టు దగ్గర బస్సులో తరలిస్తున్న మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు చెక్‌పోస్టు సీఐ శేషాచలం, ఎస్‌ఐ రామాంజనేయులు గురువారం తెలిపారు. ముద్దనగేరికి చెందిన బసవన్నను 46 కర్ణాటక మద్యం సీసాలను తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే బెల్టు షాపును నిర్వహిస్తున్న గూళ్యం గ్రామానికి చెందిన ఉలిగమ్మ, ఈరన్నను అరెస్టు చేసి 41 సీసాలను స్వాధీనం చేసుకొని తహసీల్దార్ వద్ద హాజరు పరచి బైండోవర్ కేసు నమోదు చేశామన్నారు. చిప్పగిరి మండలం ఏరూరు గ్రామంలో బెల్టు షాపు నిర్వహిస్తున్న శ్రీనివాసులు నుంచి 10 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. దాడుల్లో ఎస్‌ఐలు రామాంజనేయులు, మంజుల, చెక్‌పోస్టు సిబ్బంది ప్రకాష్, చంద్రమౌళి పాల్గొన్నారు.

'మద్యం దుకాణాలను ఎత్తివేయకపోతే ఉద్యమాలు'



ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న మహిళలు

ఆదోని(అగ్రికల్చర్): మద్యం దుకాణాలను ఎత్తివేయకపోతే ఉద్యమాలు తప్పవని ఐద్వా జిల్లా కార్యదర్శి అలువేలు మంగమ్మ, మద్యపాన వ్యతిరేక కమిటీ రాష్ట్ర నాయకురాలు సుజ్ఞానమ్మ, సుజాత అన్నారు. గురువారం ఇందిరానగర్‌లో మద్యం దుకాణాల ఏర్పాటును వ్యతిరేకిస్తూ కొత్త బస్టాండు ఎదుట కాలనీవాసులతో కలిసి రాస్తారోకో చేపట్టారు. గంటపాటు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నివాస ప్రాంతాలలో మద్యం దుకాణాలకు అనుమతులు ఇస్తూ మహిళలకు భద్రత లేకుండా చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తాయన్న, చలపతి, కీరా, నర్సింహులు, ప్రజా సంఘం నాయకులు లక్ష్మన్న, వీరేష్, రవి, ఉచ్చీరప్ప, మహిళలు నర్సమ్మ, లక్ష్మి, సుజాత, వెంకటమ్మ పాల్గొన్నారు.

కానిస్టేబుల్ ఔదార్యం

ఐదుగురు అనాథ పిల్లల దత్తత

ఇంటర్ వరకు చదువుకు చేయూత



విద్యార్థులను దత్తత తీసుకున్న కానిస్టేబుల్ ఖాజా

ఆదోని: తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలు వారు. ఏ అవసరాలు వచ్చినా తీర్చేవారు లేరు. హాస్టల్‌లో ఉండి చదువుకుంటున్నారు. వారిని ఆదరించేందుకు.. ఆదుకునేందుకు ఓ కానిస్టేబుల్ ముందుకొచ్చారు. ఇంటర్ వరకు చదివిస్తానని భరోసా ఇచ్చారు. గురువారం ఆదోని మండలం పెద్దతుంబళం బీసీ బాలుర హాస్టల్‌లో చదువుతున్న బుర్రాలదొడ్డి గ్రామానికి చెందిన 9వ తరగతి విద్యార్థి బోయ రాజేష్, 10వ తరగతి విద్యార్థులు ప్రకాష్, హనుమప్ప, సందీప్, టిప్పుసుల్తాన్ అనే విద్యార్థులను పెద్దతుంబళం పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్న ఖాజా వారిని పరామర్శించి దత్తత తీసుకుంటున్నట్లు తెలిపారు. వారికి అవసరమైన దుప్పట్లు, పుస్తకాలు అందించారు. ఇంటర్ పూర్తయ్యే వరకు చదువుకు అయ్యే ఖర్చును తానే భరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా హాస్టల్ సిబ్బంది కానిస్టేబుల్ ఖాజాను అభినందించారు.

చట్టాలపై అవగాహన

హొళగుంద(ఆలూరు): చట్టాలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని హైకోర్టు న్యాయవాది మహమ్మద్ అజిద్ సూచించారు. గురువారం హొళగుందలో పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా కార్యాలయంలో నిర్వహించి లీగల్ వర్క్‌షాప్ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఆర్టికల్ 17 నుంచి 34 వరకు ఉన్న ముఖ్య విషయాలు, ఎఫ్‌ఐఆర్, బెయిల్, వారెంట్, దొంగతనం, ఉరిశిక్ష, ఆస్తితగాదాలు వంటి వాటికి న్యాయస్థానం ఏవిధంగా శిక్షలు అమలు పరుస్తుందో వివరించారు. కార్యక్రమంలో పాపులర్‌ఫ్రంట్ ఆఫ్ ఇండియా డివిజన్ అధ్యక్షుడు హమీద్, కార్యదర్శి అస్లాం పాల్గొన్నారు.

'నీటిని పొదుపుగా వాడాలి'

ఆలూరు: నీటిని పొదుపుగా వాడాలని, లేకపోతే భావితరాలకు చుక్కనీరు కూడా అందని పరిస్థితి కలుగుతుందని అరికెర గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ కిష్టప్ప అన్నారు. గురువారం అరికెరలో నీటి ప్రాముఖ్యతపై విద్యార్థులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ అవసరాలకు సరిపడ్డ నీటిని మాత్రమే వాడుకొని, నీటిని పొదుపు చేయాలన్నారు. వృథాగా ఎక్కడైనా నీరు పోతుంటే కొళాయిల కు కళ్లెం పెట్టాలని సూచించారు. ప్రతి విద్యార్థి నీటి ఆవశ్యకతను గుర్తించాలని, ఇప్పటి నుంచే పొదుపు చేయడం నేర్చుకోవాలని సూచించారు.

'విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి'

ఆదోని(అగ్రికల్చర్): విద్యుత్ శాఖలో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ గౌరవ అధ్యక్షుడు ఈరన్న, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు భాస్కర్ అన్నారు. గురువారం సుందరయ్య భవన్‌లో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులకు మూడు నెలలుగా జీతాలు అందలేదన్నారు. విద్యుత్ శాఖ ఇలాగే వ్యవహరిస్తే ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూఈఈయూ నాయకులు కర్రెన్న, అనిల్‌కుమార్, వీరేష్ పాల్గొన్నారు.



ప్రవచనాలు ప్రారంభం

ఆదోని టౌన్: మహాయోగి లక్ష్మమ్మ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో అవ్వ ఆధ్యాత్మిక కేంద్రంలో గురువారం నుంచి ప్రవచన కార్యక్రమాన్ని ప్రారంభించామని మాజీ ఎమ్మెల్యే, ఆధ్యాత్మిక కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షుడు రాచోటి రామయ్య తెలిపారు. ప్రముఖ పండితురాలు ధ్యానరత్న లత భగవద్గీతపై ఆధ్యాత్మిక ప్రవచనం బోధిస్తారని అందరూ పాల్గొనాల్సిందిగా ఆయన కోరారు. ఈ ప్రవచన కార్యక్రమం 5వ తేదీ వరకు ప్రతి రోజు సాయంత్రం 6.30 గంటలకు నిర్వహిస్తామని తెలిపారు.

భీమిరెడ్డి కాలనీలో సమస్యల తిష్ఠ

సీసీ రోడ్లు, డ్రైనేజీలు లేవు

వేధిస్తున్న తాగునీటి ఎద్దడి

ఆదోని: పట్టణ శివారులో ఉన్న భీమిరెడ్డి కాలనీలో సమస్యలు తిష్ఠ వేశాయి. కాలనీలో 200కు పైగా ఇళ్లు, దాదాపు 600 మంది జీవనం కొనసాగిస్తున్నారు. ఇంత వరకు సీసీ రహదారులు, డ్రైనేజీలు లేవు. ఎన్నికల్లో మాత్రం తమను గెలిపిస్తే సీసీ రహదారులు నిర్మిస్తామని, డ్రైనేజీలు ఏర్పాటు చేస్తామని హామీలు గుప్పించి తీరా గెలిచిన తరువాత ఆ కాలనీవైపు కన్నెత్తి చూడడం లేదు. రహదారులకు ఇరువైపులా ముళ్లచెట్లు, ఇళ్ల మధ్య పిచ్చి మొక్కలు మొలవడంతో విష పురుగులు సంచరిస్తున్నాయి. డ్రైనేజీలు లేకపోవడంతో మురుగు నీరు నిల్వ ఉండడంతో దుర్గంధాన్ని కాలనీవాసులు భరించలేకపోతున్నారు. రూ.లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ పూర్తి అయినా ప్రారంభానికి నోచుకోక అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. కాలనీలో ఒకే ఒక పబ్లిక్ కొళాయి ఉండడంతో కాలనీవాసులు అక్కడికి వచ్చి నీటిని తీసుకెళ్తున్నారు. ప్రభుత్వ పథకాలు కాలనీవాసులకు దరి చేరడం లేదు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మించినప్పటికీ కనీస వసతులు లేకపోవడంతో లబ్ధిదారులు ఆ ఇళ్లల్లో చేరలేదు. దీంతో ఇందిరమ్మ ఇళ్లు నిరుపయోగంగా మారడంతో వాకిళ్లు, కిటికీలను దొంగలు ఎత్తుకెళ్లారు. విద్యుత్ దీపాలు వెలగక చీకటి పడితే కాలనీ వాసులు బయటికి రాలేని పరిస్థితి. ఈసారి ఎన్నికలలో ఓట్ల కోసం వస్తే బహిష్కరిస్తామని హెచ్చరిస్తున్నారు.


సీసీ రోడ్డుకు నోచుకోని ప్రధాన రహదారి


నిరుపయోగంగా కమ్యూనిటీ హాల్

విద్యుత్ దీపాలు అమర్చాలి



కాలనీలో రహదారులతో పాటు విద్యుత్ దీపాలు అమర్చాలి. చికటి పడితే లైట్లు వెలగక బయటికి రాలేని పరిస్థితి. దాదాపు 600 మందికి పైగా నివాసముంటున్నా ఈ కాలనీ సమస్యలు ఏ ఒక్కరికి పట్టడం లేదు. నీటి సమస్య, డ్రైనేజీ సమస్యపై వచ్చిన వారందరికీ విన్నవించుకున్నా ఫలితం శూన్యం.

- అక్బర్, కాలనీవాసి

అధికారులు పట్టించుకోవాలి



కాలనీలో రహదారులతో పాటు విద్యుత్ దీపాలు, డ్రైనేజీ కాల్వలు, తాగునీటి సమస్యలను తీర్చాలి. కాలనీ ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా ఒక్క సీసీ రోడ్డు కూడా నోచుకోకపోవడం కాలనీవాసులు చేసుకున్న పాపం. వర్షం వస్తే నడిచేందుకు వీలులేకుండా ఉంటుంది. అధికారులు పట్టించుకొని సీసీ రహదారులు ఏర్పాటు చేయాలి.

- విజయ్, కాలనీవాసి

'తెలుగు మాధ్యమాన్ని కొనసాగించకపోతే ఉద్యమమే'

ఆదోని(అగ్రికల్చర్): పురపాలక పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని కొనసాగించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులంతా ఉద్యమాలు చేపడతామని ఫ్యాప్టో నాయకులు రామశేషయ్య, నాగరాజు, రఘురామయ్య అన్నారు. గురువారం పురపాలక కార్యాలయం ఎదుట రాష్ట్ర కమిటీ పిలుపుతో ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఫ్యాప్టోకు, పురపాలక శాఖ మంత్రికి జరిగిన చర్చల్లో తెలుగు, ఇంగ్లీష్ మీడియంను కొనసాగిస్తామని హామీ ఇచ్చి గాలికి వదిలేశారని అన్నారు. సర్వీస్ రూల్స్ సవరణ చేయాలని, పెండింగ్ సమస్యలపై ఎన్నో సార్లు విన్నవించామన్నారు. పురపాలక శాఖ మంత్రి ఏకపక్ష నిర్ణయాలతో మున్సిపల్ పాఠశాలల్లో విద్యా విధానం, బోధన విధానాన్ని మార్చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రధానోపాధ్యాయులకు గెజిటెడ్ హోదా కల్పించి జీవో నంబర్‌లో అధికారాలు అన్ని కల్పించాలని కోరారు. ప్రభుత్వం స్పందించకుంటే 17వ తేదీన గుంటూరు మున్సిపల్ డైరెక్టరేట్ కార్యాలయం ఎదుట మహాధర్నా చేపడుతున్నట్లు వారు తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్, ఏపీటీఎఫ్, ఎస్టీయూ నాయకులు హనుమంతు, సునాల్‌రాజ్‌కుమార్, పార్థసారథి, నాగరాజు, లోక్యనాయక్, రమేష్‌నాయుడు, ప్రహ్లాద, కృష్ణమూర్తి, ఫయాజుద్దీన్, నాగేంద్రప్ప, కాశివిశ్వనాథ్‌శాస్త్రి, రంగన్న, పద్మావతి, కల్యాణి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామశేషయ్య

'మెరుగైన సౌకర్యాలు కల్పించాలి'

ఆదోని టౌన్: పట్టణ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని మున్సిపల్ జాయింట్ డైరెక్టర్ రమణిని మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు గురువారం కలిసి కోరారు. మున్సిపల్ ఉద్యోగులకు నిర్వహించిన కాగిత రహిత పాలన సదస్సులో పాల్గొనడానికి ఆమె గురువారం ఆదోని పట్టణానికి వచ్చారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు వైజీ బాలాజీ, మొంబత్తీస్వామి, తిమ్మప్ప, ఎంఐఎం నాయకుడు నథడ్ ఇస్మాయిల్ ఆమెను కలిసారు. పట్టణంలో పెరిగిన ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో పెట్టుకొని ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు. పారిశుధ్య సిబ్బంది కొరత కారణంగా పట్టణంలో పారిశుధ్యం పనులు సక్రమంగా జరగడం లేదని అన్నారు. సక్రమంగా పన్నులు చెల్లించే పుర ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి కృషి చేయాలని కోరారు.

ప్రోత్సాహక బహుమతుల ప్రదానం

ఆస్పరి: పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన మండలంలోని కైరుప్పల జడ్పీ పాఠశాలలోని నలుగురు విద్యార్థులకు గురువారం సీపీఐ నాయకులు ప్రోత్సాహక బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి గిడ్డయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామానికి మంచిపేరు తీసుకొచ్చేలా ఉన్నత చదువులు చదవాలని కోరారు. అనంతరం పాఠశాల నుంచి బదిలీ అయిన ఐదుగురు ఉపాధ్యాయులను సన్మానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శరవన్న, ఎంపీటీసీ రామలింగమ్మ, సొసైటీ డైరెక్టర్ ఉరుకుందు, మండల కార్యదర్శి విరుపాక్షి, పాఠశాల హెచ్‌ఎం రంగస్వామి, ఈరన్న, జగదీష్ పాల్గొన్నారు.


బహుమతులు ప్రదానం చేస్తున్న సీపీఐ నాయకులు

వర్షం కోసం గాయత్రీ మంత్రజపం

ఆస్పరి: మండలంలోని శంకరబండ గ్రామ సమీపంలో రామతీర్థ క్షేత్రంలో గాయత్రీమాత ఆలయంలో గురువారం వర్షం కోసం గ్రామస్థులు గాయత్రీ మంత్ర జపం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామం నుంచి తరలివచ్చిన భక్తులు ఆలయంలో జపం చేశారు. సాయంత్రం 108 నీటి బిందెలను అమ్మవారికి సమర్పించారు.

పశుగ్రాసం దగ్ధం


మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

ఆదోని: మండల పరిధిలోని విరుపాపురం గ్రామంలో గొల్ల వీరేష్‌కు సంబంధించిన పశుగ్రాసం గురువారం దగ్ధమైంది. పశుగ్రాసం విలువ రూ.70వేలకు పైగా ఉంటుందని అంచనా వేశారు. ఎవరైనా గిట్టని వారు పశుగ్రాసానికి నిప్పంటించారా..? లేదా ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించిందా అన్నది తెలియాల్సి ఉంది. సమాచారం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది హుటాహుటిన మంటలను ఆర్పేందుకు ప్రయత్నించేలోగానే గాలి అధికంగా ఉన్న కారణంగా పశుగ్రాసం కాలిబూడిదైంది. యజమాని గొల్ల వీరేష్ ప్రభుత్వం ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.

చైనా వస్తువులను బహిష్కరిద్దాం: ఏబీవీపీ



మున్సిపల్ కార్యాలయం ఎదుట విద్యార్థులతో కలిసి ఆందోళన చేస్తున్న ఏబీవీపీ కార్యకర్తలు

ఆదోని(అగ్రికల్చర్): చైనా వస్తువులను బహిష్కరించి బలమైన భారతదేశాన్ని నిర్మించుకుందామని ఏబీవీపీ రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాసాచారి అన్నారు. గురువారం నెహ్రూ మెమోరియల్ పాఠశాల విద్యార్థులతో కలిసి మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో విచ్చలవిడిగా చైనా కంపెనీల వస్తువుల ప్రచారాల కోసం పెద్దపెద్ద హోర్డింగ్ బోర్డులను ఏర్పాటు చేశారన్నారు. మున్సిపల్‌శాఖ అనుమతులు లేకుండా ఏ విధంగా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. దేశంపై యుద్ధం చేయడానికి చైనా సన్నాహాలు చేస్తుందన్నారు. వెంటనే చైనా వస్తువులను నిషేధించి మొబైల్ షాపుల్లో అమ్ముతున్న వీవో, ఒప్పో సెల్‌ఫోన్ల అమ్మకాలను నిలిపి వేసి హోర్డింగ్‌లను తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పట్టణ నగర కార్యదర్శి మోహన్, చిరంజీవి, మహేష్, వినయ్, పవన్, హర్ష, కాశి, ముత్తు, నర్సప్ప పాల్గొన్నారు.

గ్రామాల్లో కేంద్ర పథకాలపై ప్రచారం

ఆదోని టౌన్: మండలంలోని దిబ్బనకల్లు, విరుపాపురం, కడితోట, సాదాపురం, బల్లేకల్లు గ్రామాల్లో గురువారం బీజేపీ యువ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కునిగిరి నీలకంఠ, బీజేపీ నగర అధ్యక్షుడు కునిగిరి నాగరాజు కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో రచ్చబండ సమావేశాలు ఏర్పాటు చేసి వివిధ పథకాలకు సంబంధించిన సమాచారాన్ని గ్రామస్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామాల్లోని రైతులు, కూలీల కోసం ప్రత్యేక పథకాలను అమలు పరుస్తున్నారని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దిబ్బనకల్లులో బీజేపీ నాయకులను గ్రామ ప్రజలు ఊరేగించారు. కార్యక్రమంలో నాయకులు గోపి, మహదేవ్, శ్రీనివాసులు, హుసేన్ పాల్గొన్నారు.

'మైనార్టీల అభివృద్ధికి బీజేపీ కృషి'

ఆదోని టౌన్: మైనార్టీల అభివృద్ధికి బీజే పీ కృషి చేస్తుందని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ సీనియర్ నాయకుడు ప్రకాష్‌జైన్ అన్నారు. గురువారం ఆయన ఆధ్వర్యంలో ఖాజీపుర ప్రాంతానికి చెందిన 50 మంది యువకులు పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ హయాంలోనే అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరిగేలా సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని అన్నారు. దేశాభివృద్ధి కోసం కట్టుబడి పని చేస్తున్న బీజేపీ ఆశయాలకు ఆకర్శితులైన మైనార్టీలు స్వచ్ఛందంగా పార్టీలో చేరడం ఎంతో అభినందనీయమని అన్నారు. అనంతరం ఖాజీపుర మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యులుగా సాబీర్, సద్దామ్, అబూబక్కర్, ఆసిఫ్, అబ్దు ల్, అక్రమ్, నూర్‌లను ప్రకటించారు. కార్యక్రమంలో బీజేపీ యువ మోర్చా నగర అధ్యక్షుడు దీపక్‌రాథోడ్, సంజయ్‌పాండే, నూర్ పాల్గొన్నారు.


బీజేపీలో చేరుతున్న మైనార్టీ యువకులు

'తహసీల్దార్ కార్యాలయంలో బయోమెట్రిక్ విధానం'

చిప్పగిరి: తహసీల్దార్ కార్యాలయంలో పని చేస్తున్న ఉద్యోగులకు బయోమెట్రిక్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని తహసీల్దార్ బాలగణేశయ్య, డిప్యూటీ తహసీల్దార్ వలిబాషా తెలిపారు. సిబ్బంది, ఉద్యోగులు ఉదయం 10 గంటలకు ఒకసారి, సాయంత్రం 5 గంటలకు ఒకసారి హాజరైనట్లుగా వేలిముద్రలు వేసి వెళ్లాలన్నారు. ఇక నుంచి కార్యాలయంలో పని చేసే ఉద్యోగులు విధులకు హాజరుకాకపోతే వేతనంలో కోతలు విధిస్తారని వారు సిబ్బందిని హెచ్చరించారు.

శ్రీశైలంలో నేటి పూజలు

స్వామివారి ఆలయం: శుక్రవారం ఉదయం 3 గంటలకు మంగళవాయిద్యాలు, 3.15 గంటలకు సుప్రభాత సేవ, 3.30 గంటలకు గోపూజ, కాలపూజ, 4గంటలకు మహామంగళహారతి, 4.30 గంటల నుంచి స్వామివారి దర్శనాలు ఉంటాయి.

అమ్మవారి ఆలయం: ఉదయం 4.40 గంటలకు మహామంగళహారతి 5 గంటల నుంచి అమ్మవారి దర్శనాలు జరుగుతాయి. రాత్రి 7 గంటలకు ఆలయ ప్రాంగణంలో వెండి పల్లకీసేవ నిర్వహిస్తారు.

- శ్రీశైలం

ఇరిగేషన్ శాఖలో విధుల డుమ్మాకు ఇకపై చెక్

త్వరలో బయోమెట్రిక్ అమలు

హాజరు ఆధారంగానే వేతనాల చెల్లింపు

శ్రీశైలంప్రాజెక్టు: ఇరిగేషన్ శాఖలో ఇకపై విధులకు డుమ్మాకొట్టే వారికి చెక్ పడనుంది. ఆగస్టు నెల నుంచి ప్రభుత్వ ఆదేశాల మేరకు బయోమెట్రిక్ విధానంలో హాజరును తీసుకొనున్నారు. ఈ ప్రక్రియకు సంబంధించి బయోమెట్రిక్ మిషన్లు రాకపోవడంతో అలస్యమవుతోంది. ఈ నెలలోనే మరో రెండు మూడు రోజుల్లో బయోమెట్రిక్ హాజరు ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. కర్నూలు జిల్లాలోని అన్ని ప్రాజెక్టులలో ఆగస్టు నెల నుంచి బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో శ్రీశైలం ప్రాజెక్టు ఇరిగేషన్ కార్యాలయంలో కూడా ఈ విధానాన్ని అమలుపరిచే అవకాశాలున్నాయి. శ్రీశైలం ప్రాజెక్టు ఇరిగేషన్ కార్యాలయంలో మొత్తం సుమారు 400 మందికి పైగా ఉద్యోగులు ఉన్నారు. ఇరిగేషన్ శాఖలో డ్యాం మెంటెనెన్స్ డివిజన్, క్యాంప్స్ అండ్ బిల్డింగ్స్(సీ అండ్ బీ) డివిజన్, పీడబ్ల్యూడీ డివిజన్, సర్కిల్ కార్యాలయం, స్టోర్స్ డివిజన్ ఉన్నాయి. ఆయా డివిజన్లలో వర్క్‌చార్జ్‌డ్ 145 మంది, ప్రోవిన్షియల్ 145మంది, ఎన్ఎంఆర్ 120 మంది ఇలా సుమారు 400మందికి పైగా ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. వీరంతా ఈ నెల నుంచి బయోమెట్రిక్ విధానంలో హాజరును తీసుకొనున్నారు. ఇరిగేషన్ శాఖలో విధులు నిర్వహించే సిబ్బందికి ఉదయం 9గంటలకు ఒకసారి, సాయంత్రం ఇంటికి వెళ్లే సమయంలో బయోమెట్రిక్ మిషన్ లో వేలిముద్రలు నమోదు చేసుకోవాల్సి ఉంది. బయోమెట్రిక్‌లో హాజరుశాతం ప్రకారం వేతనాలు చెల్లించే అవకాశం ఉంది. ఇరిగేషన్ శాఖలో ఎస్ఈ, ఈఈ స్థాయి అధికారులు స్థానికంగా ఉండకపోవడంతో చాలా మంది ఉద్యోగులు సమయ పాలన పాటించకుండా విధులకు డుమ్మ కొడుతున్నారనే విమర్శలున్నాయి.




శ్రీశైలం ప్రాజెక్టు సర్కిల్ కార్యాలయం, క్యాంప్స్ అండ్ బిల్డింగ్స్ (సీ అండ్ బీ) డివిజన్




స్టోర్స్ డివిజన్, ఎలక్ట్రికల్ సబ్ డివిజన్ కార్యాలయాలు

దేవస్థాన వైద్యశాలలో రక్తదాన శిబిరం

శ్రీశైలం: శ్రీశైలదేవస్థానం వైద్యశాలలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని దేవస్థానం ఈవో భరత్ గుప్తా ప్రారంభించి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ రక్తదానం చేయడం మరొకరి ప్రాణాలను నిలబెట్టేందుకు దోహదపడుతుందన్నారు. దేవస్థానం, కర్నూలు వైద్యకళాశాల బ్లడ్‌బ్యాంక్ వారి సంయుక్తంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో పలువురు రక్తదాతలు ముందుకొచ్చి రక్తదానం చేశారు. శిబిరంలో వైద్యసిబ్బంది 80మంది నుంచి రక్తం సేకరించారు. సున్నిపెంట పీహెచ్‌సీ వైద్యాధికారి సోమశేఖర్ రక్తదానం చేశారు. సేకరించిన రక్తాన్ని కర్నూలు మెడికల్ కాలేజీ బ్లడ్‌బ్యాంక్‌లో భద్రపరుస్తామని వైద్యాధికారులు తెలిపారు. కార్యక్రమంలో దేవస్థానం వైద్యాధికారులు శ్రవంతి, అవినాష్, వైద్యసిబ్బంది, దేవస్థాన ప్రధాన అర్చకులు పీఠం మల్లయ్యస్వామి, భద్రయ్యస్వామి, ప్రధాన వేదపండితుడు గంటి రాధాకృష్ణ పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న ఈవో భరత్‌గుప్తా

జీఎస్టీపై వ్యాపారులకు అవగాహన




మాట్లాడుతున్న సీటీవో అరుణకుమారి, హాజరైన వ్యాపారులు

శ్రీశైలంప్రాజెక్టు: కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన జీఎస్టీపై సున్నిపెంట పట్టణ వ్యాపారులకు అవగాహన కల్పించారు. గురువారం సున్నిపెంటలోని కన్యకాపరమేశ్వరి కల్యాణ మండపంలో శ్రీశైలం ప్రాజెక్టు మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు డీవీ.నారాయణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా కమర్షియల్ ట్యాక్స్ అధికారి అరుణకుమారి, డీసీటీవో సంపత్‌కుమార్, ఏసీటీవో నారాయణమూర్తి హాజరై వ్యాపారులకు జీఎస్టీపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శ్రీశైలం ప్రాజెక్టు మర్చంట్ అసోసియేషన్ కార్యదర్శి సోల్లేటి సత్యనారాయణ, కోశాధికారి గాధంశెట్టి సుబ్బారావు, వ్యాపారులు చల్లా కిషోర్, పసుపుల తాతారావు, గెల్లి వెంకటేశ్వర్లు, సోమిశెట్టి మల్లికార్జున పాల్గొన్నారు.

ఆలయ భద్రతపై అప్రమత్తంగా ఉండాలి: సీఐ

శ్రీశైలం: శ్రీశైలం ఆలయ భద్రతపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సీఐ శ్రీనివాసమూర్తి అన్నారు. గురువారం పోలీసుస్టేషన్ ప్రాంగణంలో దేవస్థానం భద్రత సిబ్బందికి ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పలు సూచనలు, సలహాలిచ్చారు. భక్తుల పట్ల సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. నిత్యం రద్దీగా ఉండే భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల ఉభయ దేవాలయాల్లో భద్రత విధుల్లో ఉండే ప్రైవేటు, పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అనుమానిత వ్యక్తుల సంచారంపై నిఘా ఉంచాలన్నారు. అనుమానాస్పద వ్యక్తుల సంచారం ఉంటే వెంటనే పోలీసుస్టేషన్, దేవస్థానం ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. విధి నిర్వహణలో సమస్యలు ఉంటే ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. రద్దీ రోజుల్లో వాహన రాకపోకలను దృష్ట్యా ప్రధాన రహదారుల్లో విధులు నిర్వర్తించే సిబ్బంది ట్రాఫిక్ నియంత్రణలో పోలీసు నిబంధనలను అనుసరించి భక్తులకు ఇబ్బంది కలుగకుండా చూడాలన్నారు.



దేవస్థాన భద్రత సిబ్బందికి సూచనలిస్తున్న సీఐ శ్రీనివాసమూర్తి

నేడు శ్రీశైలక్షేత్రంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు

శ్రీశైలం: శ్రీశైలక్షేత్రంలో జరుగుతున్న శ్రావణ మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం దేవస్థానం సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించనుంది. ఏటా శ్రావణ మాసంలో మహిళలకు భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల సన్నిధిలోని ఉభయ మండపాల్లో ఉచితంగా వరలక్ష్మీదేవి వ్రతాన్ని ఆచరించేందుకు వీలుగా దేవస్థానం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. వ్రతాచరణకు అవసరమైన కలశస్థాపనతో కూడిన పూజాద్రవ్యాలను దేవస్థానమే సమకూర్చి మహిళా భక్తులచే వ్రతాలను చేయిస్తోంది.

ప్రతిభా పాఠశాలను సందర్శించిన గిరిజన సంఘాల జేఏసీ

శ్రీశైలంప్రాజెక్టు: సున్నిపెంట పట్టణంలోని ప్రతిభా పాఠశాలను ఏపీ గిరిజన సంఘాల జేఏసీ సంఘం ప్రధాన కార్యదర్శి రవి, ఉపాధ్యక్షుడు బాబురావు సందర్శించారు. గురువారం ప్రతిభా పాఠశాలలో ప్రిన్సిపాల్‌తో సమావేశమై అధ్యాపకుల కొరత గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే భోజనశాలను, స్టోర్ రూంను సందర్శించారు. పలువురు విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాలలో ప్రహరీ , ఆటస్థలం లేక, ప్రయోగశాలలో పరికరాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కూరగాయలు సరఫరా చేసే వారు నాణ్యమైనవి సరఫరా చేయడం లేదని ఆరోపించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను వాటి పరిష్కారానికి గు రుకులం కార్యదర్శి దృష్టికి తీసుకెళ్తామని వారు తెలిపారు.

778 అడుగులకు చేరిన డ్యాం నీటిమట్టం

శ్రీశైలంప్రాజెక్టు: శ్రీశైలం డ్యాం నీటిమట్టం గురువారం సా యంత్రం 6 గంటల సమయానికి 778.00 అడుగులుగా జలాశయ నీటినిల్వలు 19.6210 టీఎంసీలుగా నమోదయ్యాయి. పగటి ఉష్ణోగ్రతలు గరిష్ఠంగా 33 డిగ్రీలు, కనిష్ఠంగా 22 డిగ్రీలుగా నమోదయ్యాయి. పగటి ఉష్ణోగ్రతల ప్రభావంతో జలాశయంలో 75 క్యూసెక్కుల నీరు అవిరైపోయింది.

మల్లన్న సన్నిధిలో గుంటూరు జిల్లా దివ్యదర్శనం భక్తులు



ఆలయంలో దివ్యదర్శనం భక్తులు

శ్రీశైలం: శ్రీశైల మహా పుణ్యక్షేత్రాన్ని గుంటూరు జిల్లా బాపట్ల మండలానికి చెందిన దివ్యదర్శనం భక్తులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు పూజలు చేశారు. స్వామిఅమ్మవార్ల సేవార్థం వచ్చిన దివ్యదర్శన భక్తబృందానికి దేవస్థానం అధికారులు కృష్ణదేవరాయ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఉభయ దేవాలయాల్లో స్వామిఅమ్మవార్ల దర్శనాల్లో ప్రత్యేక వెసలుబాటు కల్పించారు. దర్శనాలు ముగిశాక 200మందితో కూడిన భక్తబృందానికి ఆలయప్రాంగణంలో వేదపండితులు సంప్రదాయబద్ధంగా వేదాశీర్వచనం వల్లించగా అధికారులు స్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలు, ప్రసాదాలు, విభూతి, కుంకుమ, కైలాసకంకణాలు అందజేసి సత్కరించారు.

ఎంఆర్ వ్యాక్సిన్ వేయించండి: వైద్యాధికారి

పాములపాడు: తట్టు, రుబెల్లా వ్యాధుల నివారణకు 15ఏళ్లలోపు చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని వైద్యాధికారి నాగలక్ష్మీదేవీ అన్నారు. గురువారం పాములపాడులోని ఏపీ మోడల్ స్కూల్, వివేకానంద హైస్కూల్, శారద హైస్కూల్‌లో విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్లు వేశారు. 2024 మంది విద్యార్థులకు గానూ.. 1815 మందికి ఎంఆర్ వ్యాక్సిన్లు అందించినట్లు పేర్కొన్నారు. శుక్రవారం రుద్రవరం, తుమ్మలూరు, ఇస్కాల, భానుముక్కల, వేంపెంట, మద్దూరు, మిట్టకందాల లోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎంఆర్ వ్యాక్సిన్ వేయనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది మల్లికార్జున, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

వెలుగోడులో : మండలంలోని వేల్పనూరు ప్రాథమిక వైద్యకేంద్రం పరిధిలో గురువారం ఎంఆర్ వ్యాక్సిన్లను వేసినట్లు వైద్యాధికారి నాయక్ తెలిపారు. గురువారం ప్రాథమిక వైద్యకేంద్రం పరిధిలో 15 ప్రభుత్వ పాఠశాలల్లో 1880 మందికి గానూ 1584 మంది విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేసినట్లు పేర్కొన్నారు. వైద్య సిబ్బంది శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి కూలీలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి'

పాములపాడు: ఉపాధి కూలీలకు పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలని ప్రజాసంఘాల నాయకులు స్వాములు, ప్రసాద్, షర్పుద్దీన్‌అలి డిమాండ్ చేశారు. గురువారం పాములపాడులో వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కూలీలకు గత రెండు నెలలుగా వేతనాలందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వేతనాలు అందకపోవడంతో నిరుపేద కూలీల కుటుంబపోషణ భారంగా మారిందన్నారు. ఉపాధి కూలీలకు వెంటనే వేతనాలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

ఖరీఫ్ కలిసొచ్చేనా..?

- వర్షాభావంతో ఎండుముఖం పట్టిన పంటలు
- ప్రశ్నార్థకంగా 5,778 హెక్టార్లలో పంటసాగు
- ఆందోళనలో మండల రైతాంగం

పాములపాడు: ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలు ఎండు ముఖం పడుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. జూన్‌లో వర్షాలు సమృద్ధిగా కురవడంతో మండలంలో మొక్కజొన్న, కంది, మినుము, పసుపు, మిరప, పత్తి, కొర్ర పంటలను సాగుచేశారు. అయితే గత 15రోజులకు పైగా వర్షాలు లేకపోవడంతో సాగుచేసిన పంటలు వాడిపోతున్నాయి. కేసీ కాల్వ, శ్రీశైలం కుడిగట్టు కాల్వ, వీబీఆర్, ఎస్సార్బీసీ కాల్వలలో కూడా నీరు లేకపోవడంతో ఖరీఫ్‌సీజన్ కష్టాల కడలిలో చిక్కుకుంది. మండలంలో ఖరీఫ్‌లో 5778 హెక్టార్లలో పంటల సాగు ప్రశ్నార్థకంగా మారింది. బోరుబావుల్లో భూగర్భజలాలు అడుగంటిపోవడంతో ప్రత్యామ్నాయ ప్రయత్నాలపై రైతులు పడుతున్న అవస్థలు అన్నిఇన్ని కావు. ఇదిలా ఉండగా కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. వేల రూపాయలు చెల్లించి కౌలుకు తీసుకుని పంటలను సాగుచేయగా వర్షాభావం వలన పంట చేతికొచ్చే పరిస్థితికి కానరావడం లేదని కౌలు రైతులు దిగాలు చెందుతున్నారు. ఖరీఫ్‌లో మండలంలో వరి సాధారణం 2019 హెక్టార్లు కాగా 80 హెక్టార్లు, మొక్కజొన్న 3293 హెక్టార్లకు గానూ.. 4663 హెక్టార్లు, కొర్ర 101హెక్టార్లకు గానూ 35 హెక్టార్లు, కంది 630 హెక్టార్లకు గానూ.. 209 హెక్టార్లు, మినుము 106 హెక్టార్లకు గానూ.. 136 హెక్టార్లు, మిరప 304 హెక్టార్లకు గానూ.. 145 హెక్టార్లు, పసుపు 243 హెక్టార్లకు గానూ.. 235 హెక్టార్లు, ఉల్లి 34హెక్టార్లకు గానూ.. 8 హెక్టార్లు, పత్తి 370 హెక్టార్లకు గానూ.. 241 హెక్టార్లు, ఇతర పంటలు 18హెక్టార్లలో సాగు చేసినట్లు వ్యవసాయాధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. మండలంలో సాధారణ పంటల సాగు 7384 హెక్టార్లకు గానూ 5778 హెక్టార్లలో పంటలను సాగుచేశారు. సకాలంలో వర్షాలు లేకపోవడంతో రైతులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. మొక్కజొన్న, పసుపు, మిరప, పత్తి, కంది, మినుము, ఉల్లి పంటల సాగుకు ఇప్పటికే వేలాది రూపాయల పెట్టుబడి పెట్టామని వర్షాలు లేకపోవడంతో పంటలను రక్షించుకునేందుకు అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. గత ఏడాది కూడా ఖరీఫ్ నష్టాల్నే మిగిల్చిందని వారు వాపోతున్నారు. ఇంతవరకు ఖరీఫ్‌లో పంట రుణాలు కూడా అందలేదని, అప్పు చేసి పంటలను సాగుచేయాల్సిన దుస్థితి దాపరించిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


రుద్రవరంలో ఎండు ముఖంపట్టిన మొక్కజొన్న పైరు

ఎమ్మెల్యే బుడ్డాను కలిసిన శిల్పా వర్గీయులు

ఆత్మకూరు: వెలుగోడు మండలానికి చెందిన ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డి వర్గీయులు గురువారం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డిని కలిశారు. వేల్పనూరులోని ఎమ్మెల్యే బుడ్డా ఇంట్లో సుమారు 50మంది టీడీపీ నాయకులు ఎమ్మెల్యేతో మంతనాలు జరిపారు. మొదటి నుంచి టీడీపీలోనే కొనసాగామని, కొత్తగా పార్టీలోకి వచ్చి ఆ తర్వాత మారినంత మాత్రాన శిల్పా వెంట వెళ్లేందుకు సిద్ధంగా లేమని వారు స్పష్టం చేశారు. ఇకనుంచి పార్టీ కార్యక్రమాల్లో తమకు ప్రాధాన్యం కల్పించాలని ఎమ్మెల్యేను కోరారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే మండలంలోని టీడీపీ కార్యకర్తలందరిని సమానంగా భావిస్తామని, ఎవరికి ఇవ్వాల్సిన గుర్తింపు తప్పక లభిస్తుందన్నారు. అందరూ పార్టీలోనే కొనసాగి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఇందుకు వారు అంగీకరించినట్లు తెలిసింది.


ఎమ్మెల్యేను కలిసిన వెలుగోడు మండల శిల్పా వర్గీయులు

'ప్రమాదాల నివారణకు సూచిక బోర్డుల ఏర్పాటు'

ఆత్మకూరు: ఆత్మకూరు పోలీసుస్టేషన్ పరిధిలోని కర్నూలు-గుంటూరు జాతీయ రహదారిపై పోలీసుశాఖ ఆధ్వర్యంలో గురువారం సూ చిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ లోకేష్‌కుమార్ మాట్లాడుతూ కర్నూలు-గుంటూరు రహదారిపై ప్రమాదాలను నివారించాలన్న ఉద్దేశంతో 19 ప్రదేశాల్లో సూచిక బోర్డులను ఏర్పాటు చేసినట్లు వివరించారు. కేజీ రహదారిపై అక్కడక్కడ ఉన్న మలుపు వద్ద, డేంజర్ జోన్ల వద్ద హెచ్చరికలు తెలియజేసే బోర్డులను ఏర్పాటు చేశామన్నారు. వాహన చోదకులు కూడా అతివేగంగా ప్రయాణించకుండా సూచికబోర్డులను పరిశీలించి ప్రమాదాల నివారణకు సహకరించాలని, ఆత్మకూరు పట్టణంలో కూడా పలు రద్దీ ప్రదేశాల్లో నో పార్కింగ్ బోర్డులను ఏర్పాటు చేశామని అన్నారు.



కేజీ రోడ్డుపై ఏర్పాటు చేసిన సూచిక బోర్డు

విద్యతోనే ఉజ్వల భవిష్యత్

జిల్లా పరిషత్ విద్యాశాఖాధికారి

ఆత్మకూరురూరల్: విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని జిల్లా పరిషత్ విద్యాశాఖాధికారి విజయలక్ష్మి పేర్కొన్నారు. గురువారం మండలలోని కరివేన, ముష్టేపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను ఆమె తనిఖీ చేశారు. ఆయా పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్నభోజన పథకాన్ని పరిశీలించారు. అలాగే పాఠశాలను రికార్డులను తనిఖీ చేసి ఎంఆర్ వ్యాక్సిన్ల పంపిణీ ప్రక్రియ గురించి ఆరా తీశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను కూడా కరివేన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకుని ఈ స్థాయికి ఎదిగానని తెలిపారు. నంద్యాల డిప్యూటీ డీఈవో అరవిందమ్మ, ఎంఈవో జానకీరామ్, హెచ్‌ఎంలు సుమతి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న విజయలక్ష్మి

ప్రమాదవశాత్తు నిప్పంటుకుని వ్యక్తికి గాయాలు

పాములపాడు: మండలంలోని వేంపెంట గ్రామానికి చెందిన ఎరుకలి ఆనంద్‌కు బుధవారం రాత్రి ప్రమాదవశాత్తు నిప్పంటుకుని గాయాలపాలయ్యాయి. ఎస్ఐ సుధాకరరెడ్డి తెలిపిన వివరాలివి.. ఆనంద్ బుధవారం రాత్రి తాగిన మైకంలో తన ఇంటిలో టిఫిన్ తయారు చేసుకునేందుకు స్టౌను వెలిగించబోయి ప్రమాదవశాత్తు కిరోసిన్ ఒంటిపై పడటంతో మంటలు వ్యాపించి గాయాలపాలైనట్లు తెలిపారు. వెంటనే ప్రథమ చికిత్స నిమిత్తం ఆత్మకూరుకు తరలించగా మెరుగైన వైద్యం కోసం 108 అంబులెన్స్‌లో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతని భార్య ఎరుకలి సుంకమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

13న నంద్యాలలో వాల్మీకుల చైతన్య సదస్సు

వెలుగోడు: ఈ నెల 13న నంద్యాలలో వాల్మీకుల చైతన్య సదస్సును నిర్వహిస్తున్నట్లు వీఆర్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిడ్డయ్య తెలిపారు. గురువారం వెలుగోడు పట్టణంలో వారు మాట్లాడుతూ ఎస్టీ రిజర్వేషన్ సాధన కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయడంలో భాగంగా సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలోని శోభాలాడ్జి సమావేశ మందిరంలో చైతన్య సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సదస్సులో భవిష్యత్ ఉద్యమ కార్యాచరణపై చర్చించి వీఆర్‌పీఎస్ నూతన కమిటీలను ఏర్పాటు చేస్తామని వివరించారు. కార్యక్రమంలో నాయకులు పరమటూరు శేఖర్, శివనాగేంద్ర, శ్రీనివాసులు, తిరుమలేష్, చంద్రశేఖర్, రాంబాబు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వీఆర్‌పీఎస్ నాయకులు

సమయపాలన లోపిస్తే చర్యలు తప్పవు: ఎంఈవో

కొత్తపల్లి: ఉపాధ్యాయులకు సమయపాలన తప్పనిసరి అని, లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని మండల విద్యాశాఖాధికారి శ్రీరాములు హెచ్చరించారు. గురువారం మండలంలోని దుద్యాల దళితవాడలోని స్పెషల్ పాఠశాల, జడ్పీ హైస్కూల్, ఉర్దూ పాఠశాలను ఎంఈవో తనిఖీ చేశారు. అయితే దళితవాడ స్పెషల్ పాఠశాలకు చెందిన ఓ ఉపాధ్యాయుడు పాఠశాలకు ఆలస్యంగా రావడంతో ఒక్కపూట గైర్హాజరు వేసినట్లు వెల్లడించారు. అనంతరం జడ్పీ హైస్కూల్‌లో బయోమెట్రిక్ విధానం ద్వారా ఉపాధ్యాయుల హాజరుశాతాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని రుచిచూసి సంతృప్తి వ్యక్తం చేశారు.

ప్రతిరోజు మెనూ ప్రకారం నిర్వాహకులు భోజనాన్ని అందిస్తున్నారా ? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలోని తాగునీటి పథకాన్ని, మరుగుదొడ్లను పరిశీలించారు.

'పండ్లతోటల పెంపకానికి చేయూతనిస్తాం'

పాములపాడు: పండ్ల తోటల పెంపకానికి చేయూతనిస్తామని వెలుగు క్లస్టర్ ఏరియా కో-ఆర్డినేటర్ పుల్లయ్య అన్నారు. గురువారం మండలంలోని ఇస్కాల గ్రామంలో వెలుగుశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పండ్లతోటల పెంపకాన్ని ఏపీఎం మధుబాబు, ఉద్యాన ఏపీఎం ప్రభావతితో కలిసి ఆయన పరిశీలించారు. డీఆర్‌డీఏ వెలుగు ఆధ్వర్యంలో మామిడి, నిమ్మ, బత్తాయి, బొప్పాయి, కొబ్బరి, సపోట, జామ పంటల సాగుకు చేయూతనిస్తున్నట్లు వివరించారు. మిట్టకందాల, ఇస్కాల గ్రామంలో 2455 మామిడి మొక్కలను నాటించిట్లు వివరించారు. కార్యక్రమలో సీసీ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

'చలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయండి'

ఆత్మకూరు: ఉద్యోగం వచ్చేంతవరకూ నిరుద్యోగ భృతి ఇవ్వాలని కోరుతూ ఈ నెల 7న చేపట్టిన చలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయాలని డీవైఎఫ్ఐ నాయకులు రామన్న, రామ్‌నాయక్ కోరారు. గురువారం థెరిసా జూనియర్ కళాశాలలో టీటీసీ విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాబు రావాలంటే బాబు రావాలన్నారు.. రాష్ట్రంలో చంద్రబాబు పాలన వచ్చి మూడేళ్లు గడిచినా నేటికి జాబు రాలేదని వారు విమర్శించారు. ఖాళీ పోస్టుల భర్తీ, నిరుద్యోగ భృతిపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వకుండా నాన్చుడి ధోరణిని అవలంబిస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో కమలానాథ్ కమిటీ లెక్కల ప్రకారం 1.40లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వాటిని తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు రవీంద్ర, చంద్ర పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎంపిక పట్ల హర్షం

వెలుగోడు: ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శిగా శివశంకర్‌ను ఎంపిక చేయడం పట్ల మండల నాయకులు లక్ష్మీనారాయణ, నరేంద్ర తెలిపారు. గురువారం వారు సీఐటీయూ కార్యాలయంలో మాట్లాడుతూ ఈ నెల 1, 2 తేదీల్లో జరిగిన ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశంలో డివిజన్ ప్రధాన కార్యదర్శిగా ఉన్న శివశంకర్‌ను జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నారని తెలిపారు. సమావేశంలో నాయకులు గణేష్, నవీన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

'ఐటీఐలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి'

అవుకు: స్థానిక ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ నరేంద్రనాథ్ కోరారు. ఫిట్టర్, వెల్డర్, ఎలక్ట్రికల్, కోపా, డ్రాఫ్ట్‌మెన్ సివిల్, మోటారు మెకానిక్, డీజిల్ మెకానిక్, ఎలక్ట్రానిక్ కోర్సుల్లో ఖాళీలు ఉన్నాయన్నారు. పది పాసైన విద్యార్థులు 15వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు 17వ తేదీన అవుకు ఐటీఐ కళాశాలలో జరిగే కౌన్సిలింగ్‌కు నేరుగా హాజరు కావాలని తెలిపారు.

నిధుల లేమితో నిలిచిన జలసిరి

నియోజకవర్గంలో 160 బోర్లు ● సోలార్ విద్యుత్ కనెక్షన్ కోసం రైతుల ఎదురు చూపు

బనగానపల్లె: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ జలసిరి పథకం సత్ఫలితాలనివ్వడం లేదు. పంటలు పండించుకునేందుకు సన్న, చిన్నకారు రైతుల పొలాల్లో బోర్లు వేయించడం ఈ పథకం ముఖ్యోద్దేశం. ఏడాదిన్నర కావస్తున్నా ఇప్పటి వరకు నియోజకవర్గంలోని బనగానపల్లె, అవుకు, కోవెలకుంట్ల, సంజామల, ఉయ్యాలవాడ, దొర్నిపాడు మండలాల్లో ఇప్పటి వరకు 160 బోర్లు వేశారు. బనగానపల్లె క్లస్టర్ జిల్లాలోనే అత్యధిక బోర్లు వేసిన ఘనత దక్కించుకుంది. అయితే వేసిన బోర్లకు సోలార్ విద్యుత్ కనెక్షన్ ఇవ్వలేదు.


పొలంలో వేస్తున్న బోరు (ఫైల్)

బనగానపల్లె క్లస్టర్‌లో 343 మంది రైతుల గుర్తింపు

బనగానపల్లె క్లస్టర్‌లో మొత్తం 343 మంది సన్న, చిన్న కారు రైతులను గుర్తించారు. జియాలజిస్టుల సూచన మేరకు 229 బోర్లు వేశారు. ఇందులో 65 ఫెయిలయ్యాయి. 164 బోర్లలో నీళ్లు పడ్డాయి. ఎస్సార్బీసీ ఆయకట్టు పరిధిలోని రైతులు మాత్రమే ఈ పథకానికి అర్హులు. ఆయకట్టు లేని కొలిమిగుండ్ల ప్రాంత రైతులు ఈ పథకానికి అనర్హులు. ఎస్సార్బీసీ నీళ్లు పారని ప్రాంతాల్లో బోర్లు వేసినా లాభం ఉండదని జియాలజిస్టులు నివేదిక ఇవ్వడంతో కొలిమిగుండ్ల మండలంలో ఈ పథకాన్ని వర్తింప చేయలేదు.

బోర్లకు విద్యుత్ కనెక్షన్ మరిచారు

జలసిరి పథకం కింద బనగానపల్లె క్లస్టర్‌లో 164 మంది రైతుల పొలాల్లో బోర్లు వేశారు. నీళ్లు పుష్కలంగా పడ్డాయి. అయితే విద్యుత్ కనెక్షన్ లేకపోవడంతో నీళ్లు ఉన్నా రైతులు పంటలు పండించుకోలేకపోతున్నారు. ఈ పథకం కింద అర్హులకు సోలార్ విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎస్సీ రైతులు రూ.6 వేలు, మిగతా సామాజిక రైతులు రూ.25 వేలు చెల్లిస్తే కనెక్షన్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటి వరకు సుమారు 110 మంది రైతులు డీడీలు కట్టారు. డబ్బులు కట్టి మూడు నెలలైనా ఇప్పటికీ కనెక్షన్లు ఇవ్వలేదు.

నిధులు విడుదల కాలేదు



సోలార్ విద్యుత్ కనెక్షన్ కోసం రైతుల చెల్లించిన డీడీలను ప్రభుత్వానికి పంపాం. 110లో 33 మంది రైతులకు కనెక్షన్లకు ఇవ్వాలని ఆదేశాలు దాయి. కాని నిధులు విడుదల చేయలేదు.
-సాంబశివరావు, అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్, బనగానపల్లె

'అంబాపురంలో తాగునీటి సమస్య పరిష్కరించాలి'

బేతంచెర్ల: మండల పరిధిలోని అంబాపురం ఎస్సీ కాలనీకి తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో సమస్యను పరిష్కరించాలని గురువారం కాలనీవాసులు బేతంచెర్లలో నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ఓ రైతు తన బోరు నీటిని వదిలేవాడని, అయితే పంటల సాగుకు నీళ్లు సరిపోవడం లేదని ఆయన నీళ్లు వదలడం లేదని గ్రామస్థులు అధికారులకు ఫిర్యాదు చేశారు. గతంలో సమస్యను సర్దుబాటు చేస్తాడంతో ఆయన బోరు వేయించారని, పైపులైన్, మోటారు ఏర్పాటుకు నిధులు లేక బోరు నిరుప యోగంగా మారిందని చెప్పారు.

భక్తిశ్రద్ధలతో మహానారాయణ హోమం


హోమంలో పాల్గొన్న దంపతులు

బనగానపల్లెరూరల్: మండల పరిధిలోని నందవరం గ్రామ కోదండరామ స్వామి ఆలయంలో గురువారం మహా నారాయణ హోమం నిర్వహించారు. ఈనెల 2 నుంచి ఆలయంలో సీతారామ లక్ష్మణ హనుమత్సమేత విగ్రహాలకు ప్రతిష్ఠ పూజలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం ఉదయం ప్రాతఃకాలపూజ, మహానారాయణ హోమం, సాయంత్రం ధాన్యాధివాసం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు తులసీరెడ్డి, పీఆర్ వెంకటేశ్వర్‌రెడ్డి, పీఆర్ పార్థసారధిరెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

' తుంపర సేద్యంపై అవగాహన పెంచుకోవాలి'


తుంపర సేద్యంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో శ్రీకృష్ణ

అవుకు: రైతులు తుంపర సేద్యంపై అవగాహన పెంచుకోవాలని వ్యవసాయాధికారి శ్రీకృష్ణ సూచించారు. గురువారం మండలంలోని శింగనపల్లెలో రైతులకు తుంపర సేద్యంపై అవగాహన కల్పించారు. వర్షం కురవక పోవడంతో వేరుశనగ, మినుము పంటలు ఎండు దశకు చేరుకుంటున్నాయని, వర్షాభావ పరిస్థితులలో తుంపర సేద్యంతో పంటలను కాపాడుకోవచ్చని తెలిపారు. బెట్టల నివారణకు 2శాతం యూరియా ద్రావణాన్ని లేదా 19:19:19 ద్రావణాన్ని పైరుపై పిచికారీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఈవోలు సౌజన్య, అమృత, యశోద, లక్ష్మీ, సావిత్రి, రైతులు రామిరెడ్డి, సత్యం, సూర్యనారాయణ రెడ్డి, రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల మండలంలో ఎంఆర్ వ్యాక్సిన్

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని ఎర్రగుడి, హనుమంతుగుండం, తిమ్మనాయునిపేట గ్రామాల పరిధిలోని పాఠశాల విద్యార్థులకు తట్టు,రుబెల్లా వ్యాక్సిన్ వేశామని ఎంపీహెచ్ఈవో సుదర్శన్ రెడ్డి చెప్పారు. తిమ్మనాయునిపేట మదర్‌ల్యాబ్ పాఠశాలలో టీకాలు వేసే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. మొత్తం 146 మంది విద్యార్థులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త తిరుపాల మ్మ, ఆశావలం టీర్లు, చిన్నకాంతమ్మ, రామాంజనమ్మ, ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణుడు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలకు తాగునీటి సౌకర్యం


పాఠశాలలో బోరు వేయిస్తున్న దృశ్యం

సంజామల: సంజామలలోని కస్తూర్బా పాఠశాల విద్యార్థినులకు తాగునీటి వసతి కల్పించేందుకు బోరు వేయిస్తున్నట్లు సీటీవో నాదాస్వరం నరసింహులు ముందుకొచ్చారు. గురువారం ఆయన సొంత నిధులతో పాఠశాలలో బోరు వేయించారు. విద్యుత్ మోటరు కూడా ఏర్పాటుచేయిస్తానని చెప్పారు.

ఆయ్యప్ప ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతం


వ్రతంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి ఇందిరమ్మ

బనగానపల్లె: పట్టణ శివారులోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి ఇందిరమ్మ సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్నారు. శ్రావణమాసం ఏకాదశి సందర్భంగా వేద పండితులు సమక్షంలో నిర్వహించిన వ్రతంలో ఆమెతో మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

నేడు కుంకుమార్చన

కొలిమిగుండ్ల: వరలక్ష్మీ వ్రతం సందర్భంగా లలితా సుందరేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం సాయంత్రం 4 గంటలకు సామూహిక కుంకుమార్చన నిర్వహిస్తున్నట్లు సమరసత సేవా ఫౌండేషన్ మండల ప్రచారక్ శ్రీనివాసులు తెలిపారు. మహిళలంతా ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు.

వరలక్ష్మి వ్రతం

అవుకు: పట్టణంలోని వాసవీ మాత ఆలయంలో శుక్రవారం వరలక్ష్మి వ్రతం నిర్వహిస్తున్నట్లు అర్చకుడు హరికృష్ణ శాస్త్రి తెలిపారు. శ్రావణ మాసం సందర్భంగా ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృతాభిషేకం, సహస్ర నామావళి, సాయంత్రం కుంకుమార్చన, ప్రత్యేక పూజలు ఉంటాయని ఆయన చెప్పారు.

ధ్వజస్తంభ ప్రతిష్ఠ

అవుకు: మండల పరిధిలోని ఉప్పలపాడులోని రామాలయంలో శుక్రవారం ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించనున్నట్లు గ్రామస్థుడు సూర్యప్రకాష్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి కోవెలకుంట్ల మాజీ ఎమ్మెల్యే చల్లా రామకృష్ణారెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొంటారని చెప్పారు. గతంలో నిర్మించిన ధ్వజస్తంభం శిథిలావస్థకు చేరుకోవడంతో కొత్త ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠిస్తున్నట్లు సూర్యప్రకాష్‌రెడ్డి తెలిపారు.

'విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి'

కొలిమిగుండ్ల: విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలని ఎంఈవో శ్రీధర్‌రావు ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం ఇటిక్యాల ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. గణితం, ఇంగ్లీష్, తెలుగు పాఠ్యాంశాలలో ప్రశ్నలు వేశారు. ఉపాధ్యాయుల పనితీరు, రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో సీఆర్పీలు రమేష్, మద్దిలేటి, ప్రధానోపాధ్యాయుడు సుంకన్న, ఉపాధ్యాయురాలు దేవి పాల్గొన్నారు.


విద్యార్థులను ప్రశ్నలు అడుగుతున్న ఎంఈవో

ధ్యాన మందిరానికి భూమి పూజ

సంజామల: సంజామలలో సుబ్రహ్మణ్యేశ్వర ధ్యాన మం దిర నిర్మాణానికి గురువారం భూమి పూజ చేశారు. గ్రామానికి చెందిన సూదుల ఈశ్వర్ రెడ్డి మందిర నిర్మాణానికి స్థలాన్ని విరాళంగా ఇచ్చారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పెండేకంటి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో మందిర నిర్మాణం చేపట్టనున్నారు.



భూమి పూజ చేస్తున్న దృశ్యం

విద్యార్థులకు యూనిఫాం పంపిణీ



విద్యార్థినికి యూనిఫాం అందచేస్తున్న సర్పంచు ప్రసాద్

సంజామల: పేరుసోముల జడ్పీ పాఠశాల విద్యార్థులకు సర్పంచు టీవీన్ ప్రసాద్ దుస్తులు పంపిణీ చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా భోజనం, దుస్తులు, పుస్తకాలను ఇస్తారని ఆయన చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు.


కోవెలకుంట్లలో..

కోవెలకుంట్ల: పట్టణంలోని ఎంపీపీ మెయిన్ పాఠశాలలో 133 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 2 జతల చొప్పున ప్రధానోపాధ్యాయుడు ఈశ్వరయ్య గురువారం యూనిఫాంలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కురవని చినుకులు ఎండుతున్న మినుము

వర్షాభావంతో దెబ్బతిన్న పంట

కొలిమిగుండ్ల: వానచినుకులు కురవక పోవడంతో మినుము పంట ఎండిపోతుంది. కొలిమిగుండ్ల మండలం గొర్విమానుపల్లె మజార గ్రామం కొండమీదిపల్లెలో 500 ఎకరాల సాగు భూమి ఉంది. ఈ గ్రామం 500 అడుగుల ఎత్తైన కొండపై ఉండడంతో కేవలం వర్షాధారంగానే పంటలు పండిస్తారు. అది కూడా ఖరీఫ్‌లోనే పండిస్తారు. గత ఏడాది సరైన వర్షాలు లేక పంటలు పండించలేదు. ఈ ఏడాది ఖరీఫ్ ప్రారంభంలో కురిసిన అరకొర వర్షాలకు సుమారు 300 ఎకరాల్లో మినుము పంట సాగు చేశారు. ప్రస్తుతం మినుము మొక్కలు జానెడు ఎత్తు పెరిగాయి. ఈ సమయంలో పంటకు వర్షం అవసరం. అయితే వరుణుడు కరుణించకపోవడంతో పంట ఎండిపోతుంది. కొందరు రైతులు పూర్తిగా ఆశలు వదులుకొని పశువులకు దాణాగా వదిలేశారు. ఎకరాకు రూ.5వేలు ఖర్చు పెడితే వర్షం కురవక పంటలు ఎండుతుండడం చూసి రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు.



మినుము పంటను మేస్తున్న పశువులు

నష్టపరిహారం చెల్లించాలి



మినుము పంట పూర్తిగా ఎండిపోయింది. పశువులకు దాణాగా వదిలేశాం. గత ఏడాది పంట సాగు చేయలేదు. ఈ ఏడాది సాగు చేసినా వర్షం కురవక ఎండిపోతుంది. భారీ నష్టాన్ని రైతులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి.

\- నరసింహారెడ్డి

నంద్యాల ఉప ఎన్నికలో పోటీ

● భారత దివ్యాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు నాగేశ్వరరావు



సమావేశంలో మాట్లాడుతున్న నాగేశ్వరరావు

ఆళ్లగడ్డ: దివ్యాంగుల ఆత్మగౌరవం కోసం నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నికలో దివ్యాంగుల అభ్యర్థిని పోటీలో దింపుతున్నామని అఖిల భారత దివ్యాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు నాగేశ్వరరావు గురువారం తెలిపారు. పట్టణంలోని మదర్‌థెరిస్సా అనాథాశ్రమంలో ఏర్పాటు చేసిన దివ్యాంగుల సమావేశంలో మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరిస్తోందని ఆరోపించారు. దివ్యాంగులకు పింఛన్ రూ.5 వేలకు పెంచాలని, రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నికలో పోటీ చేసేందుకు ఈనెల 5వ తేదిన దివ్యాంగుల నాయకుడు, న్యాయవాది ఎ.బాలసుబ్బయ్య నామినేషన్ దాఖలు చేస్తారని చెప్పారు. నామినేషన్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున దివ్యాంగులు నంద్యాలకు తరలి రావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షుడు మల్లికార్జునరావు, నాయకులు మద్దిలేటియాదవ్, నాగేశ్వర్‌రెడ్డి, సంజీవకుమార్‌యాదవ్, బాషా, ఓబులేసు, షరీఫ్, యాకోబు, సలొమెన్ పాల్గొన్నారు.

7న ఆలయం మూసివేత: ఈవో

శిరివెళ్ల: చంద్రగ్రహణం సందర్భంగా ఈనెల 7న మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సర్వలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని మూసివేయనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి జనార్ధన, అర్చకులు రంగనాయకులుస్వామి, పవన్‌కుమార్‌శర్మ గురువారం తెలిపారు. పౌర్ణమిని పురస్కరించుకొని ఈనెల 7వ తేదీన ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీదేవి, భూదేవి సమేత నారసింహుడి ఉత్సవమూర్తులకు కల్యాణం, సుదర్శన హోమం, పూర్ణాహుతి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కల్యాణం అనంతరం మధ్యాహ్నం నుంచి ఆలయాన్ని మూసివేసి 8వ తేది మంగళవారం వేకువ జామున సంప్రోక్షణ నిర్వహిస్తామని వారు తెలిపారు. స్వామివారికి అభిషేకం, ఆకుపూజ, కుంకుమార్చన నిర్వహించి భక్తులకు దర్శనం కల్పిస్తామని ఈవో తెలిపారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేష్ఠం: సీడీపీవో

ఆళ్లగడ్డ: తల్లిపాలు బిడ్డకు శ్రేష్ఠమని సీడీపీవో పద్మావతి అన్నారు. తల్లిపాల వారోత్సవాలపై గురువారం అంగన్‌వాడీ కార్యకర్తలతో ఐసీడీఎస్ కార్యాలయం నుంచి పాతబస్టాండు వరకు ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడ్డారు. తల్లి బిడ్డకు జన్మనిచ్చిన వెంటనే ముర్రుపాలు తాపాలని, ఈ పాలలో రోగ నిరోధకశక్తి విటమిన్లు ఉంటాయని తెలిపారు.

సారా, గంజాయి స్వాధీనం

అవుకు: మండలంలోని శింగనపల్లెకు చెందిన శివయ్య, నాగరాజు, కిశోర్‌కుమార్‌ల నుంచి 45 లీటర్ల సారాను ఎస్‌ఐ వెంకటరామిరెడ్డి గురువారం స్వాధీనం చేసుకున్నారు. చెర్లోపల్లెకు చెందిన తెలుగు సుబ్బన్న, నారాయణమ్మ నుంచి గంజాయి ప్యాకెట్లు, మట్కా చీటీలు స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండుకు పంపారు.

బైండోవర్ కేసులు

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని బి ఉప్పలూరు గ్రామానికి చెందిన 8 మందిపై ఎస్‌ఐ వెంకటసుబ్బయ్య బైండోవర్ కేసు నమోదు చేశారు. గ్రామంలో శాంతిభద్రతలు, నంద్యాల ఉప ఎన్నికల దృష్ట్యా కంభం చంద్ర, పెద్దిరాజు, శివయ్య, శివతో పాటు మరో నలుగురిపై కేసు నమోదు చేశారు.

బెల్టు షాపు నిర్వాహకుడి అరెస్టు

సంజామల: బేతంచెర్ల మండల పరిధిలోని సిమెంట్‌నగర్‌లో బెల్టు షాపులపై బేతంచెర్ల ఎస్‌ఐ జీఎండీ బాషా సిబ్బందితో దాడి చేశారు. బెల్టుషాపు నిర్వాహకుడు వన్నూరును అరెస్టుచేసి అతడి నుంచి 14 బెంగళూరు మల్టీ విస్కీ ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

శరవేగంగా చెక్‌డ్యాం పనులు



వాగులో జరుగుతున్న చెక్‌డ్యాం పనులు

బనగానపల్లె: పట్టణాన్ని ఆనుకుని ఉన్న జుర్రేరు వాగులో రూ.38.35లక్షలతో నిర్మిస్తున్న చెక్‌డ్యాం పనులు 10 రోజుల నుంచి వేగంగా జరుగుతున్నాయి. భవిష్యత్‌లో తాగునీటి సమస్య తలెత్తకుండా బోర్లలో భూగర్భ జలాలు పెంచేందుకు డ్యాం నిర్మిస్తున్నారు. చెక్‌డ్యాంకు ఎమ్మెల్యే నిధులు మంజూరు చేయించారు. నేలమఠం సమీపంలోని జుర్రేరు వాగుపై చెక్‌డ్యాం పనులు కొనసాగుతున్నాయి. నెల రోజుల్లో పనులు పూర్తి కానున్నట్లు మైనర్ ఇరిగేషన్ ఏఈ రాంమోహన్‌రెడ్డి తెలిపారు. పనులు పూర్తయిన వెంటనే నేలమఠం అవల ఒక చెక్‌డ్యాం, ఎస్సార్బీసీ బ్రిడ్జి సమీపంలో మరో చెక్ డ్యాం నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. మూడు చెక్‌డ్యాంలు నిర్మాణం పూర్తయితే భూగర్భజలాలు పెరిగి పట్టణంలోని బోర్లలో నీరు సమృద్ధిగా చేరడంతో పట్టణానికి మంచినీటి సమస్య ఉండదని తెలిపారు.

'రూ.90 లక్షలతో 30 చెక్‌డ్యామ్‌లు'

ఉయ్యాలవాడ: మండలంలోని వాటర్‌షెడ్ గ్రామాల్లో రూ.90 లక్షలతో 30 చెక్‌డ్యామ్‌లను నిర్మించామని వాటర్‌షెడ్ పీవో విజయమోహన్ తెలిపారు. రూపనగుడి గ్రామంలో ఎర్రవాగు వంకపై నిర్మించిన చెక్‌డ్యామ్ పరిమాణానికి బుధవారం కొలతలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూపనగుడి గ్రామంలో ఎర్రవాగు వంకపై మూడు చెక్‌డ్యామ్‌లు, గోవిందపల్లెలో చిన్నవాగు, పెద్దవాగు వంకలపై 4, మాయలూరు, ఎర్రవాగు వంకపై 6, మన్నెవాగు వంకపై 2, అల్లూరు గొల్లవాగుపై 8, మన్నె వాగుపై 4, తుడుమలదిన్నె మునమళ్లమెట్ట వాగుపై 3 చెక్‌డ్యామ్‌లు నిర్మించామని తెలిపారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

'రైతు సంక్షేమ పథకాలను వివరించండి'

ఆళ్లగడ్డ: ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గురించి రైతులకు వివరించాలని రుద్రవరం ఏవో ప్రసాదరావు సూచించారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం మూడు రోజుల పాటు జరిగే ఎంపీఈవోల శిక్షణ కార్యక్రమాన్ని ఏడీఏ వరప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు ఖరీఫ్, రబీ సీజన్‌లలో సాగు చేసే పంటల వివరాలను, దిగుబడులను సాధించేందుకు సూచనలు, సలహాలు, ఇవ్వాల్సిన విధి విధానాలను వివరించారు. వర్షాభావ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల వివరాలను, పొలంబడి, పొలం పిలుస్తోంది వంటి వాటిపై మొదటి రోజు శిక్షణ ఇచ్చారు.

ఆంధ్రాబ్యాంక్ మేనేజర్‌గా శేషగిరిరావు


డోన్: డోన్ ఆంధ్రాబ్యాంక్ మేనేజర్‌గా శేషగిరిరావు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఆంధ్రాబ్యాంక్ మేనేజర్‌గా పనిచేస్తున్న గోపాలక్రిష్ణయ్య క ర్నూలులోని వెంకటరమణ కాలనీ ఆంధ్రాబ్యాంక్ బ్రాంచ్‌కు బదిలీ అయ్యారు. దీంతో ఆయన స్థానంలో శేషగిరిరావు నియమితులయ్యారు. అదే విధంగా ఆంధ్రాబ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్‌గా లావణ్య గురువారం బాధ్యతలు చేపట్టారు.

డోన్ సినిమాలు

రాజా : గౌతమ్‌నంద
శ్రీరామ : ఫిదా
రాఘవేంద్ర: రాక్షసి
శ్రీనివాస : నిన్నుకోరి

ఎండుతున్న మామిడి

- మూడేళ్లుగా తీవ్ర వర్షాభావం
- ఒట్టిపోయిన బోర్లు
- తడి అందక దెబ్బతింటున్న తోటలు
- గగ్గోలు పెడుతున్న రైతులు


వర్షాభావంతో ఎండిన మామిడి తోట

ప్యాపిలి: మూడేళ్లుగా వర్షాభావ పరిస్థితులు మండలాన్ని వెంటాడుతూనే ఉన్నాయి. దీంతో సాగు చేసిన పంటలతోపాటు తోటలు కూడా ఏయేటికాయేడు దెబ్బతింటూ వస్తున్నాయి. దీంతో కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చిన మామిడి, సపోటా వంటి తోటలు నీరు లేక ఎండిపోతున్నాయి. రైతులు వేలకు వేలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన తోటలు కళ్లెదుటే ఎండిపోతుంటే రైతులు గుండెకోతకు గురవుతున్నారు. మండలంలోని కలచట్ల, వెంగళాంపల్లి, ఏనుగమర్రి, ప్యాపిలి, పోదొడ్డి, మాందొడ్డి, అలేబాదు తాండ తదితర గ్రామాల్లో రైతులు మామిడి తోటలను సాగు చేశారు. ఆయా గ్రామాల్లో దాదాపు 500 ఎకరాల్లో తోటలను పెంచారు. వర్షాభావం వల్ల పంటలు ఏటా దెబ్బతినడంతో రైతులు ఆర్థికంగా చితికిపోయారు. పండ్ల తోటల సాగు లాభదాయకంగా ఉంటాయని అధికారులు చెప్పడం తో రైతులు ఉద్యాన వనశాఖ, ఉపాధి హామీ పథకం కింద మామిడి తోటలను సాగు చేశారు. అయితే గత మూడు, నాలుగేళ్లుగా మండలంలో పూ ర్తి వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో తోటల్లోని బోర్లు పూర్తిగా ఒట్టిపోయాయి. దీంతో నీరందక పలు గ్రామాల్లో మామిడి తోటలు ఎండుముఖం పట్టాయి. సాగు చేసిన పంటలతోపాటు తోటలు కూడా నాశనమవుతుంటే ఏం చేయాలో దిక్కుతోచడం లేదని మామిడి రైతులు వాపోతున్నారు.

చెట్లు ఎండిపోతున్నాయి



ఆరుగాలం కష్టపడి మూడెకరాల్లో మామిడి తోటను సాగు చేశాను. బోరులో నీరు లేకపోవడంతో చెరువు నుంచి నీళ్లు తెచ్చి చెట్లను కాపాడుకున్నా. అయితే మూడేళ్లుగా నెలకొన్న కరువు ప్రభావం వల్ల చెరువులు, బోర్లలో నీరు పూర్తిగా ఇంకిపోయింది. దీం తో తోట నిలువునా ఎండిపోతోంది. ప్రభుత్వం తమను ఆదుకోవాలి.

- రామానాయక్, మామిడి రైతు, అలేబాదుతాండ

ఆటో ఢీకొని బాలుడికి తీవ్రగాయాలు

డోన్(రూరల్): పట్టణంలోని గుత్తిరోడ్డులో ఆటో ఢీకొన్న సంఘటనలో బాలుడికి తీవ్రగాయాలయ్యాయి. పట్టణ ఎస్ఐ శ్రీనివాసులు తెలిపిన వివరాలివి.. పట్టణంలోని తారకరామనగర్‌కు చెందిన ఎరుకలి కావడిఅమ్ము అనే బాలుడిని ఆటో ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. బాలుడిని ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు: సీఐ

డోన్(రూరల్): ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని డోన్ సీఐ శ్రీనివాసులు హెచ్చరించారు. గురువారం మండలంలోని కొత్తబురుజు గ్రామంలో అనుమానాస్పద ప్రాంతాలను, ఇళ్లను తనిఖీ చేశారు. అనంతరం గ్రామ ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న విషయాలకు గొడవలకు దిగి గ్రామాల్లో అశాంతి రేపి తే సహించమని హెచ్చరించారు. అటువంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామన్నారు. ఆయన వెంట రూరల్ ఎస్ఐ రామసుబ్బయ్య, పోలీసు సిబ్బంది ఉన్నారు.

విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి: ఏఐఎస్ఎఫ్

వెల్దుర్తి: ఏఐఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 10న చేపట్టిన విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఆ సంస్థ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు క్రిష్ణ పిలుపునిచ్చారు. గురువారం వెల్దుర్తి పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాలలు, హాస్టళ్ల మూసివేత ఎత్తివేయాలని, విద్యార్థులకు సౌకర్యాలు పెంచాలని డిమాం డ్ చేశారు. అదే విధంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు హరిక్రిష్ణ, సూర్యప్రకాష్, మహేష్, రామ్, మధు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలపై విద్యార్థినులకు అవగాహన

డోన్(రూరల్): పట్టణంలోని శ్రీసుధ విద్యాలయంలో గురువారం ఎన్నికలపై విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎన్నికల నామినేషన్, విత్‌డ్రాయల్, పోలింగ్ నిర్వహణ, ఓట్లు వేసే విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ వేణుగోపాల్, ప్రిన్సిపాల్స్ శ్రీమాళి, నేహానాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఓటు వేస్తున్న విద్యార్థినులు

'చిన్నారుల ఆరోగ్యంపై అశ్రద్ధ వద్దు'


చిన్నారులకు టీకాలు వేస్తున్న ఆరోగ్య కార్యకర్త

డోన్(రూరల్): చిన్నారుల ఆరోగ్యంపై అశ్రద్ధ తగదని శ్రీనివాస విద్యానికేతన్ కరస్పాండెంట్ నాగిరెడ్డి తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎంఆర్ వ్యాక్సిన్‌ను చిన్నారులకు తప్పనిసరిగా వేయించాలన్నారు. గురువారం శ్రీనివాస విద్యానికేతన్‌లో తట్టు, రుబెల్లా టీకాను విద్యార్థులకు ఆరోగ్య కార్యకర్తల ద్వారా వేయించారు. పాఠశాల హెచ్ఎం ప్రతాప్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

'సంక్షేమ బోర్డు నిధులను మళ్లించొద్దు'

డోన్(రూరల్): భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నిధులను వేరే పథకాలను మళ్లించవద్దని ఏపీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు చిన్నరహిమాన్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రన్న బీమాకు వాడుకున్న రూ.234కోట్లు, కిడ్నీ బాధితులకు బదలాయించిన రూ.20కోట్లు సంక్షేమ బోర్డులో తిరిగి జమ చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు సు రేంద్ర, కిట్టు, ఏఐటీయూసీ నాయకులు అబ్బాస్ పాల్గొన్నారు.

'రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి'

డోన్(రూరల్): అనంతపురంలో వలసల నివారణపై జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని బీకేఎంయూ డోన్ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు వరదరాజులు, నారాయణ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. వ్యవసాయ పనులు లేక గ్రామాలు ఖాళీ అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేందుకు ఈ నెల 6, 7వ తేదీల్లో ఏర్పాటు చేసిన రాష్ట్ర సదస్సుకు తరలిరావాలని పిలుపునిచ్చారు.

'వడ్డెర్లకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి'

డోన్: వడ్డెర్లకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని అఖిల భారత వడ్డెర సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి శిల్పి సుబ్బరాయుడు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని 13 జిల్లాల్లో వడ్డెర కులస్థుల జనాభా 65లక్షలు ఉందన్నారు. అయితే రాష్ట్రంలో రాజకీయంగా వడ్డెరులు ఒక ఎమ్మెల్యే గాని, ఒక ఎంపీ గాని లేరన్నారు. చట్టసభల్లో వడ్డెర్ల సమస్యలపై వాణి వినిపించేందుకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. మైనింగ్ గనుల్లోనూ వడ్డెర సొసైటీలకు 20శాతం ఇవ్వాలన్నారు.

7న చేతిరాతపై జిల్లా స్థాయి పోటీలు

డోన్(రూరల్): చేతిరాతపై ఈనెల 7న జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు యల్లమాంబేశ్వరిదేవి ఆలయ నిర్వాహకుడు ఏఈ నాగరాజు గురువారం తెలిపారు. శ్రావణ పౌర్ణమిని పురస్కరించుకొని ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనదలచిన వారు 5వతేదీలోపు రూ.100 ప్రవేశ రుసుం చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని కో రారు. పోటీల్లో గెలుపొందిన వారికి నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామన్నారు. మరిన్ని వివరాల కోసం 8520852058 నెంబరును సంప్రదించాలన్నారు.

'సమస్యల పరిష్కారానికే పోరాటం'

డోన్(రూరల్): విద్యార్థుల సమస్యల పరిష్కారానికి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సమాఖ్య ముందుండి పోరాటాలు చేస్తుందని ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు లక్ష్మణసాయి అన్నారు. గురువారం పట్టణంలోని పలు కళాశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. హక్కుల సాధన కోసం విద్యార్థులు పోరాటాలు చేయాలన్నారు. విద్యారంగాన్ని ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో నాయకులు రామక్రిష్ణనాయక్, పురుషోత్తం, శివ, రవితేజ, శివకుమార్, హరి, చిన్నా పాల్గొన్నారు.

నంద్యాలకు తరలివెళ్లిన వైసీపీ నాయకులు

వెల్దుర్తి: వైసీపీ అధినేత వైఎస్ జగన్ నంద్యాలలో చేపట్టిన బహిరంగ సభకు గురువారం వెల్దుర్తి వైసీపీ నాయకులు తరలివెళ్లారు. చెరుకులపాడు ప్రదీప్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కన్వీనర్ రవిరెడ్డి, గోవర్ధనగిరి, శ్రీ రంగాపురం ఎంపీటీసీలు గోపాల్, సుంకిరెడ్డి, నాయకులు మధుసూదన్‌రెడ్డి, వెంకటనాయుడు, రమణారెడ్డి, చక్రపాణిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, అరిఫ్ నంద్యాలకు వెళ్లారు.

ఐటీఐలో అడ్మిషన్ల కోసం దరఖాస్తులు: ప్రిన్సిపాల్

డోన్(రూరల్): ప్రభుత్వ ఐటీఐలో వివిధ ట్రేడులలో అడ్మిషన్ల కోసం దరఖాస్తులు ఇస్తున్నట్లు డోన్ ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రూ.10 చెల్లించి దరఖాస్తులు పొందాలన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈ నెల 15వ తేదీ సాయంత్రంలోపు కళాశాలలో అందజేయాలన్నారు.

'గొర్రెల బీమాకు నిధులివ్వండి'

కర్నూలు(అగ్రికల్చర్): జిల్లాలో గొర్రెల పెంపకం దారుల సంఘాలకు బీమా సౌకర్యం కల్పించి నిధులు ఇవ్వాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రంగస్వామి కోరారు. ప్రకృతి వైపరీత్యాలు, ఆక్సిడెంట్లతో గొర్రెలు, మేకలు చనిపోతే పెంపకందారులు నష్టపోకుండా ప్రభుత్వం గొర్రెలు, మేకలకు బీమా పథకాన్ని అమలు చేస్తోందని రంగస్వామి తెలిపారు. ఈ బీమా పథకానికి 2014 నుంచి ప్రభుత్వం బీమా అమలుకు నిధులు విడుదల చేయడం లేదని ఆయన విమర్శించారు.

నాణ్యత గాలికి

● ఐహెచ్ఎస్‌డీపీ కాలనీలో డ్రైనేజీల నిర్మాణం తీరిది..



కాలనీలో జరుగుతున్న డ్రైనేజీ పనులు



గుంతలమయంగా మారిన రోడ్లు

ఐహెచ్ఎస్‌డీపీ కాలనీలో మురుగు కాల్వల నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వీరి కాసుల కక్కుర్తి వల్ల పది కాలాలపాటు పదిలంగా ఉండాల్సిన డ్రైనేజీలు నిర్మాణదశలోనే కూలిపోతున్నాయి. రాజీవ్ గృహకల్ప ఎదురుగా ఉన్న ఇందిరమ్మ కాలనీ (ఐహెచ్ఎస్‌డీపీ) ఆరేళ్లుగా అభివృద్ధికి దూరంగా ఉంది. ప్రస్తుతం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో అక్కడ డ్రైనేజీ నిర్మాణాలు జరుగుతున్నాయి. కాంట్రాక్టర్లు నాణ్యత లేకుండా సైడ్‌వాల్స్ నిర్మిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇంజనీరింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడాన్ని స్థానికులు విమర్శిస్తున్నారు. వేసిన కొన్నిరోజులకే కాల్వలు ధ్వంసమయ్యేలా ఉన్నాయని, ఇలాంటి పనులు చేసి ఏం ప్రయోజనమని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు పనులను తనిఖీ చేస్తే నాణ్యత విషయం బయటపడుతుందని, కానీ ఇటువైపు రావడం లేదని అంటున్నారు.

- కల్లూరు

నాసిరకంగా డ్రైనేజీ నిర్మాణాలు..

ఇందిరమ్మ కాలనీలో డ్రైనేజీ కాల్వల నిర్మాణం నాసి రకంగా ఉంది. మా ఇంటి దగ్గర నిర్మించిన సైడ్ వాల్ మరుసటి రోజుకే విరిగిపోయింది. రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. అధికారులు ఎవరూ తనిఖీ చేయడం లేదు. ఇలాంటి కాల్వలు వేసీ ప్రయోజనం లేదు. ఇసుక, కంకర నాణ్యత లేనిది వాడుతున్నారు. సిమెంటు కొద్దిగా కలుపుతున్నారు. డబ్బు ఖర్చు తప్ప వీటివల్ల ప్రయోజనం ఏమీ ఉండదు. అధికారులు దగ్గరుండి పనులు తనిఖీ చేస్తే బాగుంటుంది.

- మంగమ్మ, కాలనీవాసి

అస్తవ్యస్తంగా రోడ్లు..

డ్రైనేజీ నిర్మాణాలకోసం ఉన్న రోడ్డు తవ్వేశారు. దీంతో రహదారి గుంతలమయమైంది. వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. అధికారులు స్పందించి సీసీ రోడ్లు వేయించాలి. డ్రైనేజీ వ్యవస్థ నాణ్యంగా ఏర్పాటయ్యేలా చూడాలి. చాలాకాలం తరువాత కాలనీలో పనులు చేపట్టారు. కానీ పూర్తయిన కొన్నాళ్లయినా ఉపయోగపడాలి కదా!

- సావిత్రమ్మ, కాలనీవాసి

టీడీపీ అభ్యర్థి గెలుపు ఖాయం

● టీఎన్ఎస్ఎఫ్ ధీమా

కర్నూలు(రూరల్): నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు ఖాయమని తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎద్దుపెంట అంజి ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం టీడీపీ జిల్లా కార్యాలయంలో టీఎన్ఎస్ఎఫ్ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజి మాట్లాడుతూ ఆళ్లగడ్డ వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే శోభానాగిరెడ్డి చనిపోతే సాంప్రదాయాన్ని పాటించి టీడీపీ అభ్యర్థిని నిలుపలేదన్నారు. కాని నేడు వైఎస్ జగన్ సాంప్రదాయాలను తుంగలో తొక్కి నంద్యాలలో శిల్పా మోహన్‌రెడ్డిని పోటీలో పెట్టడం దారుణమన్నారు.

ఆ మద్యం దుకాణాలు తొలగిస్తాం

● అఖిలపక్షానికి యజమానుల హామీ



అఖిలపక్ష పార్టీల నాయకులతో చర్చిస్తున్న దుకాణదారు

కల్లూరు: వక్కెరవాగు వద్ద ఉన్న మద్యం దుకాణాలు తొలగిస్తామని అఖిలపక్ష నాయకులకు మద్యం దుకాణాల యజమానులు హామీ ఇచ్చారు. గురువారం కల్లూరులోని లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో సీపీఎం రమణమూర్తి అధ్యక్షతన నిర్వహించిన అఖిలపక్షాల సమావేశంలో మద్యం దుకాణం యజమాని నారాయణగౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారుల ఆదేశాలతో రాజకీయ పార్టీల నేతలకు, మద్యం దుకాణాల యజమానుల ప్రతినిధి నారాయణగౌడ్‌కు మధ్య ఒప్పందం కుదిరింది. నెల రోజుల్లో షాపులను తొలగిస్తామని ఆయన అంగీకరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌వీ రామక్రిష్ణ, జీ.రామక్రిష్ణ, ఎస్.అల్లీపీరా, జగదీష్, మద్దిలేటి రెడ్డి, లక్ష్మీదేవమ్మ, వాడాల శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

సీ క్యాంప్ రైతు బజార్

గురువారం ధరలు (కిలో.. రూ.)

టమోటా	50
వంకాయ	36
బెండ	20
పచ్చిమిర్చి	40-46
కాకర	22
బీర	14
క్యాలీఫ్లవర్	36
క్యారెట్	64
క్యాబేజీ	24
బీన్స్	50
దొండ	28
ఆలు	20
ఉల్లి	12
చౌలేకాయలు	18
సొరకాయ	10
బుడంకాయ	10
దోసకాయ	14
చిక్కుడు	36
బీట్‌రూట్	36
ముల్లంగి	28
సీమవంకాయ	30
మునగ(1)	2
నిమ్మ(1)	2
అల్లం	60
చామ	36
క్యాప్సికం	46
ఎర్రమిర్చి	42

- కర్నూలు(అగ్రికల్చర్)

ఉస్మానియాలో ఎన్‌సీసీకి ఎంపికలు

కర్నూలు(ఎడ్యుకేషన్): స్థానిక ఉస్మానియా కళాశాలలో గురువారం ఇంటర్మీడియట్, డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఎన్‌సీసీ సెలక్షన్స్ జరిగాయి. దీనికి 400 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరికి రన్నింగ్, దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించి ఎంపిక చేశారు. ఎన్‌సీసీ అధికారి కబీర్‌బాషా మాట్లాడుతూ ఎన్‌సీసీలో చేరడం వల్ల జీవితంలో మంచి క్రమశిక్షణ అలవడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హిదయతుల్లా, ఆర్మీ సిబ్బంది సిద్ధయ్య పాల్గొన్నారు.



ఎన్‌సీసీ సెలక్షన్స్‌కి హాజరైన విద్యార్థులు

జి.పుల్లయ్య విద్యార్థికి జాతీయ ర్యాంకు

కర్నూలు(ఎడ్యుకేషన్): జి.పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విద్యార్థి కే.సుమంత్ జాతీయ స్థాయిలో జరిగిన కోడ్ వీటా కోడింగ్ పోటీ పరీక్షలో 296వ ర్యాంక్ సాధించాడు. ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ నిర్వహించిన ఈ పోటీలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సుమంత్.. జోనల్ స్థాయిలో 58వ ర్యాంక్‌ను కైవసం చేసుకున్నారు. కళాశాల ఛైర్మన్ జీవీఎం మోహన్‌కుమార్, ప్రిన్సిపాల్ డా.సీ.శ్రీనివాసరావు, డీన్, డా.ఎస్.ప్రేమ్‌కుమార్, డా.ఎం.గిరిధర్ కుమార్ విద్యార్థిని అభినందించారు.



విద్యార్థిని అభినందిస్తున్న డీన్ ప్రేమ్‌కుమార్

నేడు బస్సుల్లో ఖాళీ సీట్ల వివరాలు

రూటు	ఏ/సీ బస్సుల్లో		నాన్ ఏ/సీ బస్సుల్లో	
	పగలు	రాత్రి	పగలు	రాత్రి
హైదరాబాద్	95	32	247	173
బెంగళూరు	33	24	198	191
చెన్నై	0	51	60	29
విజయవాడ	0	0	245	159

రిజర్వేషన్ కోసం సెల్: 9959225826 (కర్నూలు రూరల్)

6న సైకాలజిస్టులకు శిక్షణ: లక్ష్మన్న



మాట్లాడుతున్న సైకాలజిస్ట్ పెద్దిగారి లక్ష్మన్న

కర్నూలు(హాస్పిటల్): మానసిక సమస్యల పరిష్కారంలో ఈ నెల 6న విజయవాడలో సైకాలజిస్టులకు శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రెసివ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దిగారి లక్ష్మన్న తెలిపారు. నగరంలోని స్థానిక మహమ్మదీయ వక్ఫ్ కాంప్లెక్స్‌లోని అమృత సైకలాజికల్ కౌన్సిలింగ్ సెంటర్‌లో ఆయన మాట్లాడుతూ 6న విజయవాడలోని గాంధీనగర్‌లోని హోటల్ బలాపురంలో నిర్వహించే ఒక రోజు శిక్షణలో హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ క్లినికల్ సైకాలజిస్ట్ చెన్నంశెట్టి వెంకటసుబ్బయ్య, జాతీయ అధ్యక్షుడు డాక్టర్ 'కమలాకర్ శిక్షణ ఇస్తామన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.బాలాజీరావు, రమేష్, శ్యాంసుందర్‌ఆచారి పాల్గొన్నారు.

మద్యం దుకాణాన్ని అడ్డుకుంటాం

• ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నిర్మలమ్మ

కర్నూలు(కార్పొరేషన్): నగరంలోని 19వ వార్డు నాగిరెడ్డి రెవెన్యూ కాలనీలో మద్యందుకాణం ఏర్పాటు చేస్తే అడ్డుకుంటామని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నిర్మలమ్మ, డివిజన్ కార్యదర్శి ప్రమీలమ్మ హెచ్చరించారు. మద్యం దుకాణం ఏర్పాటు చేయొద్దని కోరుతూ ఐద్వా, సీఐటీయూ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో కాలనీ ప్రజలు ఎక్సైజ్ ఇన్‌చార్జ్ డిప్యూటీ కమిషనర్ శ్రీరాములుకు గురువారం వినతిపత్రం అందజేశారు. అనంతరం నిర్మలమ్మ, ప్రమీలమ్మ మాట్లాడుతూ నాగిరెడ్డి రెవెన్యూ కాలనీలో మద్యం దుకాణం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిసిందన్నారు. కాలనీలో మధ్యతరగతి ప్రజలు, ఉద్యోగులు ఉన్నారని, బ్యాంకులు, మహిళా హాస్టళ్లు ఉన్నాయని, మద్యం దుకాణం ఏర్పాటుచేస్తే స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతారని వారు తెలిపారు. మద్యం దుకాణం ఏర్పాటు చేయదలచుకున్న భవనం పైఅంతస్తులో బాలుర హాస్టల్ ఉందని కాలనీవాసులు వీరన్న, మద్దిలేటి, నాగరాజు తదితరులు తెలిపారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాధాకృష్ణ, శాస్త్రి, శ్యామలమ్మ, శ్రీరాములు పాల్గొన్నారు.



ఇన్‌చార్జ్ డిప్యూటీ కమిషనర్‌కి మహిళల వినతిపత్రం

చంద్రబాబు కోర్టు ధిక్కారం

• కార్మికుల సొమ్ముతో పింఛన్లు ఎలా ఇస్తారు?
• ప్రభుత్వ తీరుపై ఏఐటీయూసీ నిరసన



కర్నూలు(న్యూసిటీ): కార్మికుల హక్కులను కాలరాస్తూ, కోర్టు ధిక్కారానికి పాల్పడుతున్న చంద్రబాబు ప్రభుత్వం ఇంకెంత కాలం పరిపాలన సాగిస్తుందో చూస్తామని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డి.భాగ్యలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప విరుచుకుపడ్డారు. ఉద్దానం కిడ్నీ బాధితుల పింఛన్లకు కార్మిక సంక్షేమ బోర్డు నిధులను వాడడాన్ని వ్యతిరేకిస్తూ గురువారం కార్మిక శాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కిడ్నీ బాధితులకు భవన నిర్మాణ కార్మిక సంఘం సంక్షేమ బోర్డు నిధుల నుంచి పింఛనల్లు ఇవ్వాలని జారీ చేసిన జీఓను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్మికుల సంక్షేమం కోసం వినియోగించాల్సిన నిధులను ఇతర ఆవసరాలకు ఉపయోగిస్తూ కోర్టు ధిక్కారానికి చంద్రబాబు ప్రభుత్వం పాల్పడుతోందని వారు ఆరోపించారు. కార్మికులు చెమటోడ్చి కూడబెట్టుకున్న నాలుగువేల ముప్పైకోట్ల రూపాయలను ఇప్పటికే ప్రభుత్వం ఇతర అవసరాలకు వాడుకుందని అన్నారు. ఇది చాలదన్నట్లు కిడ్నీ బాధితులకు రూ.20 కోట్లు ఇవ్వడం సరికాదన్నారు. సంక్షేమ బోర్డు నుంచి మొత్తం రూ.43 కోట్లు దుర్వినియోగం చేసిన ముఖ్యమంత్రిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో కార్మిక సంఘం నగర అధ్యక్షుడు నల్లన్న, పి.ప్రభాకర్, నరసింహులు, రహిమాన్, రమేష్, క్రిష్ణా, చిన్నమ్మ, నాగమణి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దాసుపత్రిలో రివ్వాలింగ్ గేట్లు

• సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్



ఆసుపత్రిలో తనిఖీ చేస్తున్న సూపరింటెండెంట్

కర్నూలు(హాస్పిటల్): రోగుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రెండు రివ్వాలింగ్ గేట్లను ఏర్పాటు చేస్తున్నట్లు పెద్దాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. ఆసుపత్రిలో గురువారం వారాంతపు తనిఖీలు చేపట్టారు. కొత్త గైనిక్ బ్లాక్‌లో నిర్మాణ పనులను పరిశీలించారు. నెలలోపు పనులు పూర్తిచేయాలని కాంట్రాక్టరును ఆదేశించారు. రివ్వాలింగ్ గేట్ల విషయమై పోలీసు అధికారులతో మాట్లాడి స్థలాన్ని నిర్ణయిస్తామన్నారు. ఇన్‌చార్జ్ సీఎస్ఆర్ఎంవో శ్రీరాములు, నర్సింగ్ సూపరింటెండెంట్ హెలెన్ సునిత, ఏపీఎంఎస్ఐడీసీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు విజయభాస్కర్, డీఈ మహేశ్వరరెడ్డి, ఏవన్ సంస్థ ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు.

7వ తేదీన..

చెస్, క్యారమ్స్ పోటీలు

కర్నూలు(స్పోర్ట్స్): యునైటెడ్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 7న నగర స్థాయి అంతర్ పాఠశాలల బాలబాలికలకు చెస్, క్యారమ్స్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు క్లబ్ కార్యదర్శి చెన్నకేశవరాజు గురువారం తెలిపారు. విజేతలకు బహుమతులు అందజేస్తామని ఆయన తెలిపారు. అండర్-14, అండర్-17 బాలబాలికలకు పోటీలు నిర్వహిస్తున్నామని, వివరాలకు 9247400100, 9030461267 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

క్యారమ్స్ జట్ల ఎంపిక

జిల్లా క్యారమ్స్ సంఘం ఆధ్వర్యంలో కర్నూలు యునైటెడ్ క్లబ్ హాల్‌లో స్త్రీ, పురుషులకు ఈనెల 7న జిల్లా స్థాయి క్యారమ్స్ ఎంపిక నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం కార్యదర్శి చెన్నకేశవరాజు తెలిపారు. ఎంపికైన జట్లు ఈనెల 11 నుంచి 13వ తేదీ వరకు ఒంగోలులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటాయని ఆయన తెలిపారు. ఆసక్తిగలవారు రూ.20 ప్రవేశ రుసుం చెల్లించాలని సూచించారు.

'సభ్యత్వం తీసుకోండి'

కర్నూలు(రాజ్‌విహార్): నగరంలోని హోటళ్లు, లాడ్జిలు, బేకరీలు, స్వీట్‌స్టాళ్ల తదితర ఆహార పదార్థాల వ్యాపారులు సభ్యత్వం తీసుకోవాలని కర్నూలు హోటల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మురళీధర్ కల్యూర, పువ్వాడి రామకృష్ణ గురువారం కోరారు. మేడం కాంపౌండ్‌లోని పంకజ్‌లాడ్జిలో ఉన్న అసోసియేషన్ కార్యాలయంలో సభ్యత్వం కోసం సంప్రదించాలని వారు సూచించారు. 2017-18 ఏడాదికిగాను ఈ నెలాఖరులోగా నమోదు చేసుకోవాలని, వివరాలకు 9440465133 నెంబరులో సంప్రదించాలని కోరారు.

నేడు పోస్టల్ కాలనీలో స్వచ్ఛభారత్

కర్నూలు(న్యూసిటీ): స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రకాష్ నగర్‌లోని పోస్టల్ కాలనీలో ఉదయం 9 గంటలకు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కర్నూలు పోస్టల్ సూపరింటెండెంట్ కేవీ సుబ్బారావు గురువారం తెలిపారు. ఈ కార్యక్రమానికి పోస్టుమాస్టర్ జనరల్ టీఎం శ్రీలత, ఏపీఎస్పీ డీఎస్పీ బాషా, బీఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ పీఎస్ జాన్ హాజరవుతారని తెలిపారు. నగరపాలక సంస్థ కమిషనర్ హరినాథరెడ్డి మొక్కలను అందించారని తెలిపారు.

మార్గదర్శకులు కండి

• రవీంద్ర విద్యార్థులతో డాక్టర్ టీవీ రావు



సమావేశానికి హాజరైన విద్యార్థులు, ఇన్‌సెట్‌లో టీవీ రావు

కర్నూలు(ఎడ్యుకేషన్): విద్యార్థులు ఆధునిక ఆవిష్కరణలు చేయాలని, భావితరాలకు మార్గదర్శకులు కావాలని ఏపీఎస్ఎస్‌డీసీ సలహాదారుడు డా.టీవీ రావు అన్నారు. వెంకాయపల్లె గ్రామంలోని రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాబ్లం సాల్వింగ్ స్కిల్స్ అంశంపై ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు గురువారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఒక ప్రణాళిక ప్రకారం చదువుకుంటూ, ప్రాబ్లం సాల్వింగ్ స్కిల్స్‌పై దృష్టి నిలపాలని సూచించారు. సమస్యను పూర్తిగా విశ్లేషించి దాన్ని పరిష్కరించే నూతన మార్గాలను అన్వేషించాలని సూచించారు. సాంకేతిక నైపుణ్యాలే ప్రగతికి సోపానాలు అని కళాశాల చైర్మన్ జీవీఎం మోహన్‌కుమార్ అన్నారు. కష్టపడే స్వభావం అలవర్చుకుంటే మంచి ఫలితాలు వస్తాయని కళాశాల వైస్ చైర్మన్ వంశీధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే సతీష్‌బాబు, డాక్టర్ రామచంద్రారెడ్డి, డాక్టర్ కే.శ్రీనివాస్, డాక్టర్ విజయ్‌కుమార్, వీవీ రామిరెడ్డి పాల్గొన్నారు.

పెద్దాసుపత్రిలో మానసిక రోగి హల్‌చల్

కర్నూలు(హాస్పిటల్): నగరానికి చెందిన ఓ మానసిక రోగి ఆసుపత్రిలో హల్‌చల్ చేశారు. చికిత్స కోసం గురువారం ఉదయం అతన్ని బంధువులు మానసిక వ్యాధుల విభాగానికి తీసుకొచ్చిన సమయంలో ఈ ఘటన జరిగింది. వార్డులో కిటికీ తలుపుల అద్దాలు పగులగొట్టాడు. కుర్చీలు, టేబుల్ విసిరివేశాడు. దీంతో రోగులు ఓపీ సెంటర్ నుంచి భయాందోళనలతో బయటకు పరుగులు తీవారు. సెక్యూరిటీ గార్డ్స్, స్వీపర్లు మానసిక రోగిని పట్టుకొని డాక్టర్ దగ్గరకు తీసుకొని వెళ్లారు. రోగికి మెరుగైన చికిత్స కోసం విశాఖపట్నం పంపనున్నట్లు సూపరింటెండెంట్ చంద్రశేఖర్ తెలిపారు.



మానసిక రోగి పగులగొట్టిన అద్దాలు

తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలి

• ఉపాధ్యాయ సంఘాల డిమాండ్

కర్నూలు(కార్పొరేషన్): రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలని రాష్ట్ర ఫ్యాప్టో కార్యదర్శి హృదయరాజు, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి జి.సర్వేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట గురువారం వారు ధర్నా నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని పూర్తిగా రద్దుచేసి కేవలం ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశ పెడుతూ జీవో నెంబరు 14 జారీ చేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జీవో రద్దుచేసి తెలుగు మీడియం కొనసాగించాలని డిమాండ్ చేశారు. యూటీఎఫ్ గౌరవ అధ్యక్షుడు నరసింహులు మాట్లాడుతూ తెలుగు పాఠ్యపుస్తకాలు వెంటనే సరఫరా చేయాలని కోరారు. మున్సిపల్ టీచర్లకు పీఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. పండిట్, పీఈటీ పోస్టులు అప్‌గ్రేడ్ చేసి పదోన్నతులు కల్పించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కమలాకర్‌రావు కోరారు. కార్యక్రమంలో ఎస్టీయూ నగర అధ్యక్షుడు రాముడు, మున్సిపల్ పీఈటీల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుధీర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కమిషనర్ హరినాథ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.



మున్సిపల్ కార్పొరేషన్ ఎదుట ఉపాధ్యాయుల ధర్నా

సబ్సిడీ ఎత్తివేతను ఉపసంహరించుకోవాలి

- ఖాళీ సిలిండర్లతో నిరసన
- కలెక్టరేట్ ఎదుట కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

కర్నూలు(న్యూసిటీ): దేశవ్యాప్తంగా గ్యాస్ సిలిండర్‌పై సబ్సిడీ ఎత్తివేత నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఎం నగర కార్యదర్శి గౌస్ దేశాయ్ డిమాండ్ చేశారు. గ్యాస్‌పై సబ్సిడీ ఎత్తివేయాలని, ప్రతి నెలా గ్యాస్‌ధర పెంచాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గురువారం కలెక్టరేట్ ఎదుట కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

అనంతరం ఖాళీ గ్యాస్ సిలిండర్‌లతో నిరసన తెలిపారు. ప్రధాని మోదీ ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి కార్పొరేట్ సేవలకే పరిమితమయ్యారని విమర్శించారు. అంతర్జాతీయ స్థాయిలో చమురు ధరలు తగ్గినప్పటికీ మన దేశంలో పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు అడ్డూ అదుపు లేకుండా పెరుగుతున్నాయని ఐద్వా నాయరాలు అరుణమ్మ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయ కులు టి.రాముడు, నాగరాజు, షరీఫ్, నరసింహులు, అబ్దుల్లా, నరసింహులు, వెంకటేశ్వర్లు, రామక్రిష్ణ, ఉమా, ఖాజాపాషా, ఖాసీం, మద్దిలేటి, నూర్ తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మకతతోనే ఉజ్వల భవిష్యత్



విద్యార్థిని అభినందిస్తున్న సంపత్‌కుమార్

కర్నూలు(ఎడ్యుకేషన్): ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు సృజనాత్మకంగా అధ్యయనం చేస్తేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎస్‌ఆర్‌ఏపీసీ మేనేజర్ యు.సంపత్‌కుమార్ తెలిపారు. గురువారం స్థానిక బృందావన్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో మీడియా అసోసియేషన్ కార్యక్రమం ప్రారంభం అయింది. ఈ సందర్భంగా సంపత్‌కుమార్ మాట్లాడుతూ మీడియా అసోసియేషన్ ప్రోగ్రామ్ విద్యార్థులకు ఎంతగానో తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.టీఎస్‌ఎస్ బాలాజీ, వైస్ ప్రిన్సిపాల్ సి.గిరీష్‌రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ ఎన్.శివప్రసాద్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ ప్రొ.ఎస్.రమేష్‌రెడ్డి, ప్రొ.ఎస్ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

న్యాయవాదులకు వైద్య శిబిరం

కర్నూలు(లీగల్): స్థానిక జిల్లా కోర్టు ఆవరణలో న్యాయవాదులకు జి.పుల్లారెడ్డి దంత వైద్యకళాశాల వారు ఉచిత దంతవైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక బార్ అసోసియేషన్ అభ్యర్థన మేరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మొదటి అదనపు జిల్లా జడ్జి వీవీ శేషుబాబు ప్రారంభించారు. డాక్టర్ మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో దాదాపు 160 మంది న్యాయవాదులు ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో లాయర్లు రఘురామ్, మోజెస్, బాలకోటేశ్వరరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.చాంద్‌బాషా పాల్గొన్నారు.

'మంచినీటిని పొదుపుగా వాడుకోవాలి'

కర్నూలు(కార్పొరేషన్): మంచినీరు పొదుపుగా వాడుకోవాలని మున్సిపల్ కమిషనర్ హరినాథ్‌రెడ్డి కోరారు. గాజులదిన్నె, మునగాలపాడు ఎస్‌ఎస్‌ట్యాంకుల్లో నీటి నిల్వలు ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ సమ్మర్ స్టోరేజి ట్యాంక్‌లో 25 రోజులకు సరిపడే తాగునీటి నిల్వలు మాత్రమే ఉన్నాయన్నారు. అలాగే ఎల్‌ఎల్‌సీ ద్వారా జీడీపీకి 60 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉందన్నారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో కర్నూలు ప్రజలకు నీటి సరఫరా ఆందోళన కలిగిస్తుందని ప్రజలు పొదుపుగా వాడుకొని సహకరించాలని కమీషనర్ కోరారు. వేసవిలో నగర ప్రజలకు ఎలాంటి మంచినీటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేశామని, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని మంచినీటిని పొదుపుగా వాడుకొని సహకరించాలని కమీషనర్ హరినాథ్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో ఎస్‌ఈ శివరామిరెడ్డి, ఎంఈ రమణమూర్తి, డీఈ మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

'కల్లూరును కరువు మండలంగా ప్రకటించాలి'

కల్లూరు: కల్లూరును కరువు మండలంగా ప్రకటించాలని రైతు సంఘం పాణ్యం డివిజన్ కార్యదర్శి బి.సోమన్న డిమాండ్ చేశారు. గురువారం కౌలురైతు సంఘం అధ్యక్షుడు క్రిష్ణ అధ్యక్షతన కల్లూరు ఎంపీపీ హాల్‌లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014, 15, 16 సంవత్సరాల్లో వర్షాభావం వల్ల కరువుమండలంగా ప్రకటించారన్నారు. 2017 ఖరీఫ్ సీజన్‌లో 53 మి.మీ వర్షపాతం నమోదైందని ప్రభుత్వ నిబంధనల ప్రకారం కల్లూరును కరువు మండలంగా ప్రకటించాలన్నారు. వ్య.కా.స డివిజన్ కార్యదర్శి కే.వెంకటరాముడు మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఫసల్ భీమా పథకం రైతులకు అవగాహన కల్పించడంలో మండల వ్యవసాయ అధికారులు విఫలం చెందారన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు మద్దిలేటి, రామక్రిష్ణ, వీవీ రమణ, భాస్కర్, ఎర్రమల పాల్గొన్నారు.

'మీ ఇంటికి మీ భూమి సమస్యల పరిష్కారం'

కల్లూరు: మండల పరిధిలోని బొల్లవరంలో మీ ఇంటికి మీ భూమి ద్వారా వచ్చిన అర్జీలను పరిష్కరించామని తాహసీల్దార్ వై.నరేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన బొల్లవరం గ్రామాన్ని సందర్శించి సర్వే కొరకు వచ్చిన 13 అర్జీలను పరిష్కరించి రైతులకు సవరించిన 1బీ ప్రతులను అందజేశారు. మండలంలో సర్వే కోసం మీ ఇంటికి మీ భూమి ద్వారా 224 అర్జీలు వచ్చాయన్నారు.

చిరస్మరణీయుడు డాక్టర్ శ్రీపాద పినాకపాణి



పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న శ్రీనివాస్

కర్నూలు(కల్చరల్): కర్ణాటక సంగీతంలో తిరుగులేని విద్వాంసుడుగా కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేసుకున్న డాక్టర్ శ్రీపాద పినాకపాణి చిరస్మరణీయులుగా నిలిచిపోతారని ఎస్వీ సుబ్బారెడ్డి ఫౌండేషన్ సంస్థ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాస్ కొనియాడారు. దివంగత సంగీత విద్వాంసుడు పినాకపాణి జయంతి సందర్భంగా గురువారం స్థానిక నైస్ కంప్యూటర్స్‌లోని కార్యాలయంలో పినాకపాణి చిత్రపటానికి పూలదండలు వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ భారతీయ సంగీత ప్రపంచంలో శ్రీపాద పినాకపాణి తన స్వంత బాణీలతో కర్ణాటక సంగీతాన్ని సామాన్యుల వారికి చేర్చారని గుర్తు చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో ఆస్థాన విద్వాంసుడిగా పని చేసిన ఆయన కర్నూలు కీర్తి ప్రతిష్టలను దేశవ్యాప్తంగా చాటారని అన్నారు. ఈ కార్యక్రమంలో నైస్ స్వచ్ఛంధ సేవా సంస్థ కార్యవర్గ సభ్యులు నాగలక్ష్మి పాల్గొన్నారు.

'ఎమ్మార్ టీకాపై అవగాహన ఉండాలి'

కర్నూలు(ఎడ్యుకేషన్):బుధవార పేటలోని బాలభారతి హై స్కూల్‌లో గురువారం విద్యార్థులకు ప్రాణాంతకమైన తట్టు, రూబెల్లా వేక్సినేషన్‌పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సీఆర్ షాహీదా భేగం మాట్లాడుతూ ఈ టీకాను 9 నెలల పిల్లల నుంచి 15 సంవత్సరాల వయస్సు వరకు ఉన్న వారికి వేస్తారన్నారు. సెప్టెంబర్ 8వ తేదీ వరకు టీకాలు వేయించాలన్నారు.

లోక్ అదాలత్ ద్వారా ఉచిత న్యాయ సహాయం

కర్నూలు (కల్చరల్): లోక్ అదాలత్ ద్వారా ఉచితంగా న్యాయ సహాయం పొందే అవకాశం ఉందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి ఎంఏ సోమశేఖర్ అన్నారు. గురువారం బంగారుపేటలోని కర్నూలు డిగ్రీ కళాశాల్లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి ఎంఏ సోమశేఖర్ మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సమాచార హక్కు, విద్యా హక్కు, ర్యాగింగ్ నిరోధక చట్టాలపై ఆయన అవగాహన కల్పించారు. జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవా సదన్‌లో రాజీకాబడిన సివిల్, క్రిమినల్ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరిస్తామని చెప్పారు. అలాగే ఉచిత న్యాయ సహాయం లోక్ అదాలత్ ద్వారా పొందవచ్చని తెలిపారు. విద్యార్థినులకు మహిళా చట్టాలపై న్యాయమూర్తి సోమశేఖర్ వివరించారు. విద్యార్థులు మత్తు మందులకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.

ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాపారావు, ఎంఏ తిరుపతయ్య, మనోహరరాజు, భరత్ భూషన్, ఎస్. అహ్మద్ బాషా, నిత్యజీవరాజు, ఎస్.వరలక్ష్మి, పారాలీగల్ వాలంటీర్ మాదాసు నాగరాజు, కళాశాల ప్రిన్సిపల్ నాగేశ్వరప్ప, వైస్ ప్రిన్సిపల్ శర్మ, అధ్యాపకులు పాల్గొన్నారు.

కర్నూలుకు చేరిన బ్లూక్రాస్ టీమ్


కమిషనర్‌తో మాట్లాడుతున్న టీం సభ్యులు

కర్నూలు(కార్పొరేషన్): శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో కుక్కల సంతానం నియంత్రణ శస్త్రచికిత్సలు లక్ష్యాలు పూర్తి చేసిన బ్లూక్రాస్ టీం సభ్యులు గురువారం కర్నూలుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా బ్లూక్రాస్ ఛైర్మన్ డా.సూర్యం మున్సిపల్ కమిషనర్ హరినాథ్‌రెడ్డిను కలిసి కుక్కల సంతాన శస్త్రచికిత్సల తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అనంతరం తుంగభద్ర పంప్ హౌస్ వద్ద గల కుక్కల సంతానం నియంత్రణ శస్త్ర చికిత్సల కేంద్రాన్ని ఛైర్మన్, కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బ్లూక్రాస్ సంస్థ ఛైర్మన్ డా.సూర్యం మాట్లాడుతూ జిల్లాలో కుక్కల సంతాన నియంత్రణ శస్త్రచికిత్సల బాధ్యత ప్రభుత్వం తమ సంస్థకు అప్పగించిందన్నారు. శుక్రవారం నుంచి నగరంలో కుక్కల సంతత నియంత్రణ ఆపరేషన్లు మళ్లీ ప్రారంభిస్తామన్నారు. తమ సంస్థకు చెందిన 10 మంది సభ్యులు నగరంలో పర్యటించి కుక్కలను పట్టి శస్త్రచికిత్సల కేంద్రానికి తరలిస్తారన్నారు. అక్కడ తమ సంస్థకు చెందిన పశువైద్యులు డా.లవకుమార్, డా.మన్మధరావులు సంతతి నియంత్రణ ఆపరేషన్లు చేస్తారన్నారు. మున్సిపల్ కమిషనర్ హరినాథ్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో ఇంటర్నేషనల్ యానిమల్ బర్త్ కంట్రోల్ సొసైటీ సభ్యులకు కుక్కల సంతాన నియంత్రణ బాధ్యతలను అప్పగించగా.. వారు మధ్యలోనే లక్ష్యాలు పూర్తి చేయకుండానే మధ్యలోనే తప్పుకున్నారన్నారు. దీంతో ఈ బాధ్యతలు బ్లూక్రాస్ సొసైటీకి అప్పగించామన్నారు.నగరంలో పశువులు, గాడిదలు వాటి యజమానులు రోడ్లపైకి వదిలితే జరిమానా విధిస్తామని కమిషనర్ హెచ్చరించారు. వీటివల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుందని కమీషనర్ తెలిపారు. అలాగే నగరంలో పందులను దూరప్రాంతాలకు తరలించే బాధ్యతను కూడా బ్లూక్రాస్ సొసైటీ సభ్యులు తీసుకోవాలని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ పశువైద్యాధికారి డా.రవిచంద్ర, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు పాల్గొన్నారు.

నారాయణ పాఠశాలలో 'రక్షాబంధన్'

కర్నూలు: మాధవనగర్‌లోని నారాయణ పాఠశాలలో గురువారం రక్షాబంధన్ వేడుకలు విద్యార్థిని, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. పవిత్ర సోదరి బంధాన్ని గుర్తు చేస్తూ బాలికలు బాలుర ముంజేతికి రక్షాబంధనం కట్టారు. అలాగే ఇంగ్లీష్ క్లబ్ వేడుకలను నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో ఇంగ్లీషు ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మిహరిణి, ప్రోగ్రామ్ ఇంచార్జి పెట్రీషియా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరిస్తాం: ఈవోఆర్డీ

గూడూరు: మండలంలోని కె.నాగలాపురం, బూడిద పాడు, పెంచికలపాడు గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని ఈవోఆర్డీ నాగేశ్వరరెడ్డి చెప్పారు. గురువారం ఎంపీడీవో షేక్ అమానుల్లా, ఈవోఆర్డీ నాగేశ్వరరెడ్డి గ్రామాల్లో పర్యటించి తాగునీటి సమస్యను తెలుసుకున్నారు. నంద్యాల మంచినీటి పథకం పనిచేయక పోవడం వల్ల గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రతరమైనట్లు పంచాయతీ కార్యదర్శులు అధికారులకు వివరించారు. అయితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించాలని, ట్యాంకర్ల ద్వారా గ్రామాలకు తాగునీటిని సరఫరా చేసి సమస్యను తీర్చాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించినట్లు ఈవోఆర్డీ నాగేశ్వరరెడ్డి చెప్పారు.

వ్యాక్సిన్ వేయించుకుంటే రోగాలు దూరం



ఎంఈవో ఫైజున్నీసా బేగం

ఓర్వకల్లు, సి.బెళగల్‌లో విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

ఓర్వకల్లు: విద్యార్థులు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించుకుంటే రోగాలకు దూరంగా ఉండవచ్చని ఎంఈవో ఫైజున్నీసాబేగం, సర్పంచ్ పెద్దయ్య అన్నారు. గురువారం ఓర్వకల్లులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తట్టు, రుబెల్లా వ్యాక్సిన్‌ను విద్యార్థులకు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరాల వరకు గల పిల్లలందరూ తట్టు, రుబెల్లా వ్యాధి నివారణకు వ్యాక్సిన్ వేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సి.బెళగల్‌లో..

9 నెలల నుంచి 15 సంవత్సరాల వరకు బాలబాలికలకు తట్టు, రుబెల్లా వ్యాధి నివారణ వ్యాక్సిన్ తప్పకుండా వేయించుకోవాలని మండల విద్యాధికారి జ్యోతి విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. గురువారం మండలంలోని పోలకల్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు తిమ్మన్న ఆధ్వర్యంలో వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి జ్యోతి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో కూడా పిల్లలకు వ్యాక్సిన్ వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు శివకుమార్‌గౌడ్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు ఉన్నారు.

కోడుమూరులో..

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో చదువుకుంటున్న ప్రతి విద్యార్థికీ ఎమ్మార్ వ్యాక్సిన్ వేయించే విధంగా ఆయా పాఠశాల ఉపా ధ్యాయులు చర్యలు చేపట్టాలని ఎంఈవో అనంతయ్య అన్నారు. స్థానిక జడ్పీ బాలుర హైస్కూల్లోని విద్యార్థులకు హెల్త్ సిబ్బంది గురువారం వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ తట్టు, రుబెల్లా వ్యాధులను నివారించేందుకు పిల్లలందరికీ వ్యాక్సిన్ వేయించాలని అన్నారు. ఇందుకు పిల్లల తల్లిదండ్రులు కూడా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసయాదవ్, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.


కోడుమూరులో విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తున్న హెల్త్ సిబ్బంది

ఉపాధి వేతనాలు చెల్లించాలని కూలీల ధర్నా


ధర్నా చేస్తున్న ఉపాధి కూలీలు

సి.బెళగల్: మండల పరిషత్ కార్యాలయం ముందు గురువారం మండలంలోని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో పనిచేసిన కూలీలకు వేతనాలు చెల్లించాలని ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో భాగంగా కూలీలు రాములు, రంగన్న, నాగరాజులు మాట్లాడుతూ మండలంలోని 8 పంచాయతీలలో మార్చి నెల నుంచి ఇంత వరకు చేసిన ఉపాధి పనుల కూలీలకు వేతనాలు చెల్లించలేదని ధర్నా చేపట్టామన్నారు. కూలీలకు ఏపీవో కేజీ నాయక్ మాట్లాడుతూ ఆధార్ లింక్ అయిన కూలీలందరికీ తమ వ్యక్తిగత ఖాతాలో డబ్బులు జమ చేశామని తెలిపారు. కూలీలందరూ ఆధార్ నెంబరు, వ్యక్తిగత బ్యాంకు ఖాతా తీసుకొని బ్యాంకులో ఆధార్ లింకు చేసుకోవాలని సూచించారు.

భూములను పరిశీలించిన ఆర్డీవో


భూములను పరిశీలిస్తున్న ఆర్డీవో హుసేన్‌సాహెబ్

గూడూరు: కర్నూలు ఆర్డీవో హుసేన్‌సాహెబ్ గూడూరు మండలంలో పర్యటించి భూములను పరిశీలించారు. గురువారం గూడూరు పట్టణానికి చెందిన అస్లాంకు చెందిన సర్వే నెం.490లో మూడున్నర ఎకరా వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చేందుకు దరఖాస్తు చేసుకోగా ఆర్డీవో హుసేన్‌సాహెబ్ ఆ భూమిని పరిశీలించారు. ఆయనతో పాటు సర్వేయర్ శ్రీనివాసులు, ఆర్ఐ రామలక్ష్మి, వీఆర్వోలు తిమ్మన్న, పాండురంగయ్య, రామాంజనేయులు తదితరులు ఉన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణం నాణ్యంగా చేపట్టాలి: కమిషనర్


సీసీ రోడ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న కమిషనర్ నయూమ్

గూడూరు: గూడూరు నగర పంచాయతీ పరిధిలో నిర్మిస్తున్న సీసీ రోడ్ల నిర్మాణాలు, నాణ్యతతో చేపట్టాలని కమిషనర్ నయూమ్ అహమ్మద్ కాంట్రాక్టర్లకు సూచించారు. గురువారం పట్టణంలో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

గూడూరు నగర పంచాయతీ పరిధిలో పారిశుధ్య పనులను ముమ్మరంగా చేపడుతున్నట్లు కమిషనర్ నయూమ్‌అహమ్మద్ ప్రకటించారు. గురువారం పట్టణంలోని ప్రధాన రహదారిలో పారిశుధ్య పనులను ఆయన పర్యవేక్షించారు. రోడ్లపై ఉన్న చెత్తా చెదారాన్ని ట్రాక్టర్ల ద్వారా తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్‌పీరా, వెంకటేశ్వర్లు ఉన్నారు.

‘పారిశుధ్యంపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు’


పారిశుధ్య పనులు పరిశీలిస్తున్న ఈవోఆర్డీ తిమ్మక్క

ఓర్వకల్లు: గ్రామ పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్యంపై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఈవోఆర్డీ తిమ్మక్క హెచ్చరించారు. గురువారం మండల పరిధిలోని కన్నమడకల గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో చేపట్టే పారిశుధ్య పనులను ఆమె పరిశీలించారు. అనంతరం గ్రామ సమీపాన డంపింగ్ యార్డు నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని 20 గ్రామ పంచాయతీల్లో డంపింగ్‌యార్డు స్థలాలు పరిశీలించామని, అలాగే పారిశుధ్య పనులను కూడా చేపట్టామని తెలిపారు. పంచాయతీలో డ్రైనేజీల వెంట ఉన్న చెత్తా చెదారాన్ని తొలగించి బ్లీచింగ్ పౌడర్, వేస్టాయిల్ చల్లించినట్లు తెలిపారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ పాల్గొన్నారు.

పెద్దపాడులో పత్తిపంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు


పత్తి పంటలను పరిశీలిస్తున్న నంద్యాల పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తలు

కల్లూరు: మండలంలోని పెద్దపాడు గ్రామాన్ని నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తలు సందర్శించారు. గురువారం ప్రధాన శాస్త్రవేత్తలైన రామారెడ్డి, సీతారామశర్మ గ్రామంలోని పత్తి పంటలను పరిశీలించి గులాబీ రంగు పురుగు ఉధృతిపై ఆరా తీశారు. వ్యవసాయశాఖ అధికారులు ఉమామహేశ్వరరెడ్డి, ఏవీ రమణారెడ్డి, మండల వ్యవసాయ అధికారి అనిల్‌కుమార్ పాల్గొన్నారు. గులాబీ రంగు పురుగు లేదని నిర్ధారించారు.

ఒకవేళ పత్తి పంటలను గులాబీ రంగు పురుగు ఆశించిందని గుర్తించేందుకు రైతులు పొలంలో లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపాడు రైతులు చంద్రకళాధరరెడ్డి, తిరుమలేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

వర్షం కోసం ముస్లింల ప్రార్థనలు


ప్రార్థన చేస్తున్న ముస్లింలు

కోడుమూరు(రూరల్): మండలంలోని చిల్లబండ గ్రామ ముస్లింలు వర్షం కోసం గురువారం ప్రార్థనలు చేశారు. ఉత్తర దిక్కులో ఉన్న చెరువులో నమాజు చేసి వర్షం కురిపించమని అల్లాను వేడుకున్నారు. ప్రార్థన మరో మూడు రోజుల పాటు మిగతా దిక్కులలో పూర్తి చేస్తామని ముస్లిం పెద్దలు తెలిపారు.

రేమటలో షెడ్డు ఏర్పాటు

కర్నూలు(రూరల్): రేమట గ్రామంలో ఘన వ్యర్థపదార్థాల నిర్వహణపై షెడ్డును ఏర్పాటు చేస్తున్నట్లు ఈవోఆర్డీ రఘునాథ్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఎన్ఆర్ఈజీఎస్ అధికారులతో కలిసి గురువారం రేమటకు వెళ్లారు. అక్కడ ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణపై రేకుల షెడ్డుకు అవసరమైన కొలతలను కేటాయించి పనులను ప్రారంభించినట్లు చెప్పా రు. దశలవారీగా అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేస్తామని వివరించారు. ఉపాధి టెక్నికల్ ఇంజనీరు పాల్, సిబ్బంది ఉన్నారు.

కొనసాగుతున్న పింఛన్ల పంపిణీ


పింఛన్ల కోసం దరఖాస్తు ఎంపీడీవోకు..

గూడూరు: మండలంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. గురువారం ఎంపీడీవో షేక్ అమానుల్లా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. మండలంలో 2,555 పింఛన్లు ఉండగా రూ. 27,72,500 పంపిణీ చేయాల్సి ఉందన్నారు. ఇప్పటి వరకు 1513 పింఛన్లు పంపిణీ చేశారు. మిగిలినవి కూడా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

ఆంధ్రజ్యోతి
మంత్రాలయం
5
కర్నూలు ● శుక్రవారం 4 ఆగస్టు 2017
మంత్రాలయం । పెద్దకడుబూరు । కోసిగి । కౌతాళం

పాఠశాలకు భూమి కేటాయించాలని దేవాదాయ శాఖ మంత్రికి వినతి

కౌతాళం: పాఠశాలకు దేవాలయ భూమిని కేటాయించాలని కోరుతూ గురువారం విజయవాడలో దేవాదాయ శాఖ మంత్రి మాణిక్యలరావును బీజేపీ నాయకులు కలిసి విన్నవించారు. మంత్రిని కలిసిన వారిలో జిల్లా బీజేపీ అధ్యక్షుడు హరీష్‌బాబు, మంత్రాలయం ఇన్‌చార్జి శివన్న, మండల అధ్యక్షుడు రామకృష్ణ ఉన్నారు. మండల పరిధిలోని ఉప్పరహాల్ గ్రామానికి ప్రభుత్వం జిల్లా పరిషత్ హైస్కూల్‌ను మంజూరు చేసిందని, స్థలం లేని కారణంగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, చెన్నకేశవస్వామి, అంజనేయస్వామి ఆలయ భూముల్లో ఐదెకరాలను పాఠశాలకు కేటాయించాలని కోరారు.

ఉరుకుందలో భక్తులకు నీటి కష్టాలు

- నిరుపయోగంగా మినీ ట్యాంకులు
- అపరిశుభ్రంగా పరిసరాలు

కౌతాళం: ఉరుకుంద ఈరన్న స్వామి దర్శనార్థం శ్రావణమాసం రెండో గురువారం భక్తులు తరలివచ్చారు. కాగా భక్తులకు తాగునీటి కష్టాలు మాత్రం తప్పడం లేదు. ఆలయ ప్రాంగణంలో ఉన్న ట్యాంకు వద్ద నీటి కోసం భక్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. తాగునీటి కోసం ట్యాంకు ఎక్కాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. దాతల సహకారంతో ఆలయ పరిసర ప్రాంతాల్లో పలుచోట్ల మినీ ట్యాంకులను ఏర్పాటు చేసినప్పటికీ ఆ ట్యాంకుల ద్వారా తాగునీరు సరఫరా కాకపోవడంతో ట్యాంకులన్నీ నిరుపయోగంగా మారాయి. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఆరుబయటేనే టెంకాయలను సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. దీంతో ఆ పరిసర ప్రాంతాలు అపరిశుభ్రతకు నిలయాలుగా మారుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. పుణ్యస్నానాల కోసం తుంగభద్ర దిగువ కాలువకు నీటిని సమకూర్చిన అధికారులు, పాలక మండలి భక్తుల తాగునీటి సమస్యను తీర్చాలని కోరుతున్నారు. రాబోయే 3వ సోమ, గురువారాల్లో భక్తుల రద్దీగా మరింతగా పెరిగే అవకాశం ఉన్నందున నీటి సమస్యపై అధికారులు, పాలక మండలి దృష్టి పెట్టాలని కోరుతున్నారు.


నీటి కోసం ట్యాంకు ఎక్కిన భక్తులు

తల్లిపాల వారోత్సవాలు


మాట్లాడుతున్న విజయకుమారి

కోసిగి రూరల్: మండలంలోని జుమ్మాలదిన్నె, జంపాపురం గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయ్‌కుమారి మాట్లాడుతూ పుట్టినపాపకు ఆరు నెలల వరకు తల్లిపాలే తాపాలన్నారు. తల్లిపాలు తాపడం వల్ల పిల్లలు బలంగా ఉంటారని, గర్భిణులు అంగన్‌వాడీ సెంటర్‌లో ఇచ్చే పౌష్టికాహారం తీసుకోవాలని, వైద్యుల సూచనలు పాటించాలన్నారు. సర్పంచ్ భవాని, అంగన్‌వాడీ టీచర్లు ప్రేమమ్మ, వనజాక్షి పాల్గొన్నారు.

అన్నదానానికి రూ.లక్ష విరాళం


చైర్మన్‌కు విరాళం ఇస్తున్న భక్తుడు

కౌతాళం: ఈరన్న ఆలయంలోని అన్నదాన పథకానికి ఎమ్మిగనూరుకు చెందిన నరేంద్ర రూ. 1,00, 116లను పాలక మండలి చైర్మన్ చెన్నబ సప్పకు విరాళంగా అందజేశారు. ఆయన దాతను శాలువ పూలమాలలతో సత్కరించి ప్రసాదాన్ని అందించారు. సభ్యులు మల్లికార్జున, చిరంజీవి పాల్గొన్నారు.

శ్రీమఠంలో ఏకాదశి పూజలు..


మూలరాములకు పూజ చేస్తున్న పీఠాధిపతి

మంత్రాలయం: రాఘవేంద్రస్వామి మఠంలో గురువారం ఏకాదశి పూజలు నిర్వహించారు. స్వామివారి నిజ బృందావనానికి ఎటువంటి పూజలు నిర్వహించలేదు. భక్తులకు స్వామివారి నిజ బృందావనం దర్శనం కల్పించారు. సంస్థాన పూజల్లో భాగంగా మూలరాములకు పీఠాధిపతి సుభుదేంద్రతీర్థులు విశేష పూజలు నిర్వహించారు. రాత్రి ప్రహ్లదరాయల ఉత్సవాలను నిర్వహించలేదు. శుక్రవారం ద్వాదశిలో భాగంగా యధావిధిగా పూజలు కొనసాగించనున్నారు.

రెండు క్వింటాళ్ల మంత్రాక్షితలు సిద్ధం

మంత్రాలయం: రాఘవేంద్రస్వామి సప్తరాత్రోత్సవాల్లో భాగంగా స్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు ఇచ్చేందుకు గాను దాదాపుగా రెండు క్వింటాళ్ల మేర మంత్రాక్షితలను వేద పాఠశాల విద్యార్థులు సిద్ధం చేశారు. వారం రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు దాదాపు లక్షల్లో పాల్గొంటున్న భక్తులకు పీఠాధిపతి అందజేస్తారు.

'కరువు మండలంగా ప్రకటించాలి'



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

మంత్రాలయం: నియోజకవర్గాన్ని కరువు మండలంగా ప్రకటించాలని రైతు సంఘం నాయకుడు భాస్కర్ యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం తహసీల్దార్ కార్యాలయం వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఖరీఫ్‌లో వర్షాలు లేక నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని పంటలు పూర్తిగా ఎండిపోయాయన్నారు. కౌతాళం, కోసిగి, పెద్దకడుబూరు, మంత్రాలయం మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి పంటనష్ట పరిహారం అందజేయాలన్నారు. 2014-16కు సంబంధించిన నష్ట పరిహారాన్ని వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. అనంతరం వినతిపత్రాన్ని తహసీల్దార్ వసుంధరకు అందజేశారు. అబ్రహం, కృపాదానం, రామాంజినేయులు, గఫూర్, ఏసు పాల్గొన్నారు.

పూజారికి తీవ్ర గాయాలు

కోసిగి రూరల్: కోసిగికి చెందిన పూజారి గణేష్‌గౌడ్‌కు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. కోసిగి నుంచి ఉరుకుందకు స్కూటర్‌పై వెళుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో స్పృహ కోల్పోయారు.. గమనించిన స్థానికులు 108వాహనం ద్వారా కోసిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స ఆదోని ఆసుపత్రికి తరలించారు.

బైండోవర్ కేసులు నమోదు

మంత్రాలయం: మండలంలోని మాధవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆరుదుర్లపై బైండోవర్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజారెడ్డి పేర్కొన్నారు. రచ్చుమర్రి గ్రామానికి చెందిన బోయ బసవరాజు, బోయ ఈరన్న, పింజరి నవాబ్, బోయ జెట్టి నరసయ్య, బసాపురంకు చెందిన లక్ష్మీరెడ్డి, కాచాపురంకు చెందిన వీరేంద్రరెడ్డిలపై బైండోవర్ కేసులు నమోదు చేసి తహసీల్దార్ ముందు హాజరు పరిచామన్నారు. దీంతో తహశీల్దార్ రూ.50వేలు పూచీకత్తుతో పాటు ఆరు నెలలపాటు సత్ప్రవర్తన కలిగి ఉండా లని లేనిపక్షంలో రిమాండ్‌కు తరలిస్తామని హెచ్చరించారు. డీటీ చంద్రశేఖర్ వర్మ, కానిస్టేబుల్ మద్దిలేటి ఉన్నారు.

ముమ్మరంగా వ్యాక్సినేషన్

కౌతాళం: మండలంలోని పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మండల వైద్యాధికారి చిదంబరరావు తెలిపారు. గురువారం ప్రతిభ హైస్కూల్‌లో 6-10వ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ రూబెల్లా, తట్టు వ్యాధి రాకుండా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. కరస్పాండెంట్ దాదాబాషా, ప్రధానోపాధ్యాయురాలు జ్ఞానేశ్వరి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

మంత్రాలయంలో.. తట్టు, రూబెల్లా టీకాలను తప్పనిసరిగా వేయించాలని డా.సౌజన్యలత తెలిపారు. గురువారం మంత్రాలయంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6-10వ తరగతి చదువుతున్న 980మంది విద్యార్థులకు డాక్టర్ సౌజన్యలత టీకాలు వేయడం జరిగింది. తొమ్మిది నెలల చిన్నారుల నుంచి 15 సంవత్సరాలు ఉన్న ప్రతి ఒక్కరికి ఈ టీకాలను తప్పనిసరిగా వేయించడం వల్ల తట్టు, రూబెల్లాలను రాకుండా చూడొచ్చన్నారు. మండలంలో దాదాపుగా 12వేల మందికి పైగా చిన్నారులకు ఈ వ్యాక్సినేషన్ వేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. వైద్య సిబ్బంది రాణి, రాజశేఖర్, వెంకటేశ్వరరావు, లక్ష్మీనరసమ్మ పాల్గొన్నారు.

'డీలర్‌పై చర్య తీసుకోండి'

కోసిగి రూరల్: మండలంలోని ఐరన్‌గల్ రేషన్ డీలర్‌పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు తహసీల్దార్ లక్ష్మీదేవికి ఫిర్యాదు చేశారు. డీలర్ రేషన్ సరిగా పంపిణీ చేయడం లేదని, తూకం 20కేజీలకు 17కేజీలు వేస్తున్నాడని, ఇదేమని అడిగితే ఎవరికైనా చెప్పుకోమంటున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.

వ్యక్తి ఆత్మహత్యయత్నం

కోసిగి: మండలంలోని చిన్నభూంపల్లి గ్రామానికి చెందిన లక్ష్మన్న గురువారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు కుటుంబ తగాదాలతో మనస్థాపానికి లోనై పొలం కోసం ఇంట్లో ఉంచిన పురుగుల మందును తాగినట్లు తెలిపారు. పరిస్థితి గమనించిన కుటుంబీకులు కోసిగి ప్రభుత్వ ఆసుపత్రికి అనంతరం మెరుగైన చికిత్స కోసం ఆదోని ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది.

'భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు'


వంట మహిళలను హెచ్చరిస్తున్న ఎంఈవో మొహినుద్దీన్

పెద్దకడుబూరు: ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని ఎంఈవో మొహినుద్దీన్ హెచ్చరించారు. గురువారం ఎంపీపీ మెయిన్ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు నాణ్యత లేని భోజనం అందజేస్తున్నారని వంట మహిళలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. మెనూ తప్పనిసరిగా పాటించాలని లేనిపక్షంలో వంట ఏజెన్సీని తొలగిస్తామని హెచ్చరించారు.

పనులను పరిశీలించిన ఎంపీడీవో

పెద్దకడుబూరు: పెద్దకడుబూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్లేగ్రౌండ్‌లో చేపడుతున్న వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, రన్నింగ్ ట్రాక్ కోర్టు పనులను గురువారం ఎంపీడీవో పద్మజ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు.

సమైక్యతకు ప్రతీక ఖాదరలింగస్వామి

- నేటి నుంచి ఉరుసు
- ఏర్పాట్లు చేసిన నిర్వాహకులు

కౌతాళం: మత సామరస్యానికి, సమైక్యతకు, సంఘీభావానికి కౌతాళంలో వెలసిన ఖాదరలింగ స్వామికి భక్తులు పూజలు చేస్తారు. ప్రతి ఏటా బక్రీద్ నెలకు ముందు నెలలో స్వామి ఉరుసు ఉత్సవాలను వైభవంగా నిర్వహించడం ఆనవాయితీ. స్వామి కుటుంబీకులు కర్ణాటకలోని బీదరు జిల్లా బాపురం గ్రామంలో జన్మించారు.

బీజాపూర్ పట్టణంలో కొలువు దీరిన అమీనుద్దీన్ అలీషేర్ గురువు దగ్గర ఖాద రలింగ స్వామి 12సంవత్సరాల పాటు శిష్యరికం చేశారు. గురువు అజ్ఞానుసారం మానవుల్లో మత దురవాదాలను తొలగించి మత సామరస్యాన్ని చాటేందుకు స్వామి కర్ణాటక, ఆంధ్ర సరిహద్దుల్లో ఉన్న కౌతాళం గ్రామానికి వచ్చాడు.


దర్గా ముఖద్వారం

నేటి నుంచి 313వ ఉరుసు

ఈనెల 4వ తేది నుంచి ఖాదరలింగస్వామి 313వ ఉరుసు వైభవంగా నిర్వహించడానికి నిర్వాహకులు ముమ్మరంగా ఏర్పాట్లు చేశారు. 4న గంధం, 5న ఉరుసు, 6న సప్రా, 7న జియారత్ కార్యక్రమాలు నిర్వహిస్తారు.

ఉత్సవాలను జయప్రదం చేస్తాం



313వ ఉరుసు ఉత్సవాలకు ఏర్పాట్లు చేశాము. మత సామరస్యానికి ఖాదర లింగ స్వామి ప్రతీక. అందరి సహకారంతో ఉరుసు ఉత్సవాలను జయప్రదం చేద్దాం. వందలాదిగా తరలివస్తున్న భక్తుల కోసం దర్గాలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. దాతల సహకారంతో దర్గాను అభివృద్ధి చేస్తున్నాం

- సయ్యద్ సాహెబ్ పీర్ చిస్తి, దర్గా ధర్మకర్త

'9న కందుల వేలం'

జూపాడుబంగ్లా: ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం తంగడంచ విత్తన సాంకేతిక పరిశోధన, ఉత్పత్తి కేంద్రం వద్ద 9వ తేదీ కందులు వేలం వేయను న్నట్లు ప్రత్యేకాధికారి గోపాల్‌రెడ్డి తెలిపారు. పరిశోధన, ఉత్పత్తి క్షేత్రంలో పండించిన కందులను ప్రాసెసింగ్ చేయగా మిగిలిపోయి విత్తనానికి పనికి రాని 77.96 క్విం టాళ్ల కందులను వేలం వేయనున్నట్లు తెలిపారు. వేలం లో పాల్గొనే వారు రూ.10వేల డీడీని స్పెషల్ ఆఫీసర్ (సీడ్స్) మరియు హెడ్ ఎస్‌టీఆర్ అండ్ పీసీ తంగడంచ పేరుపై తీసి టెండర్ ఫారంతో జత పరచాలని తెలిపారు.

పెరిగిన భూముల రిజిస్ట్రేషన్ ధరలు



సబ్‌రిజిస్ట్రార్ శ్రీనివాసరావు

నందికొట్కూరు రూరల్: ప్రభుత్వం భూముల రిజిస్ట్రే షన్ ధరలను పెంచిందని నం దికొట్కూరు ఇన్‌చార్జి సబ్‌రిజి స్ట్రార్ కె. శ్రీనివాసరావు తెలి పారు. 25 నుంచి 40 శాతం వరకు భూముల ధరలు పెం చినట్లు తెలిపారు. గురు వా రం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ నందికొట్కూ రు పట్టణంలో ఇంటిస్థలాలు చదరపు గజం రూ.1200 నుంచి రూ.1400 పెరిగాయి. మండలంలో ని గ్రామాల్లో ఇంటి స్థలం చదరపు గజం రూ.400 నుంచి రూ.500లకు పెంచారని, ఎకరా పొలం రూ.1.60లక్షల నుంచి రూ.2లక్షలకు పెరిగా యన్నారు. జూపాడుబంగ్లా మండలంలో ఇంటిస్థలం చదరపు గజం రూ.400 నుంచి రూ.500, ఎకరా పొలం రూ.1.20లక్షల నుంచి రూ.1.80లక్షలు, పగి డ్యాల మండలం లో ఎకరా పొలం రూ.1.80 నుంచి రూ.2.50 లక్షలు, మిడుతూరు మండలంలో ఎకరా పొలం రూ.1.50లక్షల నుంచి రూ.2ల క్షలకు పెంచినట్లు ఆయన తెలిపారు. బొల్లవరం, బ్రాహ్మ ణకొట్కూరు, తర్తూరు, 80బన్నూరు, మిడు తూరు, బైరాపురం, పగిడ్యాలలో రూ.2లక్షల నుంచి 3లక్షల వరకు పెంచినట్లు తెలిపారు. భూముల రిజిస్ట్రేషన్ల ధరలు పెరిగినప్పటికీ యథావిధిగా రిజిస్ట్రేషన్లు సాగుతున్నాయని పేర్కొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



చెక్కులను అందజేస్తున్న మాండ్ర శివానందరెడ్డి

నందికొట్కూరు రూరల్: నందికొట్కూ రు నియోజకవ ర్గంలో అనారోగ్యంతో బాధప డుతున్న రోగులకు వైద్యం కోసం ముఖ్యమం త్రి సహా య నిధి నుంచి మంజూరైన చెక్కుల ను రోగుల కుటుంబ సభ్యులకు టీడీపీ నియోజక వర్గ ఇన్‌చార్జి మాండ్ర శివా నందరెడ్డి అందజేశారు. మండలంలోని అల్లూరు గ్రామంలో గురువారం నంది కొట్కూరు పట్టణానికి చెందిన సాయిదాబీ కుటుంబ సభ్యులకు రూ.77,275 చెక్కును, జూపాడుబంగ్లా మండలం తర్తూరు గ్రామా నికి చెందిన షరీఫ్ కుటుంబ సభ్యులకు రూ.1,87,513, మిడుతూరుకు చెందిన చెంచు రాము కుటుంబ సభ్యులకు రూ.లక్ష, పీరుసా హెబ్‌పేటకు చెందిన చంద్రశేఖర్ కుటుంబ సభ్యులకు రూ.లక్ష చొప్పున అందజేశారు.

'ఉచితంగా సామూహిక వివాహాలు'

నందికొట్కూరు టౌన్: ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో ఉచితంగా సామూహిక వివాహా లను సెప్టెంబరు నెలలో నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి అబుబక్కర్ తెలిపా రు. గురువారం నందికొట్కూరు ఆవాజ్ కమిటీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రహిమాన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాదిలాగానే ఈ ఏడాది కూడా దివంగత అబ్దుల్‌గఫూర్ సౌజన్యంతో పేదలకు ఉచిత సామూహిక వివాహాలు నిర్వహిస్తున్నామన్నా రు. ఆర్థికస్థోమత లేని పేదలు ఈ నెల 30 వ తేదీ లోపు స్థానిక ఆవాజ్ కమిటీ కార్యాల యంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. నంది కొట్కూరు నియోజకవర్గంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ సభ్యులు హమీద్, కార్పెంటర్ మాబాషా, కిఫాయిత్, అబ్దుల్లా పాల్గొన్నారు.

'పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టాలి'



గర్భిణులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పగిడ్యాల: పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రుపాలు తాపించడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వరలక్ష్మి తెలిపారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా పగిడ్యాల, బీరవోలు గ్రామాల్లోని అంగన్ వాడీ కేంద్రాల్లో గురువారం గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే గర్భిణులు ఆకుకూరలు, కూరగాయలు, గుడ్లు అధిక మోతాదులో తీసుకోవాల న్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందజే స్తున్న పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుం డా తీసుకోవడం వల్ల బిడ్డలు, తల్లులు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. గర్భి ణులు తప్పనిసరిగా ప్రభుత్వ ఆస్పత్రి లోనే ప్రసవం చేసుకునేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు లక్ష్మీదేవి, పద్మావతి, హైమావతి భాగ్యమ్మ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడా మైదానాలకు మహర్దశ

ప్రతి పాఠశాలకు రూ.5లక్షల నిధులు మంజూరు - పనులు ప్రారంభించిన అధికారులు



పాఠశాలలో స్టేడియాల నిర్మాణ పనులు చేపట్టిన అధికారులు

పగిడ్యాల: గ్రామీణ ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడామైదానాల ఏర్పా టుకు మహర్దశ పట్టనుంది. పాఠశాలల్లో విద్యతోపాటు ఆటల్లో కూడ విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ప్రతి పాఠశాలకు వ్యాయామ ఉపాధ్యా యులను ప్రభుత్వం నియమించింది. అయితే పాఠశాలల్లో విశాల మైన ఆట స్థలాలు ఉన్నప్పటికీ సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడానికి అవకాశం లేకుండా పోయింది. దీంతో ప్రభుత్వం ఉపాధి హామీ పథకం కింద ఒక్కొక్క పాఠశాలకు రూ.5లక్షలు మంజూరు చేయడంతో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, టెన్నిస్ కోర్టులను ఏర్పాటు చేస్తున్నారు. మండల పరిధిలోని పగిడ్యాల, ప్రాతకోట, ముచ్చుమర్రి, నెహ్రూనగర్ జడ్పీ పాఠశాలల్లో క్రీడా మైదానాలను ఏర్పాటు చేసేందుకు ఉపాధి పథకం కింద అధికారులు పనులు ప్రారంభించారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, జాగ్గింగ్ ట్రాక్ క్రీడామైదా నాలు నిర్మించేందుకు రూ.5లక్షలు కేటాయించింది. ఖోఖో క్రీడామైదా నాన్ని ఏర్పాటు చేసేందుకు రూ. 93,600, కబడ్డీ స్టేడియాన్ని నిర్మించేం దుకు రూ.80,200, వాలీబాల్ స్టేడియాన్ని ఏర్పాటు చేసేందుకు రూ.1,17,700ఖర్చు చేస్తుండడంతో జాగ్గింగ్ ట్రాక్ నిర్మాణానికి అవకాశాలు లేకుండా పోయాయి. మైదానాలను నిర్ణీత కొలతల మేరకే ఉపాధి కూలీలచే మట్టి పనులు చేపడుతున్నామని ఉపా ధి సిబ్బంది తెలిపారు. ఉపాధి నిధులతో క్రీడామైదానాలను ఏర్పాటు చేస్తుండడంతో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరేందుకు అసక్తి కనబరుస్తారని ఉపాధ్యాయులు పేర్కొంటు న్నారు. సంబంధితాధికారులు చర్యలు తీసుకుని పనులు త్వరి తగతిన పూర్తి చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయి



ఉపాధి నిధులతో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడామైదానాలను నిర్మిస్తుండడంతో పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతాయి. క్రీడామైదానాలు ఉన్నప్పటికీ ఆటలు ఆడుకు నేందుకు సౌకర్యాలు లేకపోవడం తో క్రీడలకు స్వస్తి చెప్పాల్సి వచ్చేది. ప్రస్తుతం ఉపాధి నిధులతో స్టేడి యాలు నిర్మించడం వల్ల క్రీడల పట్ల ప్రావీణ్యం కనబర్చడంతోపాటు విద్యార్థులు పాఠశాలకు వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారు.

- నాగరాజు, ఇన్‌చార్జి హెచ్‌ఎం, నెహ్రూనగర్

పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



పాఠశాలల్లో క్రీడామైదానాల ఏర్పాటు కోసం మం జూరు చేసిన నిధులతో పనులు త్వరితగతిన పూర్తి చేయాలి. గతంలో పాఠశాలల్లో స్టేడియాలు లేకపోవ డంతో గుంతలు పడిన మైదానంలో ఆటలు ఆడుతూ ఇబ్బందులు పడాల్సి వచ్చేది. మైదానాలు సక్రమంగా లేకపోవడంతో ఆటలు ఆడేందుకు ఆసక్తి వచ్చేది కాదు. పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలి.

- సతీష్, విద్యార్థి

'మరుగుదొడ్డి నిర్మాణం నాణ్యతపై అధికారులకు ఫిర్యాదు'

జూపాడుబంగ్లా: మండలంలోని పోతు లపాడు గ్రామంలో రూ.1.76లక్షలతో నిర్మి స్తున్న మరుగుదొడ్డి నిర్మాణంలో నాణ్యత కొర వడిందని సీపీఐ తాలుకా సహాయ కార్యదర్శి, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రవి ఆరోపించారు. మరుగుదొడ్డి నిర్మాణాన్ని గురు వారం పరిశీలించారు. విద్యార్థులతో కలిసి పాఠశాల ముందు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరుగుదొ డ్డి నిర్మాణానికి సిమెంట్ ఇటుకలను వాడాల్సి ఉండగా సుద్ధతో తయారు చేసిన ఇటుకలను ఉపయోగిస్తున్నారన్నారు. మరుగుదొడ్డి నాణ్య తపై, నిర్మాణంలో జాప్యం చేస్తున్న అధికారు లపై కలెక్టర్, డీఈవోకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్, రాజు పాల్గొన్నారు.

వర్షం కోసం పూజలు



మండ్లెంలో పూజలు చేస్తున్న గ్రామస్థులు

జూపాడుబంగ్లా: మండల పరిధిలోని మండ్లెం గ్రామంలో గురువారం రైతులు వర్షం కోసం పూజలు నిర్వహించారు. బిందె లతో నీళ్లు తీసుకుని గ్రామ దేవతలకు జలా భిషేకం చేశారు. గ్రామ స్థులంతా గ్రామం చివర ఉన్న ఆంజనేయ స్వామి ఆలయం వద్దకు వచ్చి పూజలు చేసి సహపంక్తి భోజనాలు చేశారు. వర్షం పడి పంటలు పండాలని ఆంజనేయస్వామిని వేడుకున్నారు.

'వంద శాతం పింఛన్ల పంపిణీకి చర్యలు'

నందికొట్కూరు టౌన్: మున్సిపాలిటీ పరిధి లో వృద్ధాప్య, వికలాంగ, వితంతువు పింఛన్ల ను వందశాతం పంపిణీ చేసేందుకు కృషి చేస్తామని కమిషనర్ కేఎల్ఎన్ రెడ్డి తెలిపా రు. స్థానిక జైకిసాన్ పార్కులో 5కౌంటర్లను ఏర్పాటు చేశామని, వృద్ధులు, వికలాంగులు ఆందోళనలు పడకుండా పింఛన్లను తీసుకో వచ్చని అన్నారు. పింఛన్‌దారుల కోసం మం చినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశామన్నారు. అనంతరం పింఛన్ల పంపిణీ పరిశీలించారు.

ఇసుక ట్రాక్టర్ల స్వాధీనం

ముగ్గురిపై కేసు నమోదు

పగిడ్యాల: మండలంలోని నెహ్రూనగర్ గ్రామ సమీపంలో తుంగభద్ర నది ఒడ్డు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ముచ్చుమర్రి ఎస్ఐ బాలనరసింహులు తెలి పారు. గురువారం నది ఒడ్డు నుంచి అను మతులు లేకుండా ఇసుకను ట్రాక్టర్లల్లో తీసు కెళ్తున్నట్లు సమాచారం రావడంతో రెవెన్యూ అధికారులతో కలసి తనిఖీలు చేపట్టామ న్నారు. మిడుతూరుకు చెందిన చాకలి వెంక టేశ్వర్లు, సంకిరేణిపల్లెకు చెందిన రాజు, నెహ్రూనగర్‌కు చెందిన నాగేశ్వరరావు అను ఇసుకను తీసుకుని వస్తుండడంతో దాడులు చేసి ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఎమ్ఆర్ వ్యాక్సిన్ పంపిణీ

పగిడ్యాల: మండలంలోని లక్ష్మాపురం, పాలమర్రి గ్రామాల్లోని పాఠశాలల విద్యార్థు లకు ఆరోగ్య సిబ్బంది గురువారం మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్‌ను పంపిణీ చేశారు. 9 నెలల నుంచి 15సంవత్సరాల పిల్లలకు ప్రభు త్వం ఎమ్ఆర్ వ్యాక్సిన్‌ను అందజేస్తుంది. ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో సుమారు 750మందికి వ్యాక్సిన్ వేసినట్లు పీహెచ్ఎన్ పార్వతమ్మ తెలిపారు. కార్యక్రమంలో ఆరో గ్య సిబ్బంది, ఆయా పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు మహానందిలో సామూహిక వరలక్ష్మి వ్రతం

నంద్యాల టౌన్: శ్రావణ మాసం సందర్భంగా మహానందిలో శుక్రవారం సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహిస్తున్నట్లు దేవస్థాన వేదపండితులు రవిశంకరశర్మ తెలిపారు. వరలక్ష్మి వ్రతాన్ని ఉదయం 10 గంటలకు అర్చక మండపంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ప్రసాదాలు, వస్తువులు, దేవస్థానం అందిస్తున్నదని తెలిపారు. వ్రతంలో పాల్గొనే మహిళలు ఒక ప్లేటు గ్లాస్, చెంబ తీసుకొని రావాలన్నారు. వరలక్ష్మి వ్రతంలో పాల్గొనడం వలన సౌభాగ్యంతో జీవిస్తారని, శాంతి, ధనం, సౌఖ్యం లభిస్తుందన్నారు. మహిళలు పాల్గొనాలని కోరారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఉప ఎన్నికలకు అందరూ సహకరించాలి

నరేష్, ఎస్ఐ, గోస్పాడు



గోస్పాడు: నంద్యాల ఉప ఎన్నికలు ప్రశాంతంగా సాగేందుకు గోస్పాడు మండలంలోని ప్రజలు దరూ సహకరించాలని ఎస్ఐ నరేష్ కోరారు. ముందస్తు చర్యగా ఇప్పటికే బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు. సమస్యాత్మక గ్రామాలైన దీబ గుంట్ల, కానాలపల్లె, కృష్ణాపురం, యాళ్లూరు, జిల్లెల్ల గ్రామాలపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు. చెడు ప్రవర్తన కలిగిన వారి కదలికలు గమనిస్తున్నామన్నారు.

ప్రశ్న: ఉప ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.

జవాబు: మండలంలోని అన్ని గ్రామాల్లో రాజకీయ పార్టీల నాయకుల పేర్లు సేకరించాం. వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తుంటాం. ఉన్నతాధికారుల సూచనల మేరకు తగు చర్యలు తీసుకుంటాం.

ప్ర: ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.

జ: ముందుస్తు చర్యగా బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నాం. ఘర్షణలకు పాల్పడకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచిస్తున్నాం.

ప్ర: ఉప ఎన్నిక సందర్భంగా ఎలాంటి నిఘా ఉంచారు.

జ: ప్రధాన కూడలిల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. ప్రతి గ్రామానికి పోలీసులను అలాట్ చేశాం. ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే సమాచారం వస్తుంది.

ప్ర: గ్రామాల్లో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయి.

జ: ఒకటి, రెండు మినహా అన్ని గ్రామాల్లో ఎలాంటి సమస్యలు లేవు.

ప్ర: ప్రజలకు మీరిచ్చే సలహాలు, సూచనలు.

జ: గ్రామాల్లో ఎవరైనా శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే పోలీసులకు సమాచారం అందించాలి. ఫోన్ నంబర్లు ప్రతి గ్రామంలో ఇచ్చాం. సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకు రావాలని ప్రజలకు చెబుతున్నాం.

ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరగాలి: వైసీపీ నేత భూమన

నంద్యాల టౌన్: నంద్యాలలో ప్రజాస్వామ్యంగా ఎన్నికలు జరగాలని వైసీపీ నేత భూమన కరుణాకరరెడ్డి అన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూమన కరుణాకరరెడ్డి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎటువంటి అభివృద్ధి చేయలేదన్నారు. నేతి బీరకాయలో నెయ్యి ఉండటం ఎంత నిజమో చంద్రబాబులో నీతి అంతే ఉందన్నారు. వైసీపీ అభ్యర్థి శిల్పామోహన్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

సమాచారం

గోస్పాడు మండల అధికారుల ఫోన్ నంబర్లు

తహసీల్దార్	- 8333988982
ఎస్ఐ	- 9440795513
ట్రాన్స్‌కో ఏఈ	- 9490612318
ఎంఈవో	- 9494388577
ఎంపీడీవో	- 9704234592
వ్యవసాయ శాఖాధికారి	- 8886613114
పశువైద్యాధికారి	- 8790997533
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	- 7793995826

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా



మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఫ్యాప్టో నాయకులు

నంద్యాల (ఎడ్యుకేషన్): దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఫ్యాప్టో కన్వీనర్ మాణిక్యరాజ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం ఫ్యాప్టో ఆధ్వర్యంలో నంద్యాల మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. పురపాలక పాఠశాలలో తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలని, ఉపాధ్యాయుల సర్వీసు రూల్స్‌కు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వుల్లో ఉన్న అసంబద్ధతలను సవరించాలని కోరారు. పురపాలక ఉపాధ్యాయులను ఏకీకృత సర్వీసు రూల్స్ పరిధిలోకి తీసుకురావాలని కోరారు. సమస్యల పరిష్కారం కోరుతూ మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణకు ఫ్యాప్టో నాయకులు వినతిపత్రం అందజేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ఈ నెల 17న రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖ డైరెక్టర్ కార్యాలయం ఎదుట రాష్ట్ర వ్యాప్త ధర్నా చేపట్టనున్నట్లు నాయకులు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్‌రెడ్డి, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఇస్మాయిల్, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి జాకీర్ ఉసేన్, ఏపీటీఎఫ్ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ లాజరస్ పాల్గొన్నారు.

'బుడగ జంగాలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది'


మాట్లాడుతున్న తిరుపతయ్య

నంద్యాల రూరల్: బుడగ జంగాలను ఏ ప్రభుత్వాలూ గుర్తించడంలేదని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తూర్పాటి తిరుపతయ్య పేర్కొన్నారు. గురువారం స్థానిక రెవెన్యూ క్వార్టర్స్‌లో ఉన్న సుద్దులపేట బుడగ జంగం కాలనీలో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుడగ జంగాలు తెలంగాణలో మాత్రమే ఉన్నారంటం ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. రాయలసీమ, కోస్తా ప్రాంతాల్లో ఉన్న బుడగ జంగాలను ఎందుకు గుర్తించటం లేదని ఆయన ప్రశ్నించారు. ఎటువంటి విచారణ లేకుండానే జీవోఎంఎస్ నెంబర్-144ను విడుదల చేయడం దారుణమన్నారు. 2014 విభజన చట్టాన్ని సవరించి తక్షణమే రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని బుడగ జంగాలను ఎస్సీలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. 2014 ఎన్నికలలో ఇరుపార్టీలు ఇచ్చిన హామీలను విస్మరించారని విమర్శించారు. ప్రస్తుతం జరుగుతున్న ఉప ఎన్నికల్లో బుడగ జంగాల సత్తా చూపుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో గౌరవాధ్యక్షుడు మాతి జమ్మడక్క, దూపం రామంజనేయులు, సిరిసాల చిన్నరమణ, మాతి శివశంకర్, రెవెల్ల అంకాలు పాల్గొన్నారు.

చంద్రబాబు మాటలన్నీ అబద్ధాలే: పెద్దిరెడ్డి

నంద్యాల రూరల్: చంద్రబాబు నాయుడు అబద్ధపు మాటలతోనే అధికారం చేపట్టాడని వైసీపీ నాయకుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, గుంటూరు ఎమ్మెల్యే ముస్తఫా ఆరోపించారు. గురువారం మండలంలోని పోలూరులో ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొన్నారు. వారు గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్‌రెడ్డి ప్లీనరీలో ప్రకటించిన తొమ్మిది అంశాలను ప్రజలకు తెలిపారు. రాజన్న పాలన రావాలంటే ఉప ఎన్నికల్లో జగన్ మోహన్‌రెడ్డి ప్రకటించిన శిల్పా మోహన్‌రెడ్డిని గెలిపించాలన్నారు. నంద్యాల వైపు కన్నెత్తి చూడని చంద్రబాబు ఉప ఎన్నికల కోసం అభివృద్ధి పనులు చేయడం కుటిలబుద్ధికి నిదర్శనమన్నారు. కులాల మధ్య, ప్రజల మధ్య చిచ్చుపెట్టి రాజకీయం చేస్తున్నారన్నారు. వారి వెంట మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

తిరిగి విధుల్లో పాఠశాల ఉపాధ్యాయులు


ప్రిన్సిపాల్‌కు అభినందనలు తెలుపుతున్న సిబ్బంది

పాణ్యం: గత ఏడాది పదవీ విరమణ చేసిన ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు గురువారం తిరిగి విధుల్లోకి చేరారు. ఈ సందర్భంగా పాణ్యం మండలంలోని నెరవాడ సమీపంలో గల ఏపీ గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు గురుకుల పాఠశాల సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. 9,10 షెడ్యూల్ సంస్థల ఉద్యోగులు గత ఏడాది అక్టోబర్‌లో 55 సంవత్సరాలకే పదవీ విరమణ చేయాలని ప్రభుత్వం 112 జీవో జారీ చేసిందని ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రభుత్వం 60 సంవత్సరాలకు పెంచడంతో రాష్ట్రంలోని 78 మంది గురుకుల సంస్థల్లోని ఉద్యోగులు సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో 60 సంవత్సరాలు కొనసాగాలని తీర్పు ఇచ్చిందన్నారు. ఇందులో భాగంగా తాము తిరిగి విధుల్లోకి చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాణ్యం గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మేరీ సలోమీ, హెచ్ఎం బాషా, గురుకుల పాఠశాల హెచ్ఎం మాధవి, ఉపాధ్యాయులు ఆయనకు స్వాగతం పలికి అభినందించారు.

వైభవంగా భద్రకాళీ సమేత వీరభద్రస్వామి కల్యాణం


స్వామివార్ల కళ్యాణ మహోత్సవం

నంద్యాల (కల్చరల్): నంద్యాల మండలం పోలూరు గ్రామంలోని అతిపురాతన భద్రకాళి సమేత వీరభద్రస్వామి దేవస్థానంలో స్వామివార్ల కళ్యాణోత్సవం గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. కొలను భారతి సిద్ధాంతి శశిభూషణ్ ఆచార్యత్వంలో స్వామి, అమ్మవార్ల మూలవిరాట్‌కు అభిషేకం, ఆకుపూజతో పాటు పూజలు నిర్వహించారు. ఉదయం 10 గంటలకు స్వామి, అమ్మవార్ల కళ్యాణోత్సవం మంగళ వాయిద్యాల నడుమ కన్నుల పండువగా కొనసాగింది. సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, శరభయ్య, రవికుమార్, శేఖర్, నాగేశ్వర్, చైతన్య, పవన్‌కళ్యాణ్, నిహార్, ప్రవీణ్, మహిళలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో వ్యక్తి అరెస్టు

గడివేముల: గడివేముల మండలం దుర్వేశి గ్రామానికి చెందిన దామోదరరెడ్డిని హత్యాయత్నం కేసులో అరెస్టు చేసినట్లు ఎస్ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు. దామోదరరెడ్డి అదే గ్రామానికి చెందిన కృష్ణవేణమ్మ వర్గంపై హత్యాహత్యం చేశాడని కృష్ణవేణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దామోదరరెడ్డిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపామన్నారు.

రేపు కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్ నామినేషన్


మాట్లాడుతున్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు తులసిరెడ్డి

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం అబ్దుల్ ఖాదర్ ఈ నెల 5వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు నామినేషన్ దాఖలు చేయనున్నట్లు మాజీ రాజ్యసభ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎన్.తులసిరెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అబ్దుల్ ఖాదర్ నామినేషన్ కార్యక్రమానికి ఏపీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి, రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొంటారని చెప్పారు. నామినేషన్ కార్యక్రమం ఏర్పాట్లపై పార్టీ నాయకులతో చర్చించారు. ఈ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి, దుష్టత్రయ పార్టీల కూటమికి మధ్య జరిగే పోరుగా తులసిరెడ్డి అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం అబ్దుల్ ఖాదర్, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు రమణ, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
పత్తికొండ
12
కర్నూలు | శుక్రవారం 4 ఆగస్టు 2017
పత్తికొండ | దేవనకొండ | మద్దికెర | తుగ్గలి

'రేపటి నుంచి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు'

దేవనకొండ: నాగులచవితిని పురస్కరించుకుని నల్లచెలిమల గ్రామ యూత్ ఆధ్వర్యంలో శనివారం నుంచి 12వ తేదీ వరకు జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యుడు రాజశేఖర్ గురువారం తెలిపారు. విజేతలకు మొదటి బహుమతి రూ.10,016, రెండో బహుమతి రూ.8,016, మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్, మ్యాన్‌ఆఫ్‌ది సిరీస్ కూడా అందజేస్తామని తెలిపారు. పాల్గొనే జట్లు శనివారం లోగా పేర్లు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9010717303, 9618732383 నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

రైతుల సంక్షేమం పట్టదా?

● జీపుజాతాలో పాల్గొన్న సీపీఐ నాయకులు



మద్దికెరలో రైతులతో మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

పత్తికొండటౌన్: పాలకులు రైతుల సంక్షేమం గురించి పట్టించుకోరా? అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామచంద్రయ్య ప్రశ్నించారు. పత్తికొండ ప్రాంతంలో నెలకొన్న కరువు పరిస్థితులను అధ్యయనం చేసేందుకు సీపీఐ జీపుజాతా కరువు బృందం మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించి జరిగిన నష్టాన్ని రైతులను అడిగి తెలుసుకుంది. ఈ సందర్భంగా రామచంద్రయ్య మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా వర్షాభావ పరిస్థితులతో రైతులు ఆర్థికంగా నష్టపోయి కరువు బారిన పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏటా కరువు మండలాలుగా ప్రకటించినప్పటికీ పరిహారం మాత్రం అందించడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు గురుదాసు, మండల కార్యదర్శి కారన్న, పట్టణ కార్యదర్శి సురేంద్రకుమార్, రైతుసంఘం నియోజకవర్గ అధ్యక్షులు వీరన్న, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు తిమ్మయ్య, రైతుసంఘం నాయకులు నాగిరెడ్డి, ఏఐవైఎఫ్ నాయకులు ఖాజాహుసేన్ తదితరులు పాల్గొన్నారు.

తుగ్గలిలో..

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, వారిని ఆదుకోవాలని రాష్ట్ర రైతుసంఘం అధ్యక్షుడు రామచంద్రయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని జొన్నగిరి, తుగ్గలి తదితర గ్రామాల్లో సాగు చేసిన పంట పొలాలను వారు పరిశీలించారు. కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు భీమలింగప్ప, సీపీఐ నియోజకవర్గ ఇన్‌చార్జి నబిరసూల్, గురుదాస్, వెంకటేశ్వర్లు, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

మద్దికెరలో..

రాష్ట్ర ప్రభుత్వం కరువు దృష్టిలో ఉంచుకుని ప్రతి రైతుకు మూడు నెలలు పాటు కరువు పెన్షన్ కింద ఒక్కో రైతుకు రూ.10వేలు చొప్పున ఇవ్వాలని రాష్ట్ర రైతుసంఘం అధ్యక్షులు పి.రామచంద్రయ్య, రాష్ట్ర వ్యవసాయ కార్మికసంఘం కార్యదర్శి భీమలింగప్ప, పత్తికొండ నియోజకవర్గ ఇన్‌చార్జి నబిరసూల్ కోరారు. మండలంలోని మద్దికెర, హంప, పెరవలి తదితర గ్రామాల్లో రైతులు సాగు చేసిన పంటలను, ఎండిపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందరంగా పంట వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు గురుదాసు, పత్తికొండ మండల కార్యదర్శి కారన్న, న్యాయవాది సురేంద్ర, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, సీపీఐ మండల కార్యదర్శి హనుమప్ప, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు నెట్టికంఠయ్య, సీపీఐ నాయకులు కోదండరాముడు, సుధాకర్, లింగన్న, కృష్ణ, సుధాకర్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఘర్షణలకు పాల్పడితే రౌడీషీట్

● డీఎస్పీ బాబా ఫక్రుద్దీన్



ఎద్దులదొడ్డిలో పోలీసులు

తుగ్గలి: గ్రామాల్లో ఘర్షణలకు పాల్పడితే రౌడీషీట్ తెరుస్తామని డీఎస్పీ బాబా ఫక్రుద్దీన్ హెచ్చరించారు. ఎద్దులదొడ్డి గ్రామంలో గత నెల 24న జరిగిన ఇరువర్గాల ఘర్షణలో చికిత్స పొందుతూ రాజశేఖర్‌నాయుడు బుధవారం మృతిచెందిన విషయం విదితమే. ఆయన అంత్యక్రియలు గురువారం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పత్తికొండ సీఐ విక్రమ్‌సింహ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు. డోన్ డీఎస్పీ బాబాఫక్రుద్దీన్ గ్రామాన్ని సందర్శించి శాంతిభద్రతలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన ఇరువర్గాలకు చెందిన బంధువులతో, గ్రామస్థులతో మాట్లాడారు. గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించాల ప్రవర్తిస్తే సహించబోమన్నారు. మరోసారి ఆ వర్గాలు ఘర్షణకు పాల్పడితే ఆర్డీవో ఆధ్వర్యంలో రౌడీషీట్‌ను నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో తుగ్గలి, పత్తికొండ, మద్దికెర, దేవనకొండ ఎస్‌ఐలు కేశవ్‌యాదవ్, మధుసూదన్‌రావు, అబ్దుల్‌జహీర్, గంగయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

'ఛలో పార్లమెంటును జయప్రదం చేయండి'



పోస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు

దేవనకొండ: వ్యవసాయ కార్మిక సమస్యల పరిష్కారానికి ఈనెల 9న చేపడుతున్న ఛలో పార్లమెంట్‌ను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వీరశేఖర్ పిలుపునిచ్చారు. స్థానిక అయ్యప్పస్వామి ఆలయంలో పోస్టర్లను గురువారం విడుదల చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం నాయకులు కాశీం, శ్రీనివాసులు, శ్రీరాములు, షేక్‌బాషా, బుగ్గన్న తదితరులు పాల్గొన్నారు.

'వాల్మీకులపై హత్యారాజకీయాలు సహించం'



వాల్మీకుల కొవ్వొత్తుల ప్రదర్శన

పత్తికొండ: వాల్మీకులపై హత్యారాజకీయాలు చేస్తే సహించేది లేదని వాల్మీకి సంఘాల నాయకులు హెచ్చరించారు. అనంతపురం జిల్లా రొళ్ల గ్రామానికి చెందిన మార్కెట్ యార్డు మాజీ చైర్మన్, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ బోయ బాదన్న హత్యను నిరసిస్తూ నాలుగు స్తంభాల కూడలిలో నాయకులు మైరాముడు, హనుమంతనాయుడు, బీటీ గోవింద్, రవిచంద్ర, వీరేష్, రామకృష్ణ, లక్ష్మణరావు, రామాంజి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. వారు మాట్లాడుతూ వాల్మీకులపై హత్యారాజకీయాలను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు.

'జింకలు పంటలను తినేస్తున్నాయి'

మద్దికెర: మండలంలోని నల్లరేగడి పొలాల ప్రాంతాల్లో సాగు చేసిన పంటలను జింకలు తినేస్తున్నాయని వ్యవసాయ శాఖాధికారి కిరణ్‌కుమార్‌కు రైతులు వినతిపత్రం అందజేశారు. గురువారం వ్యవసాయ శాఖాధికారి పంటలను పరిశీలించేందుకు వెళ్లారు. విషయం తెలుసుకున్న రైతులు మాట్లాడుతూ పడమర, ఉత్తరం పొలాల్లో ఆముదం, పత్తి, వేరుశనగ పంటలను సాగు చేశామని, మొలకదశలోనే జింకలు తినేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది పంటనష్ట పరిహారం ఇవ్వలేదని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఏడాది కూడా కరువు మండలంగా ప్రకటించి రైతులకు పరిహారం ఇవ్వాలని కోరారు. వ్యవసాయ శాఖాధికారి మాట్లాడుతూ జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

వివాదాస్పద స్థలం పరిశీలన

దేవనకొండ: కుంకనూరు గ్రామ శివారులో ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నెం.424/2బీలోని 4.30ఎకరాల విస్తీర్ణంలో ఉన్న వివాదాస్పద స్థలాన్ని తహసీల్దార్ తిరుమలవాణి గురువారం పరిశీలించారు. గ్రామానికి చెందిన ఎరుకుల నరసమ్మ కుటుంబం కొన్నేళ్లుగా పొలాన్ని సాగు చేసుకుంటున్నప్పటికీ అనంతపురం జిల్లాలో కాపురం ఉన్న నెట్టికంటప్ప, రామాంజనేయులకు పాసుపుస్తకాలు ఇచ్చారని కలెక్టర్‌కు ఆమె ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ ఆ పొలాన్ని పరిశీలించి సర్వేయర్‌తో కొలతలు వేయించారు. అయితే సర్వే రికార్డులు సక్రమంగా లేవని మరోసారి కొలతలు వేసి ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌ఐ హాజీమాలాంగ్‌బాబా, వీఆర్‌వో రంగస్వామి పాల్గొన్నారు.

'ప్రభుత్వం నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలి'

దేవనకొండ: వర్షాలు కురవక సాగు చేసిన పంటలు గిడసబారి వాడుతున్నాయని, పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదని, నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు గురువారం కోరారు. పంటలను పరిశీలించేందుకు వచ్చిన నంద్యాల ప్రధాన శాస్త్రవేత్తలు రామిరెడ్డి, సీతారామశర్మ పరిశీలించారు. కుంకనూరు, అలారుదిన్నె రెవెన్యూ పరిధిలోని సాగు చేసిన పత్తి, వేరుశనగ పంటలను పరిశీలించారు. నివేదికలను అధికారులకు పంపుతామన్నారు. కార్యక్రమంలో పత్తికొండ ఏడీఏ నారాయణ నాయక్, మండల వ్యవసాయాధికారి అల్తాఫ్‌అలీఖాన్, ఏఈవో బోజరాజులు పాల్గొన్నారు.

'అక్రమ కట్టడాలని తొలగించాలి'

మద్దికెర: మండల కేంద్రంలోని 15 వార్డులో పంచాయతీ స్థలంలో నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించాలని ఆ కాలనీవాసులు కోరారు. గ్రామ కార్యదర్శి నాగభూషణంకు గురువారం వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ సగం వరకు మాత్రమే సీసీ రోడ్డు వేసి వదిలి వేయడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఫిర్యాదు చేశారు. రోడ్డుకు అడ్డంగా పంచాయతీ స్థలాన్ని ఆక్రమించినా తొలగించడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ కట్టడాలను తొలగించాలని, లేకపోతే జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కార్యదర్శి మాట్లాడుతూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని తెలిపారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

తుగ్గలి: మానసిక ఒత్తిడితో విషగుళికలు తిని ఓ మహిళ గురువారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. మండలంలోని జొన్నగిరికి చెందిన ప్రసాద్, రంగన్న దంపతుల కుమార్తె వెంకటలక్ష్మి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. చికిత్స నిమిత్తం కర్నూలు వైద్యశాలకు తరలించారు. మద్దికెర మండలం హంప గ్రామానికి చెందిన ఓ వ్యక్తితో ఏడాది క్రితం వివాహం కాగా రోజులకే పుట్టింటికి వచ్చేసిందని ఆమె తల్లిదండ్రులు చెప్పినట్లు పోలీసులు తెలిపారు. అప్పటి నుంచి మానసిక వేదనకు గురవుతున్నట్లు తల్లిదండ్రులు చెప్పారని పోలీసులు తెలిపారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపడుతున్నట్లు జొన్నగిరి పోలీసులు తెలిపారు.

'కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలి'

పత్తికొండటౌన్: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలని ఎన్‌ఎస్‌యూఐ జిల్లా కన్వీనర్ కరణం నరేష్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఏబీవీపీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పత్తికొండ జూనియర్ కళాశాల ముందు స్పీడ్‌బ్రేకన్ను ఏర్పాటు చేసి విద్యార్థులు ప్రమాదబారిన పడకుండా చూడాలని సంబంధిత అధికారులను కోరారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు గోవింద్, రవి, రంగస్వామి, మహేంద్ర, సురేష్, ఎర్రిస్వామి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏబీవీపీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శివ, ఉపాధ్యక్షులుగా విజయ్, రాఘవేంద్ర, కార్యదర్శిగా మోహన్, సహాయ కార్యదర్శులుగా కిరణ్, రాజు, ఈశ్వర్, కళాశాల ఇన్‌చార్జిగా అల్తాఫ్‌లతో పాటు సభ్యులను ఎన్నుకున్నారు.

తుగ్గలిలో..

గిరిజన విద్యార్థులకు ప్రభుత్వం కనీస సౌకర్యాలు కల్పించడం లేదని బంజర హక్కుల సాధన సమితి మండల అధ్యక్షుడు భీమానాయక్ అన్నారు. రాతనలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను వారు గురువారం పరిశీలించారు. కార్యక్రమంలో బంజర హక్కుల సాధనసమితి నాయకులు స్వామినాయక్, జగదీష్ నాయక్, రామ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వార్డెన్ వేధిస్తున్నారని ఫిర్యాదు

దేవనకొండ: స్థానిక డీఎన్‌టీ హాస్టల్ వార్డెన్ ఆనంద్ వేధిస్తున్నారని హాస్టల్‌లో పనిచేస్తున్న కమాటి సయ్యద్‌బాషా తహసీల్దార్ తిరుమలవాణికి గురువారం ఫిర్యాదు చేశారు. గురువారం తహసీల్దార్ కారుకు అడ్డంగా పడుకుని నిరసన వ్యక్తం చేశారు. తనను రక్షించాలని కోరారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఇరువురి వాదనలను విన్నారు. సమస్యలు ఏవైనా ఉంటే సోషల్ వెల్ఫేర్ ఉన్నతాధికారులకు విన్నవించుకోవాలని సూచించారు.

ఆంధ్రజ్యోతి
పత్తికొండ
13
కర్నూలు । శుక్రవారం 4 ఆగస్టు 2017
పత్తికొండ । దేవనకొండ । మద్దికెర । తుగ్గలి

'రేపటి నుంచి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు'

దేవనకొండ: నాగులచవితిని పురస్కరించుకుని నల్లచెలి మల గ్రామ యూత్ ఆధ్వర్యంలో శనివారం నుంచి 12వ తేదీ వరకు జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యుడు రాజశేఖర్ గురువారం తెలిపారు. విజేత లకు మొదటి బహుమతి రూ.10,016, రెండో బహుమతి రూ.8,016, మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్, మ్యాన్‌ఆఫ్‌ది సిరీస్ కూడా అందజేస్తామని తెలిపారు. పాల్గొనే జట్లు శనివారం లోగా పేర్లు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9010717303, 9618732383 నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

రైతుల సంక్షేమం పట్టదా?

● జీపుజాతాలో పాల్గొన్న సీపీఐ నాయకులు

పత్తికొండటౌన్: పాలకులు రైతుల సంక్షేమం గురించి పట్టించుకోరా? అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామచం ద్రయ్య ప్రశ్నించారు. పత్తికొండ ప్రాంతంలో నెలకొన్న కరువు పరిస్థితులను అధ్యయనం చేసేందుకు సీపీఐ జీపుజాతా కరువు బృందం మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించి జరిగిన నష్టాన్ని రైతులను అడిగి తెలుసుకుంది. ఈ సందర్భంగా రామచం ద్రయ్య మాట్లాడుతూ గత నాలుగేళ్లగా వర్షా భావ పరిస్థితులతో రైతులు ఆర్థికంగా నష్ట పోయి కరువు బారిన పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏటా కరువు మండలాలుగా ప్రకటించినప్పటికీ పరిహారం మాత్రం అందించడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు గురుదాసు, మండల కార్యదర్శి కారన్న, పట్టణ కార్యదర్శి సురేంద్రకుమార్, రైతుసంఘం నియోజకవర్గ అధ్యక్షులు వీరన్న, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు తిమ్మయ్య, రైతుసంఘం నాయకులు నాగిరెడ్డి, ఎఐవైఎఫ్ నాయకులు ఖాజాహుసేన్ తదితరులు పాల్గొన్నారు.

తుగ్గలిలో..

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావ పరిస్థి తుల వల్ల రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, వారిని ఆదుకోవాలని రాష్ట్ర రైతుసంఘం అధ్యక్షుడు రామచంద్రయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని జొన్నగిరి, తుగ్గలి తదితర గ్రామాల్లో సాగు చేసిన పంట పొలాలను వారు పరిశీలించా రు. కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు భీమలింగప్ప, సీపీఐ నియోజకవర్గ ఇన్‌చార్జి నబిరసూల్, గురుదాస్, వెంకటేశ్వర్లు, సుల్తా న్ తదితరులు పాల్గొన్నారు.



మద్దికెరలో రైతులతో మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

మద్దికెరలో..

రాష్ట్ర ప్రభుత్వం కరువు దృష్టిలో ఉంచుకుని ప్రతి రైతుకు మూడు నెలలు పాటు కరువు పెన్షన్ కింది ఒక్కో రైతుకు రూ.10వేలు చొప్పున ఇవ్వాలని రాష్ట్ర రైతుసంఘం అధ్య క్షులు పి.రామచంద్రయ్య, రాష్ట్ర వ్యవసాయ కార్మికసంఘం కార్యదర్శి భీమలింగప్ప, పత్తి కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి నబిరసూల్ కోరారు. మండలంలోని మద్దికెర, హంప, పెరవలి తదితర గ్రామాల్లో రైతులు సాగు చేసిన పంటలను, ఎండిపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందరంగా పంట వివరా లు తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు గురుదాసు, పత్తికొండ మండల కార్యదర్శి కారన్న, న్యాయవాది సురేంద్ర, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, సీపీఐ మండల కార్య దర్శి హనుమప్ప, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు నెట్టికం ఠయ్య, సీపీఐ నాయకులు కోదండరాముడు, సుధాకర్, లింగన్న, కృష్ణ, సుధాకర్, రామాం జనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఘర్షణలకు పాల్పడితే రౌడీషీట్

● డీఎస్పీ బాబా ఫక్రుద్దీన్

తుగ్గలి: గ్రామాల్లో ఘర్షణలకు పాల్పడితే రౌడీషీట్ తెరుస్తామని డీఎస్పీ బాబా ఫక్రుద్దీన్ హెచ్చరిం చారు. ఎద్దులదొడ్డి గ్రామంలో గత నెల 24న జరిగిన ఇరువర్గాల ఘర్షణలో చికిత్స పొందుతూ రాజ శేఖర్‌నాయుడు బుధవారం మృతిచెందిన విషయం విధితమే. ఆయన అంత్యక్రియలు గురు వారం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో అవాం ఛనీయ సంఘటనలు జరగ కుండా పత్తికొండ సీఐ విక్రమ్‌సింహ ఆధ్వ ర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు. జోన్ డీఎస్పీ బాబాఫక్రుద్దీన్ గ్రామాన్ని సందర్శించి శాంతిభద్రతలను పర్య వేక్షించారు. ఈ సందర్భంగా ఆయన ఇరువర్గా లకు చెందిన బంధువులతో, గ్రామస్తులతో మాట్లాడారు. గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించాల ప్రవర్తిస్తే సహించబో మన్నారు. మరోసారి ఆ వర్గాలు ఘర్షణకు పాల్పడితే ఆర్డీవో ఆధ్వర్యంలో రౌడీషీట్‌ను నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్ర మంలో తుగ్గలి, పత్తికొండ, మద్దికెర, దేవన కొండ ఎస్ఐలు కేశవ్‌యాదవ్, మధుసూదన్ రావు, అబ్దుల్‌జహీర్, గంగయ్యాయాదవ్ తది తరులు పాల్గొన్నారు.



ఎద్దులదొడ్డిలో పోలీసులు

'ఛలో పార్లమెంటును జయప్రదం చేయండి'

దేవనకొండ: వ్యవసాయ కార్మిక సమ స్యల పరిష్కారానికి ఈనెల 9న చేపడు తున్న ఛలో పార్లమెంట్‌ను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడే వీరశేఖర్ పిలుపుని చ్చారు. స్థానిక అయ్యప్పస్వామి ఆల యంలో పోస్టర్లను గురువారం విడుదల చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మి కసంఘం నాయకులు కాశీం, శ్రీనివా సులు, శ్రీరాములు, షేక్‌బాషా, బుగ్గన్న తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు

'వాల్మీకులపై హత్యారాజకీయాలు సహించం'

పత్తికొండ: వాల్మీకులపై హత్యారాజకీయాలు చేస్తే సహించేది లేదని వాల్మీకి సంఘాల నాయకులు హెచ్చరించారు. అనంత పురం జిల్లా రొళ్ల గ్రామా నికి చెందిన మార్కెట్ యార్డు మాజీ చైర్మన్, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ బోయ బాదన్న హత్యను నిరసిస్తూ నాలుగు స్తంభాల కూడ లిలో నాయకులు షైరా ముడు, హనుమంతనాయుడు, బీటీ గోవింద్, రవిచంద్ర, వీరేష్, రామకృష్ణ, లక్ష్మణరావు, రామాంజి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. వారు మాట్లాడుతూ వాల్మీకు లపై హత్యారాజకీయాలను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు.



వాల్మీకుల కొవ్వొత్తుల ప్రదర్శన

'అక్రమ కట్టడాలని తొలగించాలి'

మద్దికెర: మండల కేంద్రంలోని 15 వార్డులో పంచాయతీ స్థలంలో నిర్మించిన అక్రమ కట్ట డాలను తొలగించాలని ఆ కాలనీవాసులు కోరారు. గ్రామ కార్యదర్శి నాగభూషణంకు గురువారం వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ సగం వరకు మాత్రమే సీసీ రోడ్డు వేసి వదిలి వేయడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఫిర్యాదు చేశారు. రోడ్డుకు అడ్డంగా పంచాయతీ స్థలాన్ని ఆక్రమించినా తొలగించడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ కట్టడాలను తొలగించాలని, లేకపోతే జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తా మని హెచ్చరించారు. కార్యదర్శి మాట్లాడుతూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని తెలిపారు.

వార్డెన్ వేధిస్తున్నారని ఫిర్యాదు

దేవనకొండ: స్థానిక బీసీ ఎస్టీ హాస్టల్ వార్డెన్ ఆనంద్ వేధిస్తున్నారని హాస్టల్‌లో పనిచేస్తున్న కమాటి సయ్యద్‌బాషా తహసీల్దార్ తిరుమల వాణికి గురువారం ఫిర్యాదు చేశారు. గురు వారం తహసీల్దార్ కారుకు అడ్డంగా పడుకుని నిరసన వ్యక్తం చేశారు. తనను రక్షించాలని కోరారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఇరువురి వాదనలను విన్నారు. సమస్యలు ఏవైన ఉంటే సోషల్ వెల్ఫేర్ ఉన్నతాధికారులకు విన్నవించు కోవాలని సూచించారు.

'జింకలు పంటలను తినేస్తున్నాయి'

మద్దికెర: మండలంలోని నల్లరేగడి పొలాల ప్రాంతాల్లో సాగు చేసిన పంటలను జింకలు తినేస్తున్నాయని వ్యవసాయ శాఖాధికారి కిర ణ్‌కుమార్‌కు రైతులు వినతిపత్రం అందజే శారు. గురువారం వ్యవసాయ శాఖాధికారి పంటలను పరిశీలించేందుకు వెళ్లారు. విషయం తెలుసుకున్న రైతులు మాట్లాడుతూ పడమర, ఉత్తరం పొలాల్లో ఆముదం, పత్తి, వేరుశనగ పంటలను సాగు చేశామని, మొల కదశలోనే జింకలు తినేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది పంటనష్ట పరి హారం ఇవ్వలేదని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఏడాది కూడా కరువు మండలంగా ప్రక టించి రైతులకు పరిహారం ఇవ్వాలని కోరారు. వ్యవసాయ శాఖాధికారి మాట్లాడుతూ జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

తుగ్గలి: మానసిక ఒత్తిడితో విషగులికలు తిని ఓ మహిళ గురువారం ఆత్మహత్యా య త్నానికి పాల్పడ్డారు. మండలంలోని జొన్నగి రికి చెందిన ప్రసాద్, రంగన్న దంపతుల కుమార్తె వెంకటలక్ష్మి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. చికిత్స నిమిత్తం కర్నూలు వైద్య శాలకు తరలించారు. మద్దికెర మండలం హంప గ్రామానికి చెందిన ఓ వ్యక్తితో ఏడాది క్రితం వివాహం కాగా రోజులకే పుట్టింటికి వచ్చేసిందని ఆమె తల్లిదండ్రులు చెప్పినట్లు పోలీసులు తెలిపారు. అప్పటి నుంచి మానసి క వేదనకు గురవుతున్నట్లు తల్లిదండ్రులు చెప్పారని పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపడు తున్నట్లు జొన్నగిరి పోలీసులు తెలిపారు.

వివాదాస్పద స్థలం పరిశీలన

దేవనకొండ: కుంకనూరు గ్రామ శివారులో ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నెం.424/2బిలోని 4.30ఎకరాల విస్తీర్ణంలో ఉన్న వివాదాస్పద స్థలాన్ని తహసీల్దార్ తిరుమలవాణి గురు వారం పరిశీలించారు. గ్రామానికి చెందిన ఎరుకుల నరసమ్మ కుటుంబం కొన్నేళ్లుగా పొలాన్ని సాగు చేసుకుంటున్నప్పటికీ అనంత పురం జిల్లాలో కాపురం ఉన్న నెట్టికంటప్ప, రామాంజనేయులకు పాసుపుస్తకాలు ఇచ్చా రని కలెక్టర్‌కు ఆమె ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ ఆ పొలాన్ని పరిశీలించి సర్వేయర్‌తో కొలతలు వేయిం చారు. అయితే సర్వే రికార్డులు సక్రమంగా లేవని మరోసారి కొలతలు వేసి ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ హాజీమాలా గ్‌బాబా, వీఆర్‌వో రంగస్వామి పాల్గొన్నారు.

'ప్రభుత్వం నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలి'

దేవనకొండ: వర్షాలు కురవక సాగు చేసిన పంటలు గిడసబారి వాడుతున్నాయని, పెట్టు బడులు కూడా వచ్చే పరిస్థితి లేదని, నష్ట పరహారం ఇచ్చి ప్రభుత్వం తమను ఆదుకోవా లని రైతులు గురువారం కోరారు. పంటలను పరిశీలించేందుకు వచ్చిన నంద్యాల ప్రధాన శాస్త్రవేత్తలు రామిరెడ్డి, సీతారామశర్మ పరిశీ లించారు. కుంకనూరు, అలారుదిన్నె రెవెన్యూ పరిధిలోని సాగు చేసిన పత్తి, వేరుశనగ పంటలను పరిశీలించారు. నివేదికలను అధికా రులకు పంపుతామన్నారు. కార్యక్రమంలో పత్తికొండ ఏడీఏ నారాయణ నాయక్, మండల వ్యవసాయాధికారి అల్తాఫ్‌అలీఖాన్, ఏఈవో బోజరాజులు పాల్గొన్నారు.

'కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలి'

పత్తికొండటౌన్: ప్రభుత్వ జూనియర్ కళాశా లలో మౌలిక వసతులు కల్పించాలని ఎస్ఎఫ్ ఐడీ జిల్లా కన్వీనర్ కరణం నరేష్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఏబీవీపీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పత్తి కొండ జూనియర్ కళాశాల ముందు స్పీడ్‌బ్రే క్‌ను ఏర్పాటు చేసి విద్యార్థులు ప్రమాద బారిన పడకుండా చూడాలని సంబంధిత అధికారులను కోరారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు గోవింద్, రవి, రంగస్వామి, మహేంద్ర, సురేష్, ఎర్రిస్వామి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏబీవీపీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శివ, ఉపాధ్యక్షులుగా విజయ్, రాఘవేంద్ర, కార్యదర్శిగా మోహన్, సహాయ కార్యదర్శులుగా కిరణ్, రాజు, ఈశ్వర్, కళా శాల ఇన్‌చార్జిగా అల్తాఫ్‌లతో పాటు సభ్యు లను ఎన్నుకున్నారు.

తుగ్గలిలో..

గిరిజన విద్యార్థులకు ప్రభుత్వం కనీస సౌక ర్యాలు కల్పించడం లేదని బంజర్ల హక్కుల సాధన సమితి మండల అధ్యక్షుడు భీమానా యక్ అన్నారు. రాతనలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను వారు గురువారం పరిశీలించారు. కార్యక్రమంలో బంజర్ల హక్కుల సాధనసమితి నాయకులు స్వామినాయక్, జగదీష్ నాయక్, రామ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

'హాలహర్వికి రూ. 2.62కోట్ల సబ్సిడీ'

నందవరం: మండల పరిధిలోని హాలహర్వి గ్రామానికి రూ. 2.62 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ రైతుల ఖాతాల్లో జమ అయినట్లు ఎంపీపీ చిన్న నరసింహారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎంపీపీ విలేఖరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే జయనా గేశ్వరరెడ్డి కలెక్టర్‌పై ఒత్తిడి తెచ్చి రెండో విడతలో నందవరాన్ని కరువు మండలంగా ప్రకటించేందుకు కృషి చేశారన్నారు. మొత్తం రూ. 17కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ కింద వారి ఖాతాల్లో డబ్బులు పడ్డాయన్నారు. హాలహర్వి గ్రామానికి చెందిన 1400మంది రైతుల ఖాతాల్లో రూ. 2.62కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ జమ అయిందన్నారు. సీఎం చంద్రబాబుకు, ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతనాన్నమన్నారు. రైస్‌మిల్ అసోసియేషన్ తాలుకా అధ్యక్షుడు నారాయణరెడ్డి, మల్లారెడ్డి, రాఘప్ప పాల్గొన్నారు.

వేముగోడు వద్ద ఇసుక రీచ్..?

- అడ్డుకున్న ప్రజలు, నాయకులు
- పుట్టపాశం వద్ద ఏర్పాటు చేసుకోవాలని సూచన

గోనెగండ్ల: మండల పరిధిలోని వేముగోడు వద్ద ఇసుక రీచ్ ఏర్పాటు చేసేందుకు అధికారులు రెండు మాసాలుగా ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామానికి చెందిన నాయకులు, గ్రామస్థులతో పాటు తిప్పనూరు, లింగందిన్నె, వేముగోడు, గ్రామాలకు చెందిన ప్రజలు రీచ్ ఏర్పాటును అడ్డుకోవడంతో పనులు నిలిపివేశారు.

మండలంలో గృహ నిర్మాణాలకు, ఇతర ప్రభుత్వ అభివృద్ధి పనులకు ఇసుక అవసరమై ఉండటంతో వేముగోడు వద్ద ఇసుక రీచ్ ఏర్పాటు చేసేందుకు గురువారం అధికారులు, మాజీ ఎంపీపీ కృష్ణారెడ్డి, సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, జెడ్పీటీసీ రాములమ్మ, ఎంపీటీసీ కృష్ణవేణమ్మతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అయితేప్రజా ప్రతినిధులు వేముగోడు దగ్గర రీచ్‌ను ఏర్పాటు చేయడం వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయి హంద్రీ పరీవాహక గ్రామలకు తాగునీటి సమస్య ఏర్పడిందని, వీరంపల్లి, తిప్పనూరు గ్రామాలకు నీరు సరఫరా నిలిచిపో యినట్లు పేర్కొన్నారు. ఇందుకు అధికారులు స్పందిస్తూ



ఇసుక రీచ్ ఏర్పాటు చేయలనుకున్న హంద్రీ నది

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపడుతామని, ఇసుక రీచ్ ఏర్పాటు చేసేందుకు సహకరించాలని కోరారు. అయితే పుట్టపాశం వద్ద రీచ్ ఏర్పాటు చేస్తే సమస్య పరిష్కారమవుతుందని వారు పేర్కొన్నారు. దాదాపు రెండు గంటల పాటు చర్చలు కొనసాగాయి. మరో వారం రోజులు గడువు ఇస్తే ఇసుక రీచ్‌లు ఎక్కడ ఏర్పాటు చేసుకోవాలో సూచిస్తామని తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో నాగరాజు, ఎస్‌ఐ కృష్ణమూర్తి ప్రజా ప్రతినిధులు తెలిపారు. ఏదిఏమైనప్పటికీ ఇసుక రీచ్ ఏర్పాటు సమస్యగా మారింది.

విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్



వ్యాక్సిన్ వేస్తున్న డాక్టర్ నిర్మల

నందవరం: స్థానిక ఉన్నత పాఠశాలలో వైద్యాధికారి నిర్మల గురువారం తట్టు, రూబెల్లాలకు వ్యాక్సిన్‌ను విద్యార్థులకు వేశారు. విద్యార్థులు టీకాలు వేయించుకోకపోతే వచ్చే నెలలో మళ్లీ టీకాలు వేస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా తొమ్మిది నెలల చిన్నారుల నుంచి 15సంవత్సరాల లోపు వారికి టీకాలను తప్పకుండా వేయించుకోవాలన్నారు. హెల్త్ అసిస్టెంట్ లక్ష్మన్న, దీప, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

'మంటలు ఆర్పడం సులువు'



అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్నఫైర్ సిబ్బంది

ఎమ్మిగనూరు టౌన్: అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉంటే మంటలు ఆర్పడం చాలా సులువని అగ్నిమాపక అధికారి ముత్తన్నగౌడు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని శ్రీరామ విద్యానికేతన్‌లో విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఇళ్లలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించార సిబ్బంది చంద్రశేఖర్, వెంకటేష్, రంగస్వామి, రమేష్, పరమేష్, పాఠశాల కరస్పాడెంట్ విఠోబా, హెచ్‌ఎం హేమలత, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

'టీఎస్ కూలూరు మీదుగా నాగలదిన్నెకు ప్రత్యేక బస్సు'

ఎమ్మిగనూరు టౌన్: ప్రయాణికుల సౌకర్యార్థం టీఎస్ కూలూరు మీదుగా నాగలదిన్నెకు ప్రత్యేక బస్సు సర్వీసు నడుపుతున్నట్లు ఆర్టీసీ డీపో మేనేజర్ ప్రసాద్ తెలిపారు. వివిధ పనుల నిమిత్తం పట్టణానికి వచ్చే ప్రజలు రాత్రివేళ గ్రామానికి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతుండటంతో బస్సును ఏర్పాటు చేశామన్నారు. ఈ బస్సు రాత్రి 9.30గంటలకు ఎమ్మిగనూరు బస్టాండ్ నుంచి బయల్దేరి కలుగోట్ల, తిమ్మాపురం, టీఎస్ కూలూరు, కనకవీడు, పేట మీదుగా నాగలదిన్నెకు చేరుకుంటుందని తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

'పేదలపై పోలీసుల దౌర్జన్యాన్ని ఖండించాలి'

ఎమ్మిగనూరు : పట్టణంలోని మైనార్టీ కాలనీలోని తమ స్థలాల్లో నివాసమున్న పేదలపై రూరల్ ఎస్‌ఐ వేణుగోపాల్ దౌర్జన్యంగా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని మాజీ కౌన్సిలర్ కోనేరు నాగేంద్ర ప్రసాద్ గురువారం ప్రకటనలో తెలిపారు . ఈ దౌర్జన్యాన్ని అన్ని రాజకీయ వర్గాలు ఖండించాలని విజ్ఞప్తి చేశారు. పట్టా స్థలాల్లో నివాసం ఉండటానికి పట్టాదారులకు సర్వ హక్కులు ఉన్నాయని, వారిని అడ్డుకోవడానికి మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, ఎస్‌ఐకు అధికారం లేదన్నారు. పట్టాదారులు ఆ స్థలాల హక్కుదారులని తెలిసి కూడా పోలీసులు దౌర్జన్యం చేయడం చట్టవిర్ధుమన్నారు. పేదలకు ఇళ్లు నిర్మిస్తామని ఇచ్చిన పట్టాలను తిరిగి లాక్కోవడం అన్యాయమన్నారు. కేవలం స్థానిక ప్రజా ప్రతినిధి మెప్పు కోసమే పోలీసులు వ్యవహరించడం సరైంది కాదన్నారు. ఈ విషయంపై జిల్లా ఎస్పీ, కలెక్టర్‌కు ఫిర్యాదు పంపినట్లు తెలిపారు.

నేడు ఎస్.నాగలాపురంలో విగ్రహ ప్రతిష్ఠ

ఎమ్మిగనూరు: మండల పరిధిలోని సంత నాగలాపురం గ్రామంలో శుక్రవారం పెద్దమ్మ అవ్వ విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజ ప్రతిష్ఠ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు రెండు రోజులుగా వేద పండితులు, గణపతి పూజ, గంగ పూజ, దీక్షా హోమం, గ్రామోత్సవం, ధాన్యధివాసం, మంగళహారతి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠతో పాటు ధ్వజ ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ, క చ్ఛాజ్వాల కలన్యాస హోమం, అలంకరణ నిర్వహించనున్నారు.

మహిళను వేధించిన యువకుడికి రిమాండ్

నందవరం: మండల పరిధిలోని రాయచోటి గ్రామంలో ఓ మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన సాగర్ అనే యువకుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ జగన్మోహన్‌యాదవ్ తెలిపారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రాయచోటి గ్రామానికి చెందిన సాగర్ అనే యువకుడు అదే గ్రామానికి చెందిన వివాహిత పట్ల అసభ్యంగా ప్రవర్తించాడన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు సాగర్‌పై కేసు నమోదు చేసి నిందితిణ్ని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు. ఏఎస్‌ఐ కరీముల్లా, కానిస్టేబుళ్లు విజయ్, నాగార్జున, మధు పాల్గొన్నారు.



అరెస్టు చేసిన యువకుడితో ఎస్‌ఐ

'అభివృద్ధిని అడ్డుకోవడం అవివేకం'

ఎమ్మిగనూరు: మాజీ మంత్రి దివంగత బీవీ మోహన్‌రెడ్డి ఇచ్చిన ఇళ్లపట్టాలు తీసుకున్న లబ్దిదారులు మైనార్టీలకు నష్టం జరగకుండా ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి చర్యలు తీసుకుంటున్నారని టీడీపీ నాయకులు సాబీర్, కెఎండీ ఫారూక్, అల్తాఫ్, సలామ్, కౌన్సిలర్లు కలీముల్లా, దాదా, సిరాజుద్దీన్, ఇమామ్‌సాబ్ పేర్కొన్నారు. గురువారం టీడీపీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ నిజమైన పట్టాదారులతో ఎమ్మెల్యే చర్చించి వారికి నష్టం కలుగకుండా చూస్తారన్నారు. కొంతమంది స్వార్థ రాజకీయ ప్రయోజనాలకై బినామీ పట్టాదారులతో గొడవలు, ధర్నాలు చేయించడం అర్థరహితమన్నారు. అభివృద్ధిని అడ్డుకోవడానికి, ముస్లింలను పావులుగా ఉపయోగించుకుంటున్నారని, ఇది వారు తెలుసుకోవాలన్నారు. మూడేళ్లలో ఎమ్మెల్యే హయాంలో ఎమ్మిగనూరులో ప్రశాంత వాతవరణం నెలకొందని, ఇటువంటి సమయంలో మైనార్టీల మధ్య గొడవలు పెట్టేలా తప్పుడు ప్రకటనలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. జీప్లస్ 3 ఇళ్లనిర్మాణంలో మైనార్టీలకు ఏవైనా సందేహాలు ఉంటే వాటిని పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మునీరుద్దీన్, బేగ్, సుల్తాన్ సాహెబ్, మోహీసేన్, రంజాన్ పాల్గొన్నారు.

ఘనంగా దశమి వేడుకలు

గోనెగండ్ల: మండల కేంద్రమైన గోనెగండ్లలలో వెలసిన చింతలముని నల్లారెడ్డి స్వామి దశమి వేడులు గురువారం జరుపుకున్నారు. దేవాలయ పూజారులు, భక్త జన సందోహం మధ్య స్వామి వారి వేడుకలు కన్నుల పండుగగా సాగాయి ఓబులేష్‌స్వామి దేవాలయం నుంచి చింతలముని నల్లారెడ్డి దేవాలయం వరకు స్వామి వారి ఆశ్వాన్ని ప్రత్యేక పూలతో ఆలంక రించి ఊరేగించారు. స్వామి వారికి ప్రత్యేక పూలతో ఆలంకరించి పూజలు నిర్వహించారు.



చింతలాముని నల్లారెడ్డి స్వామి

'ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి'

ఎమ్మిగనూరు: పట్టణంలోని వాల్మీకి సర్కిల్‌లో మున్సిపల్ స్థలంలో దుకాణాలు ఏర్పాటు చేసుకుని రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. రెండో వార్డు సమీపంలో వాల్మీకి విగ్రహం ఏర్పాటు చేశారని, వార్డులోని ప్రజల రాకపోకలకు ఈ సర్కిల్ మీదుగా రావాల్సి ఉంటుందన్నారు. అయితే ఆ ప్రాంతాన్ని కొందరు వ్యాపారులు ఆక్రమించుకోని వ్యాపారాలు సాగిస్తున్నారని దీంతో రహదారి కుంచించుకు పోయిందన్నారు. కొంతమంది ఆటోలను రోడ్డుకు పెట్టి ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమంగా ఏర్పాటు చేసుకున్న దుకాణాలను తొలగించి దారికి అడ్డంగా పెడుతున్న వాహనదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాలనీ వాసులు రమేష్‌బాబు, రవీంద్రబాబు, జాకీర్, రఘు, పరశురామ్, రంగన్న, భీమన్న పాల్గొన్నారు.

6న ఉచిత నాడీ పరీక్ష వైద్య శిబిరం

ఎమ్మిగనూరు: పట్టణంలోని వైష్ణవి డిగ్రీ కళాశాలలో ఈనెల 6న ఉచిత నాడీ పరీక్ష వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఉసేన్‌పీరా, ఫకృద్దీన్‌లు గురువారం ప్రకటనలో తెలిపారు. మధుమేహం, కొలెస్ట్రాల్, గుండెజబ్బులు, బీపీ, మోకాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు, మైగ్రేన్, మలబద్ధకం, ఓబెసిటీతో పాటు పలు రకాల జబ్బులకు ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డా. సుదర్శన్‌సింగ్ లోధ్ ఆధ్వర్యంలో వైద్యపరీక్షలు నిర్వహించనున్నారన్నారు.

'సమస్యలు పరిష్కారమయ్యే వరకూ పోరాటం'

గోనెగండ్ల: విద్యార్థుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం సాగిస్తామని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘం జిల్లా కార్యదర్శి ఖాజ తెలిపారు. ప్రస్తుతం విద్య పేద విద్యార్థులకు అందని ద్రాక్షగా మారిందని ఆరోపించారు. పాఠశాలలో తాగునీటి వసతి, మరుగుదొడ్లు లేక ఇబ్బందుల పాలవుతున్నారని వారు ఆరోపించారు. ఎన్నికల సమయంలో చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీని ఇంతవరకు నేరవేర్చలేదని ఆరోపించారు. కృష్ణ, ముని, వెంకటేష్, మంజు పాల్గొన్నారు.

నంద్యాలలో నందవరం నాయకుల ప్రచారం

నందవరం: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు కోసం ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీ జయనాగేశ్వరరెడ్డితో పాటు ఎల్లెల్సీ డిస్ట్రిబ్యూటరీ డైరెక్టర్ గడ్డం నారాయణరెడ్డి, కోటేకల్ ఖాజ తదితర నాయకులు నాలుగు రోజులుగా నంద్యాలలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రచారంలో తెలుగుదేశం అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఆఖండ విజయం సాధించడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.

'హాలహర్వికి రూ. 2.62కోట్ల సబ్సిడీ'

నందవరం: మండల పరిధిలోని హాలహర్వి గ్రామానికి రూ. 2.62 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ రైతుల ఖాతాల్లో జమ అయినట్లు ఎంపీపీ చిన్న నరసింహారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎంపీపీ విలేఖరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే జయనా గేశ్వరరెడ్డి కలెక్టర్‌పై ఒత్తిడి తెచ్చి రెండో విడతలో నందవరాన్ని కరువు మండలంగా ప్రకటించేందుకు కృషి చేశారన్నారు. మొత్తం రూ. 17కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ కింద వారి ఖాతాల్లో డబ్బులు పడ్డాయన్నారు. హాలహర్వి గ్రామానికి చెందిన 1400మంది రైతుల ఖాతాల్లో రూ. 2.62కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ జమ అయిందన్నారు. సీఎం చంద్రబాబుకు, ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతనాన్నమన్నారు. రైస్‌మిల్ అసోసియేషన్ తాలుకా అధ్యక్షుడు నారాయణరెడ్డి, మల్లారెడ్డి, రాఘప్ప పాల్గొన్నారు.

వేముగోడు వద్ద ఇసుక రీచ్..?

- అడ్డుకున్న ప్రజలు, నాయకులు
- పుట్టపాశం వద్ద ఏర్పాటు చేసుకోవాలని సూచన


ఇసుక రీచ్ ఏర్పాటు చేయలనుకున్న హంద్రీ నది

గోనెగండ్ల: మండల పరిధిలోని వేముగోడు వద్ద ఇసుక రీచ్ ఏర్పాటు చేసేందుకు అధికారులు రెండు మాసాలుగా ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామానికి చెందిన నాయకులు, గ్రామస్థులతో పాటు తిప్పనూరు, లింగందిన్నె, వేముగోడు, గ్రామాలకు చెందిన ప్రజలు రీచ్ ఏర్పాటును అడ్డుకోవడంతో పనులు నిలిపివేశారు.

మండలంలో గృహ నిర్మాణాలకు, ఇతర ప్రభుత్వ అభివృద్ధి పనులకు ఇసుక అవసరమై ఉండటంతో వేముగోడు వద్ద ఇసుక రీచ్ ఏర్పాటు చేసేందుకు గురువారం అధికారులు, మాజీ ఎంపీపీ కృష్ణారెడ్డి, సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, జెడ్పీటీసీ రాములమ్మ, ఎంపీటీసీ కృష్ణవేణమ్మతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అయితేప్రజా ప్రతినిధులు వేముగోడు దగ్గర రీచ్‌ను ఏర్పాటు చేయడం వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయి హంద్రీ పరీవాహక గ్రామలకు తాగునీటి సమస్య ఏర్పడిందని, వీరంపల్లి, తిప్పనూరు గ్రామాలకు నీరు సరఫరా నిలిచిపో యినట్లు పేర్కొన్నారు. ఇందుకు అధికారులు స్పందిస్తూ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపడుతామని, ఇసుక రీచ్ ఏర్పాటు చేసేందుకు సహకరించాలని కోరారు. అయితే పుట్టపాశం వద్ద రీచ్ ఏర్పాటు చేస్తే సమస్య పరిష్కారమవుతుందని వారు పేర్కొన్నారు. దాదాపు రెండు గంటల పాటు చర్చలు కొనసాగాయి. మరో వారం రోజులు గడువు ఇస్తే ఇసుక రీచ్‌లు ఎక్కడ ఏర్పాటు చేసుకోవాలో సూచిస్తామని తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో నాగరాజు, ఎస్‌ఐ కృష్ణమూర్తి ప్రజా ప్రతినిధులు తెలిపారు. ఏదిఏమైనప్పటికీ ఇసుక రీచ్ ఏర్పాటు సమస్యగా మారింది.

'టీఎస్ కూలూరు మీదుగా నాగలదిన్నెకు ప్రత్యేక బస్సు'

ఎమ్మిగనూరు టౌన్: ప్రయాణికుల సౌకర్యార్థం టీఎస్ కూలూరు మీదుగా నాగలదిన్నెకు ప్రత్యేక బస్సు సర్వీసు నడుపుతున్నట్లు ఆర్టీసీ డీపో మేనేజర్ ప్రసాద్ తెలిపారు. వివిధ పనుల నిమిత్తం పట్టణానికి వచ్చే ప్రజలు రాత్రివేళ గ్రామానికి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతుండటంతో బస్సును ఏర్పాటు చేశామన్నారు. ఈ బస్సు రాత్రి 9.30గంటలకు ఎమ్మిగనూరు బస్టాండ్ నుంచి బయల్దేరి కలుగోట్ల, తిమ్మాపురం, టీఎస్ కూలూరు, కనకవీడు, పేట మీదుగా నాగలదిన్నెకు చేరుకుంటుందని తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

'పేదలపై పోలీసుల దౌర్జన్యాన్ని ఖండించాలి'

ఎమ్మిగనూరు : పట్టణంలోని మైనార్టీ కాలనీలోని తమ స్థలాల్లో నివాసమున్న పేదలపై రూరల్ ఎస్‌ఐ వేణుగోపాల్ దౌర్జన్యంగా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని మాజీ కౌన్సిలర్ కోనేరు నాగేంద్ర ప్రసాద్ గురువారం ప్రకటనలో తెలిపారు . ఈ దౌర్జన్యాన్ని అన్ని రాజకీయ వర్గాలు ఖండించాలని విజ్ఞప్తి చేశారు. పట్టా స్థలాల్లో నివాసం ఉండటానికి పట్టాదారులకు సర్వ హక్కులు ఉన్నాయని, వారిని అడ్డుకోవడానికి మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, ఎస్‌ఐకు అధికారం లేదన్నారు. పట్టాదారులు ఆ స్థలాల హక్కుదారులని తెలిసి కూడా పోలీసులు దౌర్జన్యం చేయడం చట్టవిర్ధుమన్నారు. పేదలకు ఇళ్లు నిర్మిస్తామని ఇచ్చిన పట్టాలను తిరిగి లాక్కోవడం అన్యాయమన్నారు. కేవలం స్థానిక ప్రజా ప్రతినిధి మెప్పు కోసమే పోలీసులు వ్యవహరించడం సరైంది కాదన్నారు. ఈ విషయంపై జిల్లా ఎస్పీ, కలెక్టర్‌కు ఫిర్యాదు పంపినట్లు తెలిపారు.

నేడు ఎస్.నాగలాపురంలో విగ్రహ ప్రతిష్ఠ

ఎమ్మిగనూరు: మండల పరిధిలోని సంత నాగలాపురం గ్రామంలో శుక్రవారం పెద్దమ్మ అవ్వ విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజ ప్రతిష్ఠ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు రెండు రోజులుగా వేద పండితులు, గణపతి పూజ, గంగ పూజ, దీక్షా హోమం, గ్రామోత్సవం, ధాన్యధివాసం, మంగళహారతి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠతో పాటు ధ్వజ ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ, క చ్చాజ్వాల కలన్యాస హోమం, అలంకరణ నిర్వహించనున్నారు.

మహిళను వేధించిన యువకుడికి రిమాండ్


అరెస్టు చేసిన యువకుడితో ఎస్‌ఐ

నందవరం: మండల పరిధిలోని రాయచోటి గ్రామంలో ఓ మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన సాగర్ అనే యువకుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ జగన్మోహన్‌యాదవ్ తెలిపారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రాయచోటి గ్రామానికి చెందిన సాగర్ అనే యువకుడు అదే గ్రామానికి చెందిన వివాహిత పట్ల అసభ్యంగా ప్రవర్తించాడన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు సాగర్‌పై కేసు నమోదు చేసి నిందితిణ్ని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు. ఏఎస్‌ఐ కరీముల్లా, కానిస్టేబుళ్లు విజయ్, నాగార్జున, మధు పాల్గొన్నారు.

'అభివృద్ధిని అడ్డుకోవడం అవివేకం'

ఎమ్మిగనూరు: మాజీ మంత్రి దివంగత బీవీ మోహన్‌రెడ్డి ఇచ్చిన ఇళ్లపట్టాలు తీసుకున్న లబ్దిదారులు మైనార్టీలకు నష్టం జరగకుండా ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి చర్యలు తీసుకుంటున్నారని టీడీపీ నాయకులు సాబీర్, కెఎండీ ఫారూక్, అల్తాఫ్, సలామ్, కౌన్సిలర్లు కలీముల్లా, దాదా, సిరాజుద్దీన్, ఇమామ్‌సాబ్ పేర్కొన్నారు. గురువారం టీడీపీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ నిజమైన పట్టాదారులతో ఎమ్మెల్యే చర్చించి వారికి నష్టం కలుగకుండా చూస్తారన్నారు. కొంతమంది స్వార్థ రాజకీయ ప్రయోజనాలకై బినామీ పట్టాదారులతో గొడవలు, ధర్నాలు చేయించడం అర్థరహితమన్నారు. అభివృద్ధిని అడ్డుకోవడానికి, ముస్లింలను పావులుగా ఉపయోగించుకుంటున్నారని, ఇది వారు తెలుసుకోవాలన్నారు. మూడేళ్లలో ఎమ్మెల్యే హయాంలో ఎమ్మిగనూరులో ప్రశాంత వాతవరణం నెలకొందని, ఇటువంటి సమయంలో మైనార్టీల మధ్య గొడవలు పెట్టేలా తప్పుడు ప్రకటనలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. జీప్లస్ 3 ఇళ్లనిర్మాణంలో మైనార్టీలకు ఏవైనా సందేహాలు ఉంటే వాటిని పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మునీరుద్దీన్, బేగ్, సుల్తాన్ సాహెబ్, మోహీసేన్, రంజాన్ పాల్గొన్నారు.

ఘనంగా దశమి వేడుకలు


చింతలాముని నల్లారెడ్డి స్వామి

గోనెగండ్ల: మండల కేంద్రమైన గోనెగండ్లలలో వెలసిన చింతల ముని నల్లారెడ్డి స్వామి దశమి వేడు లు గురువారం జరుపుకున్నారు. దేవాలయ పూజారులు, భక్త జన సందోహం మధ్య స్వామి వారి వేడుకలు కన్నుల పండుగగా సాగాయి ఓబులేష్‌స్వామి దేవాలయం నుంచి చింతలముని నల్లారెడ్డి దేవాలయం వరకు స్వామి వారి ఆశ్వాన్ని ప్రత్యేక పూలతో ఆలంక రించి ఊరేగించారు. స్వామి వారికి ప్రత్యేక పూలతో ఆలంకరించి పూజలు నిర్వహించారు.

'ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి'

ఎమ్మిగనూరు: పట్టణంలోని వాల్మీకి సర్కిల్‌లో మున్సిపల్ స్థలంలో దుకాణాలు ఏర్పాటు చేసుకుని రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. రెండో వార్డు సమీపంలో వాల్మీకి విగ్రహం ఏర్పాటు చేశారని, వార్డులోని ప్రజల రాకపోకలకు ఈ సర్కిల్ మీదుగా రావాల్సి ఉంటుందన్నారు. అయితే ఆ ప్రాంతాన్ని కొందరు వ్యాపారులు ఆక్రమించుకోని వ్యాపారాలు సాగిస్తున్నారని దీంతో రహదారి కుంచించుకు పోయిందన్నారు. కొంతమంది ఆటోలను రోడ్డుకు పెట్టి ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమంగా ఏర్పాటు చేసుకున్న దుకాణాలను తొలగించి దారికి అడ్డంగా పెడుతున్న వాహనదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాలనీ వాసులు రమేష్‌బాబు, రవీంద్రబాబు, జాకీర్, రఘు, పరశురామ్, రంగన్న, భీమన్న పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్


వ్యాక్సిన్ వేస్తున్న డాక్టర్ నిర్మల

నందవరం: స్థానిక ఉన్నత పాఠశాలలో వైద్యాధికారి నిర్మల గురువారం తట్టు, రూబెల్లాలకు వ్యాక్సిన్‌ను విద్యార్థులకు వేశారు. విద్యార్థులు టీకాలు వేయించుకోకపోతే వచ్చే నెలలో మళ్లీ టీకాలు వేస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా తొమ్మిది నెలల చిన్నారుల నుంచి 15సంవత్సరాల లోపు వారికి టీకాలను తప్పకుండా వేయించుకోవాలన్నారు. హెల్త్ అసిస్టెంట్ లక్ష్మన్న, దీప, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

'మంటలు ఆర్పడం సులువు'


అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

ఎమ్మిగనూరు టౌన్: అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉంటే మంటలు ఆర్పడం చాలా సులువని అగ్నిమాపక అధికారి ముత్తన్నగౌడు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని శ్రీరామ విద్యానికేతన్‌లో విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఇళ్లలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించార సిబ్బంది చంద్రశేఖర్, వెంకటేష్, రంగస్వామి, రమేష్, పరమేష్, పాఠశాల కరస్పాడెంట్ విఠోబా, హెచ్‌ఎం హేమలత, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

6న ఉచిత నాడీ పరీక్ష వైద్య శిబిరం

ఎమ్మిగనూరు: పట్టణంలోని వైష్ణవి డిగ్రీ కళాశాలలో ఈనెల 6న ఉచిత నాడీ పరీక్ష వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఉసేన్‌పీరా, ఫకృద్దీన్‌లు గురువారం ప్రకటనలో తెలిపారు. మధుమేహం, కొలెస్ట్రాల్, గుండెజబ్బులు, బీపీ, మోకాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు, మైగ్రేన్, మలబద్దకం, ఒబెసిటీతో పాటు పలు రకాల జబ్బులకు ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డా. సుదర్శన్‌సింగ్ లోథ్ ఆధ్వర్యంలో వైద్యపరీక్షలు నిర్వహించనున్నారన్నారు.

'సమస్యలు పరిష్కారమయ్యే వరకూ పోరాటం'

గోనెగండ్ల: విద్యార్థుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం సాగిస్తామని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘం జిల్లా కార్యదర్శి ఖాజ తెలిపారు. ప్రస్తుతం విద్య పేద విద్యార్థులకు అందని ద్రాక్షగా మారిందని ఆరోపించారు. పాఠశాలలో తాగునీటి వసతి, మరుగుదొడ్లు లేక ఇబ్బందుల పాలవుతున్నారని వారు ఆరోపించారు. ఎన్నికల సమయంలో చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీని ఇంతవరకు నేరవేర్చలేదని ఆరోపించారు. కృష్ణ, ముని, వెంకటేష్, మంజు పాల్గొన్నారు.

నంద్యాలలో నందవరం నాయకుల ప్రచారం

నందవరం: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మనందరెడ్డి గెలుపు కోసం ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీ జయ నాగేశ్వరరెడ్డితో పాటు ఎల్లెల్సీ డిస్ట్రిబ్యూటరీ డైరెక్టర్ గడ్డం నారాయణరెడ్డి, కోటేకల్ ఖాజ తదితర నాయకులు నాలుగు రోజులుగా నంద్యాలలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రచారంలో తెలుగుదేశం అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఆఖండ విజయం సాధించడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.